జ్ఞాన యోగం

# పరతత్త్వ పరిశోధన-32 బ్రహ్మ విద్యలు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు తైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) తిరుమల తిరుపతి దేవస్థానం వారి వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

## http://ebooks.tirumala.org



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# పరతత్త్వ పరిశోధన

(32 బ్రహ్మవిద్యలు)

T. T. D. GIFT BOOK



రచయితలు : కిడాంబి కృష్ణమాచార్యులు
మరింగంటి సీతారామాచార్యులు

# పరతత్త్వ పరిశోధన

## (32 బ్రహ్మవిద్యలు)

(తిరుమల తిరుపతి దేవస్థానమువారి ద్రవ్యసహాయముతో
ప్రకటింపబడినది.)

రచయితలు.

**కిడాంబి కృష్ణమాచార్యులు**
**మరింగంటి సీతారామాచార్యులు**

ప్రకాశకులు.

K. లలితకుమారి,
M. రామచూడమ్మ.

అన్ని హక్కులు రచయితలవి.

మూల్యం : **20-00**

---

ముద్రణ :
వెంకటేశ్వర ప్రింటింగ్ ప్రెస్, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా.

PLACED ON THE SHELF
Date 30-12-

035,7KK,1
M81;1

# అంకితము

"తిరుపతి వేంకటేశ్వరుని
దివ్య పదంబుల కంకితంబుగా.
పరచితి మీ ప్రబంధమును
భక్తిని; చేతన రక్షణార్థమై
కరుణ బరాత్పరుండె కలి
కల్మష హారిగ వచ్చినందు; శ్రీ
తిరుపతి వేంకటేశ్వరుడు
తీర్పనుగావుత మా యభీష్టముల్"

ఇట్లు,
రచయితలు.

S. V. Central
Library
and
Research I.
T.T.D. TIRUPATI
Acc. No. 4533
Date

T. T. D. GIFT BOOK

శ్రీకాంచీ, జగదాచార్య, మహావిద్వాన్,
ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులు.

శ్రీమతే రామానుజాయ నమః

## శ్రీ కాంచీ జగదాచార్య, మహావిద్వాన్ ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులవారి

# అభిప్రాయము

1

శ్లో॥ సీతారామాచార్య కృష్ణార్యవర్యౌ
వేదాంతార్థాన్ సమ్యగేవావగత్య।
పూర్వాచార్యైర్ దర్శితాయాం సరణ్యాం
తత్త్వార్థానాం శోధనం చక్రతుర్యత్

2

శ్లో॥ తద్గ్రన్థవ్యాఖ్యాహం భూరిమన్త్రార్థరత్నే-
ష్వానందం యం ప్రాపమాశ్చర్యపూర్ణమ్।
విద్వద్భ్యస్తం వేదయామి ప్రహృష్టః
సర్వే దృష్ట్వా ప్రాప్నువంతు ప్రహర్షమ్ ॥

3

శ్లో॥ శ్రీమల్లోకాచార్య వేదాంత సూక్తిః
దివ్యగ్రంథేష్వర్థరత్నం విదిత్వా।
సంగృహ్యైతద్ గ్రంథ రత్నం న్యబంధీ-
త్యానందేన క్షపయామ్యంతరంగమ్।

4

శ్లో॥ తదిదం గ్రంథరత్నం చేత్
[illegible]మవతారిత।
తర్హి సార్వత్రికాః ప్రాజ్ఞాః
పరమాం హర్షమాప్నుయుః॥

అణ్ణంగరాచార్య

శ్రీమదభినవ శ్రీ రామానుజస్వామివారల ఉత్సవమూర్తి

నగారు

శ్రీమదభినవ శ్రీ రామానుజ బ్రహ్మతంత్ర పరకాల స్వామిజీ. శ్రీ బ్రహ్మతంత్ర స్వతంత్ర పరకాల ఆస్థానము మైసూర్ (మకాం హైద్రాబాదు) వారిచే ఈయబడిన

## అభిప్రాయము

శ్రీ కిడాంబి కృష్ణమాచార్యులు విద్యావిశారదులు, శ్రీ మరిగంటి సీతారామాచార్యులు ఉపనిషద్విద్యా విశారదులు. వేద విశారదత్వమే పరతత్త్వ పరిశోధనకు వారి నర్హుల జేయుచున్నది.

తాము పరిశోధించి, పరతత్త్వము నెరుంగుటయేగాక పరులకును పరతత్త్వమును తెలియఁబరచుటకు వారొనర్చినకృషి ప్రశంసనీయము.

అచ్చటచ్చట కొన్ని ఘట్టములు పరికించితిమి. ఇంకను గొంత విశదముగానుండిన విషయము సామాన్య జనమునకు అవగాహనకు సులభమయ్యెడిది. ఐనను, ప్రకృతగ్రంథము తత్త్వజిజ్ఞాసువులకు మిక్కిలి ఉపయోగకరమని తలంచుచున్నాము.

(సంతకము) శ్రీ లక్ష్మీ హయవదనశ్రీః

(ముద్ర)

శ్రీమదభినవ శ్రీరామానుజ బ్రహ్మతంత్ర
పరకాలస్వామిజీ. శ్రీ బ్రహ్మతంత్ర
పరకాలస్వామి మఠము మైసూరు.
ది. 5-2-81

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామి
వారి సత్సంగములో, ఉభయ వేదాంత ప్రవర్తకులై యున్న
శ్రీమాన్ న్యాయ వేదాంత విద్వాన్
తెలికచర్ల కందాళ గోపాలాచార్యులవారి యొక్కయు
శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యులు (ఎమ్.ఏ.,) వారియొక్కయు

## అభిప్రాయము

శ్రీమదిత్యాది శ్రీమాన్ కృష్ణమాచార్యులవారు, శ్రీమాన్ సీతారామాచార్యులవారు చేసిన యీ ప్రయత్నము అత్యంత ప్రశంసనీయము. మన అధ్యాత్మ విద్యకు మూలమైన ఉపనిషత్తులలోని బ్రహ్మవిద్యలను సర్వులకు నందించుటకై సులభమైన శైలిలో తెలుగున ననువదించిరి. చాల ప్రశంసనీయమైన ఉద్యమమిది. ఉపనిషద్వాణి సులభము అగాధమును, సర్వమతములకు మూలము, విశ్వమున వేదాంత విచారమున కనాదిగ బీజావాపము చేసినదియును.

పరమాత్మోపాసనను అన్ని ప్రక్రియలలో చేసి, భగవానుడు జగత్కారణ భూతుడునగు శ్రీమన్నారాయణునితో సాయుజ్యము నొందుటే, మానవ జీవిత పరమార్థమని, అట్టిచో నెరుంగవలసినవి తత్త్వహిత పురుషార్థములని నిరూపించినవి ఉపనిషత్తులు.

చిదచిదీశ్వర తత్త్వములు మూడును తత్త్వములనియు, అందు ఈశ్వర తత్త్వము ప్రధానమనియు, చేతనా చేతనములు ఆ యీశ్వరునితో అపృథక్సిద్ధములై శరీరమువలె నుండుననియు, అట్టి విశిష్టమైన తత్త్వమే కారణము కార్యమునని తెలిపెడి ఉపనిషద్రహస్యము నెరింగించిన గ్రంథమిది. ఉపాసనకు భగవత్ప్రాప్తికిని సాధనము. ఇదియే జ్ఞానము. జ్ఞానము ఉపాసనము వేరుకావు అని ఉపనిషత్సిద్ధాంతము. దాని నెరింగి ముముక్షువులు తరించుటకీ గ్రంథమెంతో సహాయపడును.

శ్రియః పతియగు ఆ శ్రీమన్నారాయణుడు ఈ గ్రంథమును సకల ముముక్షు జనములకు ననుకూలముగా అలంబనమగునట్లు ప్రకటిత మొనర్చుగాక అని ఆశాసించుచున్నాము.

(సంతకం) తె. కం. గోపాలాచార్యులు,

శ్రీ అప్పలాచార్యదాసుడు.

ఎస్. వి. ఎస్. ఎ. కళాశాలా సంస్కృతాధ్యాపకులు
రాష్ట్రపతి బహుమాన ప్రతిగ్రహీత శ్రీ ఉ॥ వే॥ శ్రీ అగు
న. చ. రఘునాథాచార్యులవారి

## అభిప్రాయము

శ్రీమన్నారాయణుడే పరతత్త్వము అను సిద్ధాంతమును భగవద్రామానుజులు సకలోపనిషత్సమన్వయ పూర్వకముగా వేదార్థ సంగ్రహమును, శ్రీభాష్య - గీతాభాష్యములయందును ప్రతిపాదించి యున్నారు. వారి యీ సిద్ధాంతమునకు మూలప్రమాణములు తత్త్వ ద్రష్టలైన వ్యాసాది మహర్షులచే రచింపబడిన స్మృతీతిహాస పురాణాది ప్రబంధములైనట్లే, భగవత్కృపా సమాసాదిత దివ్యజ్ఞాన సంపన్నులైన ఆళ్వారులు ప్రసాదించిన దివ్య ప్రబంధములుగూడనని పెద్దలు వక్కాణింతురు మహర్షులు స్వయోగ మహిమాలబ్ధ జ్ఞాన విశేషముచేత, బ్రహ్మతత్త్వ ప్రతిపాదక మంత్ర ద్రష్టలైనట్లే, ఆళ్వారులుగూడ భగవత్సాక్షాత్కారమునంది తదను భవజనితానంద పరీవాహ రూపముగ దివ్య ప్రబంధములను ప్రసాదించిన వారైనందున, ఈ ద్రావిడ దివ్య ప్రబంధములకుగూడ సంస్కృత వేదసమాన ప్రామాణ్యము కలదని పూర్వాచార్యులవారి ఏక కంఠ్య నిర్ణయము.

సంస్కృత-ద్రవిడ భాషామయములగు ఉభయ వేదాంతముల యందును సమాన ప్రతిపత్తిగలిగిన భగవద్రామానుజులు ఉభయ ప్రమాణానుసారముగనే పరతత్త్వ నిర్ణయమును చేసిరను విషయము జగద్విదితము.

ఆళ్వారులందరిలోను ప్రధానముగ పరిగణింపబడు నమ్మాళ్వారులు శఠకోప మునీంద్రులు తమ తిరువాయ్ మొళి ప్రబంధమున దేవతాంతరములకన్న శ్రీమన్నారాయణునికి గల పరత్వమును బహుముఖముల ప్రతిపాదించియున్నారు. మచ్చునకు వారి పాశురము నొకదానిని మన మిక్కడ చెప్పుకోవచ్చును.

పాశురము :- "శీర్తనగలశంద, శేవడిమేల్,

పూందామం శేర్తి అవైయే, శివన్ముడి
మేల్‌తాన్‌కండ పారన్‌తెళిందొళింద,
పైందుళాయాన్, పెరుమై పేర్తుమురువరాల్ పేశక్కిడందదే'

మహాభారతమునందలి ఈ క్రింది శ్లోకమున వివక్షితమైన కథ నాధారముగా గొనియే పై పాశుర మవతరించినది. ఆ శ్లోకమిది :-

శ్లో॥ "పార్థో విజేతా వధుసూవనస్య
పాదారవిందార్పిత చిత్రిత పుష్పమ్।
దదర్శ గంగాధర మౌళి మధ్యే
బభూవ వీరః కృతనిశ్చయార్థః"

తన కుమారుడైన అభిమన్యుని వధించిన జయద్రధుని జంపుటకై అర్జునుడు ప్రతిజ్ఞను చేసెను కాని, అతడు పాశుపతాస్త్రముచేత గాని చావడు. అప్పుడు శివు నారాధించి పాశుపతమును సంపాదించుటకు అర్జునున కవకాశము చాలదు. రధసారథియైన శ్రీకృష్ణ పరమాత్మ తన శ్రీపాదములనే చూపి, వీనిని పుష్పాదులతో నర్చింపుమని ఉదేశించి అర్జునునకు పాశుపత మంత్రమును జ్ఞాపకము చేసెను. అట్లతడు జయద్రధుని వధించగలిగెను. అదేరోజు రాత్రి స్వప్నమున తాను శ్రీకృష్ణుని పాదములందుంచిన పుష్పములనే శివుని జటాజూటము నందున్నట్లు అర్జునుడు దర్శించి ఆశ్చర్య చకితుడై శ్రీకృష్ణుని పరత్వమును దెలిసికొనగల్గెను. పై శ్లోకార్థమునే గ్రహించిన నమ్మాళ్వారున్ను, ఈ ఘట్టముచే శ్రీమన్నారాయణ పరతత్త్వము స్పష్టికరించిరి.

ఇట్లనేక దివ్యసూక్తులచే ఆళ్వారులందరు స్థాపించిన పరతత్త్వ విశేషమునే రామానుజులును ప్రచారికమొనర్చిరి. ఈ పరమార్థమును ఈ "పరతత్త్వ పరిశోధన" గ్రంధమున తేటతెలుగులో ద్వాత్రింశత్ బ్రహ్మవిద్యలను ఇతర స్మృతీతిహాసాదులను ప్రమాణీకరించుచు ఈ గ్రంధకర్తలగు సీతారామాచార్య - కృష్ణమాచార్యులు ఆంధ్రజానికంతకును శ్రీ రామానుజ సిద్ధాంతమును అందించిన వారైరి. వీరి నిరూపణము లలిత హృద్యము ప్రామాణికమునై యున్నందులకు వీరిని హార్ధికముగా అభినందించుచున్నాము.

వ్యాకరణ విద్యా ప్రవీణ, నవీన న్యాయ విద్వాన్, విశిష్టాద్వైత వేదాంత
విద్వాన్. శ్రీమాన్ కొమాండూరు వేంకటదేశికాచార్యులవారి

## అభిప్రాయము

ఈగ్రంథము నామూలాగ్రముగా బరిశీలించితిని. ఏత ద్గ్రంథ రచయితలు ఉభయవేదాంత ప్రవర్తకులు నగు శ్రీమాన్ కిడాంబి కృష్ణమాచార్యులుగారు, ఉపనిషద్విద్యావిశారద మరింగంటి సీతారామాచార్యులుగారును నాకు చిరపరిచితులు. వీరు జంటకవులవలె గలిసి యీగ్రంథమును వెలుపరించినారు. వీరు విశిష్టాద్వైత సంప్రదాయమును బాగుగ నవగాహనచేసికొన్న విజ్ఞులు. శ్రీమన్నారాయణుడే పరతత్త్వమని వేదోపనిషత్స్మృతి పురాణేతిహాస కావ్యములనుండి పుష్కలముగా ప్రమాణముల గ్రహించి విశిష్టాద్వైతమును సర్వశ్రేష్ఠముగా సర్వాంగ సుందరముగాను రుజువుచేసినారు.

"న తత్ర చక్షు ర్గచ్ఛతి, న వాగ్గచ్ఛతి నోమనః
యద్వాచా నభ్యుదితం య న్మనసా న మనుతే
యేనాహు ర్మనో మతం, తదేవ బ్రహ్మ త్వం విద్ధి"॥

— కనుల మొదలైన జ్ఞానేంద్రియములు, వాక్కు మొదలైన కర్మేంద్రియములు మనస్సుగూడ ఆ పరమాత్మదాక చేరుటకు సమర్థత లేనివి. వాక్కుద్వారా చెప్పసాధ్యపడు తత్త్వమేదియును బ్రహ్మము యొక్క వాస్తవమగు రూపము కాజాలదు. మనసుచేత నూహింప సాధ్యపడు తత్త్వమేదియును బ్రహ్మముయొక్క వాస్తవమగు రూపము కాజాలదు. ఎవనిశక్తిచే వాక్కు పల్కుటకు, మనసూహించుటకు సమర్థమగునో వాడే బ్రహ్మమని తెలిసికొనుమని కేనోపనిషత్తు చెప్పుచున్నది. కావుననే, వీరీగ్రంథమునకు 'పరతత్త్వ పరిశోధన'మని పేరు పెట్టినారు. అనేక దృక్కోణములతో పరమాత్మను గనిపెట్టి యుపాసించు పద్ధతులు ఉపనిషత్తులలోనందందు విస్తరించియున్నవి. అవే

బ్రహ్మవిద్యలు అని ముఖ్యముగా 32 విద్యలని పెద్దలు చెప్పుచున్నారు. ఆచార్యోపదేశము వల్లగాని వానిముడులు విడిపోవు.

ఈ గ్రంథమునందు ముఖ్యముగా చెప్పుకోదగినవి. ఈ 32 బ్రహ్మవిద్యలే. ఇవి తెలిసికొను టెంత యవసరమో తెలుపుటంత కష్టము. బ్రహ్మవిద్యలను ఇంత స్పష్టముగా తెలుగులో వ్రాయబడి యుండుట నేను ఇతరత్రచూడలేదు. బ్రహ్మవిద్యయనగా పరమాత్మోపాసనయే. ఆనందాదయః ప్రధానస్య' బ్రహ్మసూత్రము 3-3-11. బ్రహ్మవిద్యలయం దంతటు ఉపాస్యవస్తువు పరమాత్మయొక్కడే. గుణిని విడచి గుణములుండవు. కావున సత్యత్వము జ్ఞానము ఆనందము అమలత్వము అనంతత్వము లనెడి కళ్యాణగుణములు అన్ని బ్రహ్మవిద్యలందు నున్నట్లే తలంపవలెను. ఈసత్యజ్ఞానాదులే పరమాత్మ స్వరూపమును నిరూపించు వి. కావున నిట్లు కల్యాణగుణ సంపన్నునిగానే పరమాత్మ నుపాసింపవలెను. ఫలితము మోక్షము. రామానుజులు తమ శ్రీభాష్యములో

"పరవిద్యాసు సర్వాసు సగుణమేవ బ్రహ్మో
పాస్యం ఫలం చ ఏక రూప మేవ"అని

సాయించినారుగదా! తరువాత చెప్పుకోదగినవి అవతారవైభవము, పన్నిద్దరాళ్వార్ల చరిత్రలు శ్రీసూక్తులు, తిరుప్పావు, తిరుమంత్రార్థము నను వి. ఇవికూడ నీ గ్రంథమందు భక్తిప్రపత్తులుగలవారి కత్యంతోపయోగమగునట్లు చక్కగాదిద్ది తీర్చబడినవి. ఇవన్నియు ప్రపత్తినిష్ఠులగు పండితులకు, సామాన్యులకు నవసరమైనవే.

కావున అట్టి తెలుగువారి కామోదయోగ్యముగా అనుష్ఠానానుకూలము గాను, ఈ గ్రంథమున్నదనుట కేమాత్రము సందేహములేదు. ఈ గ్రంథము నామూలాగ్రముగా ప్రూఫు దిద్దిన భాషాప్రవీణ శ్రీమాన్ మరిగంటి భట్టరాచార్యులవారిశ్రమ ప్రశంసనీయము "సహృదయాః ప్రమాణం"

## అష్టావధాని, ప్రవచనరత్న, భగవద్విషయ పండితుడునగు శ్రీమాన్ కొరమసింహం శ్రీమన్నారాయణాచార్యులవారి

## అ భి ప్రా య ము

శ్రియఃపతియు శ్రీ వైకుంఠ నికేతనుడు అఖిలహేయ ప్రత్యానీక కల్యాణగుణైకతానుడును నిత్యముక్తాను భావ్యుడునగు శ్రీమన్నారాయణుని అవ్యాజ కృపాకటాక్ష విశేషముచే ఈ రచయిత లిరువురును ఈ "పరతత్త్వ పరిశోధన"ను చక్కగా వ్రాయగలిగిరి.

'మున్నోర్ మొళిందమురై తప్పామల్'

అను మనవాళ మహామునుల శ్రీసూక్తి ననుసరించి, వీరు శ్రుతి స్మృతి-పురాణేతిహాసములలోని ప్రమాణరత్నముల సేకరించి, ఆళ్వారాచార్యుల శ్రీసూక్తులతో రచించియున్నారు

వీరి యీగ్రంధ మామూలాగ్రముగా బరిశీలించితిని.

"మోక్ష ముండాగ బోదు

అర్థపంచక జ్ఞాన మావశ్యకం" అను శ్రీసూక్తి . మనస్సునందుంచుకొని,

"ప్రాప్యస్య బ్రహ్మణోరూపం ప్రాప్తుశ్చ ప్రత్యగాత్మనః
ప్రాప్త్యుపాయం ఫలం ప్రాప్తేః తథా ప్రాప్తివిరోధి చ
వదంతి సకలా వేదాః సేతిహాస పురాణకాః
ఋషయశ్చ మహాత్మానః వేద వేదాంత వేదినః"

అను ప్రమాణానుసారము పరతత్త్వ పరిశోధనను విశేషముగా జరిపి సాకల్యముగా, ఏకవాక్యత కలుగునట్లు బ్రహ్మవిద్యలు మొదలుగా నాధ్యాత్మిక ముఖ్యగ్రంధముల నవలోడించి, పరతత్త్వమును శ్రీమన్నారాయణుడుగా నిర్ణయించిరి.

సృష్ట్యాదిపురుషుడు నారాయణుడే యని, అతడు సత్యము జ్ఞానము అనంతమునైనవాడని "యతో వా ఇమాని భూతాని జాయంతే"అను కారణవాక్యము ననుసరించి వ్యాసభగవానుడు

"జన్మాద్యస్య యతః"
"కారణం తు ధ్యేయః"

అని బ్రహ్మసూత్రాలు నిబంధించెను.

భగవద్రామానుజులు "అఖిల భువన జన్మ స్థేమ భంగాదిలీలే" అనుచు శ్రీభాష్యమును రచించిరి. మహాభారతములో

"ఆలోడ్య సర్వశాస్త్రాణి, విచార్య చ పునః

పునః ఇద మేకం సునిష్పన్నం, ధ్యేయో నా

రాయణ స్సదా" అని చెప్పబడెను.

శ్రీభాగవతములో "ఏష నారాయణ శ్శ్రీమాన్, క్షీరార్ణవ నికేతనః

నాగపర్యంక ముత్సృజ్య హ్యాగతో మధురాపురీం"

అని నారాయణ పరతత్త్వమే ప్రకటింపబడినది. శ్రీమద్రామాయణములో విశ్వామిత్రుడు

"అహం వేద్మి మహాత్మానం

రామం సత్య పరాక్రమం"

సత్యపరాక్రముడైన రాముడు పరమాత్ముడని నే నెరుగుదు నన్నాడు. ఈశ్లోకార్థము "వేదవాక్కునకు ప్రతిధ్వని. ఆళ్వార్లలో ముదలాళ్వార్లు "తిరుక్కండేన్ నారణం కండేన్"

లక్ష్మిని సేవించితిని నారాయణుని సేవించితిని అని శ్రియః పతినే పరమాత్మగా బోధించియున్నారు. ఈవాక్యము "హ్రీశ్చతే లక్ష్మీ శ్చపత్న్యౌ" అను వేదవాక్యమునకు ప్రతిరూపమే. నమ్మాళ్వారు తిరువాయిమొழி మొదటిపాశురములో మానస సంబోధన చేయుచు

"ఉయర్వఱ ఉయర్నల ముడైయవన్

యవనవన్" నిస్సమాభ్యధిక్యతభవముచే సకల బంధముల నుండి విడివడి ఈదేహానంతరమందు మోక్షమొందుట నిస్సంశయము.

ఇట్టివెన్నో అమూల్యమైన విషయములను సప్రమాణముగా సులభశైలిలో బ్రహ్మవిద్యలనుండి మహాత్ముల ప్రవచనములవరకు శ్రద్ధాభక్తులతో రచయిత లీగ్రంథమందు నిబంధించియున్నారు. ఈగ్రంథమును నిత్యముపఠించుచు నందలివిశేషముల మనస్సునకు బట్టించుకొన్నచో జన్మతరించు ననుట అతిశయోక్తి కానేరదు. వీరికృషి ఫలవంతమై అభివృద్ధినొందుటకై ఆశ్రియఃపతిని సర్వధా ప్రార్థించుచున్నాను.

(సంతకం) కొ॥ శ్రీమన్నారాయణాచార్యులు.

ఎఱ్ఱబోయినపల్లి.

# OPINION

## ON

## " PARATATVA PARISHODHANA "

2-2-1129 upstair
New Nallakunta
Hydarabad.

C. Narayana chary
M. A, B Ed,

The authors of this book tried their best to expose the meanings of upanishads in simple and sweet style. In this book the thirty two 'Brahma vidyas' have been described then and there in lucid style in Telugu being translated.

The elder brother of the Great Moghal Emperor Aurl angazeb "Dara" translated these upanishads into Farsi language at first and it has been appreciated by the foregin scholars like 'Shopenhar' and 'Maxmuller' etc visted our mother land and studied sanskrit and rendered some commentations on them Because the Brahma Vidyas are included in upanishads, they got much importance and vast publicity throughout world.

In the words 'Shopenhar' there is no existing literature like upanishads dawned in this world and it enriched all the knowledge both physical, spiritual and materialistic in any volumes of knowledge in the world. They are the pandora Box of knowledge. In the nights I never retired of bed without reading these upanishads The

Brahma vidyas of like these upanishads especialy transl-ated into Telugu language are mirrored in this book and Archa vaibhavam. Ekavimsat Avatara vaibhavam, the life History of the twelve alvars and their works enlarging the Archa vaibhavam Artha Panchakam are the five basic principles of knowledge, Tirumantram, Tiruppavi etc,of so many subjects have been translated in this volume. On the whole the over lordship of Srimannarayan is as "Ekoh vai Narayana a seet" established and stamped in many angles.

My best wishes to the authors who enlishtened the public by publishing These note worthy works into Telugu are well apprecialtd

sd-/

C. Narayana Chary

T. T. D. GIFT BOOK

పరమభాగవతోత్తములు

ఉ॥ వే॥ శ్రీమాన్ కిడాంబి కృష్ణమాచార్యులు

వారిపత్ని అలివేలు

హైదరాబాదు

'కావ్యతీర్థ' ఉత్తమ అధ్యాపకుడు'
'ఉపనిషద్విద్యావిశారద'
**ఉ॥ వే॥ శ్రీమాన్ మరింగంటి**
**సీతారామాచార్యులు M.O.L**
సీనియర్ తెలుగుపండితులు
జూనియర్ కళాశాల
కల్లూరు .. ఖమ్మం జిల్లా

'విద్యావిశారద'
**ఉ॥ వే॥ శ్రీమాన్ కిడాంబి**
**కృష్ణమాచార్యులు M.A.,M.Ed.**
ప్రిన్సిపాల్
జూనియర్ కళాశాల
జనగామ :: వరంగల్ జిల్లా

# విషయసూచిక


తొలిపలుకులు

1. సాధనావశ్యకత 1
2. నారాయణుడే పరతత్త్వము 10
3. 32 బ్రహ్మవిద్యలు 14
4. సర్వావతారములకుగని శ్రీమన్నారాయణుడే 99
5. ఏకవింశత్యవతారములు 101
6. దశావతారములు 102

ఈ అవతారప్రశంస వేదములందునుగలదు

7. ఏకేశ్వరారాధన 135
8. భక్తి- ప్రపత్తులు 137
9. నవవిధభక్తులు 140
10. అర్థపంచక జ్ఞానము 142
11. ఆచార్యులు-వారి శ్రీసూక్తులు 148
12. తిరుప్పావై 155
13. రామానుజవారి సంగ్రహము 175

ఆళ్వార్ల తిరునక్షత్రములు

14. తిరుమంత్ర-ద్వయమంత్ర-చరమశ్లోకములు 180

తిరుమంత్రార్థము

15. పరతత్త్వనిర్ణయము 223
16. అర్చిరాదిమార్గము 227
17. ఇంతటియోగ్యతమనకేవిధముగాలభించును? 233
18. భగవదారాధన 235
19 ఉపనిషన్మహా వాక్యములు

# తొలిపలుకులు

**ముముక్షువులారా,**

ఉపనిషద్రహస్యములు మహాపండితులకే దురవగాహములు. అట్టి పరిస్థితిలో "విబుధజనులవలన విన్నంత కన్నంత తెలియవచ్చినంత చేటుపడతు"నని పోతన్నగారు చెప్పినట్లు మాకుతెలిసినంతలో విశిష్టాద్వైత సాంప్రదాయమును దెలుప ప్రయత్నించుచున్నాము. ఇందును వ్యతిరేకములుగా నేవైనయున్నచో పెద్దలు తెలిపినంతనే సరిదిద్దుకొందు మని, సవినయముగా మనవి చేసికొనుచున్నాము.

"అగ్రాహ్య మగోత్ర మస్థూలం" అను విశేషణములు గూడ పరమాత్మ ధర్మములే; పరమాత్మ స్వరూప వైభవ పరములే."అగ్రాహ్యం" ఇత్యాదిగా చెప్పినచోట్లనే వీనికివిరుద్ధమైన అనేక విశేషణములు చూపబడినవి, ఇవియును పరమాత్మ స్వరూప వైభవములు తెలుపునవే, కావుననే బ్రహ్మసూత్రకారుడు "అదృశ్యత్వాది గుణకో ధర్మోక్తేః" అన్నాడు.

1. ఈశావాస్యోపనిషత్తులో "ఈశావాస్య మిదం సర్వం" అనుచోటున వ్యాపకత్వము చెప్పబడెను. కవిత్వము మనీషిత్వము మొదలైన ధర్మాలును చెప్పబడినవి. ఇవన్నియు సగుణ బ్రహ్మమునే దెల్పుచున్నవి.

2. కేనోపనిషత్తులో, సర్వేంద్రియ ప్రేరకత్వ మున్నది. అచటి యింద్రియాధిష్ఠాన దేవతలకథలో ఆదేవతల జయము పరమాత్మదే యనిచెప్పబడెను. ఇట్లు ఇంద్రియ ప్రేరకత్వ-జయశీలత్వ ధర్మాలు పరమాత్మ కున్నవి.

3, కఠోపనిషత్తులో, "యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతి ఓదనః" అనుచోట, ప్రపంచము ప్రళయకాలములో సూక్ష్మాంశముగా దనలోనికి పరమాత్మ తీసికొను నని యున్నది. "అత్తా చరాచర గ్రహణాత్" అని బ్రహ్మసూత్రము. జగత్తును భుజించు పరమా

తృతు జగత్తు మిథ్యయా? ఇట్టి బ్రహ్మము నెరిగినవాడు మోక్షమొందు నని యమధర్మరాజు నచికేతునకు జెప్పెను. "అణో రణీయాన్" అనుచోట, అణువుకంటె అణువుగా మహత్తుకంటె మహత్తుగా పర మాత్మ నెరిగినవాడు (జీవుడు) ఆపరమాత్ముని అనుగ్రహముచే మహిమ గలవాడై శోక మోహములను వదలును." అనికలదు.

4. ప్రశ్నోపనిషత్తులో, "యః పున రేతం త్రిమాత్రేణ" అనుచోట, అకార-ఉకార-మకారములతోనున్న ఓంకారముతో పర మాత్మను ధ్యానించువాడు (-జీవుడు) సూర్యలోకము చేరి, దేవయాన మార్గమున పరమాత్మను బొందు నని కలదు. "పరా త్పరం పురిశయం పురుష మీక్షతే" దహరమందు (హృదయ పుండరీకము నందు) శయ నించిన పురుషుని (దేవుని) ఉపాసకుడు (జీవుడు) చూచుచున్నాడు.

5 ముండకోపనిషత్తులో, "యథోర్ణనాభి స్సృజతే గృహ్ణతే చ" అనుచోట, సాలెపురుగు తనలోనుండి తీసి, సాలెగూడను సృష్టిం చుట" అను దృష్టాంతము పరమాత్మ తనలోనుండి తీసి ప్రపంచమును సృష్టించుటకు ఇయ్యబడినది అక్షర పరబ్రహ్మము తననుండి తీసినదానికి నామ-రూపములిచ్చి, ఆనామ-రూప విభాగము లైనవానికి తత్పూర్వ కర్మానుగుణముగా పదార్థముల (-ప్రకృతి) ననుభవింప జేయును. మనువు-ఆపస్తంబుడు-వాల్మీకియు, "పరమాత్మ తనశరీరము నుండియే ప్రపంచమును (చేతనాచేతనముల) బుట్టించినాడని చెప్పిరి. ఆనామ-రూప సహిత చిదచిత్తులను ప్రళయ కాలమందు తనశరీర మందే అణచి యుంచుకొనును. వానినే సృష్టికాలమున "సూర్యా చంద్రమసౌ ధాతా యథా పూర్వ మకల్పయత్" అనునట్లు ఆ తనలోని వానినే శేష కర్మానుభవము కొరకై మరల సృజించుచున్నాడు, వీనిలో తాను అంతర్యామిగాను, సాక్షిగాను ఉండి క్రీడించుచున్నాడు. తనను ధ్యానించువారికే మోక్షము నిచ్చుచున్నాడు. ఊర్ణనాభి యనగా నూలును నాభియందు దుంచుకొన్న పురుగని యర్థము. అది తన యిష్ట ప్రకారము సృష్టింపగలదు, లోపల నుంచుకోగలదు. లోపల నున్న

ప్పుడు అగూడు స్పష్టముగా గనబడదు, అట్లే పరమాత్మ తనయందు ప్రళయకాలమున సూక్ష్మరూపముగా ప్రపంచము నుంచుకొనును, దానినే మరల సృష్టించి స్పష్టపరచును.

తైత్తిరీయోపనిషత్తులో, "రసం హ్యే వాయంలబ్ధ్వా ఆనందీ భవతి" అనుచోట, పరమాత్మఆనందగుణయుక్తుడు. ఆ ఆనంద మును పొందవలసినవాడు జీవుడనికలదు. అటుతరువాత భగవంతుడు ఆనందమయుడు (=ఆనంద ప్రచురుడు) జీవుల నానందపెట్టువా డనియున్నది.

"సోశ్నుతే సర్వాన్ కామాన్" అనుచోట, జీవుడు పరమాత్మ తోగూడ సకల కల్యాణగుణములను బొందు ననియున్నది. "భీషాస్మా ద్వాతః పవతే భీషోదేతి సూర్యః" అనుచోట, దేవత లంద రాపరమాత్మ శాసనము నకు గట్టుబడి యున్నారని కలదు. "భేద వ్యపదేశా చ్చ" అను బ్రహ్మసూత్రమున జీవేశ్వర భేద మున్నట్లు తెల్పబడుచున్నది.

7. ఛాందోగ్యోపనిషత్తులో, సద్విద్యాది బ్రహ్మవిద్య లెన్నో యున్నవి. వీనియందు తెలియబడదగిన బ్రహ్మము వేరు, తెలిసికొను జీవుడు వేరు ననియేయున్నది. సగుణ బ్రహ్మమే తెలుపబడియున్నది. "ఐత దాత్మ్యమిదం సర్వం, తత్సత్యం, స ఆత్మా త త్త్వమసి శ్వేత కేతో!" అనుచోట్ల, ఈ జడచేతనాత్మకమగు ప్రపంచమున కంతకును పరమాత్మయే ఆత్మ. శరీరము — జీవాత్మను గలసియున్న నీకును పరమాత్మయే ఆత్మ. జగత్తుకూడ మిథ్యకాదు సత్యమే. జీవాత్మ - పరమాత్మ లొక్కటికాదు. ప్రకృతి-జీవాత్మ-పరమాత్మలనెడి తత్త్వత్ర యమును సత్యమే. తత్ (=ఆ సర్వాంతర్యామియగు పరమాత్మ), త్వం (=జీవుడు-శరీరము-తదాధారుడైన పరమాత్మయు గలసియున్న నీవు) అసి (=అగు చున్నావు - శరీరమునకు జీవాత్మ నియామకుడై ఇంద్రియాదులకు ప్రేరకుడైనట్లు చేతన-అచేత నాత్మక ప్రపంచమునకు పరమాత్మయే నియామకుడు, ప్రేరకుడు, సర్వాధారుడును.

సన్మూలాః సౌమ్య ! ఇమాస్సర్వాః ప్రజాస్సదాయతనాః సత్ప్రతిష్ఠాః" అను చోట, జీవ-జడము లన్నియు పరమాత్మయే మూలముగా గలవి; అతడే ఆశ్రయముగా గలవి, అతనియందే ప్రతిష్ఠితములై యుండు నని అర్థము చెప్పుకొనునట్లు, "శ్వేతకేతూ! నీవు తన్మూలుడవు, తదాయతనుడవు, తత్ప్రతిష్ఠితుడవు" అను యర్థము చెప్పుకొనవచ్చును. అట్లే చెప్పుకోవలెను.

8. బృహదారణ్య కోపనిషత్తులో, "యః పృథివ్యాం తిష్ఠన్" అనుచోట, పృథివి మొదలుగా జీవాత్మవరకు గల యన్ని వస్తువులందును పరమాత్మ అంతర్యామిగా నున్నాడని చెప్పబడెను. ఇక్కడ విజ్ఞాన మనగా జీవాత్మ. దీనికిగూడ అంతర్యామిగా పరమాత్మ యున్నాడు. కావుననే శ్రీమన్నారాయణుడు సర్వాంతర్యామి అని యందురు. ఇక్కడ, మాధ్యందినులు "య ఆత్మని తిష్ఠన్" అని (ఆత్మకును పరమాత్మయే అంతర్యామియని) చదువుదురు. విజ్ఞానమన్నను ఆత్మయన్నను ఒక్కటే. ఈ బృహదారణ్యకములో, జీవాత్మకు పరమాత్మతో ఆలింగనముకూడ చెప్పబడినది.

ఈవిధముగా, చిత్తు-అచిత్తు-ఈశ్వరుడు ననెడి మూడు తత్త్వములును నిత్యములని తెలుపుటకే శ్రీ విశిష్టాద్వైత పీఠాధిపతులు త్రిదండు లైరి.

ఈగ్రంథమును గౌరవించి, బహుమతినొసంగిన శ్రీ శ్రీ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమువారికి, సంతోషముతో నభిప్రాయము లొసంగిన భాగవతోత్తములకును మా హృదయ పూర్వక నమస్కారములు.

ఇట్లు
కిడాంబి కృష్ణమాచార్య దాసుడు
మరింగంటి సీతారామాచార్యులు

# పరతత్త్వ పరిశోధన

## సాధనావశ్యకత

మానవుడు సంపాదింప వలసిన పురుషార్థములు నాలుగు. అవి ధర్మ అర్థ కామ మోక్షములు-వానిలో మోక్షము పరమపురుషార్థము. పరతత్త్వమనగు పరమాత్మను బరిశోధించి తెలిసికొని అతని జేరుటయే కదా మోక్షము! ఆమోక్షమును సాధించుటకై ఒక శిష్యుడు తన యాచార్యు నడుగుచున్నాడు.

ప్రపంచములోని యేవిషయాలను తెలిసికోవలెనన్నను, ప్రపంచమున కేవిషయాల నందింపవలె నన్నను మనకు మనస్సుమొదలగు నింద్రియములేకదా సాధనసామగ్రి! ఆమనస్సుమొదలైన యింద్రియములను ప్రేరేపించున దెవరు స్వామీ!

"కేనేషితం పతతి ప్రేషితం మనః?" (కేన)

ఇత్యాదిగా శిష్యుడడిగెను. ఆచార్యుడు "నాయనా! నీవు పరమాత్మను దెలిసికొనుట కనుకూలమైన యా కీలక మేదోకనిపెట్టి పట్టుకొందమనుకొనుచున్నావు కాబోలు. మంచిది, ఆమనస్సుమొదలైన యింద్రియములకు శక్తి-ప్రేరకుడ నైనవాడే పరమాత్మ. కాని ఆమనస్సు మొదలైన వానిద్వారా ఆలోచింపబడు కనబడు వినబడు విషయము లేవియు భగవంతుడు కాజాలడు. అయితే కనబడువినబడు ఊహింపబడు విషయములను భగవంతుడని ఆరాధింతురేమి? అని యందువేమో, అవి పరమాత్మనుదెలుపు సాధనములే. కాని పరమాత్మ కావు.

"య న్మనసా న మనుతే, యేనాహు ర్మనో మతం
తదేవ బ్రహ్మ త్వం విద్ధి, నేదం య దిద ముపాసతే."

(కేనోపనిషత్తు.

అని స్పష్టముగా జెప్పెను. మనబంధమునకుగాని మోక్షమునకు గాని మనమనస్సే కారణము. విషయాసక్తమైన మనస్సు బంధము గలిగించును. నిర్విషయమైనమనస్సు మోక్షమును గలిగించును.

"మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః
బంధాయ విషయా సక్తం, మోక్షం నిర్విషయం స్మృతమ్"
(బ్రహ్మబిందూపనిషత్తు)

మనస్సుయొక్క కోరికవల్లనే మన సంసారబంధము కలిగినదని శ్వేతాశ్వతరోపనిషత్తు చెప్పుచున్నది (1-5). కాబట్టి ఐహికవిషయాసక్తిని వదలి భగవద్విషయాసక్తిగలిగి యుండవలెను. భగవద్విషయాసక్తినే నిర్విషయమందురు. సాంప్రదాయ విచ్ఛిత్తి పనికిరాదని పెద్దలు చెప్పుచున్నారు. "రుచీనాం వైచిత్ర్యాత్" అన్నట్లు తమ యభిరుచి ప్రకారము, సాంప్రదాయ ప్రకారముగాగాని ఎవరేమూర్తి నర్చించినను అదెవ్వరికి నభ్యంతరము కాదు.

ప్రతిమానవుడు మూడు ఋణములతో బుట్టుచున్నాడని వేదము చెప్పుచున్నది. అవి దేవ-ఋషి-పితౄణములు. పారంపర్యము గావచ్చు తమభగవంతుని యారాధించుటచేత దేవఋణము, స్వాధ్యాయము చేత ఋషిఋణము, సత్సంతానము కనుటచేత పితౄణమును తీర్చుకో వలెను. ఈఋణత్రయమును దీర్చుకొనక ఎవరుగాని మోక్షము నపే క్షింపగూడదు. మానవు లీఋణములను తమతమ సాంప్రదాయ ప్రకారమే తీర్చుకో వలసియుండును.

వేదములో ననేకమూర్తులపేర్లు చెప్పబడియున్నవి. పురుషోత్తమ-వాసుదేవ-శివ-విష్ణు-రుద్ర-ఉపేంద్ర-నృసింహ-నారాయణ-గోవింద-గోపాల-రామ-కృష్ణాదినామములవి. ఇట్టి రామ-కృష్ణ ఆదినామములు ఆయవతారములు ఇప్పటి కృతత్రేతద్వాపర యుగములలో వచ్చినవే యనుకొనరాదు. కాలచక్రభ్రమణములో, జరిగిన చరిత్రయే మరల

జరుగుచుండును. అనేక పర్యాయములు రామకృష్ణా ద్యవతారములు వచ్చినవి తిరిగి పోయినవి.

దేవు డొక్కడే. ఆ యొకదేవుడే అన్ని భూతములలో గూఢముగా నున్నాడు, అంతటను వ్యాపించి యున్నాడు. అందరకు నంతర్యామిగా నున్నాడు. అందరకును వారివారి కర్మానుసారముగా ఫలితముల నందించుచున్నాడు. ఎచ్చట ప్రకాశించినను వానిప్రకాశమే. వాడే ఆయా యుగాలలో ననంతావతారము లెత్తుచుండును. ఆయొకదేవునే జ్ఞానులనేకు రనేకవిధముల వారివారిసాంప్రదా యాభిరుచుల ప్రకారము అవసరములనుబట్టి విశ్వనాధుడనియో జగన్నాధుడనియో కరుణామయుడనియో సర్వజ్ఞుడనియో సర్వేశ్వరుడనియో భక్తవత్సలుడనియో శివుడనియో విష్ణువనియో శక్తియనియో చెప్పుచుందురు. వాడేబ్రహ్మ-వాడేశివుడు వాడేవిష్ణువు వాడేసర్వము.

"ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః
సర్వవ్యాపీ సర్వభూ తాంతరాత్మా"
(శ్వేతాశ్వత రోపనిషత్తు)

"తస్య భాసా సర్వ మిదం విభాతి" (కఠ)

"ఏకం సద్విప్రాః బహుధా వదంతి" (ఋగ్వేద)

"స బ్రహ్మ సశివ స్సేంద్ర
స్సోఽక్షరః పరమ స్స్వరాట్" (మంత్రపుష్పము)

"జన్మలేనివాడను అవ్యయుడను భూతములలోపలనుండి, వానిని నడపువాడను అట్లయియుండియును నాప్రకృతినధిష్ఠించి నా మాయ చేతనే నేను జన్మింతు"నని గీతలో కృష్ణుడు చెప్పినాడు. సజ్జనులను రక్షించుటకు దుర్జనులను శిక్షించుటకు ధర్మము నుద్ధరించుటకును నేనప్పుడప్పు డవతారముల నెత్తుచుందుమనియు దెలిపినాడు.

భగవంతుడు పర-వ్యూహ-విభవ – అంతర్యామి – అర్చారూప

ములుగాగూడ నుండును. మన తలంపునుబట్టి యీతడు లోహదారు శిలామృణ్మయ విగ్రహరూపములలోగూడ నుండును. ఆత డెక్కడ లేడు? ఇందుగల డందులే డనుసందేహమువలదు.

భారతదేశములోని దేవస్థానములలో నట్టి విగ్రహములు హరి హర రామ కృష్ణాది నామములతో మనకు గోచరించుచున్నవి.అందులో కొన్ని స్వయంవ్యక్తాలు. కొన్ని ఆగమశాస్త్రప్రకారముగా ప్రతిష్ఠితాలు. ప్రతిష్ఠితాలకంటె స్వయంవ్యక్తాలకు ఋషిప్రతిష్ఠితాలకును ఎక్కువ మహిమయుండును. అలాగే తీర్థములు మఠములు పుణ్యచరిత్రస్థలములు ధర్మసత్రములు ధర్మసంస్థలుకూడ దర్శనీయములు, మనోమాలిన్యాప నోదకములు పవిత్రతాపాదకములును.

ఒక్కొక్క క్షేత్రమును సందర్శించు నప్పుడల్లా, ఒక్కొక్క సంస్కారము మనస్సునకంటును. క్షేత్ర సందర్శనమువల్ల నేకాదు తత్స్మరణవలనగూడ మంచిసంస్కారము మనస్సునకు పట్టును. పాప ములు పటాపంచలగును. ఆసంస్కారములవల్ల విషయవాసనలుగూడ నణగిపోవును. ఆయాపుణ్యక్షేత్రములలో ఇష్టవస్తుపరిత్యాగమువల్ల దానధర్మాలుచేయుటవల్లను, విశేషఫలములు కలుగునని పురాణములు చెప్పుచున్నవి.

"గయాయాం దత్త మక్షయ్యమ్"

"పోయి సేవింప లేకున్న బుణ్యతీర్థ
మహిమ వినుటయె నఖిల కల్మష హరంబు"

అని వినుచున్నాము. మనవాండ్రు యాత్రాస్పెషల్ కార్ల మీద రైళ్ళమీద అప్పుడప్పుడు దివ్యదేశాలను సందర్శించుకొని వచ్చు టను మనమందరము వినుచు జూచుచు జేయుచునున్న పనియే. ఎల్లప్పుడు మనము ఈవయః పాటవముతోడనే భోగాల ననుభవించుచు శిలగొట్టుకొని శాశ్వతముగా నుండజాలము గదా! ప్రతిజీవికి కాలసర్ప మునుక్షణము వేయిపడగలతో కాటువేయుటకు ముందుకు జరుగుచు

వచ్చుచునే యుండును. ఇది యెవరికిని దప్పదు. మానవజన్మను సార్థక పరచుకొనవలెను దీపమున్నప్పుడే యిల్లు చక్కబెట్టుకొనవలెను. పోయేనాడు వెంబడిరాదు పుచ్చిన వక్కైన ఇందాకటికంటె నిప్పటి కాలాలసర్ప మింకను మనముందునకు జరిగివచ్చినదను నిజము దెలిసికొనవలెను. అట్లు తెలిసికొన్నాడుకనుకనే ఆదిశంకరులు "తత్త్వమసి" "అహంబ్రహ్మాఽస్మి" అని చెప్పుకొని వచ్చినను.

"భజ గోవిందం భజ గోవిందం
గోవిందం భజ మూఢమతే!
సంప్రాప్తే సన్నిహితే కాలే
నహి నహి రక్షతి డుకృంకరణే"

అని బోధించినారు, రామానుజులు తిరుమంత్రమును అబాల గోపాలమునకు బందుబాటు చేసినారు. త్వరపడుడని హెచ్చరించినారు.

"యదహరేవ విరజే
త్తదహరేవ ప్రవ్రజేత్"

అని వేదము కూడ చెప్పుచున్నది. ఒకసారి సందర్శించి కీర్తించి యనుభవించిన ఆక్షేత్రమహిమ ఆక్షేత్రపుబనికి ఆభగవన్మూర్తి ఆప్రదర్శనము స్మరణమాత్రముతో మనమనస్సునకు మరలకనబడి అనుభవమునకు వచ్చుచుండును, మాహాత్మ్యము విన్నవారికి చూడ వలెనను నుత్సాహము కలుగును. కొన్నింటిని జూచినవారి కింకను జూతమను అభిరుచి కలుగును.

"శ్రీశైలం కరిశైల మంజనగిరిం
తార్క్ష్యాద్రి సింహాచలం
శ్రీకూర్మం పురుషోత్తమం చ
బదరీనారాయణం నైమిశం
శ్రీమద్ద్వారవతి ప్రయాగ మథురా
ఽయోధ్యా గయా పుష్కరం

సాల్గ్రామగిరిం నిషేవ్య రమతే

రామానుజోయం మునిః"

అని శిష్టాచార్యులు స్మరణమాత్రము చేతనే ఆయాక్షేత్రములు తీర్థములు సేవించుచున్నట్లే భావించి ఫలముబొందుచున్నారు. కలియుగములో భగవన్నామ స్మరణవల్లనే మోక్షము కలుగునని కలిసంతర ణోపనిషత్తులో చెప్పబడియున్నది.

"కలౌ సంకీర్త్య కేశవమ్"

"శోక-మోహ వినిర్ముక్తో

విష్ణుం ధ్యాయ న్నసీదతి" (ఆత్మప్రబోధము)

అట్లు భగవన్నామ సంకీర్తనమువల్ల మోక్షమొందిన భగవద్భక్తులకథలు వినుచున్నాము. శ్రీకృష్ణచైతన్యుడు నామదేవ్ జ్ఞానదేవ్ కబీరు రామదాస్ సూరదాస్ తులసీదాస్ ఇంకా ఇంకా ఎందరో మహానుభావు లున్నారు. వీరాధునికులు తత్పూర్వ భాగవతోత్తములు ప్రసిద్ధులున్నారు.

"ప్రహ్లాద నారద పరాశర పుండరీక

వ్యాసాంబరీష శుక శౌనక భీష్మ దాల్భ్యాన్

రుక్మాంగ దార్జున వశిష్ఠ విభీషణాది

పుణ్యా నిమాన్ పరమభాగవతా న్స్మరామి" వీరు.

ద్వైతాద్వైత విశిష్టాద్వైత మతాలు మూడును మన దక్షిణ భారతములోనే యేర్పడ్డవి. శైవభక్తులను నాయనార్లందురు పెరియ పురాణములో అరువది ముగ్గురు నాయనార్ల చరిత్రలున్నవి. దాక్షిణాత్య వైష్ణవభక్తులను అళ్వారు లందురు. వీరితో పన్నిద్దరు ప్రసిద్ధులు. వీరిచరిత్రలు శ్రీసూక్తులుకూడ ఆచార్య సూక్తిముక్తావళి గ్రంధములో నున్నవి. వీరందరు చారిత్రక పుణ్యపురుషులేకాని కల్పితులుగారు. నమ్మాళ్వారు సామవేదసారమైన "తిరువాయిమొళి" వ్రాసినారు.

సుందరమూర్తినాయనారు నూటొక్క పదిహాముల గ్రంథము వ్రాసినారు. ఇట్లే వారువారు వ్రాసిన గ్రంథము లిప్పటికి నున్నవి. ఆగ్రంథాలలోనున్న నదులు పర్వతాలు పట్టణాలు రాజులు కోవెలలు సంస్థలు సాంప్రదాయా లిప్పటికి ప్రసిద్ధిచెందియే యున్నవి, కాబట్టి ఆభక్తులు నిజముగా బుట్టి నామసంకీర్తనలచే భగవత్కటాక్షమును బొంది, తాముతరించి యితరుల దరింపజేసినవారే.

పాలకురికి సోమనాథుని తుమ్మెదపదాలు వాలేకుపదాల వంటివి శైవములు. తాళ్ళపాక అన్నమాచార్యుల శృంగారతిరు నామసంకీర్తనల వంటివి వైష్ణవములు. ఈశైవవైష్ణవ సాంప్రదాయములు దాక్షిణాత్యము లైనను ఆంధ్రదేశమునకే కాదు భారతదేశమంతటికిని బాకిన వనవచ్చును. ఇప్పటికిని దివ్యస్థలములుగా జేయబడిన వైష్ణవాలయములలో ఆపన్నిద్ద రాళ్వారులు నుందురు, కొన్ని శైవదేవాలయములలో నాయనార్లుందురు.

ఒకప్పుడు కొందరి మూఢభక్తినిష్ఠ పరాకాష్ఠచెంది ముదుతు లోకమున బడినది.

"పాతకు లాళ్వార్వైత్రులు
నీతి నెరుంగుదురె ?"

"శివుని గొలువనివారు
మానిసి గాడ్దియలు"

"వైష్ణవులు మృణ్మయ
శృంగాల పశువులు"

"భస్మముఖము గనబడిన
సచేల స్నానము చేయవలెను"

"పెద్దపులి తరుముకొని వచ్చినను
శివాలయములోనికి జొరబడరాదు."

అన్నదాకా వచ్చినది పాపము శమించుగాక. పాపము, వారిని వారిమాటలను "సహా నిందా న్యాయ"ప్రకారము సాత్విక భక్తులైనవారు "శివశివ" అనియో, "హరిహరి"యనియో వదలివేయుట మంచిది. తానుకొల్చుదేవుని దేవతలందరికంటె గొప్పవాడని చెప్పుటకై ఇతరదైవములను క్రిందుపరచి నిందించుట నిందకాదు అననదే సహానిందా న్యాయము.

భూషణములు చెవులకు బుధ
తోషణము లనేకజన్మ దురితౌఘ విని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు గరుడగమను గుణభాషణముల్"

(భాగవత)

ఒకసారి నారదమహర్షి భగవంతుని "ఓ భగవంతుడా! నీవు నికరముగా నెక్కడనుందువని సెలవీయుమని యడుగగా ఆభగవంతుడు నేను వైకుంఠములోనుండను యోగుల హృదయములోనుండను. సూర్యమండలమునందు నుండను. నాభక్తులు నన్నుగూర్చి యెక్కడ గానము చేయుచుందురో యక్కడనుందును.

"నాహం వసామి వైకుంఠే,
న యోగిహృదయే రవౌ
మద్భక్తా యత్ర గాయంతి
తత్ర తిష్ఠామి నారద!" అన్నాడట.

సత్యహరిశ్చంద్ర కథ యెవరికి తెలియదు! చలనచిత్రములో మరలమరల చూచుచు మనుకొనుదు మరలమరల మనకు నాటకీయరక్తి కలిగి, అందులోని శృంగారాది రసాలు అనుభవమునకు వచ్చుచుండును, తెల్లనిదితెర యనితెలియును, దానిపై బడునది కాంతి యని తెలియును, తెరవెనుకకు తీగెలగుండా ధ్వనివచ్చుచుండు నని తెలియును. కాని మనయింద్రియములు ఆకథ అప్పుడప్పుడే జరుగుచున్నట్లు మన

మనస్సునకు రక్తి కల్గించుచుండును. అట్లే ఆ పెరుమాళ్ళు గరుడాళ్వారు మీద తిరువీధులకు వేంచేసి సేవసాయించుచుండగా భక్తు లెందరో పరమానందముగా సేవించుకొనుచుందురు. పార్వతీపరమేశ్వర్లు నంది వాహనారూఢులై ఊరేగుచు వచ్చినచో, స్త్రీపురుష బాలాలగోపాలము మంగళహారతు లిచ్చుచుందురు. అవి విగ్రహా లనెడిధ్యాస యుండదు. పరమాత్మనుగానే భావించుచుందురు. ఆయర్చావైభవమును దిలకించుచు భగవదానంద పరవశులై పోవుదురు. ఐహికమైన పను లెన్నిచంపుకొని పోవుచున్నను దారినిబోవువారుకూడ చెప్పులు టోపీలు తలగుడ్డలు తీసి భక్తితో నమస్కరించి శఠకోపము పుచ్చుకొని కాన్కలువేసి తీర్థప్ర సాదమునొంది మరి వెళ్ళుచుందురు. ఆత్మార్పణముచేసి వెళ్ళు చుందురు.

ఆయాక్షేత్రాలలో దేవస్థానములందు నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవములు బ్రహ్మోత్సవములును జరుగుచుండును. వానిని దర్శించి ఆనందమనుభవించి తరించవలెనని యువ్విళ్ళూరచుందుము. పనిగట్టుకొని శ్రీశైలము శ్రీరంగము తిరుపతిమున్నగు దివ్యదేశములు సందర్శించుచు వచ్చుచుందుము. ఇవన్నియు అర్చా రూపము లున్న దేవాలయాలవల్లనేకదా లభించునది. భగవంతుడు మనకు కరణకళేబరము లిచ్చినది, మనమూన్నాళ్ళ ముచ్చటకోసమేనా? ఐహిక భోగాలే పరమార్థమా! అన్నము తినుటకోసమే బ్రతుకుచున్నామా? ప్రహ్లాదుడేమన్నాడు!

"కమలాక్షు నర్చించు-కరములు కరములు
శ్రీనాథు వర్ణించు - జిహ్వ జిహ్వ
సురరక్షకుని జూచు-చూడ్కులు - చూడ్కులు
శేషశాయికి మ్రొక్కు-శిరము శిరము
విష్ణు నాకర్ణించు. వీనులు వీనులు
మధువైరి దవిలిన-మనము మనము

భగవంతు వలగొను_పదములు పదములు
పురుషోత్తముని మోపి_బుద్ధిబుద్ధి
దేవదేవుని జింతించు_దినము దినము
చక్రహస్తుని బ్రోకటించు_చదువు చదువు
కుంభినీధవు జెప్పెడి - గురుడు గురుడు
తండ్రి! హరిజేరు మనియెడి_తండ్రి తండ్రి"

మన కరచరణాద్యవయవా లన్నియు భగవత్సేవలోనే ప్రాల్గొనుచుండవలెను. ఇట్టి యారాధనకు సగుణసాకారరూపములో నున్న విగ్రహములే యుపకరించును. సర్వాత్మనా భగవద్భావనతో నుండుటయే మోక్షసాధనము.

# 2. నారాయణుడే పరతత్త్వము

శ్రీమ జ్జగద్గురు శ్రీరామానుజ సాంప్రదా యాచార్యులగు శ్రీరాఘ వాచార్య స్వామివారు, కల్యాణపత్రికలోని "ఉపనిషదంక"కు మంగళా శాసనము చేయుచు, వ్రాసిన వ్యాసముయొక్క సారాంశము వినుడు!

అనంతము అపౌరుషేయమునగు వేదవాఙ్మయముయొక్క జ్ఞానకాండమే ఉపనిష త్సాహిత్యము. దీనియాధారముతో అధ్యాత్మ వాదులు.

"త త్కర్మ య న్నబంధాయ,
సా విద్యా యా విముక్తయే."

ఏది బంధనము గల్గింపదో అదికర్మ; ఏది బంధనము నుండి ముక్తిగల్గించునో అది విద్య" అని చెప్పిరి. మహర్షు లీవిద్యాప్రకాశము లోనే అనంతము సచ్చిదానందమునగు పరబ్రహ్మముయొక్క సాక్షా

త్కారము బొందిరి; ఇతరులను బొందించిరి. ఈవిద్యనే బ్రహ్మవిద్య యని. పరవిద్యయనియు జెప్పిరి బ్రహ్మమును బొందినవారికి, బ్రహ్మమునకునుగల సంబంధమునుగూడ, స్పష్టపరచిరి. ప్రతిపాదన పద్ధతిలో విశేషముగా దెలియదగిన దానిని, పరంపర మొదలగు భేదము లచే, స్వాభావికముగా నతడనేక రూపములు పొందియుండు విషయ మును స్పష్టపరచిరి.

అవి వేర్వేరగు నుపనిషత్తులలో, ఒకే యుపనిషత్తులోని వివిధ భాగములలోను, గ్రహింపబడి, సాధకులకు బ్రత్యక్ష మగుచున్నవి. అయినను, బ్రహ్మవిద్యయొక్క వివిధరూపముల లోపలనున్న స్వరూప గతైకత్వము మాత్రము, లేచిపోలేదు. అంతేకాక. ఐక్యత సుస్థిరమై కూడ నున్నది.

దీని గొప్పతన మేమనగా, మీమాంసకులు ఈయన్ని బ్రహ్మ విద్యలలోని బ్రహ్మముయొక్క వివిధరూపములను సమన్వయించు కొన్నారు. ఈ పద్ధతి నాశ్రయించి. బ్రహ్మసూత్రకారుడు ప్రముఖమైన బ్రహ్మవిద్యలను ముప్పదిరెండింటిని చర్చించినాడు. మరియు వాని సామరస్యమును గూడ వివేచించినాడు. అచర్చయే బ్రహ్మసూత్రముల రూపముగా నున్నది. బ్రహ్మసూత్రములను వేదాంతసూత్రములనియు, ఉత్తర మీమాంస యనియు నందురు.

సద్విద్య మున్నగు ముప్పదిరెండు విద్యలను హృదయంగమము చేసికొన్నమీదట, పరబ్రహ్మముయొక్క స్వరూప రూప గుణ విభ వైశ్వర్యాదులకుసంబంధించిన సందేహములన్నింటికిని, సమాధానములు దొరకును. సగుణ-నిర్గుణములకు, భేద-అభేదములకు, ద్వైత-అద్వైత ములకు నిత్యవిభూతి-లీలావిభూతులకు అన్యోన్యము గలుగు సమస్యలను ఇక్కగా బరిష్కరించుకొనవచ్చును, అయినను వేర్వేరుబ్రహ్మవిద్య లలో, పరబ్రహ్మముయొక్క వేర్వేరు నామకరణములలోను బ్రహ్మ విద్యా మూలస్వరూపములోనుగూడ సందేహముల కవకాశము గలుగవచ్చును.

అందుకొరకే, శేషావతారులగు శ్రీరామానుజులు బ్రహ్మసూత్ర ములలోని "లింగభూయస్త్వాధికరణమున", తైత్తిరీయోపనిషత్తుయొక్క నారాయణీయమును గుల్లేఖించు సందర్భములో

"పరవిద్యాసు, అక్షర శివ శంభు
పరబ్రహ్మ పరంజ్యోతి పరతత్త్వ
పరమాత్మాది నిర్దిష్టం, ఉపాస్యం,
వస్తు; ఇహ తైరేవ శబ్దై, అనూద్య,
తస్య నారాయణత్వం విధీయతే"

బ్రహ్మవిద్యలలో అక్షర. శివ-శంభు - పరబ్రహ్మ - పరంజ్యోతి - పరతత్వ-పరమాత్మ అనేశబ్దములు వచ్చియున్నవి ఆశబ్దముల కీనారా యణానువాకమందు, ఉపాస్యవస్తువగు పరతత్వమును నిర్దేశించుచు, అవన్నియు నారాయణునే తెల్పుచున్న వని నిర్ణయించినారు.మరియు,

"అతో వాక్యార్థ జ్ఞానా దన్య దేవ
ధ్యా నోపాసనాది శబ్దవాచ్యం జ్ఞానం.
వేదాంత వాక్యై ర్విధిత్సితమ్"

బ్రహ్మవిద్యలవల్ల వచ్చెడి జ్ఞానమును వాక్యార్థజ్ఞానము వరకే పరిమితము చేయకుండ దానిని ధ్యానము - ఉపాసనము మొదలగు శబ్దములచేతగూడ జెప్పదగినదని రామానుజులు నిర్ణయించినారు. ఈవిధమైన నిర్ణయము నకుగూత (1) పాంచరాత్రాగమము, (2) భగ వద్గీత (3) బోధాయన (4) టంక (5) ద్రవిడ అచార్యులయొక్క పరంపరాబలమును ప్రాప్తించినది. పాంచరాత్రాగమము జ్ఞానకాండను ఆరాధ్యపరకముగా, మరి కర్మకాండను ఆరాధనాపరకముగాను దెల్పి, భగవదారాధనములో సంపూర్ణముగా వేదవాఙ్మయమును వినియో గించెను.

అదేవిధముగా గీతాచార్యుడను జ్ఞాన కర్మానుగ్రహీత భక్తి యోగము నుపదేశించి, జ్ఞానకాండను ఉపాసనా రూపముగా నిర్ణ యించెను.



సర్వకారణకారణుడు శ్రీమన్నారాయణుడు

ఆవిషయములో బోధాయనఋషి పరంపరకూడ, కర్మమీమాంస–దైవమీమాంస–బ్రహ్మమీమాంసలను సమ్మేళన మొనర్చి, సర్వకర్మ సమారాధ్యుడు సర్వదేవాంతర్యామియునగు పరబ్రహ్మము యొక్క ఉపాసనయే పరమపురుషార్థ సాధనముగా నిర్ణయించి, బ్రహ్మమీమాంసయొక్క ప్రాధాన్యమును స్థాపించినది.

ఈవిధముగా బ్రహ్మవిద్యలయొక్క మౌలికమైన ఉపాసనాస్వరూపము, సాధ్యభక్తియే యని తెలిసికొన్న మీదట, బ్రహ్మవిద్యల మూలస్వరూపములం దంతర్భూతముగానున్నది సిద్ధభక్తియే అను సందేశమును భగవద్రామానుజులు మనకిచ్చినారని తేటతెల్లమగును.

శరణ్యమైన పరమతత్త్వము యొక్క మాహాత్మ్యరూపముగా ప్రతియొక బ్రహ్మవిద్యలోను సిద్ధభక్తియొక్క ఛాయ కనబడుచున్నను, ప్రత్యేకముగా న్యాసవిద్య తైత్తిరీయ, శ్వేతాశ్వతరోపనిషత్తుల రూపములో నుండి, ఆసిద్ధభక్తి స్వతంత్ర స్థానము కల్గికూడ నున్నది.

ఇది 32 బ్రహ్మవిద్యలతో దులదూగుటయేకాక ఒక ప్రత్యేక వైలక్షణ్యముగూడ కలిగి యున్నది. ఆవైలక్షణ్యము న్యాసవిద్య యగుటే. పరమరహస్యతమమైన యిది శరణాగతి మార్గము. దీనియందు పరమపురుషుని కృపాసహకారమువల్ల సాధకుడు కృతార్థుడు కృతకృత్యుడు నగుట కవకాశమున్నది. న్యాసవిద్యకాక మిగిలిన బ్రహ్మవిద్యలన్నియు బ్రహ్మమును ప్రాప్తింపజేయు లక్షణము మాత్రము కలవి. న్యాసవిద్య పరబ్రహ్మముయొక్క కటాక్షముచేత నాతనిని బొందు సౌకర్యము గూడ కల్గియున్నది. ఇది సాధకులోని యన్నిసంకటములను దొలగించి అకించనుడు అనన్యగతికుడునగు సాధకుని స్వయముగా పరబ్రహ్మమును చేర్చును.

# 3

## 32 బ్రహ్మవిద్యలు

శ్లో॥ "సద్వి, ద్యానంద, శాండిల్య, ప్రా, ణేంద్ర ప్రాణ నామకాః,
అంతరాదిత్య, భూమాఖ్యే, నాచికేతస నామకా,
గాయత్రీ జ్యోతి, రాకాశే, చాంతర్య, ఉపకోసలే,
వైశ్వానర, రాక్ష. రాంగుష్ఠప్రమితాః, గహరాక్షరా,
అజ సరీర, బాలా", మైత్రే యీ, మధుసంజ్ఞకాః,
ప్రణవోపాస్య పరమపురుష, సంవర్గ నామకే,
దేవోపాస్యజ్యోతి, రీశే, ఆదిత్యస్థాహ రాహ్వయా,
అక్షిస్థాహన్నామకా చ, పర్యోష్ట్రకపాలికా,
గార్యక్షరా చ, పంచాగ్ని విద్యా, పురుషనామకః,
విశ్వ వ్యాహృతిదేవాఖ్యా, బ్రహ్మ రుద్రాది దేవకా,
బ్రహ్మవిద్యా శ్చ ద్వాత్రింశ న్మఖ్యా ఉపనిషత్స్వహి."

1. సద్విద్య :- పరమాత్మ తన సంకల్పానుసారముగా సర్వులకు సర్వమునకును గారణమైయున్నాడని, ఈసద్విద్య తెలుపుచున్నది,

2. ఆనందవిద్య :- పరమాత్మ కల్యాణ గుణాకరుడు వైభవ సంపన్నుడు ఆనందమయుడు నని, ఈయానందవిద్య తెలుపుచున్నది.

3. శాండిల్యవిద్య :- ప్రతిపదార్థముయొక్క సత్తా స్థితి యత్నము అతని యధనమై యున్న దని శాండిల్యవిద్య తెలుపుచున్నది.

4. ప్రాణవిద్య :- పరమాత్మ చరాచరములకును ప్రాణమైనవాడని ఈప్రాణవిద్య తెలుపుచున్నది.

5. ఇంద్రప్రాణవిద్య :- పరమాత్మ యింద్రుడు ప్రాణము మొదలగు చేతనాచేతనములకు ఆత్మయైనవాడు, అని యీయింద్రప్రాణవిద్య తెలుపుచున్నది.

6. అంతరాదిత్యవిద్య :- ఆతడు పుండరీకాక్షుడని, తెలుపుచున్నది.

7. భూమవిద్య :- అతడనంతైశ్వర్య సంపన్నుడని, యీభూమవిద్య తెలుపుచున్నది.

8. నాచికేతసవిద్య :- పరమాత్మయందు సమస్తప్రపంచమును లీనముచేసికొను సామర్థ్య మున్నదని, ఈ నాచికేతసవిద్య తెలుపుచున్నది.

9 గాయత్రీజ్యోతిర్విద్య :- పరమాత్మ ప్రకాశించును వని, గాయత్రీ జ్యోతిర్విద్య తెలుపుచున్నది.

10. ఆకాశవిద్య :- పరమాత్మ నామరూపరహితుడై అందరకు నన్నింటికిని ప్రకాశకుడుగా నున్నాడని, ఈ ఆకాశవిద్య తెలుపుచున్నది.

11. అంతర్యామివిద్య :- ప్రపంచము పరమాత్మని శరీరమని, ఈఅంతర్యామివిద్య తెలుపుచున్నది.

12. ఉపకోసలవిద్య :- పరమాత్మని నివాసమైన స్థానము నేత్రమందున్నదని, ఈఉపకోసలవిద్య తెలుపుచున్నది.

13. వైశ్వానరవిద్య :- ద్యులోకము అంతరిక్షము మొదలగువానికి అంగిగా నేర్పడియున్నవాడు వైశ్వానరుడని, యీవైశ్వానరవిద్య తెలుపుచున్నది.

14. అక్షరవిద్య:- పరమాత్మని విరాడ్రూపము యొక్క కల్పనయందు అగ్ని మొదలైనవి అంగములై యుండు నున్నవని, యీఅక్షరవిద్య తెలుపుచున్నది.

15. అంగుష్ఠ ప్రమితవిద్య :- పరమాత్మ అంతర్యామి రూపముగా అందరి హృదయములందు నున్నాడని, ఈ అంగుష్ఠప్రమితవిద్య తెలుపుచున్నది.

16, దహరవిద్య :- పరమాత్మ సర్వాధారుడని, ఈ దహరవిద్య తెల్పుచున్నది:

17. అజాశరీరకవిద్య :- పరమాత్మ ప్రకృతితత్త్వమునకు నియంత యని, ఈ అజాశరీరక విద్య తెలుపుచున్నది.

18. బాలాకివిద్య:- ఈ సమస్త జగత్తు పరమాత్మయొక్క కార్యమని, ఈబాలాకివిద్య తెల్పుచున్నది.

19. మైత్రేయీవిద్య :- పరమాత్మను సాక్షాత్కార పరచుకొనుట మోక్షసాధన మని ఈమైత్రేయీవిద్య తెలుపుచున్నది

20 మధువిద్య :- పరమాత్మ వసు-రుద్ర-ఆదిత్య-మరుత్ సాధ్యుల యొక్క ఆత్మరూపములో నుపాసింపదగిన వాడని, ఈమధువిద్య తెల్పుచున్నది.

21. ప్రణవోపాస్య పరమపురుష విద్య :- పరమాత్మ ముక్తపురుషులకు భోగ్య మైనవాడని, ఈ ప్రణవోపాస్య పరమపురుషవిద్య తెలుపుచున్నది

22. సంవర్గ విద్య :- అధికారానుగుణముగా పరమాత్మ అందరకు నుపాస్యుడని, ఈసంవర్గవిద్య తెలుపుచున్నది.

23 దేవోపాస్యజ్యోతిర్విద్య :- పరమాత్మ సర్వదేవతలకు నుపాస్యుడని యీ దేవోపాస్య జ్యోతిర్విద్య తెలుపుచున్నది.

24. ఈశావాస్యవిద్య :- కర్మసహిత ఉపాసనాత్మక జ్ఞానము ద్వారా, పరమాత్మ ప్రాప్తించునని, ఈ ఈశావాస్యవిద్య తెల్పుచున్నది.

25. ఆదిత్యస్థాఽహార్నామకవిద్య :- పరమాత్మ ఆదిత్య మండల మందున్నాడని, ఈ ఆదిత్యస్థాఽహార్నామకవిద్య తెలుపుచున్నది.

26. అక్షిస్థాఽహార్నామకవిద్య :- పరమాత్మ రూపము దివ్యమని, యీ అక్షిస్థాహార్నామకవిద్య తెలుపుచున్నది.

27. ఉషస్తి-కహోల విద్య :- ఆపరమాత్మను పొందు విషయము లోని ఉపాసనకు భోజనాది విషయక నియమము లనివార్యము లని యీ ఉషస్తికహోలవిద్య తెలుపుచున్నది.

28. గార్గ్యక్షరవిద్య :- పరమాత్మ నియంతయని, ఈ గార్గ్యక్షర విద్య తెలుపుచున్నది.

29 పంచాగ్ని విద్య :- మనము సంసార బంధనమునుండి ముక్తి నొందుట పరమాత్ముని యధీనములో నున్నదని, ఈ పంచాగ్ని విద్య తెలుపుచున్నది.

30. పురుషవిద్య :- ఆపరమాత్మ పరమపురుషు డని, ఈ పురుషవిద్య తెలుపుచున్నది.

31. వ్యాహృతి శరీరక విద్య :- ఆపరమాత్మ వ్యాహృతులయొక్క ఆత్మయు, మంత్రము [illegible]నని, ఈ వ్యాహృతి శరీరక విద్య తెలుపుచున్నది.

32. ద్రుహిణ రుద్రాది శరీరక విద్య :- బ్రహ్మ రుద్రాది దేవతలకును అంతర్యామి యగుటచేత ఆ యా దేవతోపాసనల చేత గూడ ఆపరమాత్మను పొందవచ్చు నని, ఈ ద్రుహిణ రుద్రాది శరీరకవిద్య తెలుపుచున్నది.

## 1. సద్విద్య :- ఛాం॥ 6-2-1,2,3,4. 6-8-2

"పరమాత్మ తన సంకల్పానుసారముగా సర్వమునకు సర్వులకును గారణమై యున్నాడని ఈ విద్య తెలుపుచున్నది.

ఉద్దాలక మహర్షి తనకుమారుడగు శ్వేతకేతునికి నిట్లుపదేశించెను.

మూలమ్॥ "స దేవ సో మ్యేద మగ్ర ఆసీ దేక మే వా-
ద్వితీయం, తద్ధైక ఆహు రసదే వే ద మగ్ర
ఆసీ దేకమే వా ద్వితీయం.

=సౌమ్యుడా! శ్వేతకేతు! ఈ చేతనాచేతనాత్మకమై ప్రపంచము ఈవిధముగా సృష్టింపబడకపూర్వము ఒక అద్వితీయమగు సత్తుగానే (పరమాత్మగానే) అయియుండెను. కొందరు "పూర్వము ఒక అద్వితీయమైన అసత్తుగానే అయియుండెను

మూ॥ తస్మా దసతః సజ్జాయత కుతస్తు ఖలు సోమ్యేవగ్ం స్యా దితి హోవాచ, కథ మసతః సజ్జాయే తేతి॥

=అ అసత్తు నుండి "సత్" (ఉన్నది ప్రపంచము) పుట్టినది" అని చెప్పుచున్నారు. సౌమ్యుడా ఇదెట్లుజరుగు ? (అసత్తు) లేని దాని నుండి ఉండునది పుట్టుటెట్లు జరుగును! అందుకని, ఇక్కడ అసత్తనగా శూన్యమని అర్థము చెప్పరాదు. కార్యపదార్థము పుట్టకపూర్వము కారణము ఏరొక ఆకారముగా లేకగా నుండునుగావున, అసత్తు అని యును గొందరు చెప్పుదురు. అది అసలే లేనిదికాదు. ఉన్నదే. కావున ఇక్కడ సత్ అన్నను అసత్ అన్నను ఒక్కటే.

మూ॥ "సత్త్వేవ సోమ్యేద మగ్ర ఆసీ దేకమే
వాద్వితీయం. తదైక్షత బహుస్యాం
ప్రజాయే యేతి. త త్తేజోఽసృజత॥"

=సృష్టికిపూర్వము నామ రూప విభాగానర్హమైన ప్రపంచముతో

గూడియున్న పరమాత్మ, స్వయముగా తాను నామరూప విభాగములు గల ఈప్రపంచముగా నేర్పడినాడు (అని అర్థము చెప్పుకోవలెను. నదేవేద=కారణరూపమగు బ్రహ్మమే ఈకార్యభూతమైన ప్రపంచము. అద్వితీయం=సర్వశక్తిగలదిగాన ఇతర నియామకుని సహాయమపేక్షింపనిది. తదైక్షత బహుస్యాం=అది నేను తేజస్సుమొదలుగా వివిధ చిత్రవిచిత్ర స్థావరజంగమ విశిష్టమగు ప్రపంచముగా నగుదునని సంకల్పించి, ఈ ప్రపంచముగానైనది. కావున, కార్యభూతమగు ప్రపంచము, పరమకారణుడగు పరబ్రహ్మముకంటె వేరుకాదు. సదేవేదమగ్ర ఆసీత్ =సృష్టికి పూర్వమీప్రపంచము ఉన్నదే. తద్ధేదంతర్హి =ప్రపంచము సృష్టికిపూర్వము నామరూపాలతో స్పష్టముగానిదై, సృష్టిసమయములో నామరూపాలతో స్పష్టమైనది చేయబడెను. సూక్ష్మచిదచి ద్విశిష్టమగు బ్రహ్మము, స్థూల చిదచిద్విశిష్టమగు బ్రహ్మముగా నేర్పడినాడని భావము) అట్టి సద్రూపపరమాత్మ నేను బహుగా నగుదును. అనేకవిధములుగా బుట్టుదును అనిసంకల్పించి తేజస్సును (=అగ్నిని) బుట్టించెను.

మూ॥ "తత్తేజ ఐక్షత బహుస్యాం ప్రజాయే

యేతి త దపోఽసృజత।

తస్మా ద్యత్ర క్వచ శోచతి తేవా

పురుష స్తేజస ఏవ తదధ్యాఽఽపోజాయంతే।

=అన్నద్రూప పరమాత్మ ప్రేరణచేతనే ఆతేజస్సు నేను బహుగా నగుదు నని సంకల్పించి జలమును బుట్టించెను. ఆతేజస్సునుండి జలము బుట్టించె.గావుననే లోకములో మనుష్యుడు సంతాపము బొందినప్పుడు తేజస్సంయోగము వలననే, అతని శరీరమునుండి చెమట (=జలము) ఊరుచున్నది.

మూ॥ "తా ఆప ఐక్షంత బహ్వ్యస్స్యామ
ప్రజాయేమహీతి, తా అన్న మసృ
జంత। తస్మా ద్యత్ర క్వచ వర్షతి
తదేవ భూయిష్ఠ మన్నం భవ,
త్యద్భ్య ఏవ తదధ్యన్నాద్యం జాయతే।"

=అజల మతని ప్రేరణచేతనే నేను బహువాననగుదు నని సంక ల్పించి అన్నరూపమైన భూమి ని బుట్టించెను. కావుననే వర్షముకురిసిన భూములందు అన్నము పుట్టుచున్నది. జలమునుండియే అన్నాది పదార్థములు పుట్టుచున్నవి. అట్లు తనసంకల్పముచేత (తేజోబన్నముల నుండి.) అగ్నిజలభూము లనుండి యేర్పడి, శరీరములలో

మూ॥ "అనేన జీవేన ఆత్మ నా అనుప్రవిశ్య
నామరూపే వ్యాకరవాణి త త్త్వ మసి శ్వేతకేతో!

="జీవశరీరుడుగాను ప్రవేశించి నామరూపములను ప్రకటింతు" నని సంకల్పించి, పరమాత్మ బ్రహ్మదేవుని మొదలుగా స్థావర పదా ర్థములవరకును జరాయుజ, అండజ, స్వేదజ, ఉద్భిజ్జము లను భూత ములను వారివారి కర్మల కనుగుణమైన శరీరములు గలవానిగా, ఆయా శరీరముల కనుగుణమగు నామధేయములు గలవానినిగా జేసెను. క్రమముగా చరాచరాత్మక ప్రపంచ మేర్పడినది. ఓశ్వేతకేతూ! ఆ చిదచి ద్విశిష్టమగు పరమాత్మయే చిత్ (ఆత్మ) అచిత్ (శరీరము)లవాధారు డైన పరమాత్మను గూడి యున్న నీవు సుమా! యని ఉద్దాలకుడు శ్వేత కేతువున కుపదేశించెను.

## 2. ఆనందవిద్య :— తై॥ బ్ర॥ 1,5,6,7 అనువాక.

"పరమాత్మ కల్యాణగుణ కరుడు, వైభవసంపన్నుడు, ఆనంద మయుడు"నని ఆనందవిద్య తెలుపుచున్నది.

మూ॥ "బ్రహ్మవి దాప్నోతి పరం, త దేషాభ్యుక్తా
సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ యోవేద
నిహితం గుహాయాం పరమే వ్యోమన్,
సోఽశ్నుతే సర్వాన్‌కామాన్ సహ బ్రహ్మణా విపశ్చి తేతి

బ్రహ్మమునెరిగినవాడు బ్రహ్మమును బొందును, ఈవిషయమే వివరముగా దెల్పబడుచున్నది. బ్రహ్మము సత్యమయినది, జ్ఞాన స్వరూపమైనది, సర్వదేశ సర్వకాలములందు నుండునది. పరమవిశుద్ధాకాశముననుండ మగూడ నన్నిప్రాణుల హృదయగుహయందు దాగియున్న యాబ్రహ్మము నెవడెరుంగునో, వా డావిజ్ఞానస్వరూపుడగు బ్రహ్మముతో సహా, సమస్త భోగముల ననుభవించును. ఇచట పరమాత్మ ప్రాప్యముగను, సర్వజ్ఞుడనియు దెలుపబడినది.

TIRUPATI
4533

మూ॥ "తస్మా ద్వా ఏతస్మా దాత్మనః ఆకాశ
స్సంభూతః। ఆకాశా ద్వాయుః, వాయో
రగ్నిః, అగ్నే రాపః। అద్భ్యః పృథివీ,
పృథివ్యా ఓషధయః। ఓషధీభ్యోఽన్నం।
అన్నా త్పురుషః। సవా ఏష పురుషో ఽన్నరసమయః।"

ఆబ్రహ్మమునుండి మొదట ఆకాశతత్వము పుట్టెను. ఆకాశము నుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలము, జలము నుండి భూమితత్వముపుట్టెను. భూమినుండి ఓషధులు పుట్టెను. ఓషధుల నుండి అన్నముపుట్టెను. అన్నమునుండియే యీమనుష్యశరీరము పుట్టెను. మనుష్యశరీరము అన్నరసమయమైనదే

ఈ అన్నమయ కోశమందు ప్రాణమయ కోశము, ప్రాణమయ కోశమందు మనోమయకోశము, మనోమయకోశమందు విజ్ఞానమయ కోశ మున్నది.

మూ॥ "విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేఽపి చ"

విజ్ఞానముగల జీవాత్మయే యజ్ఞాది పుణ్యకర్మల విస్తారముగ జేయును. వ్యవసాయాది లౌకికకర్మలును చేయును.

మూ॥ "తస్మా ద్వా ఏతస్మా ద్విజ్ఞానమయా
దన్యోంతర ఆత్మ ఆనందమయః తే నైషపూర్ణః।

అట్టి విజ్ఞానమయ జీవాత్మ కోశముకంటె వేరై దానికిని లోన నుండు ఆత్మ ఆనందమయ పరమాత్మ. ఈపరమాత్మతో జీవాత్మ నిండియున్నాడు. అన్నాదుల కంతర్యామిగా నున్న పరమాత్మయే ఈజీవు ని[illegible]అంతర్యామిగా నున్నాడు. కావుననే పరమపురుషుడు సర్వాంతర్యామి.

మూ॥ "సో[illegible]కామయత, బహుస్యాం ప్రజాయేయేతి
స తపో తప్యత। స తప స్తప్త్వా, ఇదం
సర్వ మసృజత యదిదం కించ।"

ఆపరమాత్మ తానసేకవిధములుగా బుట్టి ఎక్కువగా నగుదునని సంకల్పించెను. అతడు తపించెను. అత డట్లుబాగునాతపించి ఊతనబడుచు దెలియబడుచున్న జడచేతనాత్మకమగు ప్రపంచము నంతయును సృజించెను. ఇవే పరమాత్ముని సత్యసంకల్పము జగదేక కారణత్వము నను కల్యాణగుణములు.

మూ॥ "రసో వై సః। రసగ్ం హ్యేవాయం లబ్ధ్వా
ఆనందీ భవతి। కో హ్యేవాన్యాత్ కః ప్రాణ్యాత్
యదేషఆకాశ ఆనందో నస్యాత్। ఏష
హ్యేవానందయాతి"

తనను స్వయముగా త్రివవం రూపముగా జేసికొన్న అపర మాత్మయే రసస్వరూపుడు (అని దమియుడు). ఇతడే నిజమగు నానందము జీవాత్మ ఈయానందమును బొందియే ఆనందయుక్తుడగును. ఈ యానంద స్వరూప వ్యాపక పరమాత్మయే లేకున్నచో, ఎవడు జీవింపగలడు? ఎవ డుచ్ఛ్వాస నిశ్వాసములు తీయగలడు? ఈ పర మాత్మయే అందరకు నానందప్రదాత. అందరను సృజించి, భోగ్య పదార్థములను సృజించి, ఆనందము ననుభవింపుమని చెప్పి అనుభ వింప జేయు పరమానంద స్వరూపుని వైభవ మింతయని చెప్పజాలము. భృగువు అన్న ప్రాణ మనో విజ్ఞానములందు పరమాత్మను భావించి తుదకు ఆనందమయ పరమాత్మను గనిపెట్టెను. ఆపరమాత్మ భయము వల్లనే సూర్య చంద్రాదు లాయాలాభముల మనకు గల్గించుచున్నారు. ఇట్టివే పరమాత్మ వైశిష్ట కల్యాణ గుణములు.

## 3. శాండిల్య విద్య :- ఛాం॥ 3-14-1,2,3

"ప్రతి పదార్థముయొక్క సత్తా స్థితి యత్నమును భగవదధీనమై యున్న"దని ఈశాండిల్యవిద్య తెలుపుచున్నది:- శాండిల్యుడు శ్రోతలకు జెప్పుచున్నాడ

మూ॥ "సర్వం ఖల్విదం బ్రహ్మ, తజ్జలా నితి
శాంత ఉపాసీత, అథ ఖలు క్రతు
మయః పురుషో, యథా క్రతు రస్మిం
ల్లోకే పురుషో భవతి, తథేతః ప్రేత్య
భవతి. స క్రతుం కుర్వీత।"

- ఈచేతనాచేతనాత్మక ప్రపంచమంతయు నిశ్చయముగా (బ్రహ్మముతో చేరి యుండునది గనుక) బ్రహ్మమే. ఆబ్రహ్మమునుండియే

ఈప్రపంచము పుట్టినది లయమగుచున్నది. మధ్యకాలమందును దాని యందే చేష్టలు చేయుచున్నది. అని యీవిధముగా సాధకుడు తెలిసి కొని రాగద్వేషములను వదలి బ్రహ్మము నుపాసింపవలెను. ఎందు కనగా సాధకుడగు పురుషుడు సంకల్పమే ప్రధానముగా నున్నవాడు. ఈలోకములో పురుషుడు ఏసంకల్పముతో నుండునో, ఆసంకల్పమున కనుకూలముగా, ఇక్కడనుండి మరణించిపోయి నమీదట ఫలితమునొం దును. కావున సాధకుడు బ్రహ్మమెట్టివాడో తానెట్టివాడో తెలిసికొని ప్రాపంచిక రాగద్వేషముల విడనాకొని ఈచెప్పబోవురీతిగానా బ్రహ్మము నుపాసింపవలె(నని ఫైకన్వయమను సర్వమును బ్రహ్మాత్మకమని పైన తెల్పబడెను ఇక భగవద్గుణానుసంధానమును గూడ నుపాసనలోని భాగముగానే తెల్పబడుచున్నది.)

మూ॥ "మనోమయః ప్రాణ శరీరో, భారూప,
సత్యసంకల్పః, ఆకాశాత్మా, సర్వకర్మా,
స్సర్వకామ, స్సర్వగంధ, స్సర్వరసః
సర్వ మిద మభ్యాత్తో . వాక్యనాదరః."

సాధనసప్త కానుష్ఠానముచే నుపకరింపబడిన యుపాసనవల్ల నిర్మలమైన మనస్సుచే గ్రహింపబడువాడు, ప్రపంచములోని యన్ని ప్రాణములకు ధారకుడైనవాడు. అప్రాకృత దివ్యమంగళ విగ్రహుడు, తిరుగులేని సంకల్పము గలవాడు, సూక్ష్మ స్వచ్ఛ స్వరూపుడు, ప్రపం చములో నన్నింటిని చేసినవాడు, మనము కోరు భాగ్యభోగోపకరణ ములు కలవాడు, అప్రాకృతమగు గంధ-రసముల గలవాడు, ఇట్టి కల్యాణగుణ సమూహమును స్వీకరించినవాడు, అవాప్త సమస్త కాముడగుటచే నాదరింపవలసినదేదియు లేనివాడు, కావుననే మాట్లా డునవసరము లేనివాడు. వీనిలో భగవద్గుణములు తెల్పబడినవి. ఇక ఉపాసక జీవుని ఆత్మగాను, ఉపాస్యుని పరమాత్మునిగాను ఉపాసనార్హ మగు స్థితియును తెల్పబడుచున్నవి.

GIFT BOOK

మూ॥ ఏష మ ఆత్మాన్తర్హృదయే ఽణీయాన్
వ్రీహేర్వా యవాద్వా సర్షపాద్వా శ్యామా
కాద్వా శ్యామాకతండులాద్వా"

తా॥ నాహృదయమునందలి పరమాత్మ వరిగింజ కంటె, యవగింజకంటె, ఆవగింజకంటె, చామగింజకంటె, చామబియ్యపు గింజకంటెను గూడసూక్ష్మమైనవాడైనను,

మూ॥ ఏష మ ఆత్మాన్తర్హృదయే జ్యాయాన్
పృథివ్యా జ్యాయా నన్తరిక్షా జ్జ్యాయాన్
దివో జ్యాయా నేభ్యో లోకేభ్యః"

తా॥ ఇతడు భూలోకముకంటె అంతరిక్షలోకముకంటె ద్యులోకముకంటె అన్నిలోకములకంటెను గొప్పవాడు, ఏకాకారముగ నంతట వ్యాపించియున్నాడు.

మూ॥ "సర్వ కర్మా సర్వకామ స్సర్వగన్ధ స్సర్వ
రస స్సర్వ మిద మభ్యాత్తో ఽవాక్య నాదరః"

తా॥ సర్వకర్ముడు, సర్వకాముడు, సర్వగంధుడు, సర్వరసుడు, సర్వప్రపంచము నన్నివైపులనుండి వ్యాపించియున్నవాడు, వాగాదీంద్రియములు లేక యే సర్వవిషయములను జేయగలవాడు, సంభ్రమము లేనివాడు.

మూ॥ "ఏష మ ఆత్మాన్తర్హృదయే
ఏత ద్బ్రహ్మ, ఏత మితః ప్రేత్య
అభిసంభవితా ఽస్మీతి"

తా॥ నాలోని ఇట్టిపరమాత్మయే పరబ్రహ్మము. ఈశరీరము

[illegible] నేను (=జీవుడు) ఈ బ్రహ్మమును (=ప్రాప్యమును) ప్రాప్తింతును. అనియు నిశ్చయించుకొని యుపాసింపవలెను.

మూ॥ "యస్య స్యా దర్ధా నవిచికిత్సా
ఽస్తీతి హస్మాహ శాండిల్య శ్శాండిల్యః॥"

ఎవనికిట్టి యటువంటి నిశ్చయముండునో, ఎవని కివిషయములో సందేహములేదో వానికిబ్రహ్మము ప్రాప్తించును.

# 4

## ప్రాణవిద్య :– ఛాం. 5–1-15. 5-2-1-2

"పరమాత్మ చరాచరములకును ప్రాణమైనవా"డని ఈప్రాణవిద్య తెల్పుచున్నది.

మూ॥ "న వై వాచో న చక్షూంగుంషి
న శ్రోత్రాణి న మనాగం సీత్యాచ
క్షతే, ప్రాణా ఇత్యే వాచక్షతే।
ప్రాణో హ్యేవైతాని సర్వాణి భవతి।"

=సత్యకాముడు గోశ్రుతి యనుశిష్యునితో నిట్లు చెప్పుచున్నాడు. ప్రాణమే ఈవాగాది సర్వవృత్తులునై యున్నవి. కావున అన్నియింద్రియ వ్యాపారములను సమిష్టిగా వ్యవహరించునప్పుడు వాక్కులని గాని, నేత్రములనిగాని, శ్రోత్రములని కాని, మనస్సు లనికాని చెప్పుట లేదు. ప్రాణములనియే లోకమునందు శాస్త్రములందును జెప్పుట కలదు. ఈముఖ్య ప్రాణమే సర్వ వ్యాపారాశ్రయము. కార్య కరణ

సంఘాతములో ప్రాణము శ్రేష్ఠమైనదని తెలిసికొని దీని పరమాత్మ యనుదృష్టితో నుపాసింపవలెను. (స ఉ ప్రాణస్య ప్రాణః = ప్రాణము నకును ప్రాణము పరమాత్మ యని కేనోపనిషత్తులో గలదు. కావున ప్రాణమును పరమాత్మగా నుపాసింపవలె నని భావము.)

మూ॥ "స హోవాచ కిం మేఽన్నం భవిష్య
తీతి। యత్కించి దిద మాశ్వ
భ్య ఆశకునిభ్య ఇతి హోచుః।
తద్వా ఏత దనస్యాన్న మనో హ
వై నామ ప్రత్యక్షం।"

= ఆ ప్రాణము వాగాది వ్యాపారములతో నాకు అన్న మేమిటి? అనియడిగెను. ఆ వాగాదివ్యాపారములు కుక్కలకు పక్షులకు అన్ని జంతువులకు నేది యన్నమో అదియే నీకును అన్నమగునని చెప్పినవి. అన్నరూపమగు ఈవస్తువు లన్నియు ప్రాణమునకు నన్నమైనవి అనము అనునది ప్రాణమునకు ప్రసిద్ధమైనపేరు.

మూ॥ "న హ వై ఏవం విది కించ నానన్నం భవతీతి।"

= ఈ ప్రాణవిద్యను తెలిసికొని నుపాసించువానికి అన్నము దొరకకపోవుట యుండదు.

మూ॥ "స హోవాచ కిం మే వాసో
భవిష్య తీ, త్యాప ఇతి హోచుః।
తస్మా ద్వా ఏత దశిష్యంతః
పురస్తా చ్చోపరిష్టా చ్చాద్భిః పరిదధతి।"

= ఆ ప్రాణము నాకు వస్త్రమేది? అనియడిగెను. వాగాది వ్యాపారములు "జల"మని వసు ధానము చెప్పినవి. భోజనముచేయు పురు

షులు భోజనమునకుముందు తరువాతను అన్నమును జలముతో వస్త్రముతో నాచ్ఛాదించునట్లు ఆచ్ఛాదింతురు. (ఔపోసనము పట్టుదురు.)

మూ॥ "లంబుకో హ వాసో భవ
త్యనగ్నో హ భవతి"

=ఇట్లుచేయు పురుషుడు వస్త్రములను భోగ్యరూపముగా జేసికొను వాడగును. నగ్నముగా నెప్పుడు నుండడు. (కుక్కలు, పక్షులును చర ములు, వృక్షము లచరములైనను ప్రాణముగలవి. కావున చర-అచరము లందలి వ్యాపారములకు ప్రాణమే ఆశ్రయము. ప్రాణమునకు పర మాత్మ[ప్రా]ణముఽంటివాడు గావున ప్రాణమును పరమాత్మగా నుపా సింపవలెనని భావము) ఈప్రాణవిద్యను మొద్దుకుజెప్పినను అది చిగిర్చి కొమ్మలు నే[యు]ను.

# 5

ఇంద్రప్రాణ విద్య :- కౌషీతకి బ్రాహ్మణోపనిషత్తు 3 8.

ఆ ఇంద్రుడు ప్రాణము మొదలైన చేతనా చేతనములకును ఆత్మ యైనవాడు" అని ఈ ఇంద్రప్రాణవిద్య తెలుపుచున్నది.

ఇంద్రుడు ప్రతర్దనరాజుతో జెప్పుచున్నాడు:-

మూ॥ "న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాత్।
న గంధం విజిజ్ఞాసీత ఘ్రాతారం విద్యాత్।
న రూపం విజిజ్ఞాసీత రూపవిదం విద్యాత్।
న శబ్దం విజిజ్ఞాసీత శ్రోతారం విద్యాత్।
నాన్నరసం విజిజ్ఞాసీత అన్నరస విజ్ఞాతారం విద్యాత్।
న కర్మ విజిజ్ఞాసీత కర్తారంవిద్యాత్।

న సుఖదుఃఖే విజిజ్ఞాసీత సుఖదుఃఖయో ర్విజ్ఞాతారం విద్యాత్। నానందం రతింప్రజాతిం విజిజ్ఞాసీత ఆనందస్యరతేః ప్రజాతేః ప్రవిజ్ఞాతారం విద్యాత్।
నేత్యాం విజిజ్ఞాసీత ఏతారం విద్యాత్।
న మనో విజిజ్ఞాసీత మంతారం విద్యాత్।"

ఈవాక్కును దెలిసికొన గోరకుము వక్తను(వాగింద్రియమునకు ప్రేరకుడైన పరమాత్మను) దెలిసికొన గోరుము! గంధమును దెలిసికొన గోరకుము ఘ్రాతయగు పరమాత్మను దెలిసికొనగోరుము! రూపమును దెలిసికొనగోరకుము రూపమును దెలిసికొను ద్రష్టయగు పరమాత్మను దెలిసికొనగోరుము! శబ్దమును దెలిసికొనగోరకుము శ్రోతయగు పరమాత్మను దెలిసికొనుము! అన్నపు రుచిని దెలిసికొనగోరకుము అన్నరుచి దెలిసికొను భోక్తయగు పరమాత్మను దెలిసికొనగోరుము! కర్మను దెలిసికొనగోరకుము, కర్తయగు పరమాత్మను దెలిసికొనుము। శరీర సుఖదుఃఖములను దెలిసికొనగోరకుము శరీరమునందుండి సుఖదుఃఖముల దెలిసికొను సాక్షియగు పరమాత్మను దెలిసికొనగోరుము! ఆనందము రతి సంతానముగనుటను దెలిసికొనగోరకుము, ఆనంద, రతి, సంతానోత్పత్తులకు జ్ఞాతయగు పరమాత్మను దెలిసికొనగోరుము! గమనక్రియను దెలిసికొనగోరకుము. గమనమునకు సాక్షియగు పరమాత్మను దెలిసికొనగోరుము! మనస్సును దెలిసికొనగోరకుము, మననముచేయు మంతయగు పరమాత్మని దెలిసికొనగోరుము!

మూ॥ "తా వా ఏతా దశైవ భూతమాత్రాః।
అధిప్రజ్ఞం దశప్రజ్ఞామాత్రా అధిభూతం।
యది భూతమాత్రా నస్యుః
న ప్రజ్ఞామాత్రాస్స్యుః,
యద్వా ప్రజ్ఞామాత్రా న స్యున్న భూతమాత్రాః స్యుః। న హ్యన్యతరతో రూపం
కించన సిధ్యే న్నో ఏతన్నానాత ద్యథా।"

=శం వాక్కు మొదలగు బాహ్యవిషయములు పదియును భూత మాత్రలు. వాగాదీంద్రియ రూపమగు ప్రజ్ఞామాత్రలుగూడ పది యున్నవి. భూతమాత్రలు లేకున్న ప్రజ్ఞామాత్ర లుండజాలవు; ప్రజ్ఞ మాత్రలు లేకున్న భూతమాత్రలు నుండజాలవు. విషయములు ఇంద్రి యములు అనునీరెండింటిలో ఏయొకదాని ద్వారాను డ మాట్లాడుట చూచుటవంటి యేపనియు జరుగదు. నేత్రాదీంద్రియములు లేకున్న రూపాది విషయములు తెలియబడవు. రూపాదివిషయములు లేకున్న నేత్రా దీంద్రియములు తెలిసికోజాలవు. విషయ-ఇంద్రియములలో పరస్పరభేద మున్నట్లుగా, ప్రజ్ఞామాత్ర-భూతమాత్రలయందు భేదము లేదు. వీనియందు నానాత్వములేదు. (=ప్రజ్ఞామాత్ర-భూతమాత్రల యొక్క స్వరూపములలో భేదములేదు.) ఆదెట్లనగా,

మూ॥ "రథ స్యారేషు నేమి రర్పితా, ఏవ
మేవ ఏతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రా స్వర్పితాః
ప్రజ్ఞామాత్రాః ప్రాణే అర్పితాః"

=బండిచక్రపు పూటీలు ఆకులకు, ఆకులు కుండకును తగిలి యుండునట్లుగా, భూతమాత్రలు ప్రజ్ఞామాత్రలయందు గూర్చబడి యున్నవి; ప్రజ్ఞామాత్రలు ప్రాణమునందు గూర్చబడి యున్నవి.

మూ॥ స వా ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా।
ఆనందో ఽజరోఽమృతః।
న సాధునా కర్మణాభూయా న్నో ఏ వాఽసాధు
నా కర్మణా కనీయాన్। ఏష హ్యేవైనం
సాధుకర్మ కారయతి, యమన్వాను
నేషత్యేష ఏవైన మసాధుకర్మ
కారయతి తం యమేభ్యో లోకేభ్యః"

=అట్టి యీప్రాణరూప పరమాత్ముడు ప్రజ్ఞాత్మ, ఆనందమయుడు అజరుడు, అమరణుడును, అతడు మంచికర్మచే వృద్ధిబొందడు, చెడు

కర్మచే తెలుపు. కృపాణరూప ప్రజ్ఞాన పరమాత్మయే ఈదేహాభిమాని యగు పురుషుని (జీవుని)చేత మంచికర్మలు చేయించును. ఎవనికి ఉచ్చలోకము నీయగోరునో వానిచే మంచికర్మలు చేయించును, ఎవనికి నీచలోకము లీయదలచునో వానిచే నీచకర్మలు చేయించును

మూ॥ "ఏష లో కపాల ఏషలోకాధిపతి రేష లోకేశ్వరః।
స మ ఆత్మేతి విద్యా త్స మ ఆత్మేతి విద్యాత్।"

—ఇతడే లోకపాలుడు, ఇతడే లోకాధిపతి, ఇతడే సర్వేశ్వరుడు, ఇట్టి సకలకల్యాణగుణ పరిపూర్ణుడైన ప్రాణరూప పరమాత్మయే నా (=పాంచభౌతికశరీర-జీవాత్మలు కలిసియున్న నాయొక్క) అంతరాత్మ. ఇట్టి పరమాత్మను దెలిసికొని యుపాసింపుము.

## 8 అంతరాదిత్య విద్య :— ఛాం. 1 6-6

అతడు పుండరీకాక్షుడని ఈ అంతరాదిత్యవిద్య తెలుపుచున్నది.

మూ॥ "య ఏషో ఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషో
దృశ్యతే, హిరణ్య శ్మశ్రుః హిరణ్య కేశః
ఆప్రణఖా త్సర్వఏవ సువర్ణః।
తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ"

—సూర్యునిలోపల బంగారమువలె ప్రకాశించువాడు, బంగారమువలె ప్రకాశించు మీసములు గలవాడు, బంగారమువలె మెరయు తలవెంట్రుకలు గలవాడు, నఖశిఖపర్యంత మంతయు బంగారమువలె ప్రకాశించు పురుషుడు యోగులదృష్టికి గనబడుచున్నాడు ఆ పరమ పురుషునకు సూర్యకిరణ వికసిత పుండరీకములవంటి కన్నులు గలవు.

మూ॥ "త స్యోదితి నామ స ఏష సర్వేభ్యః
పాప్మభ్యః ఉదితః। ఉదేతి హ వై
సర్వేభ్యః పాప్మభ్యో య ఏవం వేద
తస్యర్క్చ సామచ గేష్ణౌ"

ఈ పరమాత్మ సర్వ పాపములనుండి విముక్తుడైయున్నాడు. ఈకారణమున అతనికి ఉత్ అను పేరు కలిగినది. ఉత్ అనగా ఉద్గతుడు. ఎవడతని నీవిధముగ దెలిసికొని ఉపాసించుచున్నాడో వాడు సర్వపాపములనుండి విముక్తుడగుచున్నాడు. ఋగ్వేదము సామవేదమును అపరమాత్మకు గానవిశేషములు. ఈ అపహతపాప్మత్వము పరమాత్మ ధర్మము. అత డప్రాకృత దివ్యమంగళ విగ్రహుడు.

## 7, భూమవిద్య :- ఛాం, 7-23,24

"అతడనంతైశ్వర్య సంపన్ను"డని యీ భూమవిద్య తెల్పుచున్నది. సనత్కుమారుడు నారదునితో జెప్పుచున్నాడు:-

మూ॥ "యో వై భూమా తత్సుఖం,
నాల్పే సుఖ మస్తి భూమైవ
సుఖం భూమాత్వేవ విజిజ్ఞాసితవ్య ఇతి"

సనత్కుమారుడు :-

"ప్రపంచమంత యును వ్యాపించి విపులమైన పరబ్రహ్మ స్వరూపమే సుఖము. అల్పమైన దానియందు సుఖములేదు. లోపల బయట అతటను వ్యాపించిన బ్రహ్మస్వరూపమే సుఖము. అట్టిబ్రహ్మస్వరూపమునే విశేషముగా తెలిసికొనవలెను" అని చెప్పెను. అతడు నిరతిశయ సుఖస్వరూపుడని భావము.

మూ॥ "భూమానం భగవో విజిజ్ఞాస ఇతి॥

నారదుడు :-

భగవన్! నే నట్టి భూమస్వరూపమునే విశేషముగా దెలిసికొన గోరుచున్నాను. తెలియజేయు డని ప్రార్థించెను.

మూ॥ యత్ర నాన్య త్పశ్యతి నాన్య
చ్ఛృణోతి నాన్య ద్విజానాతి
స భూమా, అథ యత్రాన్య
త్పశ్య త్యన్య చ్ఛృణో త్యన్యద్విజానాతి తదల్పం.

సనత్కుమారుడు :-

ఏ అవధి కాతిశయ సుఖరూపుడగు బ్రహ్మమును సాధకు డనుభవించు నప్పుడు, ఇతరమును జూడడో, ఇతరమును వినడో, ఇతరమును దెలిసికొనడో, అదే భూమ, సాధకుడు ప్రపంచమంతయు బ్రహ్మస్వరూపముగా దలంచి యనుభవించున దంతయును సుఖరూప మైనదే కావుననే అట్టిసమయములో దుఃఖమును గూడ దెలిసికొనడు. దేని ననుభవించునపుడు ఇతరమును జూచునో, ఇతరమును వినునో ఇతరమును దెలిసికొనుచుండునో అది అల్పము. కర్మవశ్యులైన జీవులు, బ్రహ్మేతరముగా భావించి ప్రపంచము ననుభవించునప్పుడు, సుఖ మల్పమనిపించును

మూ॥ "యో వై భూమా తదమృతం
అథ యదల్పం తన్మర్త్యం"

(భూమా విపులమైనది. జీవునకంటె నధికమైన పరమాత్మ) భూమయే అమృతము ఏది అల్పమై దో అదిమరణధర్మముగలది. అని చెప్పెను.

మూ॥ భగవః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి."

నారదుడు :- అభూమః దేనియందున్నది స్వామీ? (అభూమకు ఆధారమేమిటి ?) అని యడిగెను.

మూ॥ స్వే మహిమ్నీతి యదివా న మహిమ్నీతి."

సనత్కుమారుడు :- అది తనమహిమయందే యున్నది. దానికితరాధార మేదియును లేదు." అని బోధించెను.

బ్రహ్మసూత్రవృత్తికారుడగు బోధాయనుడు "భూమాత్వేవేతి భూమా బ్రహ్మ నామాది పరంపరయా ఆత్మన ఊర్ధ్వ ముపదేశాత్" = భూమాత్వేవ అను శ్రుతియందు భూమయనబడునది బ్రహ్మమే ఏల ననగా (ఛాం. 7-1-3 లోని) నామమే మొదలు (7-25-4లోని ప్రాణము=) ఆత్మవరకును పరంపరగా జెప్పి, ఆత్మకు తర్వాత భూమ నుపదేశించి యున్నారు. అని స్పష్టపరచినాడు.

## 8. నాచికేతస విద్య :- కఠ 1-2-25, 23;1 3 3,9

“పరమాత్మయందు సమస్తప్రపంచమును లీనముచేసికొను సామర్థ్య మున్న”దని ఈ నాచికేతసవిద్య తెలుపుచున్నది. యమధర్మ రాజు నచికేతునితో ననుచున్నాడు.

మూ॥ “యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత ఓదనః।
మృత్యు ర్యస్యోపసేచనం, క ఇత్థా వేద యత్ర సః॥”

= ప్రళయకాలమున నాపరమాత్మకు బ్రాహ్మణక్షత్రియ జాతుల వారే (చరాచరాత్మక ప్రపంచమంతయును) అన్నముగా, మృత్యువె పచ్చడిగా నైపోదురు. అత డెక్కడ నెట్లున్నాడో యెవడు తెలిసికో గలడు!

మూ॥ నాయ మాత్మా ప్రవచనేన లభ్యో
న మేధయా నబహునా శ్రుతేన
యమే వైష వృణుతే తేన లభ్యః
తస్యైష ఆత్మా వివృణుతే తనూగ్ స్వాం.”

=ఈ పరమాత్మ మననముచేత సూక్ష్మ బుద్ధిచేత బాగుగా వినుట చేతనే సాధకునకు ప్రాప్తింపడు. భగవంతు, డేసాధకు ననుగ్రహించి స్వీకరించ దలంచునో, అతనికి ప్రత్యక్షమగును. అతనికి తన యధార్థ స్వరూపమును ప్రకటించును. భగవ దనుగ్రహముననే సాధకుడు అతనిని తెలిసికొను నని భావము.

మూ॥ “ఆత్మానం రథినం విద్ధి శరీరం రథ
మేవతు। బుద్ధింతు సారథిం విద్ధి
మనః ప్రగ్రహ మేవ చ। ఇంద్రియాణి
హయానాహు ర్విషయాగ్ స్తేషు గోచరాన్.”

=నచికేతా, ఆత్మను రథస్వామిగా, శరీరమును రథముగా, బుద్ధిని సారథిగా, మనస్సును కళ్ళెముగా తెలిసికొనుము! ఇంద్రియము

లను గుఱ్ఱములుగా, విషయములను అగుఱ్ఱములునడచు మార్గముగా దెలిసికొనుము,

(వశము చేసికొనుటలో ఇంద్రియాలకన్న విషయాలు, విషయాలకన్న మనస్సు, మనస్సుకన్న బుద్ధి, బుద్ధికన్న ఆత్మ, ఆత్మకన్న శరీరము, శరీరముకన్న పరమాత్మ బలమైనని. కావున ఆపరమాత్మనే శరణుబొందవలెను.)

మూ॥ "విజ్ఞాన సారథి ర్యస్తు మనః ప్రగ్రహ

వా న్నరః। సోధ్వనః పార మాప్నోతి

తద్విష్ణోః పరమం పదం"

వివేకబుద్ధి సారథిగా, మనస్సు కళ్ళెముగాగల సాధకుడు, సంసారమార్గమునకు దూరముగనున్న విష్ణువుయొక్క పరమపదమును బొందు మన్నాడు.

మూ॥ తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత! (గీత)

## 9. గాయత్రీజ్యోతిర్విద్య :- బృ 5.14 1,2,3. 5-15.1

"పరమాత్మ ప్రకాశమానుడని ఈ గాయత్రీజ్యోతిర్విద్య తెలుపుచున్నది.

మూ। భూమి రంతరిక్షం ద్యౌ రిత్యష్టా

వక్షరాణి అష్టాక్షరగ్ం హ వా ఏకం

గాయత్ర్యై పదం। ఏత దుహైవాస్యా

ఏతత్ సయావదేషు త్రిషులోకేషు

తావద్ధ జయతి యోస్యా ఏత దేవ పదం వేద।"

= "భూమి రంతరిక్షం ద్యౌః" అను 8 అక్షరముల పంక్తి (ద్యౌః 2 అక్షరములు క్రింద లెక్క) గాయత్రి యొక్క 8 అక్షరాలుగల మొదటి చరణముగా భావింపవలెను. ఈ భూమ్యాది త్రిలోక స్వరూపమే స

గాయత్రియొక్క మొదటి చరణము. ఈవిధముగా ఎవ డీగాయత్రి ప్రథమపాదమును ముల్లోకాలుగా దలచి యుపాసించునో వా డీముల్లోకములలోను జయింపదగిన వాని నన్నిటి జయించును, పొందును.

మూ॥ "ఋచో యజూగ్ంషి సామా నీ
త్యష్టౌ వక్షరా ణ్యష్టాక్షరగ్ం హ వా
ఏకం గాయత్రైక పదం। ఏత దుహై
వాస్యా ఏత త్స యావతీయం త్రయీ
విద్యా తావద్ధ జయతి యోస్యా
ఏత దేవం పదం వేద।"

— "ఋచః యజూంషి సామాని" అను 8 అక్షరముల పంక్తి గాయత్రియొక్క 8 అక్షరాలుగల రెండవ పాదమని ఎవడు భావించి యుపాసించునో వాడు మూడువేద ములలోని ఫలము నంతయు బొందును.

మూ॥ "ప్రాణో౽పానో వ్యాన ఇ త్యష్టౌ
వక్షరా ణ్యష్టాక్షరగ్ం హ వా, ఏకం
గాయత్రైక పదం। ఏత దుహై వాస్యా
ఏత త్సయావ దిదం ప్రాణి తావద్ధ
జయతి యోస్యా ఏత దేవం పదం వేద।"

= ప్రాణః అపానః వ్యానః (వి + అనః) అను 8 అక్షరముల పంక్తి గాయత్రియొక్క 8 అక్షరములుగల మూడవ పాదమని ఎవడు భావించి యుపాసించునో వాడు, ఈ ప్రాణిసముదాయము నంతను జయించును.

మూ॥ "అథాస్యా ఏతదేవ తురీయం
దర్శతం పదం, పరోరజా య
ఏష తపతి యద్వై... పదగ్ం
హైవ శ్రియా యశసా తపతి యో౽స్యా
ఏతదేవం పదం వేద।"

ఈ ప్రత్యక్షముగా గనబడుచున్న ట్లుగుపించువాడు అన్నింటికి బైవైపుననుండి యన్నిలోకములందు ప్రకాశించువాడు సూర్యమండలాంతర్గతుడు నగు పరమాత్మయే ఈగాయత్రీయొక్క నాల్గవదగు దర్శత మనెడి (=కనబడుచున్న ట్లుగుపించుచున్న) పాదము ఇట్లు గాయత్రి నాల్గవపాదము నెరింగి యెవ దుపాసించుచున్నాడో వాడు లక్ష్మీ కీర్తులచేత ప్రకాశించును.

మూ॥ హిరణ్మయేన పాత్రేణ సత్య
స్యాపిహితం ముఖం। త త్త్వం
పూష న్నపావృణు సత్యధర్మాయ దృష్టయే।
పూష న్నేకర్షే! యము సూర్య ప్రాజాపత్య
వ్యూహరశ్మీన్ సమూహ తేజః।
య త్తే రూపం కల్యాణతమం త త్తే పశ్యామి
యోసాం వసౌ పురుష స్సోఽహ మస్మి॥"

=అందరిని భరించి పోషించువాడా! సత్యరూపుడవై నీదు రూపంబు జ్యోతిర్మయంబైన సూర్యబింబ మను పాత్రచేతను గప్పబడి యుండెనోయి! నీ యందు భక్తి యను నిజమైనధర్మమం దున్న నాకు, నేయడ్డము లే లేని నీసచ్చిదానంద స్వరూపంబు నున్నదున్నట్లుగా జూపింపుమోయీ! ఓ భక్త పోషకా! జ్ఞాన స్వరూప! సర్వ నియంత! ప్రజాపతి ప్రియుడ! జ్ఞాని-భిక్షులకును లక్ష్యమౌవాడా! ఈ సూర్యమండల తీక్ష్ణకిరణముల సాంతంబుగా లోనికిం దీసికొమ్ము! నీవు నన్ను ప్రత్యక్షముగా జూడనిమ్ము! నీదయ నల్గిన జ్ఞానంబు చేత సౌందర్య మాధుర్య నిధియైన యట్టి నీదివ్యస్వరూపంబు జూచుచున్నాను. ఈసూర్యాత్మయు నీస్వరూపంబె, నేనుగూడను అట్టివాడనే యౌదు"నని అపర మాత్మని ప్రార్థింపవలెను. (సాధకుని (జీవాత్మని) యందుకూడ పరమాత్మ యున్నాడుకదా.)

## 10. ఆకాశవిద్య :— ఛాం॥ 1-9-1. 8-14-1

"పరమాత్మ ఉపాధిరహితుడై అందరకు ఎన్నింటికిని ప్రకాశకుడుగా నున్నా"డని ఈ ఆకాశవిద్య తెలుపుచున్నది. శిలకఋషి చైకితానఋషి ప్రవాహణుడను రాజర్షియును సామసంబంధ ఉద్గీథ (ఓం) ఉపాసనలో సమర్థులు. వారొకచో గూర్చుండి మాట్లాడుకొనిరి. శిలకుడు చైకితానునితో "ఈ ఉద్గీథమున కాశ్రయ మేది?" అని యడిగెను. చైకితానుడు "స్వర"మని చెప్పెను. అట్లే దానికాశ్రయమేది? దాని కాశ్రయమేది? అని శిలకు డడుగుచుండగ చైకితానుడు. "స్వరమునకు ప్రాణబలము, ప్రాణబలమునకు అన్నబలము, అన్నమునకు జలముబలము ఆ జలమునకు స్వర్గము బలము" అని సమాధానము చెప్పి యూరకుండెను. అప్పుడు శిలకుడే చైకితానునకు "స్వర్గదేవతలకు భూలోక చరు పురోడాశములవల్లనే పుష్టి కలుగును గాన స్వర్గమునకు ఆశ్రయము (=బలము) భూలోక"మని చెప్పెను.

మూ॥ అస్య లోకస్య కాగతి రిత్యాకాశ ఇతి హోవాచ "

ఈ లోకమునకు ఆశ్రయము (ఆధారము) ఏది? అని చైకితానుడడుగగా శిలకుడు సమాధానము చెప్పలేకపోయెను. ప్రవాహణుడందుకొని "ఆకాశము (=ఆకాశతే=తనకుతానై ప్రకాశించునది, ఆకాశయతి=సర్వమును ప్రకాశింపజేయునది, అని వ్యుత్పత్త్యర్థము. ఈలోకమున, సర్వత్ర ప్రకాశించు పరమాత్మయే ఆశ్రయము అన్నమాట).

మూ॥ "సర్వాణి హ వా ఇమాని భూతా
న్యాకాశా దేవ సముత్పద్యంతే"

ఈ భూమి మొదలైన సర్వభూతములు, జీవులును ఆకాశము నుండియే పుట్టుచున్నవి.

మూ॥ "ఆకాశం ప్రత్యస్తం యం త్యాకాశో
హ్యే వైభ్యో జ్యాయా నాకాశః పరాయణం"

ఆకాశమునందే అస్తమించుచున్నవి. కావున వాయ్వాకాశాది పంచభూతములకంటె ఈ ఆకాశమే =పరబ్రహ్మమే మహత్తరమైనది = సమస్త చేతనులకును పరమప్రాప్యము, (అఖిల జగదేక కారణత్వము అన్ని పదార్థాలకన్న గొప్పదగుట మనము చూచాకాశమున కెట్లు సంభవము? అట్లే సమస్త చేతనులకును పరమప్రాప్యమును గాజాలదు. కనుక సర్వవ్యాపకమైన పరమాకాశమే =పరమాత్మయే సర్వ భూతాశ్రయమైనది)" అని యుపదేశించెను. ఈ పరమాకాశమే పరమాత్మ స్వరూపము. పరమాత్మ ప్రతీకమైన ఈ ఉద్గీథ స్వరూపము ఆ పరమాత్మయందే పర్యవసన్న మగును. ఇట్లు తెలిసికొని ఉద్గీథము( =ఉద్గీథగా యోగ్య స్వరూప పరమాత్మ) నుపాసించిన వానికి ఉత్తమ లోకము లభించును.

## 11. అంతర్యామి విద్య :- బృ॥ 3-7-3 నుండి 23

ప్రపంచము పరమాత్మని శరీరమని ఈ అంతర్యామివిద్య తెలుపుచున్నది యాజ్ఞవల్క్యుడు ఉద్దాలకునితో జెప్పుచున్నాడు.

మూ॥ "యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా
అంతరో యం పృథివీ న వేద
యస్య పృథివీ శరీరం. యః
పృథివీ మంతరో యమయ
త్యేషత ఆత్మాంతర్యా మ్యమృతః"

ఎవడు భూమియందుండి భూమికంటె లోపలనున్నాడో, ఎవనిని భూమియు నెరుగదో, ఎవనికి భూమి శరీరమో, ఎవడు భూమిలోపల నుండి దానిని నియమించుచున్నాడో వాడే అంతర్యామియగు పరమాత్మ. వీడే నాశరహితుడు. వీడే నీకును ( =జీవాత్మకును) అంతర్యామి.

మూ॥ "య స్యాప శ్శరీరం-యస్యాగ్ని
శ్శరీరం-య స్యాంతరిక్షగ్ం
శరీరం-యస్య వా యు శ్శరీరం
-యస్య ద్యౌ శ్శరీరం-యస్యా
దిత్య శ్శరీరం-యస్య దిశ శ్శరీరం
-యస్య చంద్ర తారకగ్ం శరీరం
-యస్యా కాశ శ్శరీరం-యస్య తమ
శ్శరీరం-యస్య తేజ శ్శరీరం-
యస్య సర్వాణి భూతాని శరీరం
-యస్య ప్రాణ శ్శరీరం-యస్య వా
క్శరీరం-యస్య చక్షు శ్శరీరం-
యస్య శ్రోత్రగ్ం శరీరం-యస్య
మన శ్శరీరం-యస్య త్వ క్శరీరం
-యస్య విజ్ఞానగ్ం శరీరం-
యస్య రేత శ్శరీరం"

అట్లు నాకు ఉదకము అగ్ని అంతరిక్షము వాయువుద్యులోకము ఆది త్యుడు దిక్కులు చంద్రుడు నక్షత్రములు ఆకాశము తమస్సు తేజస్సు మొదలగు ద్యులోక సంబంధ పమ స్తభూతములు సంగు ప్రాణము, వాక్కు చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు త్వక్కు, విజ్ఞానము, రేతస్సు మొదలగు ఇంద్రియపదార్థములందునున్నదియు పైవాని నన్నింటి నియమించునది యు నగు ఒకవస్తువును నిర్దేశించి, అదియే నీకును ఆత్మ, అంతర్యామి, అమృతస్వరూపుడు, నని కాణ్వులు ప్రతి పర్యాయ ముప దేశించిరి మాధ్యందినులు

మూ॥ "య స్సర్వేషు లోకేషు తిష్ఠన్-
య స్సర్వేషు వేదేషు తిష్ఠన్-
య స్సర్వేషు యజ్ఞేషు తిష్ఠన్"

అని లోకాలయందు, వేదాలయందు, యజ్ఞాలయందు నుండువాడని గూ, ఉపదేశించిరి, కాణ్వులు "యో విజ్ఞానే తిష్ఠన్" అను దానికి బదులుగా, మాధ్యందినులు "య ఆత్మని తిష్ఠన్....య ఆత్మాంతర్యా మ్యమృతః" అనియు నుపదేశింతురు. విజ్ఞానము = ఆత్మ. ఇరువురును "ప్రత్యగాత్మను పరమాత్మ నియమించు వాడ"నియే చెప్పుచున్నారు. కావున జీవాత్మలు పరమాత్మకన్న వేరైనవారే. పరమాత్మ నారాయణుడే అతడే సర్వాత్మ.

## 12. ఉపకోసలవిద్య :— ఛాం. 4-10-5. 4-15-1

"పరమాత్ముని నిత్యమైన స్థితి నేత్రమందున్న"దని ఈ ఉపకోసల విద్య తెల్పుచున్నది. సత్యకాముడు అను ఋషి, శిష్యుడగు ఉపకోసలునకు బ్రహ్మవిద్యను నేర్పక, అలసించుచు దేశాంతరమునకు బోయెను. తమకు సేవచేయుచున్న ఉపకోసలునికి సంతృప్తి కలుగుటకై దయ దలచి, మూడగ్నులు క్రమముగా నిట్లు చెప్పెను:-

మూ॥ "ప్రాణో బ్రహ్మ। కం బ్రహ్మ। ఖం బ్రహ్మేతి।
న హోవాచ విజానా మ్యహం యత్
ప్రాణో బ్రహ్మ। కం చ తు ఖంచ
న విజానా మీతి।"

"1 ప్రాణమే బ్రహ్మము. 2 సుఖమే బ్రహ్మము 3 ఆకాశమే బ్రహ్మము" అని. ఉపకోసలుడు :- ప్రాణమే బ్రహ్మ మను విషయ మెరుగుదును. (అదెట్లనగా, దేహము ప్రాణమున్నప్పుడే జీవించి యన్ని పనులు చేయును. ప్రాణము లేకపోయినచో. దేహము శవమై తుచ్ఛమై పోవును: కావున సర్వభూతాశ్రయమైన ప్రాణమును బ్రహ్మ స్వరూపముగా ధ్యానము చేయవచ్చును. (కాని సుఖమే బ్రహ్మస్వరూప మను విషయము, ఆకాశమే బ్రహ్మస్వరూప మనువిషయమును నా కర్థము కాలే"దన్నాడు.

మూ॥ తే హోచుః యద్వావ కం తదేవ
ఖం యదేవ ఖం తదేవ క మితి॥"

=ఆ మూడగ్నులును గలసి "ఏదిసుఖమో అదే ఆకాశము ఏది ఆకాశమో అదే సుఖము అని యిట్లు ప్రాణమును, దాని కాశ్రయమై సుఖకరమునైన ఆకాశమును అతని కుపదేశించినవి. (ఇంతకు ప్రాణమే బ్రహ్మస్వరూపము ఆ ముఖ్య ప్రాణము ఆత్మాభిముఖమై దహరాకాశమందు చేరి యున్నప్పటి నిద్రాసమయ సుఖానుభవమే బ్రహ్మస్వరూపము. ఈ మూడుగుణములతో నున్నట్లుగానే బ్రహ్మస్వరూపము, నుపాసింపవలెను. అని చెప్పినవన్నమాట.)

తర్వాత దేశాంతరమునుండి వచ్చిన యాచార్యుడు శిష్యుని బ్రహ్మవిద్యోపదేశము నందినట్లున్న లక్షణము జూచి, "బ్రహ్మవిద్య నెవరు నేర్పిరం"రనియడిగెను. ఉపకోసలుడు "అగ్నులు నేర్పిన"వని చెప్పెను. తర్వాత ఆచార్యుడు ఆ సుఖవిశిష్టుడగు పరమాత్మ యుండు స్థానము నేత్రమని ఉపాసనా సౌకర్యమునకై తెలుపుచున్నాడు.

మూ॥ య ఏషో౽క్షిణి పురుషో దృశ్యతే
ఏష ఆత్మేతి హోవాచ। ఏత దమృత
మభయ మేతద్బ్రహ్మేతి। తద్యద్య
ప్యస్మిన్ సర్పి ర్వోదకం వా సించతి
వర్త్మనీ ఏవ గచ్ఛతి॥"

=నేత్రమందున్న పురుషుడే పరమాత్మ (యశ్చక్షుషి తిష్ఠన్ =నేత్రము నందున్నవాడై అని అంతర్యామి బ్రాహ్మణములో గలదుగదా). వీడే అమృతుడు, అభయుడు, వీడే బ్రహ్మము. ఈ పరమాత్మ స్థానమైన నేత్రమందు నేయికాని, నీళ్ళుకాని పోసినచో అవి రెప్పల కటునిటుగా దొలగిపోవునుగాని, ఆ పరమాత్మ కంటవు. (అనగా నేత్రస్థానము శుద్ధమైనది కావున నేత్రాంతర్గతుడైన పురుషునిగా పరమాత్మ నుపాసింపు మని సాధనము నుపదేశించెను. ఈ పరమాత్మ (సంయద్వా

ముడు =) సకల కల్యాణగుణ పరిపూర్ణు డని తెలిసికొని యుపాసించిన వాడు సర్వశుభముల బొందును. ఇతడు (వామని =) సర్వ పుణ్యకర్మ ఫలితముల నిచ్చువాడనితెలిసికొని యుపాసించినవాడు సర్వపుణ్య ఫలితముల బొందును. ఇతడు (భామని =) అన్నిలోకాలలోను సూర్య గం ద్రాగ్న్యాది రూపమున ప్రకాశించుచున్నా డనితెలిసికొని యుపా సించిన సాధకుడు అన్నిలోకములలోను ప్రకాశించును" అని యిట్లా చార్యుడు పరమాత్ముని కల్యాణగుణములను గూడ దెలిపెను. అర్చిరాది మార్గముగూడ నుపదేశించును.

## 13, వైశ్వానరవిద్య :– ఛాం. 5-18-2. 5 19.1

"స్వర్లోకము, ఆదిత్యుడు మొదలగువానికి అంగిగా నేర్పడి యున్న వైశ్వానరుడే, పరమాత్మ" అని ఈ వైశ్వానరవిద్య తెల్పు చున్నది.

ప్రాచీనశాలాదులు అశ్వపతి మహారాజు కడకు వచ్చి, "మా ఆత్మ ఎయ్యది? బ్రహ్మ మేయ్యది? అని జీవాత్మలకు అన్తరంగ. పర మాత్మను దెలిసికొనగోరి, అడిగిరి. అందు, ప్రాచీనశాల-సత్యయజ్ఞ- ఇంద్రద్యుమ్న-జన బుడిల-ఉద్దాలకులతో జైవ్రాజుడు "మీరు ద్యులోక-సూర్య-వాయు-ఆకాశ-జల-భూ లలో ఒక్కొక్కదానినే వైశ్వానరునిగా దలచి యుపాసించుచున్నారు. అవి సరికాదు.

మూ॥ "తస్య హ వా ఏత స్యాత్మనో
వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాః
చక్షు ర్విశ్వరూపః ప్రాణః పృథ
గ్వర్త్మాత్మా సందేహో బహులో,
వస్తి రేవ రయిః పృథివ్యేవ పాదౌ"

= సర్వాత్మకమైన వైశ్వానరాత్మ స్వరూపమునకు ద్యులోకమే శిరస్సు అనుకొనుడు. అట్లే సూర్యుడే నేత్రము, వాయువే ప్రాణము, ఆకాశమే

దేహ మధ్యభాగము, జలమే మూత్రస్థానము, భూమియే పాదములు అని భావించి వైశ్వానరాత్మను సాంగోపాంగముగానే యుపాసింప వలెను. (గాని ఒక్కొక్కయంగమునే వైశ్వానరునిగా నుపాసించుట బ్రహ్మోపాసనము కాజాలదు.) అట్లుపాసించుటకుముందే సాధకుడు

మూ॥ "ఉర ఏవ వేదిః లోమాని బర్హిః
హృదయం గార్హపత్యః మనో
న్వాహార్య పచనః అస్య మాహవనీయః।"

=తన వక్షస్థలమే ఆవైశ్వానరున (పరమాత్మ)కు వేదికగాను, తన రోమ్ములపై వెంట్రుకలే వేదికపై పరచెడి దర్భలుగాను, తనహృదయమే గార్హపత్యాగ్నిగాను, తనమనస్సే దక్షిణాగ్నిగాను, తననోరే ఆహవనీయాగ్నిగాను భావించుకొని ఏభోజనద్రవ్యము ముదుగా ప్రాప్తించునో అది హోమమునకు దగియుండును గాన ఉపాసకుడు మొదటి ప్రాణాహుతిని నోటిలో వేసికొనుచు "ప్రాణాయ స్వాహా" అను మంత్రము చదువుచు అనవలెను. ఇట్లే 2, 3, 4, 5 ప్రాణాహుతులను నోర వేసికొనుచు "అపానాయ స్వాహా," "వ్యానాయ స్వాహా" "ఉదానాయ స్వాహా," "సమానాయస్వాహా" అనుచు అనవలెను

ఉపాసకుడు అన్నము తినునప్పటి ఈప్రాణాహుతులకు కర్మత్వము కల్గించుటకే, వక్షస్థల మగ్నిగుండము ఇత్యాదిగా జెప్పబడినది. అట్లు త్రిలోక శరీరుడు పరమాత్మగు వైశ్వానరుని జఠరాగ్ని శరీరనిగాను, ఉపాసింప నుపదేశించినాడు అశ్వపతిరాజు. పైవిషయములు దెలిసికొని ప్రాణాహుతులు వేసికొనుచో నతనిపాపములు అగ్నిబడిన దూదిపింజలవలె నశించును. అతడన్నిలోకాలలో, అన్నిభూతాలలో, అన్ని యాత్మలలోను భోగ్యవస్తువై యున్న ఆ పరమాత్మ ననుభవించును.

మూ॥ "అహం వైశ్వానరో భూత్వా, ప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపాన సమాయుక్తో
పచా మ్యన్నం చతు ర్విధం" (భ॥ గీత)

## 14. అక్షర విద్య :- ముం.

“పరమాత్ముని నిరాడ్రూపముయొక్క కల్పనయందు అగ్ని మొదలైనవి అంగములైయుండుచున్న”వని, ఈ అక్షర విద్య తెలుపుచున్నది.

శౌనకు డనుఋషి ఎనుబది వేల మంది ఋషికుమారులు చదువుకొను గొప్ప వైదిక విశ్వవిద్యాలయమునకు అధిపతి ఈయన బ్రహ్మవిద్య నెరుగుటకై యథాశాస్త్రముగా సమిధలు పట్టుకొని అంగిరస మహర్షి సన్నిధికివచ్చి శరణువేడెను శౌనకుడు:- ఆర్యా!

మూ॥ “కస్మిన్ను భగవో! విజ్ఞాతే సర్వ
మిదం విజ్ఞాతం భవతి?”

= ఏ ఒక్క వస్తువును తెలిసికొన్నచో ఈకార్యజాతమగు ప్రపంచమంతయు దెలియును? అని యడిగెను. అంగిరసమహర్షి:-

మూ॥ యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ
యథా పృథివ్యా మోషధయ స్సంభవంతి.
యథా సతః పురుషా త్కేశ లోమాని
తథాక్షరాత్ సంభవ తీహ విశ్వం”

= సాలెపురుగు తనలోనుండి దారముదీసి విస్తరింపజేసి మరల మ్రింగును. అదేవిధముగా, భూమినుండి అనేకముగా ఓషధు లుత్పన్నమగునట్లుగా, జీవించియున్న మనుష్యునుండి వెంట్రుకలు గోళ్లు మొలచునట్లుగాను అక్షరుడగు పరమాత్మనుండి సృష్టికాలమున సమస్తము నుత్పన్నమగుచున్నది, ప్రళయకాలమున నతనియందే లీనమగుచున్నది.

మూ॥ “అగ్ని ర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ
దిశ శ్శ్రోత్రే వా గ్వివృతా శ్చ వేదాః,

వాయుః ప్రాణో హృదయం విశ్వ మస్య
పద్భ్యాం పృథివీ హ్యేష సర్వభూతాంతరాత్మా" —
(జగత్తే ఆ అక్షరపరమాత్ముని విరాడ్రూపము.)

ఆవిరాట్స్వరూప పరమాత్మకు (అగ్నిః=) ద్యులోకమే తల, సూర్య చంద్రులే కన్నులు, దిక్కులే చెవులు, వేదములే వాక్కులు, వాయువే ప్రాణము, ప్రపంచమే హృదయము భూమియే పాదములు. ఈ పర మాత్మయే సర్వప్రాణులకును అంతరాత్మ.

మూ॥ "తస్మా దగ్ని స్సమిధో యస్య సూర్యః
సోమా త్పర్జన్య ఓషధయః పృథివ్యాం,
పుమాన్ రేత స్సించతి యోషితాయాం
బహ్వీః ప్రజాః పురుషా త్సంప్రసూతాః।"

=అతనినుండియే అగ్ని పుట్టినది. ఈయగ్నియొక్క సమిధయే సూర్యుడు. సూర్యునుండి చంద్రుడు, చంద్రునుండి మేఘము పుట్టును. మేఘవర్షమున భూమియందు ఓషధులు పుట్టినవి. ఓషధులు తినుటచేగల్గిన వీర్యమును పురుషుడు స్త్రీయందు విడచుటచేత సంతానము గల్గును. అట్లు పరమాత్మనుండియే నానావిధ చరాచర జీవులు జన్మించిరి.

మూ॥ "తస్మా దృచః సామ యజూంషి
దీక్షా యజ్ఞా శ్చ సర్వే క్రతవో
దక్షిణా శ్చ సంవత్సరశ్చ యజమానశ్చ
లోకాః సోమో యత్ర పవతే యత్రసూర్యః॥"

అతనినుండియే వేదాలు, యజ్ఞాది కర్మలందలి నియమాలు, యజ్ఞాలు యూపస్తంభము పాతు క్రతువులు, వానియందిచ్చు దక్షిణలు, అవిచేయు సంవత్సరరూప కాలము, వాని జేయునధికారముగల యజ

నానులు, వానికి ఫలితముగ సూర్య చంద్ర ప్రకాశముగల లోకాలును బ ట్టినవి.

మూ॥ "తస్మాచ్చ దేవా బహుధా సంప్రసూతా
స్సాధ్యా మనుష్యాః పశవో వయాంసి,
ప్రాణాఽపానౌ వ్రీహియవౌ తపశ్చ
శ్రద్ధా సత్యం బ్రహ్మచర్యం విధిశ్చ।"

అతనినుండియే నానావిధ దేవతలు, సాధ్యులు, మనుష్యులు, పశువులు, పక్షులు. ఆప్రాణుల కవసరమగు ప్రాణాపానవాయువులు, వానికాహారమగు రకరకాల అన్నములు తపస్సు, శ్రద్ధ, సత్యము, బ్రహ్మచర్యము యజ్ఞాద్యనుష్ఠాన విధులు, అన్నియును బుట్టినవి. అతడే అందరికు నన్నింటికిని గారణము.

మూ॥ "సప్త ప్రాణాః ప్రభవంతి తస్మా
త్సప్తార్చిష స్సమిధ స్సప్త హోమాః,
సప్త ఇమే లోకా యేషు చరంతి ప్రాణా
గుహాశయా నిహితా స్సప్త సప్త।"

అతనినుండియే ముఖ్యేంద్రియములు 7, చూచుట మున్నగు విషయముల గ్రహించుశక్తులు 7, రూపమమున్నగు విషయములు 7, ఈ ఇంద్రియములుండు ప్రదేశములు 7, ఈప్రదేశము లందుండియే ఇంద్రియములు తమతమ పనులు చేసికొనుచుండును, నిద్రాసమయములో మనస్సుతోగలసి ఏకమై హృదయములో శయనించును. ఈ 7, 7 అయిన గుంపులు పరమాత్మునిద్వారానే అన్ని ప్రాణులయందు నుంచబడినవి.

మూ॥ "అత స్సముద్రా గిరయశ్చ సర్వే
అస్మా త్స్యందంతే సింధవ స్సర్వరూపాః,

అతశ్చ సర్వా ఓషధ యోరసశ్చ
యేనైషభూతైస్తిష్ఠతే హ్యాం తరాత్మా।"

—ఇతనినుండియే సముద్రాలు పర్వతాలు పుట్టినవి. ఇతనినుండి ప్రకటమై అనేకరూపములైన నదులు ప్రవహించుచున్నవి. అన్ని ఓషధులు రసములను బుట్టించున్నవి. ఈరసముచే బుట్టినొందిన శరీరములలో సర్వాంతరాత్మ యగు పరమాత్మ అన్నిప్రాణులయొక్క ఆత్మలతో సహ, ఆయా ప్రాణుల హృదయాలలో నుండుచున్నాడు.

మూ॥ "పురుష ఏవేదం విశ్వం కర్మ తపో
బ్రహ్మ పరామృతం, ఏత ద్యో వేద
నిహితం గుహాయాం సోఽవిద్యాగ్రంథిం
వికిరతీహ సోమ్య!"॥

—పైవిధమగు సంయమ రూపమగు సాధనము, బాహ్యసాధనముల ద్వారా తెలిసికొను కృత్యములు, పరమామృత రూప బ్రహ్మము, ఈ మొత్తమన్నియును పరమపురుషుడైన పరమాత్మయే — ఓప్రియశౌనకా ఈ హృదయ గుహలోనున్న అంతర్యామియగు పరమాత్మ నొకని దెలిసికొన్నచో ఈమనుష్య శరీరమందే అనుమానపు ముడులు విడిపోయి, ఈకార్యజాతమగు ప్రపంచమంతయు దెలియును. భగవత్ప్రాప్తి కలుగును.

## 15. అంగుష్ఠ ప్రమిత విద్య :— కఠ॥ 2-1-12, 13. 3-2-17.

పరమాత్ము డంతర్యామి రూపముగా నందరి హృదయములందును న్నాడని ఈఅంగుష్ఠప్రమితవిద్య తెల్పుచున్నది. యమధర్మరాజు నచికేతునితో నుచున్నాడు:-పరమాత్మ అంతట నిండియున్నను హృదయమునందు విశేషముగ నిండియున్నాడు. అతడు కేవలముగ స్థూలుడుగాని సూక్ష్ముడుగాని కాడు. ఏదేని యొక్కపరిమితిగల రూపము గల

వాకుగాదు. వేదాంతము మనుష్యుల నుద్దేశించియే చెప్పబడెను. మనుష్యులే ఉపాసన కర్తలు. కావున సాధకుల హృదయ పరిమితినిబట్టి అందలి పరమాత్మ అంగుష్ఠ మాత్రు డని చెప్పబడును.

మూ॥ "అంగుష్ఠ మాత్రః పురుషో మధ్య
అత్మని తిష్ఠతి, ఈశానో భూత
భవ్యస్య న తతో విజుగుప్సతే
ఏత ద్వై తత్।"

అంగుష్ఠమంత పరిమాణముగల పరమపురుషుడు ఉపాసక శరీరములోని హృదయాకాశమం దున్నాడు. అతడు త్రి కాలములందును శాసనము చేయుచున్నాడు. కాలత్రయము మందుండు పదార్థముల జీవుడు నియమింపలేదు కావున జీవునకంటె పరమాత్మ వేరు. అతని దెలిసికొన్న మీదట సాధకు డెవరినిగాని నిందింపడు. అతనిగూర్చియే నీవు నన్నడిగినావు.

మూ॥ "అంగుష్ఠ మాత్రః పురుషో జ్యోతి
రి వాऽధూమకః। ఈశానో భూత
భవ్యస్య స ఏ వాద్య స ఉ శ్వః
ఏత ద్వై తత్."

అంగుష్ఠమంత పరిమాణముగలవాడు పరమపురుషుడు నగుపరమాత్మ, పొగలేని జ్యోతివలె ప్రకాశించు చున్నాడు; త్రికాలములందును శాసనము చేయుచున్నాడు; అతడే యిప్పుడున్నాడు, ఇకముందు నుండగలడు. (వాడు నిత్యుడు సనాతనుడు) అతని విషయములోనే నీవు నన్నడిగినావు.

మూ॥ "య దిదం కించ జగత్సర్వం ప్రాణ
ఏజతి నిస్సృతం। మహద్భయం వజ్ర
ముద్యతం య ఏత ద్విదు రమృతా స్తే భవంతి।"

పరమాత్మనుండి బయలువెడలిన ఈప్రపంచ మంతయును ఆ ప్రాణ స్వరూపుడైన పరమాత్మయందే చేష్టలు చేయుచున్నది. ఎత్తిన వజ్రాయుధమువంటి మహా భయస్వరూపుడైన (సర్వ శక్తిమంతుడైన ఈపరమేశ్వరు నెరింగినవారు అమృతు లగుదురు. జనన మరణములనుండి విడివడుదురు.

మూ॥ "భయా దస్యాగ్ని స్తపతి భయా
త్తపతి సూర్యః, భయా దింద్రశ్చ
వాయుశ్చ మృత్యు ర్ధావతి పంచమః"

ఇతని భయమువలననే అగ్ని కాల్చుచున్నాడు. ఇతని భయమువలననే సూర్యు డెండ గాయుచున్నాడు. ఇతని భయమువలననే ఇంద్రుడు. వాయువు యమధర్మరాజును తమతమ కార్యములందు జాగరూకులై యుండుచున్నారు ప్రపంచము అగ్ని సూర్యాదులును (జీవాత్మలు) ఆ ప్రాణ స్వరూప సర్వేశ్వరుని యాధారముననుండుచున్నారు వానిలోనుండి వచ్చుచున్నారు. వాని యాజ్ఞ నతిక్రమించిన యేమగునో యని భయపడుచున్నారు. అట్టి సర్వైశ్వర్య సంపన్నుడగు వాడు పరమాత్మయే; తన కర్మలమూలముగా జననమరణములు బొందు జీవుడు కాజాలడు.

మూ॥ అంగుష్ఠ మాత్రః పురుషోంతరాత్మా
సదా జనానాం హృదయే సన్నివిష్టః.
తం స్వా చ్ఛరీరా త్ప్రవృహే
న్ముంజా దివేషీకాం ధైర్యేణ, తం
విద్యా చ్ఛుక్ర మమృతం॥

అందరికి నంతర్యామి అంగుష్ఠమంత పరిమితిగలవాడునగు పరమపురుషుడు ఎల్లప్పుడు మనుష్యుల హృదయమందు చక్కగా ప్రవేశించియున్నాడు. అతనిని దర్భనుండి యీనెనువలె తనయుండి శరీరమునుండి

0357KK.1
M81;1



T. T. D. GIFT BOOK

జ్ఞాన బలముచేత వేరైనవానినిగాను విశుద్ధామృత స్వరూపునిగాను దలంపుము!

## 16. దహరవిద్య :– ఛాం॥ 8-1-1, 3,5,6. 8-2-10

పరమాత్మ సర్వాధారుడని ఈదహరవిద్య తెలుపుచున్నది. ఛందోగు లిట్లు పఠించుచున్నారు.

మూ॥ "అథ యదిద మస్మిన్ బ్రహ్మపురే దహరం
పుండరీకం వేశ్మ। దహరోస్మి న్నంత
రాకాశః। తస్మిన్ య దంత స్త దన్వే
ష్టవ్యం. తద్వావ విజిజ్ఞాసితవ్య మితి."

బ్రహ్మోపలబ్ధి స్థానమైన యీదేహమందు సూక్ష్మ కమలాకారమునంటి బ్రహ్మస్థానము కలదు. దానిలో నేదియున్నదో దాని నన్వేషింపవలెను దానిగూర్చి తెలిసికొని యుపాసింపవలెను.

మూ॥ "యావాన్ వా అయ మాకాశ స్తావా
నేషోంత ర్హృదయ ఆకాశః. ఉభే
అస్మిన్ ద్యావా పృథివీ అంత రేవ
సమాహితే ఉభా వగ్నిశ్చ వాయుశ్చ
సూర్యా చంద్రమసా వుభౌ విద్యు
న్నక్షత్రాణి, య చ్చాస్యేహాస్తి య
నాస్తి సర్వం తదస్మిన్ సమాహిత మితి."

S. V. Central Library and Research Centre, T. T. D. TIRUPATI
Acc. No. 45...
Date........

ఈ భౌతికాకాశ మెంతగొప్పదో, ఈ హృదయములోనుండు ఆకాశము నంతగొప్పది. ద్యులోకము పృథివీలోకము ఈరెండును చక్కగా ఈదహరాకాశములోనే యున్నవి. ఇట్లే అగ్ని వాయువులు, సూర్య చంద్రులు విద్యు న్నక్షత్రములును నున్నవి. ఉపాసకుని కిలోకములో భోగ్యపదార్థము లేవికలవో యేవిలేవో అవన్నియు నీదహరాకాశములో

జేరియున్నవి. ఇంతకు దహరాకాశము నిరతిశయ భోగ్య వస్తువని భావము.

మూ॥ "అస్య జర యైత జీర్యతి న వధే
నాస్య హన్యతే। ఏత త్సత్యం బ్రహ్మ
పుర। మస్మి న్కామా స్సమాహితాః।
ఏష ఆత్మాఽపహత పాప్మా విరజో
విమృత్యు ర్విశోకో విజిఘత్సోఽపి
పాసః స్సత్యకామ స్సత్యసంకల్పో యథా
హ్యేవేహ ప్రజా అన్వావిశంతి; యథాను
శాసనం యంయ మంత మభికామా
భవంతి యం జనపదం యం క్షేత్ర
భాగం తం త మే వోపజీవంతి"

ఈ దేహముయొక్క వార్ధక్యముచేత ఈ బ్రహ్మపురము జీర్ణమైపోదు. దీనినాశముచేత నాశముగాదు. ఇట్టి బ్రహ్మపురము సత్యమైనది. (వికారములు లేనిది.) దీనియం దన్ని కల్యాణగుణములు నిండి యున్నవి. ఈ పరమాత్మ పాపపులంటినది లేనిది, ముసలితనము లేనిది, మరణము లేనిది, దుఃఖము లేనిది, ఆకలిలేనిది, దప్పికలేనిది, (పరమాత్మకు ఏహేయగుణములును లేవనిభావము. ఇక కల్యాణగుణములు తెలుపబడును. సగుణ నిర్గుణ వాక్యముల యుద్దేశ్యము ఇదే. కాన సగుణ-నిర్గుణ వాక్యములకు పరస్పర విరోధములేదు. కామ్యంత ఇతి కామాః=కల్యాణగుణములు.) మరియు సత్యకామము, సత్య సంకల్పము నైనది. ఈ లోకములో రాజాజ్ఞచే కృష్యాదు లొనర్చి సంపాదించిన భోగములు, అనుభవించుటచే నాశమగునట్లు, పరలోకము లందు పుణ్యముచే సంపాదించిన భోగములును, అనుభవించుటచే క్షీణించును.

మూ॥ "త ద్య థేహ కర్మజితో లోకః
క్షీయతే, ఏవ మే వాముత్ర పుణ్యజితో

లోకః ః తద్య ఇహాత్మాన
మననువిద్య వ్రజం త్యేతాగ్ శ్చ
సత్యాన్ కామాగ్ స్తేషాగ్ సర్వేషు
లోకే ష్వకామచారో భవ, త్యథ
య ఇహాత్మాన మనువిద్య వ్రజం
త్యేతాగ్ శ్చ సత్యాన్ కామాగ్ స్తేషాగ్
సర్వేషు లోకేషు కామచారో భవతి"

ఏసాధకు లీలోకములో ఆ పరమాత్మను, అతని సత్యకామత్వాది కల్యాణగుణములను దెలిసికొనకయే పరలోక గాములైనచో, వారి కాలోకాలలో స్వేచ్ఛాగతి యుండదు. కాని, యెవ రీలోకమున పరమాత్మను అతనిసత్యకామత్వాది కల్యాణగుణములను దెలిసికొని పరలోకమునకు బోదురో, వారి కన్నిలోకాలలోను స్వేచ్ఛాగమన ముండును.

మూ॥ యం కామం కామయతే సోఽస్య
సంకల్పా దేవ సము త్తిష్ఠతి।
తేన సంపన్నో మహీయతే"

అతడు దేనిని గోరుచున్నాడో అది యతని సంకల్పమువల్లనే అవిర్భవించుచున్నది. దానితోగూడినవాడై యతడు గౌరవింప బడుచున్నాడు.

## 17. అజా శరీరక విద్య :– శ్వేతాశ్వతర 1-9. 4-5,6,7

"పరమాత్మ ప్రకృతి తత్త్వమునకు నియంత" అని ఈ అజాశరీరక విద్య తెలుపుచున్నది.

మూ॥ జ్ఞాజ్ఞౌ ద్వా వజా వీశనీశా వజా
హ్యేకా భోక్తృ భోగ్యార్థ యుక్తా,
అనంత శ్చాత్మా విశ్వరూపో హ్యకర్తా
త్రయం యదా విందతే బ్రహ్మ మేతత్॥"

=పరమాత్మ సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు. జీవాత్మ అల్పజ్ఞుడు, అల్పశక్తిమంతుడు. ఇరువురును జన్మలేనివారే. ఈభోక్తయగు జీవునకు భోగసామగ్రిగా నేర్పడునది ప్రకృతి ఇదియు జన్మలేనిదే. ఈ మూడు తత్త్వములు అనాదులే యైనను, పరమేశ్వరుడే ఆజీవాత్మ - ప్రకృతుల కన్న ప్రత్యేకతగలవాడు. ఆపరమాత్మ అంతము లేనివాడు, ప్రపంచ మంతయు శరీరముగా గలవాడు. ఈ ప్రపంచమును సృష్టించి రక్షించి లయము చేయుచున్నాడు, ఇతడు తాను కర్త నను నభిమానము లేనివాడు గావున చేసినను సృష్టి స్థితి లయములు చేయనివాడే. ప్రకృతి-జీవులు రెండును పరమాత్మ ప్రకృతులే. పరమాత్మ వానికి స్వామి. ఇట్లు తెలిసికొని ఆస్వామిని ప్రత్యక్షపరచుకొన్నవాడు, సంసారబంధవిముక్తుడగును.

మూ॥ అజా మేకాం లోహిత శుక్ల కృష్ణాం
బహ్వీః ప్రజాః సృజమానాం సరూపాః,
అజో హ్యేకో జుషమా ణోనుశేతే
జహా త్యేనాం భుక్తభోగా మజోఽన్యః॥"

=సత్త్వ రజ స్తమోగు ణాత్మకమైన ఒకప్రకృతియే పరమాత్ముని యధ్యక్షతక్రింద తనవలెనే సత్త్వ రజ స్తమోగుణములుగల జీవుల దేహములను సృజించును. ఈ ఒకప్రకృతినే అజ్ఞానియైన జీవుడు ఆసక్తితో ననుభవించును. జ్ఞానియైన జీవు డనుభవించి, ఇది నిస్సారము క్షణభంగుర మని తెల్సుకొని త్యాగముచేయును.

మూ॥ "ద్వా సుపర్ణా సయుజా సఖాయా
సమానం వృక్షం పరిషస్వజాతే,
తయో రన్యః పిప్పలం స్వా ద్వత్తి
అనశ్న న్నన్యోఽభి చాకశీతి।"

=దగ్గరిగా స్నేహితులుగానుండు రెండుపక్షులు(జీవాత్మ-పరమాత్మలు) ఒకేవృక్షమును (శరీరము) ఆశ్రయించుకొని యుండుచున్నవి. ఆ రెంటిలో నొకటి (జీవాత్మ) ఆ వృక్షఫలములను (కర్మఫలములను) రుచిరుచిగా దినుచున్నది. రెండవది (పరమాత్మ) వాని ననుభవింప కుండ ఊరక చూచుచుండును.

మూ॥ "సమానే వృక్షే పురుషో నిమగ్నో
అనీశయా శోచతి ముహ్యమానః,
జుష్టం యదా పశ్య త్యన్య మీశ మస్య
మహిమాన మితి వీతశోకః।"

=ఆశరీరవృక్షము నందున్న జీవాత్మ అజ్ఞానములో మునిగి అసమర్థమై యున్నకారణమున, దీనముగా మోహపడి, శోకించుచుండును. ఆ భగవంతుని నిర్హేతుక జాయమాన కటాక్షము కలిగినప్పుడు భక్తులచే నిత్యము సేవింపబడుచు, తనకన్న వేరుగానున్న పరమాత్మను, అతని యద్భుత మహిమను భక్తుడు ప్రత్యక్షముగా జూడగలుగును, శోక విముక్తుడగును. ఇట్లు అజాశరీరక విద్య తెల్పబడినది.

## 18. బాలాకి విద్య :— కౌషీతకి బ్రాహ్మణోపనిషత్తు 4-19-20

ఈ సమస్తజగత్తు పరమాత్మయొక్క కార్యమని ఈ బాలాకివిద్య తెలుపుచున్నది.

అజాతశత్రు వనురాజు బాలాకి యనుబ్రాహ్మణునకు ఈవిద్య నుపదేశించెను. బాలాకి బ్రాహ్మణుడు వేదములుచదివి ఉపన్యాసము

లిచ్చుచు, అయాదేశములు సంచారము చేయుచు, కాశిరాజగు అజాత శత్రువువద్దకు వచ్చెను. బాలాకి అతనితో "నీకు బ్రహ్మోపదేశము చేయు దు"నన్నాడు. రాజు "ప్రతిపండితుడు జనకుడు జనకు డని జనకుని దగ్గరకే పోవుచున్నారు. నీవు నాదగ్గరకు బ్రహ్మోపదేశము చేయుదు నని వచ్చితివి. కావున నీకు వేయిగోవు లిచ్చెదను" అన్నాడు. బాలాకి "సూర్యునందున్న పురుషుని బ్రహ్మ మనుబుద్ధితో నుపాసించుచున్నాను" అని చెప్పగా అజాతశత్రుడు;- "నేనుగూడ నుపాసించితిని. బ్రహ్మము నెరుగుట కిది చాలదు" అనెను బాలాకి అట్లే క్రమముగా చంద్రుని యందున్న పురుషుని, విద్యుత్తునందున్న పురుషుని, మేఘము నందున్న పురుషుని, ఆకాశమునందున్న పురుషుని, వాయువునందున్న పురుషుని అగ్నియందున్న పురుషుని, జలమునందున్న పురుషుని, అద్దములో బ్రతిబింబించు పురుషుని, నడచిపోవువాని వెనుకభాగమున బుట్టు శబ్ద రూపమైన పురుషుని, ఛాయామయ పురుషుని, శరీరాంతర్యామి పురుషుని, ఏ నిద్రింప బరున్నపురుషుడు ప్రజ్ఞతోగూడిన ప్రాణరూపము గు నాత్మతో నేకత్వమునొంది నానావిధ స్వప్నముల ననుభవించునో ఆ పురుషుని, కుడికంటియందున్న పురుషుని, ఎడమకంటియందున్న పురుషుని ఉపాసించుచున్నా"నని చెప్పెను.

అజాతశత్రువు "ఈయన్ని యుపాసనలను నేను చేసితిని. కాని బ్రహ్మమునెరుగుట కీ ఉపాసనలు చాల"వని తిరస్కరించెను. బాలాకి సమిధలు పుచ్చుకొని వచ్చి అజాతశత్రువుతో "నీవే నా కాచార్యుడవై బ్రహ్మతత్వము నుపదేశింపు"మన్నాడు. అజాతశత్రువు చిన్నబుచ్చుకొన్న బాలాకి నోదార్చి, "నీ వాచార్యుడవుగానే యుండుము; నేను నీకు బ్రహ్మతత్వమును విన్నవింతు"ననెను.

రాజు బ్రాహ్మణుని ఒకనిద్రించు పురుషుని దగ్గరకు దీసికొని వచ్చి చూపెను. రాజునిద్రించువానిని "హే బృహన్! పాండర

వానః! సోమరాజన్! (=గొప్పవాడా! తెల్లని వస్త్రముగలవాడా! సోమరాజా!) అని పిలచెను. అతడు పలుకలేదు. బెత్తముతో గొట్టి లేపెను. అతడు నిద్రనుండిలేచి నిలుచుండెను. అజాతశత్రుడు బాలాకిని.

మూ॥ "తం హోవా చాజాత శత్రు ర్యమేష
ఏత ద్బాలాకే! పురుషో శయిష్ఠ యత్రైత
ద భూ ద్కుత ఏత దగాత్?"

=ఇప్పటిదాకా అచేతనునివలె నున్న ఈపురుషుడు ఎక్కడ శయనించెను? ఎక్కడ నిద్రించెను? ఎక్కడినుండి ఈజాగ్రదవస్థకు వచ్చెను?" అని అడిగెను. బాలాకికీరహస్యము తెలియలేదు.

మూ॥ "హితా నామ హృదయస్య నాడ్యో హృదయా
త్పురీ తత మభిప్రతన్వంతి, యథా సహస్ర
ధా కేశో విపతిత స్తావ దణ్వః, పింగళస్యా
ణిమ్నా తిష్ఠంతే శుక్లస్య కృష్ణస్య పీతస్య లోహిత స్యేతి"

=అజాతశత్రుడు. హితనామముగల నాడులు హృదయకమలముతో సంబంధించి యుండును. అవి హృదయమునుండి బయలుదేరి శరీరమందంతటను వ్యాపించియుండును. వాని పరిమాణము ఒకవెంట్రుక కొనలో వేయవభాగ మంతయుండును. అనాడు లింతసూక్ష్మమైనవి. అవి వివిధ వర్ణములు గల్గియుండును.

మూ॥ "తాసు తథా భవతి యదా సుప్తః స్వప్నం
న కంచన పశ్య త్యథాస్మిన్ ప్రాణ ఏవైకథా
భవతి తథైనం వా క్సర్వైర్నామభి స్స హాప్యేతి"

=ఈ పురుషుడు నిద్రించునప్పుడు అనాడులలో నుండును. స్వప్నములు లేని నిద్రాసమయములలో వాడు ఈ ప్రాణమందే(=పరమాత్మయందే) ఏకీభావమునొంది యుండును. అప్పుడు వాక్కు మాటలతోసహా ఈ ప్రాణమందే లీనమై యుండును(ఇవే అశయనించుట నిద్రించుటలు)

మూ॥ "చక్షు స్సర్వై ర్రూపై స్సహాప్యేతి, శ్రోత్రం సర్వై శ్శబ్దై స్సహాప్యేతి. మన స్సర్వై ర్ధ్యాతై స్సహాప్యేతి."

=నేత్రమన్నిరూపములతో సహా దీనియందే లీనమై యుండును శ్రోత్రమన్నిశబ్దములతో దీనియందే లీనమై యుండును. మనస్సుగూడ అన్ని చింతనీయ విషయములతో దీనియందే లీనమైయుండును.

మూ॥ "స యదా ప్రతిబుధ్యతే యథాగ్నే ర్విస్ఫులింగా విప్రతిష్ఠేరన్, ఏవమే వైతస్మా దాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠంతే, ప్రాణేభ్యో దేవా, దేవేభ్యో లోకాః"

=ఈ పురుషుడు నిద్రనుండి లేచినప్పుడు మండుచున్న యగ్నినుండి అన్నివైపులకును మిణుగురులు బయలుదేరునట్లు (ఈ ప్రాణస్వరూపాత్మ=) పరమాత్మనుండి వాగాది ప్రాణము లన్నియు బయలుదేరి తమతమ భోగస్థానముల వైపునకు బోవును. (ఇదే జాగ్రదవస్థకు వచ్చుట.) ప్రాణములనుండి వాని కధిష్ఠానమైన అగ్న్యాది దేవతలు ప్రకటమగుదురు, దేవతలనుండి లోకములు పేర్లు మొదలగు విషయములు ప్రకటమగును.

మూ॥ "తద్యథా క్షురః క్షురధానే ప్యేతస్స్యా ద్విశ్వంభరో వా విశ్వంభరః కులాయ ఏవ మేవైష ప్రాజ్ఞ ఆత్మేదం శరీర మనుప్రవిష్ట ఆలోమభ్య ఆనఖేభ్యః"

= ఒరలో కత్తియున్నట్లు శరీరములోని హృదయకమలమందు అంగుష్ఠ మాత్ర పురుష రూపముగా పరమాత్మ యుండును. అగ్ని అరణియం దంతటు వ్యాప్తమై యుండునట్లు ఈ ప్రజ్ఞానాత్మ శరీరమందు నఖశిఖ పర్యంతము వ్యాప్తమై యుండును.

మూ॥ "త మేత మాత్మాన మేత మాత్మనోన్వ
పశ్యంతి, యథా శ్రేష్ఠినం స్వాస్తద్యథా
శ్రేష్ఠ స్సైర్భుంక్తే, యథావా శ్రేష్ఠినం
స్వాభుంజంత, ఏవం శ్రేష్ఠినం స్వాస్త ఏవా
నర్థయాః"

= ఆసాక్షియగు ఆత్మకు ఈ వాగాదులు సేవకులవలె అనుసరించి యుండును గుణవంతుడగు ధనవంతుడు తనసేవకులతో గూడి భోజనముచేయును. మరియు స్వజనులును అధనవందునితో బాటు భజింతురు. అదేవిధముగా ఈప్రజ్ఞానవంతమగు నాత్మ, ఈ వాగాది ఆత్మలతోనహా భోగము లనుభవించును. ఈ ఆత్మద్వారా ఆ వాగాది ఆత్మలును అనుభవించును.

మూ॥ "ఇంద్ర ఏత మాత్మానం న విజజ్ఞౌ
తావదేవ మసురా అభిబభూవుః, న యదా
విజజ్ఞా వధ హత్వాసురాన్ విజిత్య
సర్వేషాం భూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్య
మాధిపత్యం పర్యేతి"

= ఇంద్రుడు డీవిధమైన పరమాత్మ నెరుగనంతవరకు అసురులచే (కామ

క్రోధాదులచే) పరాభవింపబడెను. అత డీరీతిగా పరమాత్మను దెలిసి కొన్న తర్వాత అసురులజంపి జయించి దేవతలలో శ్రేష్ఠస్థానమును స్వర్గరాజ్యమును త్రిభువనాధిపత్యమును బొందెను.

మూ॥ "తథా ఏ వైవం విద్వాన్ సర్వేషాం
భూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్య మాధిపత్యం
పర్యేతి, య ఏవం వేద య ఏవం వేద."

= అట్లే ఈవిద్య నెరిగిన విద్వాంసుడు సర్వపాపముల నాశనముచేసి కొని, ప్రాణులలో శ్రేష్ఠస్థానమును స్వారాజ్యమును ప్రభుత్వమును బ్రాప్తింపును.

ఈ ఘట్టములోని ఉపక్రమోపసంహారములను బట్టి బ్రహ్మము తెలియబడదగినవా డని స్పష్టముగా దెలియుచున్నది. బాలాకి బ్రహ్మ తత్త్వమును జెప్పుమనికోరగా, అజాతశత్రు డట్లేచెప్పుదు నని మాట యిచ్చి, పై విషయమును దెల్పెను. ఈ ఘట్టములో "యస్య వై తత్కర్మ" అనుచోట ఏతత్పదముతో అన్వయముగల కర్మ యనుపదము పరమాత్మ యొనర్చు స్థావర జంగమాత్మకమగు ఈ జగద్రూప కార్య మును దెలుపుచున్నది. కావున ఈ సమస్తజగత్తు పరమాత్మ కార్యమే. అజాతశత్రువు బాలాకికి "నీవు బ్రహ్మ మనుకొను సూర్య చంద్రాది పురుషులకును కర్తయైన పరమాత్మయే తెలియబడ దగినవాడని చెప్పి నాడని స్పష్టము.

T. T. D. GIFT BOOK



## 19. మైత్రేయీ విద్య :- బృ. 2-4-5, 6.

"పరమాత్మను సాక్షాత్కార పరచుకొనుట మోక్షసాధన"మని ఈమైత్రేయీవిద్య తెలుపుచున్నది.

మైత్రేయి, మోక్షసాధనము దెల్పుడని యడిగిన సందర్భములో భర్తయగు యాజ్ఞవల్క్యుడు ఆమెకు బోధించుచున్నాడు:-

"న వా అరే పత్యుః కామాయ
పతిః ప్రియో భవ, త్యాత్మనస్తు
కామాయ పతిః ప్రియో భవతి।
న వా అరే జాయాయై కామాయ
జాయా ప్రియా భవ, త్యాత్మన స్తు
కామాయ జాయా ప్రియా భవతి।"

= ఓ మైత్రేయీ! భర్తకు గాను భర్త ప్రియుడగుట లేదు. భక్తుల అభీష్టముల దీర్చు పరమాత్ముని యుద్దేశ్యమును పూర్తి చేయుటకై, భర్త ప్రియు డగుచున్నాడు. భార్యకుగాను భార్య ప్రియురాలగుటలేదు. భక్తాభీష్టముల దీర్చు పరమాత్ముని ఉద్దేశ్యమును పూర్తి చేయుటకై భార్య ప్రియురా లగుచున్నది. ఇట్లే పుత్ర-ధన-బ్రాహ్మణ-క్షత్రియ-లోక-దేవతా-ప్రాణములకు గాను అవి ప్రియములగుట లేదు. పర మాత్మ ప్రయోజనమునకై అపుత్ర-ధనాదులు ప్రియము లగుచున్నవి.

"న వా అరే సర్వస్య కామాయ సర్వం
ప్రియం భవ, త్యాత్మన స్తు కామాయ
సర్వం ప్రియం భవతి"

=అన్నిటి యిష్ట సంపత్తికొరకై అన్నియు ప్రియ మగుటలేదు, భక్తా

భీష్టను దీర్చి భగవ దుద్దేశ్యము పూర్తిచేయుటకై అన్నియు ప్రియ మగుచున్నవి.

"ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో
మంతవ్యో నిధిధ్యాసితవ్యః"

=మైత్రేయీ! ఆత్మ పరమాత్మయే కనిపెట్టబడ దగినవాడు, వినబడ దగినవాడు, మననము చేయబడవగినవాడు ధ్యానింపబడ దగిన వాడు

"మైత్రేయ్యాత్మనో వా అరే దర్శనేన
శ్రవణేన మత్యా విజ్ఞానేన ఇదగ్ం
సర్వం విదితం

=భక్తాభీష్టములదీర్చి భగవదనుగ్రహముచేత లభించినప్పుడే ఆయా వస్తువులు ప్రియ మగుచున్నవి. కానప్పు డవి ప్రియమగుటలేదు. ఒక వస్తువే, కాలభేదమునుబట్టి ప్రియము అప్రియము నగును. ఒకప్పు, డదే కోపమునుదయనుకలిగించును. కావున వస్తువు స్వతః దుఃఖాన్ని కలిగించదు, సుఖమునుగలిగించదు. భగవంతుడు యజ్ఞాదులచే నారా ధింపబడి కర్మానుగుణముగా ఆ యా దేశకాలములకు దగినట్లు భక్తు లకు ఆ యావస్తువులు ప్రియమగునట్లు చేయుచున్నాడు. అప్రియ మునే, అతని కల్యాణగుణమునే తెలిసికోవలసినది.) ఆత్మ దయామయు డగు పరమాత్మయొక్క దర్శన శ్రవణ మనన విజ్ఞానములచేతనే యీ ప్రపంచ మంతయును దెలియును. పరమాత్మయే (అంతయు) = సర్వ స్వరూప మెట్లగు నన్నచో,

"ఇదం బ్రహ్మేదం క్షత్ర మిమే లోకా ఇమే
దేవా ఇమాని భూతాని ఇదగ్ం సర్వం
య దయ మాత్మా"

=ఈ బ్రాహ్మణ-క్షత్రియ-లోక - దేవతాగణ - భూతగణములు, ఈ యింద్రియములను పరమాత్మనుండి వచ్చినదే కదా! అతని ప్రియ మనెడి కల్యాణగుణమును తలంచుటయే, అతని సాక్షాత్కారపరచు కొనుటకు సాధనము. అతని సాక్షాత్కారమే మోక్షసాధనము.

## 20. మధు విద్య :— ఛాం. 3-1-1,2,3,4.

"పరమాత్మ వసు-రుద్ర-ఆదిత్య-మరుత్-సాధ్యులయొక్క ఆత్మ రూపములో నుపాసింపదగినవా"డని ఈ మధువిద్య తెలుపు మన్నది.

"అసౌ వా ఆదిత్యో దేవమధు, తస్య
ద్యౌరేవ తిరశ్చీనవగ్ంశో౽ంతరిక్ష
మపూపో మరీచయః పుత్రాః"

=మన సర్వకర్మలకు ఫలమైన ఈసూర్యుడే వస్వాది దేవతలకు ఉపా సకులకును తృప్తినిచ్చు మధువు అయియున్నాడు. ఈ మధువువంటి సూర్యునకు ద్యులోకమే అడ్డముగానున్న వెదురుకొమ్మ" అంతరిక్ష లోకమే అప్పచ్చివంటి తేనెతెట్టె, సూర్యకిణములే తేనెను తయారు చేయు తేనెటీగలుగా భావించి ఉపాసింపవలెను.

"తస్య యే ప్రాంచో రశ్మయః తా ఏవాస్య
ప్రాచ్యో మధునాడ్యః। ఋచ ఏవ మధు
కృతః, ఋగ్వేద ఏవ పుష్పం।
తా అమృతా ఆపః।"

=ఆసూర్యుని తూర్పువైపు కిరణములను తేనెతెట్టెలోని తూర్పువైపు రంధ్రములుగాను, ఋగ్వేదమంత్రములను తేనెటీగలుగాను, ఋగ్వే దముతో చేయు యజ్ఞములను పూవులుగాను, సోమ ఘృత ఆది హోమ ద్రవ్యములను తేనెచుక్కలుగాను భావింపవలెను.

"తా వా ఏతా ఋచ ఏత మృగ్వేద
మభ్యతపగ్ స్తస్యాభిత ప్తస్యయశ
స్తేజ ఇంద్రియం వీర్య మన్నాద్యగ్
రసోజాయత॥"

= ఆ ఋగ్వేద మంత్రములు ఈయజ్ఞములకు సంస్కారము గల్గించి యశస్సు తేజస్సు ఇంద్రియపాటవము వీర్యము అన్నాది భోగ్యపదార్థములను కల్గించును

"తద్వ్యక్షర త్తదాదిత్య మభితో౽శ్రయ
త్తద్వా ఏత ద్యదేత దాదిత్యస్య
రోహితగ్ం రూపం॥"

= ఇవన్నియు అసూర్యమండలమందు ఎఱ్ఱగా ప్రకాశించు చున్నవి. ఇట్లే సూర్యునియందు యజుస్సామాథర్వణ వేదోక్త యజ్ఞ యాగాదులవల్ల పురాణోక్త సత్కర్మలవల్లను గల్గుఫలము లన్నియు నిండియున్నవి. ఋగ్యజు స్సా మాథర్వణ ఇతిహాస పురాణోక్త యజ్ఞ యాగాది కర్మల ఫలితములుగా, రోహిత శుక్ల కృష్ణ అత్యంతకృష్ణ రూపములతో సూర్యునియందు నలువైపుల నున్న యమృతములను, వసు-రుద్ర-ఆదిత్య-మరుద్దేవతలు చూచియే ఆనంద తృప్తిని బొందుచున్నా రని తెలిసికొని, సాధకులు అట్లు యజ్ఞాదికర్మలను, తదంగముగా ప్రణవోపాసనను చేసి, ఆ వస్వాది దేవతలతో సమాన రూపులై క్రమముగా వారితోసహా ఆ యా యమృతముల గ్రహించి యనుభవింతురు. ఇంద్రియ పాటవము బుద్ధిబలము భోగ్యపదార్థములను పొందుదురు,

"సామగాన స్తోత్రముతో యజ్ఞకర్మ నొనర్చి, తదంగమగు ప్రణవోపాసనచేయుటచే గల్గు ఫలము సూర్యునందు ఊర్ధ్వముగా నున్న తేజోరూపమగు నమృతమును సాధ్యదేవత లనుభవింతురు." అవి

తెలిసికొని ఉపాసకుడగ్నియజ్ఞకర్మ, తదంగమగు ప్రణవోపాసనను చేసి అసాధ్యదేవతలలో నొకడై బ్రహ్మతోసహా అయమృతము ననుభవించును తర్వాత మోక్ష మొందును.

## 21. ప్రణవోపాస్య పరమపురుష విద్య :- ప్రశ్న 5-2-8

పరమాత్మ ముక్తపురుషులకు భోగ్యమైనవా డని ఈవిద్య తెలుపుచున్నది.

"తస్మై సహోవాచ ఏత ద్వై సత్యకామ!
పరం చాపరం చ బ్రహ్మ, యదోంకారః।

తస్మా ద్విద్వా నేతేనై వాయతనే నై కతర మన్వేతి"

—పిప్పలాద మహర్షి సత్యకామునితో "సత్యకామా ! ఆ ఓంకారమే పరబ్రహ్మము, అపర బ్రహ్మమును (—ప్రపంచ రూపమున నున్న పరమాత్మ); కావున విజ్ఞానియైనవాడు ఈ ఓంకా రావలంబనము చేతనే (ఓంకార జప స్మరణ చింతనములచేతనే) పరబ్రహ్మమును గోరినవాడు పరబ్రహ్మమును, అపరబ్రహ్మమును గోరినవాడు అపర బ్రహ్మమును బొందును.

"స య ద్యేకమాత్ర మభిధ్యాయీత। స తేనైవ
సంవేదిత, స్తూర్ణమేవ జగత్యా మభిసంపద్యతే"

—అపరబ్రహ్మమును బొందువాని విషయము జెప్పుచున్నాడు:— ఒక వేళ ఉపాసకుడు భూలోకైశ్వర్యము నాశించి ఆ ఓంకారము నుపాసించినచో, వాడు మరణానంతరము ఆ యుపాసనాబలముచేత ప్రేరితుడై వెంటనే భూలోకమందే జన్మించును.

"త మృచో మనుష్యలోక ముపనయంతే
స తత్ర తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
సంపన్నో, మహిమాన మనుభవతి."

త్తతనిని ఋగ్వేద ఋక్కులు మనుష్య శరీరమందే పడవేయును. వా డిక్కడ తపస్సుచేత బ్రహ్మచర్యముచేత శ్రద్ధచేతను సంపన్నుడై మహిమ ననుభవించును.

అట్లే ఉపాసకుడు స్వర్గలోకమువరకును గల యైశ్వర్యము ననుభవింపగోరి ఓంకారోపాసన చేసినచో, యజుర్వేద మంత్రము లతనిని స్వర్గమునకు జేర్చును. అచటి యశాశ్వతములగు భోగము లనుభవించి, ఉపాసనాపుణ్యము క్షీణముకాగా, అతడు మరల భూలోకమునకే వచ్చును.

"యః పున రేతం త్రిమాత్రే ణోమి త్యేతేనై వాక్షరేణ
పరంపురుష మభిధ్యాయీత స తేజసి సూర్యే
సంపన్నః, యథా పాదోదర స్త్వచా వినిర్ముచ్యత
ఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తః, స సామ
భి రున్నీయతే బ్రహ్మలోకం, ఏతస్మా జ్జీవఘనా
త్పరాత్పరం పురిశయం పురుష మీక్షతే"

ఏ సాధకుడు పరమాత్మని బొందకోరికతో, అ+ ఉ+ మ్ లు గల ఓంద్వారా పరమాత్మని రూపమును ధ్యానించునో, వాడు తేజోమయ సూర్యలోకమునకు బోవును. పాము కుబుసమునుండి బయటపడు నట్లు వాడు సర్వపాపముల నుండి విముక్తుడై, సామవేద మంత్రముల ద్వారా పరమపదమునకు గొనిపోబడును. వాడు ఉపరుడగు జీవఘనుని (చతుర్ముఖుని కంటెను పరుడు సర్వాంతర్యామియు నగు పరమాత్మను సాక్షాత్కరించుకొనును.

## 22. సంవర్గ విద్య– ఛాం. 4-3-1,2,3,4,6

అధికారానుగుణముగా పరమాత్మ అందరకు నుపాస్యుడని ఈసంవర్గవిద్య తెలుపుచున్నది. జానశ్రుతి, మహావృషసామ్రాజ్యము

నకు చక్రవర్తి. మంచి అన్నదాత, కీర్తికాంక్షగలవాడు. నే నన్నదాత ననెడి గర్వదోషము తప్ప ఇతరదోషములు లేని యతని గనికరించి, యిద్దరు ఋషులు రెండుహంసలుగానై పైనుండి పోవుచు, ఆ రాజు నకు వినబడునట్లు "రైక్వునకంటె నితడు ఘనుడా" అనుమాటలు విని పించిరి. ఆరాజు రైక్వునిజాడ గనుగొని, సర్వైశ్వర్యములను దీసికొని పోయి అరైక్వుని గలిసికొని, తన యైశ్వర్యమును దీసికొని తన కాత్మ తత్వమును బోధించు, మని ప్రార్థించెను. రైక్వుడు "ఆత్మతత్వము గొనుటకు దొరకెడివస్తువుకా"దనిచెప్పి, రాజును వెనుకకు బంపించెను. మరొకసారి రాజు నిరాడంబరముగా తనకుమార్తెను దీసికొనివచ్చెను. ఆమెను పరిగ్రహింపు మని నిగర్వియై ప్రార్థించెను. రైక్వు డాకన్య ముఖమును జూచి, జానశ్రుతి నిరాడంబరతను జూచి, అతనిని గనిక రించెను. రైక్వుడు జానశ్రుతితో

"వాయు ర్వావ సంవర్గో, యదావా అగ్ని
రుద్వాయతి వాయు మేవాప్యేతి।
యదా సూర్యో౽స్తమేతి వా యుమే వాప్యేతి,
యదా చంద్రో౽స్తమేతి వాయుమే వా
ప్యేతి, య దాప ఉచ్ఛుష్యంతి
వాయు మే వాపియంతి, వాయు ర్హ్యే వై
తాం త్సర్వాం త్సంవృంక్త, ఇత్యధిదైవతం"

=వాయువే సంవర్గము. (స వర్గమునగా సంగ్రహించి తనలోనికి జేర్చు కొనునది) అగ్ని ఆరిపోయి వాయువునందే చేరియుండును. ఇట్లే సూర్యుడస్తమించి, చంద్రుడస్తమించి, జలము ఇనికిపోయి వాయువు నందే చేరిపోవును. ఆవాయుదేవతయే అన్ని భూతములను సంగ్ర హించి తనలో జేర్చుకొనును. తానే శేషించియుండును. కావున వాయువే సంవర్గస్వరూప మైయున్నది. ఇది అధిదైవతదృష్టితో జెప్ప బడినది.

మూ॥ "అథాధ్యాత్మం, ప్రాణోవావ సంవర్గః,
స యదా స్వపితి ప్రాణమేవ వాగప్యేతి,
ప్రాణం చక్షుః ప్రాణగ్ం శ్రోత్రం ప్రాణం
మనః ప్రాణో హ్యేవైతాన్సర్వాం త్సంవృంక్తే
ఇతి, తౌ వా ఏతౌ ద్వౌ సంవర్గౌ వాయు
రేవ దేవేషు ప్రాణః ప్రాణేషు"

ప్రాణమే సంవర్గము, పురుషుడు నిద్రించునప్పుడు వాక్కు ప్రాణమందే చేరుచున్నది. నిద్రించునప్పుడు చక్షురింద్రియము శ్రోత్రేంద్రియము మనోవృత్తియును ప్రాణమందే చేరి ఏకీభవించుచున్నవి. ప్రాణమే అన్నివృత్తులను గ్రసించుచున్నందున ప్రాణమే సంవర్గమని అధ్యాత్మిక (=శరీర సంబంధ)మునందు అర్థము చేసికొనవలెను, పైన దేవతా విషయములో వాయువన్నను ఇక్కడ శరీరవిషయము లో ప్రాణమన్నను ఒకటే. రెండు రకములుగను చెప్పుదురు. సృష్టికర్త పరమాత్మయే. ఈరెండును పరమాత్మనుండి వచ్చినవే. అతనియందు చేరునవే కావున పరమాత్మయే సంవర్గము.

ఒకప్పుడు దర్శన విషయక బ్రహ్మస్వరూపము నెరిగిన కాపేయ - అభిప్రతారలనెడి యిద్దరు ఋషులు అన్నము వడ్డించుకొనుచున్నారు. ఒక భిక్షకుడు ఇంటిముందుకు వచ్చి, "భిక్షాందేహి" యని యరచెను. కాని వారాయరపును వినిపించుకొనుటలేదు. అప్పుడు భిక్షకుడగు బ్రహ్మచారి,

మూ॥ "స హోవాచ మహాత్మన శ్చతురో దేవ
ఏకః కస్సజగార భువనస్య గోపాః।
తం కాపేయ! నాభిపశ్యంతి మర్త్యాః,
అభిప్రతారిన్! బహుధా వసంతం
యస్మై వా ఏత దన్నం తస్మై ఏత
న్నదత్త మితి."

—"ఓకాపేయా! అభిప్రతారీ! శక్తిమంతములైన అగ్ని సూర్య చంద్ర జలదేవతలను లోకరక్షకుడైన సృష్టికర్త భక్షించును. ఆ సృష్టి కర్తయగు పరమాత్మని మనుష్యులు తెలిసికొనలేకుండనున్నారు. ఈ ప్రపంచమంతయు నెవనికి అన్నమో అతనికే అన్నము పెట్టుటకు మీరు తిరస్కరించుచున్నారా?"యని యడిగెను. "సృష్టికర్త నారూపముగా మీకు స్ఫురించుచున్నాడు. నాకన్నము పెట్టరే"మన్నాడు బ్రహ్మచారి. ఈమాటలు వినుటతోడనే ఉపనిషద్రహస్య మెరిగిన ఋషులు ఆబ్రహ్మచారికి సాష్టాంగముగా భిక్షవేసి తాము భుజించిరి. (ఎరిగినను ఎరుగకపోయినను కొంతయెరిగియున్నను బిచ్చగాడు భగవన్నామ స్మరణతో భగవంతుని జ్ఞాపకము చేయుచు వచ్చుటయు, అతనికి కృష్ణార్పణ మనుచునో శివార్పణమనుచునో భిక్షవేయుటను భారత దేశ మింతవరకును మరచిపోలేదు.) జానశ్రుతిరాజా! కథ విన్నావా? నీకు తెలియకుండనే ప్రపంచచక్రము తిరుగుచున్నది. నీవల్లనే నడచు చున్నదని, నీవల్లనే లోకులు తిని బ్రతుకుచున్నారని నీవనుకొను చున్నావు. ఆ చక్రసంచాలకుడే దాని ఫలితము ననుభవించును నీవు నిమిత్తమాత్రుడవు. ఇది నాయైశ్వర్యము. నే నీదాన ధర్మములు చేయు చున్నాను. నావల్లనే వీరన్నపానాదులతో బ్రతుకుచున్నారు అనెడి అహంభావము నీకు తగదు. యథార్థమును దర్శింపుము! వస్తువు లను సృష్టించినవాడే ఆవస్తువుల భక్షించినవాడు. భక్షించుచున్నాడు. ఈసత్యమును దర్శింపుము. ఇదేదర్శనము, భగవద్దర్శనము" అని అరైక్వుడు జానశ్రుతిరాజున కుపదేశించెను.

## 23. దేవోపాస్య జ్యోతి ర్విద్య —: బృ. 4-4-16 నుండి 19.

పరమాత్మ సర్వదేవతలకు నుపాస్యుడని ఈ దేవోపాస్యజ్యోతి ర్విద్య తెలుపుచున్నది.

మూ॥ యస్మా దర్వా క్సంవత్సరోఽహోభిః పరి
వర్తతే, తం దేవా జ్యోతిషాం జ్యోతి రాయు
ర్హోపాసతేఽమృతం"

=యాజ్ఞవల్క్యుడు జనకమహారాజుతో "ఏపరమాత్ముని అధ్వర్యము క్రింద, సంవత్సర చక్రము రాత్రింబవళ్ళు రాత్రింబవళ్ళుగా దిరిగిపోవు చున్నదో, ఆపరమాత్మను దేవతలు ఆదిత్యాది జ్యోతిస్సులకు జ్యోతిస్సునుగా, ఆయుస్సునుగా, అమృతునిగాను ఉపాసించుచున్నారు.

మూ॥ యస్మిన్ పంచపంచజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః,
తమేవ మన్య ఆత్మానం విద్వాన్
బ్రహ్మామృతోఽమృతం"

= ఎవనియందు, గంధర్వులు పితరులు దేవతలు అసురులు రాక్షసులును, ఆకాశముకూడ ప్రతిష్ఠితములై యున్నవో, ఆపరమాత్మనే నేను అమృతబ్రహ్మమునుగా దలంచుచున్నాను. ఆ బ్రహ్మమును దెలిసికొని అమృతుడనే యైయున్నాను.

మూ॥ ప్రాణస్య ప్రాణముత చక్షుష శ్చక్షు రుత
శ్రోత్రస్య శ్రోత్రం, మనసో యే మనో విదుః,
తే నిచిక్యు ర్బ్రహ్మ పురాణ మగ్ర్యం"

=ఎవ రతనిని, ప్రాణమునకు ప్రాణమునుగా, నేత్రమునకు నేత్రమునుగా, శ్రోత్రమునకు శ్రోత్రమునుగా, మనస్సునకు మనస్సునుగా దెలిసికొందురో, వారే ఆ సనాతనము ముఖ్యమునగు బ్రహ్మమును బాగుగా దెలిసికొన్నవా రగుదురు.

మూ॥ మనసై వానుద్రష్టవ్యం, నేహ నానా స్తి
కించన, మృత్యో స్స మృత్యు మాప్నోతి
య ఇహ నానేవ పశ్యతి"

= బ్రహ్మమును ఆచార్యోపదేశ పూర్వకముగా మనస్సుచేతనే కనిపెట్ట వలెను. ఇతనియందు నానాత్వ మేమియును లేదు. ఎవ డీతనియందు నానాత్వమును జూచునో, వాడు జనన మరణముల బొందుచుండును" అని చెప్పెను. (ఈచోట మా యాచార్యులగు తే. కం. గోపాలా చార్యులవారు "అబ్రహ్మాత్మకం కించి దపి నాస్తి. యః అబ్రహ్మా త్మకం స్వతంత్రం పశ్యతి, సః సంసారాత్ సంసార మాప్నోతి" = బ్రహ్మాత్మకము కాని దేదియు లేదు. ఎవడు అబ్రహ్మాత్మకము స్వతం త్రము నైనదానిని జూచునో వాడు సంసారమునుండి సంసారమును బొందుచుండును. అని స్పష్టముగా అర్థమును దెల్పియున్నారు.)

ఉపాసకుడు, పరమాత్మను తన యాత్మయే యనుభావముతో నుపాసింపవలెను. దేవ మనుష్యాదుల శరీరములం దుండు ఆత్మను ప్రత్యగాత్మ యందురు ఉపాసకుడు "తన శరీరమునకు ఆత్మ ప్రత్య గాత్మయైనట్లు ప్రత్యగాత్మకు ఆత్మ పరమాత్మయే" అను భావముతో నుపాసింపవలెను. "య విజ్ఞానే తిష్ఠన్" (బృ.ఉ.) "య ఆత్మని తిష్ఠన్" ఆత్మకును ఆత్మయైనవాడు పరమాత్మయే కావున తనకు (శరీర ఆత్మ లకు) పరమాత్మయే ఆత్మగా నున్నాడు.

మూ॥ "ఐత దాత్మ్య మిదం సర్వం" ఛాం, (6-8-4)
"సర్వం ఖల్విదం బ్రహ్మ" ఛాం. (3-14-1)

అందువల్ల సర్వాంతరాత్మయగు పరమాత్మ ఉపాసకునకును ఆత్మయే కదా! కావున ఉపాసకుడు పరమాత్మను తన ఆత్మగా నుపాసింప వచ్చును.

"పృథ గాత్మానం ప్రేరితారం చ మత్వా" అను శ్వేతాశ్వతర (1-6)వలన తనను సర్వప్రేరకుడగు పరమాత్మను వేర్వేరైనవారినిగా దలంచుటయును దప్పుగాదని తెలియుచున్నది, "ప్రత్యగాత్మకన్న పరమాత్మ వేరైనను, ప్రత్యగాత్మకును ఆత్మ యైనందువల్ల, ప్రత్య

గాత్మ పరమాత్మకు శరీరమగుటవల్లను ప్రత్యగాత్మ సంపూర్ణమైనదిగా' దని పెద్దలు చెప్పినారు. కావున శరీరాత్మలు కలసియున్న ఉపాసకుడు పరమాత్మను తన ఆత్మ యనుభావముతో నుపాసింపవలె నని సిద్ధమగు చున్నది. ఈమాటలు బ్రహ్మసూత్రి ఆత్మత్వోనుపాసనాధికరణమునకు గల రామానుజ భాష్యమునుబట్టి వ్రాసినవి.

## 24. ఈశావాస్య విద్య:- ఈశ 1, 2, 3, 11, 14

కర్మసహిత ఉపాసనాత్మక జ్ఞానముద్వారా పరమాత్మ ప్రాప్తించు నని ఈ ఈశావాస్యవిద్య తెలుపుచున్నది.

మూ॥ ఈశావాస్య మిదగ్ం సర్వం యత్కించ
జగత్యాం జగత్, తేన త్యక్తేన భుంజీథాః,
మాగృధః కస్యస్వి ద్ధనం."

= ఈశుడె బ్రహ్మాండము లన్నిటి చరములయం దచరములందును నిండుగ వ్యాపించియుండును. ప్రతివస్తువు నాతనియంశమే, అతని ఆవస్తువు లతనికి చెందుటయే భావ్యము గావున జగద్రూప పరమాత్మునకే అవస్తువుల నివేదింపుము. నా వని నాసక్తి పడకుము. నిజమున కీవస్తువు లెవరివి?

మూ॥ కుర్వన్నే వేహ కర్మాణి జిజీవిషే
చ్ఛతగ్ం సమాః। ఏవం త్వయి
నాన్య థేతో౽స్తి, న కర్మ లిప్యతే నరే"

= భగవ త్కైంకర్యముగానే శాస్త్రోక్తమగు నీకులధర్మము నాచరించుచు, ఆనందముగా నూరేండ్లును బ్రతుకగోరుము! భగవ త్కైంకర్యమె యాచరించుటచే నీ కాకర్మలఫల మంటదు. మరుజన్మకు హేతువు ఉండదు, ముక్తి కితరమార్గమె లేదు.

మూ॥ విద్యాం చావిద్యాం చ యస్త ద్వేదోభయగ్ం సహ
అవిద్యయా మృత్యుం తీర్త్వా
విద్యయామృత మశ్నుతే"

=ఏమనుష్యుడు, శాస్త్రనియమిత వర్ణాశ్రమ కర్మము పరమాత్మోపాస నాత్మక జ్ఞానము ననునీ రెంటియొక్క తత్వములను, యథార్థముగా దెలిసికొనునో, అతడు కర్మానుష్ఠానముచే మృత్యురూప సంసారమును దాటి జ్ఞానానుష్ఠానముచే మోక్షమొందు నవకాశమున్నది.

మూ॥ "సంభూతిం చ వినాశం చ యస్త ద్వేదోభ
యగ్ం సహ; వినాశేన మృత్యుం తీర్త్వా,
సంభూత్యా౽మృత మశ్నుతే"

=ఏమనుష్యుడు వినాశ శీలమైన దేవ మనుష్యాదులను గూర్చి, అవి నాశియగు పరమాత్మను గూర్చియు యథార్థముగా దెలిసికొని ఉపాసించునో, వాడు వినాశశీల దేవ మనుష్యాదుల యుపాసనచే మృత్యురూప సంసారమును తరించి, అవినాశియగు పరమాత్మయొక్క ఉపాసనచే మోక్షమొందును. దేవ మనుష్యా ద్యుపాసన యన్నను, భాగవతారాధన యన్నను ఆత్మోపాసన యన్నను ఒకటే, ఆ కర్మ జ్ఞాన యోగములవల్ల చేయవలసినవి, భగవద్భాగవతారాధనచే. భాగవతారాధనయు భగవదారాధన క్రిందికే వచ్చును శరీరములనుబట్టి సర్వభూతములును వేర్వేరుగా గనబడుచున్నను, వాని యన్నింటియందున్న యాత్మ యొకటియే ఎవరికి ద్రోహము తలపెట్టినను ఆత్మద్రోహమే యగును. ఎవరియందున్నను. పరమాత్మ డొక్కడే కావున ఆత్మోపాసనకూడ, పరమాత్మోపాసనయే యగును. (భ గీ. 6. 30)

## 25. ఆదిత్యస్థాహ ర్నామక విద్య :- బృ 5-5-1,2

పరమాత్మ ఆదిత్యమండలమం దున్నాడని, ఈ ఆదిత్యస్థాహర్నామక విద్య తెలుపుచున్నది.

మూ॥ త ద్య త్సత్య మసౌ స ఆదిత్యో, య ఏష
ఏతస్మిన్మండలే పురుషో యశ్చాయం
దక్షిణేక్ష న్పురుషః తా వేతా వన్యోన్యస్మి
న్ప్రతిష్ఠితౌ

—పృథివ్యాది పంచభూతములయొక్క సారాంశమే సత్యము. ఈ సత్యమే సూర్యుడు. సూర్యమండలమందున్న పురుషుడు మన కుడికంటి యందున్న పురుషుడు, నిద్దరు నొకరియం దొక రాధారపడి యున్నారు.

మూ॥ "రశ్మిభి రేషోస్మి న్ప్రతిష్ఠితః, ప్రాణై రయ
మముష్మిన్ సయదోత్క్రమిష్యన్ భవతి
శుద్ధ మేవైత న్మండలం పశ్యతి నైన
మేతే రశ్మయః ప్రత్యాయంతి"

—ఈసూర్యుడు కిరణములద్వారా ఈనేత్రమునందలి పురుషునియం దుంచబడినాడు. నేత్రమందలి పురుషుడు ప్రాణములద్వారా అతనియం దుంచబడి యున్నాడు. ఏసమయమం దీనేత్రమునందున్న పురుషుడు శరీరమును విడచునో అప్పుడు వా డీసూర్యమండలమును సుఖముగా జూచును. సాధకు నికిరణములు బాధింపవు.

మూ॥ య ఏష ఏతస్మి న్మండలే పురుష స్తస్య
భూరితి శిరః, ఏకగ్ం శిర ఏక మేత దక్షరం,
భువఇతి బాహూ, ద్వౌ బాహూ ద్వే ఏతే
అక్షరే, సువరితి ప్రతిష్ఠా ద్వే ప్రతిష్ఠే
ద్వే ఏతే అక్షరే"

—ఈ సూర్యునియందున్న సత్యమను పరమపురుషునకు భూః అను వ్యాహృతి యేశిరస్సు. భువః అనువ్యాహృతి యొక్క రెండక్షరములు

రెండుభుజములు, సువః అను వ్యాహృతియొక్క రెండక్షరములు రెండుపాదము లనిభావింపవలెను.

మూ॥ "త స్యోపనిష దహ రితి హంతి పాప్మానం
జహాతి చ య ఏవం వేద"

=ఈ సూర్యదేవతయం దున్న ఈపరమాత్మ పాపమును బోగొట్టును. అట్లు పాపముల బోగొట్టును గావుననే ఆపరమాత్మ అహః అను గూఢ మగు పేరగలవా డాయెను. ఇట్లెరిగిన సాధకుడు పాపములబోగొట్టు కొనును.

## 26. అక్షిస్థాహ న్నామక విద్య – బృ. 5 5-3.

పరమాత్ముని రూపము దివ్యమైనదని ఈ అక్షిస్థాహన్నామక విద్య తెలుపుచున్నది.

మూ॥ "యోఽయం దక్షిణేఽక్ష న్పురుష స్తస్య భూరితి
శిర, ఏకగ్ శిర ఏక మేతదక్షరం, భువఇతి
బాహూద్వౌ బాహూ ద్వే ఏతే అక్షరే,
సువ రితి ప్రతిష్ఠా, ప్రతిష్ఠే ద్వే ద్వే ఏతే
అక్షరే తస్యోపనిష దహమితి హంతి
పాప్మానం జహాతి చ య ఏవం వేద"

=ఈ దక్షిణనేత్రమునం దున్న పరమపురుషునకు భూః అను వ్యాహృతియే శిరస్సు, భువః అనువ్యాహృతియొక్క రెండక్షరములే రెండు భుజములు, సువః అనువ్యాహృతియొక్క రెండక్షరములు రెండు పాదములు. అహం అనునది ఆపరమపురుషుని గూఢమగు నామము. ఎవ డిట్లుతెలిసికొని యుపాసించునో వాడు పాపములనుండి విడువ బడును.

ఇచట 25వ విద్యలో బృ. 5-4-2లో "సత్యం బ్రహ్మే"మని చెప్పబడెను. అట్టి యీపరమాత్మను సూర్యునియం దున్నవానినిగా నుపాసించుట అధిదైవి కోపాసన. ఈ 26లోనిది నేత్రమం దున్న వానినిగా నుపాసించుటగావున అధ్యాత్మికోపాసన. ఉపాస్య వస్తువు ఒకసత్యబ్రహ్మమే యైనను, స్థానభేదమునుబట్టి, ఉపాస్యవస్తు వ్యరూపమున భేదముండుటచేతను (25,26 లు) రెండు విద్యలుగా జెప్పబడినవి.

## 27. ఉషస్త-కహోల విద్య -: బృహ 3-4,5 .

అపరమాత్ముని బొందు విషయములోని ఉపాసనకు అన్యభోజ నాది విషయక నియమము, లనివార్యము లని ఈవిద్య తెలుపు చున్నది.

అది జనకమహారాజ యజ్ఞసభావేదిక. ఉషస్తుడు యాజ్ఞ వల్క్యుని బ్రశ్నించుచున్నాడు.

మూ॥ య త్సాక్షా దపరోక్షా ద్బ్రహ్మ, య ఆత్మా
సర్వాంతర స్తం మేవాచక్ష్వే త్యేష త
ఆత్మా సర్వాంతరః కతమో యాజ్ఞవల్క్య?

=యాజ్ఞవల్క్య! సన్నిహితమై అంతటనుండు బ్రహ్మకే దో సర్వాంతర మనగు ఆత్మయేదో ఆవిషయము నాకు స్పష్టముగా జెప్పుము?

మూ॥ సర్వాంతరో యః ప్రాణేన ప్రాణితి
స త ఆత్మా సర్వాంతరః యోఽపానేన
అపానీతి స త ఆత్మా సర్వాంతరో,
యో వ్యానేన వ్యానితి స ఆత్మా సర్వాం
తరో, య ఉదానే నోదానితి స త ఆత్మా
సర్వాంతర, ఏష త ఆత్మా సర్వాంతరః

యాజ్ఞవల్క్యుడు :- ఎవడు ప్రాణవాయువుచేత ప్రాణవ్యాపారమును చేయించుచున్నాడో, ఆ సర్వాంతరుడే నీశరీర-ప్రత్యగాత్మలకు ఆత్మ(నిద్రించునప్పుడు ఇంద్రియాపేక్ష లేకయే ప్రాణన వ్యాపారను చేయువాడు పరమాత్మయే. బృ॥ ఉ॥ అంతర్యామిబ్రాహ్మణములో జెప్పినట్లు పృథివ్యాది, ఆత్మపర్యంతముగల వాని యన్నింటిలో ఆత్మగా జెప్పబడిన పరమాత్మయే సర్వాంతరుడు కావలెను. అనగా చిదచిత్తులకును ఆత్మయైనవాడు పరమాత్మయే యని భావము.) అట్లే ఎవడపానముచేత అపానక్రియ, వ్యానముచే వ్యానక్రియ, ఉదానముచే నుదానక్రియను చేయించుచున్నాడో వాడే నీయొక్క సర్వాంతరుడగు పరమాత్మ. ఈ నీ (=శరీర-ప్రత్యగాత్మల) ఆత్మయే సర్వాంతరాత్ముడు."

మూ॥ స హోవా చోష స్త శ్చాక్రాయణో యథా
విబ్రూయా దసౌ గౌ రసా వశ్వ ఇత్యేవ
మే వై తద్వ్యపదిష్టం భవతి, యదేవ
సాక్షా దపరోక్షా ద్బ్రహ్మ య ఆత్మా
సర్వాంతర స్తం మే వ్యాచక్ష్వేతి"

="నడచుటను పరువెత్తుటను జూపించి, ఉనదిచెడిది యెద్దని, ఈ పరుగెత్తునది గుఱ్ఱమని చెప్పిన ట్లున్నది నీకథనము. ఎవడు సన్నిహితమై సర్వదేశ సర్వకాలములం దుండుబ్రహ్మయు సర్వాంతరుడగు ఆత్మయు నగునో వానిని స్పష్టముగా దెల్పుము!" అని ఉషస్తు డడుగగా,

మూ॥ ఏష త ఆత్మా సర్వాంతరః కతమో
యాజ్ఞవల్క్య! సర్వాంతరః"

= యాజ్ఞవల్క్య :- ఈ నీఆత్మయే సర్వాంతరుడు.

ఉషస్త :- ఆత్మ-పరమాత్మలలో నెవరు సర్వాంతరుడు?

మూ॥ న దృష్టే ర్ద్రష్టారం పశ్యే, ర్న శ్రుతే
శ్రోతారగ్ం శృణుయాత్, న మతే
ర్మంతారం మన్వీథా, న విజ్ఞాతే
ర్విజ్ఞాతారం విజానీయాః, ఏష త
ఆత్మా సర్వాంతరో; అతోఽన్య దా ర్తం"

=యాజ్ఞ :- నీవు దృష్టికి ద్రష్టయైన (=దర్శనక్రియకు కర్తయగు) పరమాత్మను జూడలేవు. చెవికి శ్రోతయైన పరమాత్మను వినలేవు. మనస్సునకు మంతయైన పరమాత్మను మననము చేయజాలవు విజ్ఞానమునకు విజ్ఞాతయగు పరమాత్మను దెలిసికొనజాలవు. నీ (=శరీర ప్రత్యగాత్మలకును) ఆత్మయైన పరమాత్మయే సర్వాంతరుడు. ఇతనికి వేరైన దంతయు దుఃఖయుక్తమగు జీవజాతము." అని చెప్పెను.

మూ॥ "అథ హైనం కహోళః కౌషీతకేయః
పప్రచ్ఛ యాజ్ఞవల్క్యేతి, హోవాచ
యదేవ సాక్షా దపరోక్షా ద్బ్రహ్మ
యఆత్మా సర్వాంతర స్తంమేవ్యాచక్ష్వేతి,
ఏష త ఆత్మా సర్వాంతరః, కత
మో యాజ్ఞవల్క్య!"

=ఇప్పుడు కుషీతకుని కుమారుడగు కహోళుడు ప్రశ్నించుచున్నాడు:- యాజ్ఞవల్క్య? ఎవడు సన్నిహితముగా సర్వదేశ సర్వకాలము లందుండు బ్రహ్మయో ఎవడు సర్వాంతరమునగు ఆత్మయో వానిని విడమరిచి వ్యాఖ్యానించి చెప్పుము! యాజ్ఞ :- ఈ నీఆత్మయే సర్వాంతరుడు. క:- "ఈసర్వాంతరుడెటువంటివాడు?"

మూ॥ సర్వాంతరో యోఽశనాయా పిపాసే శోకం
మోహం జరాం మృత్యు మత్యేతి, ఏతంవై

త మాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణా యాశ్చ విత్తైషణా యాశ్చలోకైషణా
యాశ్చ వ్యుత్థాయ, అథ భిక్షాచర్యం చరంతి"

=యాజ్ఞ :- "ఎవడాకలిదప్పులకు, శోకమోహములకు, జరామరణములకు నతీతుడో వాడే సర్వాంతరుడగు పరమాత్మ. పరమాత్మ నిట్టివానినిగా దెలిసికొని, బ్రాహ్మణులు ధనేషణ పుత్రైషణ లోకైషణల నుండి తొలగి సన్యసించి, భిక్షాచర్యమును చేయుదురు." ఈ అన్నభోజనాది విషయక నియమములవల్ల, పెద్దల సమాశ్రయణాదులవల్ల, ఆ పరమాత్మతత్త్వము నాకళించుకొని, మోక్షమొందుదురని సారాంశము.

## 28. గార్గ్యక్షర విద్య :- బృ. 3-8-8, 9, 10, 11

పరమాత్మ నియంత, యని ఈగార్గ్యక్షరవిద్య తెలుపుచున్నది.

అది జనకమహారాజ యాగసభావేదిక. గార్గియువతి యాజ్ఞవల్క్యునితో గొంతసేపు వాదించినది. "యాజ్ఞవల్క్య! అవ్యాకృతమగు ఆకాశము దేనియందు పడుగుపేకగా ప్రతిష్ఠితమై యున్నది?" అని యడిగినప్పుడు,

మూ॥ న హోవా చైత ద్వైత తదక్షరం
గార్గి! బ్రాహ్మణా అభివదంతి
అస్థూల మన ణ్వహ్రస్వ మదీర్ఘ
మలోహిత మస్నేహ మచ్ఛాయం"

=యాజ్ఞవల్క్యుడు :- ఓగార్గీ! అవ్యాకృతమగు ఆకాశమునకు నాధారభూతుడు అక్షరపరబ్రహ్మమని బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారు. అది స్థూలమైనదిగాదు, సూక్ష్మమైనదిగాదు. పొట్టిదిగాదు, పొడుగుదిగాదు. వర్ణములేనిది, ద్రవముగానిది, నీడలేనిది;

మూ॥ "అతమో౽వాయ్వనాకాశ మసం
గ మరస మగంధ మచక్షుష్కం,

=చీకటికాదు, వాయుపుగాదు, ఆకాశముగాదు, కలిసికొనునదిగాదు. రసములేనిది, గంధములేనిది, ప్రాకృతములైన నేత్రములు లేనిది,

మూ॥ "అశ్రోత్ర మవాగమనో౽తేజస్క
మప్రాణ మముఖం। అమాత్ర
మనంతర మబాహ్యం,

=శ్రోత్రములులేనిది, వాక్కులేనిది, మనస్సులేనిది, తేజస్సులేనిది, ప్రాణము లేనిది, ముఖము లేనిది. పరిమితి లేనిది. దానియందు లోపలి ప్రదేశ ముండదు బయటి ప్రదేశ ముండదు,

మూ॥ న త దశ్నాతి కించన నతదశ్నా
తి కశ్చన। ఏతస్య వా అక్షరస్య
ప్రశాసనే గార్గి! సూర్యాచంద్రమసౌ
విధృతౌ తిష్ఠతః।"

=అది దేనినిగాని తినదు. దాని నేదియు తినదు. గార్గీ! ఈ అక్షరుని యొక్క ఆజ్ఞవలన సూర్యచంద్రు లా యా స్థానములు వదలక ప్రకా శించుచు దిరుగుచున్నారు.

మూ॥ "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి
ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః।
ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి!
నిమేషా ముహూర్తా అహోరాత్రా
ణ్యర్ధమాసా మాసా ఋతవః
సంవత్సరా ఇతి విధృతా స్తిష్ఠంతే।"

=గార్గి! ఈ అక్షరునియొక్క శాసనమువల్లనే భూమ్యాకాశములు తమ పరిమితిలో నిలచి తిరుగుచున్నవి. గార్గి! ఈ అక్షరుని అజ్ఞవల్ల నిమిషములు ముహూర్తములు రాత్రింబవళ్ళు పక్షములు మాసములు ఋతువులు సంవత్సరములు తమ తమ పరిధిలో నడచుచున్నవి.

మూ॥ ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి!
ప్రాచ్యో నద్యః స్యందంతే శ్వేతేభ్యః
పర్వతేభ్యః ప్రతీచ్యోఽన్యా యాం యాం
చ దిశ మను,

= గార్గి! ఈ అక్షరుని ఆజ్ఞవల్లనే హిమాలయాది పర్వతములనుండి గంగాదినదులు సింధ్వాదినదములును తూర్పు పడమరలుగా ప్రవహించుచున్నవి.

మూ॥ ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి!
దదతో మనుష్యాః ప్రశంసంతి
యజమానం దేవా దర్వీం పితరో
ఽన్వాయత్తాః॥"

=గార్గి! ఈ అక్షరుని యాజ్ఞయందే దానార్హములైన బంగారము మున్నగు వానిని బొంది, మనుష్యులు శ్లాఘించుచున్నారు. దేవతలు యజమానుని పితరులను దర్వీ హోమమును అనుసరించి పొందుచున్నారు. ఆ యక్షరుని యాజ్ఞవలననే అన్నియు నడచు చున్నవి.

మూ॥ యో వా ఏత దక్షరం గార్గ్యవిదిత్వా
ఽస్మిన్ లోకే జుహోతి యజతే తప
స్తప్యతే బహూని వర్షసహస్రాణి అంత
వదే వాస్య త ద్భవతి, యో వా ఏత
దక్షరం గా ర్గ్యవిది త్వాస్మా ల్లోకా

త్యేతి స కృపణో౽థ య ఏత దక్ష
రం గార్గి! విదిత్వా౽స్మా ల్లోకా త్ప్రైతి
స బ్రాహ్మణః।"

—గార్గీ! ఎవ డీఅక్షర పరమాత్మను ఇట్టి వానినిగా నెరుగక ఈలోక మున యజ్ఞయాగాదులు చేయునో, సంవత్సరాల తరబడిగా తపస్సును చేయునో వాని యాకర్మల ఫలము నాశమగును. అట్లెరుగక చేసి మరణించి యీ లోకమునుండి పోయినజీవుడు దీనుడగును. జనన మరణములు పొందుచుండును. ఈ యక్షరు నిట్టివానినిగా దెలిసికొని ఆకర్మలుచేసి మరణించి యీలోకమునుండి పోయిన జీవుడు బ్రహ్మ వేత్త యగును. మోక్షమొందును.

మూ॥ త ద్వా ఏత దక్షరం గార్గి! అదృష్టం
ద్ర ష్ట్ర౽శ్రుతగ్ం శ్రోత్రమమతం మంత్ర
౽విజ్ఞాతం విజ్ఞాతృ, నాన్య దతో౽స్తి
ద్రష్టృ నాన్య దతో౽స్తి శ్రోతృ నాన్య దతోస్తి
మంతృ నాన్య దతోస్తి విజ్ఞాత్రే తస్మిన్
ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ
ప్రోత శ్చేతి॥

—ఓగార్గీ! ఆ అక్షరుడు కనబడడుగాని ద్రష్టయైయున్నాడు. శ్రవణము నకు విషయముగాడు కాని శ్రోత,మననమునకు విషయముగాడు, కాని మంత. అతఁడు తెలియబడడు కాని తెలిసికొనును. ఇతనికన్న ఇతర మైన దేదియు చూచునదిగాని వినునదిగాని తతలచునదిగాని తెలిసికొను నదిగాని లేదు. ఇట్లు వేరొకదాని యునికిని నిషేధించుటచేత ప్రకృతి కంటె, జీవునికంటెను వేరైన పరమాత్మయే అక్షరుడని తెలుపుచున్నది. అతడే ప్రకృతి-జీవులకును నియంత యని తెలియుచున్నది.

## 29. పంచాగ్ని విద్య :_ ఛాం. 5-4,5,6,7,8. ఖం.

మనము సంసారబంధమునుండి ముక్తినొందుట భగవదధీన మని ఈపంచాగ్ని విద్య తెల్పుచున్నది.

శ్వేతకేతువు తండ్రియగు అరుణివద్దనే వేదశాస్త్రములు నేర్చుకొన్నాడు. అత డాశాస్త్ర గర్వముతో పంచాలరాజైన ప్రవాహణ మహారాజు నాస్థానమునకు బోయెను అతడేదో యుత్సవము చేయుచున్నాడు. శ్వేతకేతువు అచటి వైజ్ఞానిక కార్యక్రమములను జూచుచు రాజుదగ్గరకు బోయెను. రా జతని గర్వలక్షణములు చూచి 5 ప్రశ్నలు వేసెను.

1. మానవులు మరణించి యెచటి కేగుదురు ?

2, ఇతరలోకమునకు బోయినవారు మరల నీలోకమున కెట్లు వత్తురు?

3. మరణించినవారు పోవు దేవయాన-పితృయాణములగూర్చి తెలిగునా?

4. ఎందరువు లీలోకమునుండి పోవుచున్నను పితృలోకము నిండని కారణమేమి?

5. ఉదకములనెడి ఆహుతులు (=భూతసూక్ష్మములు) ఐదవదశయందు పురుషుడగు విషయము నెరుగుదువా? శ్వేతకేతు వొక్క ప్రశ్నకును సమాధానము చెప్పలేక నాదాని పడెను. తండ్రిదగ్గరకు బోయి ఆవిషయమును జెప్పుకొనెను. తండ్రి కుమారు లిరువురునుగలిసి, సమాధానము నెరుగుటకై ఆప్రవాహణమహారాజు దగ్గరకే వచ్చిరి. రాజు మీకేమి కావలె ననియడిగెను. వారు మీరు వేసిన ప్రశ్నలకు

దగునసమాధానములను మీరే చెప్పి మాజ్ఞానపిపాసను దీర్పుడనిరి.రాజు వారి కాప్రశ్నలన్నిటికి సమాధానము చెప్పెను. ఐదవప్రశ్నకుగల సమాధానమే పంచాగ్ని విద్య.

మూ॥ "అసౌ వావ లోకో గౌతమాగ్నిః తస్యాదిత్య
ఏవ సమిత్, రశ్మయో ధూమో, అహ రర్చిః,
చంద్రమా అంగారాః, నక్షత్రాణి విస్ఫులింగాః"

=గౌతమగోత్రజా! ఈద్యులోకమే అగ్ని. దీనికి ఆదిత్యుడే సమిధ, కిరణములే ధూమము, పగలే జ్వాల, చంద్రుడే నిప్పులు, నక్షత్రములె మిణుగురులు-అని భావింపవలెను.

మూ॥ తస్మి న్నేతస్మిన్ అగ్నౌ దేవా శ్శ్రద్ధాం జుహ్వతి,
తస్యా ఆహుతే స్సోమోరాజా సంభవతి."

=ఈ ద్యులోకమనెడి అగ్నియందు ఇంద్రి యాధిదేవతలు శ్రద్ధ యని చెప్పబడు ఉదకములను హోమము చేయుచున్నారు. ఆశ్రద్ధతోనిచ్చిన యాహుతినుండి సోమరస ముత్పత్తియగును.

మూ॥ "పర్జన్యో వావ గౌతమాగ్ని, స్తస్య వాయు
రేవ సమి, దభ్రం ధూమో విద్యు దర్చి, రశ
ని రంగారా హ్రాదునయో విస్ఫులింగాః"

=పర్జన్యాధిపతియే అగ్ని, దానికి వాయువే సమిధ, మబ్బే ధూమము, విద్యుత్తే జ్వాల, పిడుగులే నిప్పులు, ఉరుమే విస్ఫులింగములు నని భావింపవలెను.

మూ॥ "తస్మి న్నేతస్మి న్నగ్నౌ దేవా స్సోమగ్ం
రాజానం జుహ్వతి, తస్యా ఆహుతే
ర్వర్షగ్ం సంభవతి"

=ఆ యగ్నియందు దేవతలు సోమరసమును హవనము చేయుచున్నారు. ఆయాహుతివలన వర్షము కలుగుచున్నది.

మూ॥ "పృథివీ వావ గౌతమాగ్ని, స్తస్యా స్సంవత్సర ఏవ
సమి, దాకాశో ధూమో, రాత్రి రర్చి ర్దిశోంగారా,
అవాంతరదిశో విస్ఫులింగాః"

=పృథివియే అగ్ని, దానికి సంవత్సరమే సమిధ, ఆకాశమే ధూమము, రాత్రియే జ్వాల, దిక్కులే నిప్పులు, విదిక్కులే మిణుగురులు అని భావింపవలెను.

మూ॥ "తస్మి న్నేతస్మి న్నగ్నౌ దేవా వర్షం జుహ్వతి,
తస్యా ఆహుతే రన్నగ్ం సంభవతి"

=ఈ యగ్నియందు దేవతలు వర్షమును హోమము చేయుచున్నారు. ఆయాహుతినుండి అన్న మేర్పడును.

మూ॥ పురుషో వావ గౌతమాగ్ని స్తస్య వాగేవ
సమి, త్ప్రాణో ధూమో, జిహ్వార్చి,
శ్చక్షు రంగారా, శ్శ్రోత్రం విస్ఫులింగాః।
తస్మి న్నేతస్మి న్నగ్నౌ దేవా అన్నం జుహ్వతి
తస్యా ఆహుతేః రేత స్సంభవతి."

=పురుషుడే అగ్ని, దానికి వాక్కే సమిధ, ప్రాణమే ధూమము, జిహ్వయే జ్వాల, కన్నులే నిప్పులు, చెవులే మిణుగురులు అని భావింపవలెను. ఆయగ్నియందు దేవతలు అన్నమును హోమము చేయుచున్నారు. ఆయాహుతినుండి వీర్య ముత్పన్నమగును.

మూ॥ యోషా వావ గౌతమాగ్నిః తస్యా ఉపస్థ ఏవ
సమి, ద్యదుపమంత్రయతే స ధూమో,
యోని రర్చి, ర్యదంతః కరోతి తేంగారా,
అభినందా విస్ఫులింగాః తస్మి న్నేతస్మి
న్నగ్నౌ దేవా రేతో జుహ్వతి తస్యా
ఆహుతే ర్గర్భస్సంభవతి."

=స్త్రీయే అగ్ని. దానికి ఉపస్థయే సమిధ, పురుషునితో జేసుకొని మైధున సంకేతమే ధూమము, యోనియే జ్వాల పురుషునితోగలిసి యుండుటయే నిప్పులు, దానివలని సుఖమే మిణుగురులు ననిభావింప వలెను. ఆయగ్నియం దు దేవతలు వీర్యమును హోమముచేయుదురు. ఆయాహుతిచే గర్భ మేర్పడును. పురుషుడు జన్మించును.

ద్యులోకము మేఘము భూమి పురుషుడు స్త్రీఅనువానిని, 5 అగ్నులుగా భావించుటచేతనే, దీనికి పంచాగ్నివిద్య యనుపేరు వచ్చినది. పైనగల ఉదకములు, సోమరాజు మున్నగునవి జీవునికి విశేషణములు. ఉదకాదులు దేహములు. జీవుడు దేహి. విశేష్యమును విడచి విశేషణము లుండవుగదా కావున భూతసూక్ష్మములతోగూడి జీవుడు లోకాంతరమునకు బోవుననిభావము.

1వ. ప్రశ్ననుండి 4 ప్రశ్నలకు సమాధానములు:-

ఈ పంచాగ్నివిద్య దెలిసికొని ఊర్ధ్వరేతస్కులైనవారు దేవతల ద్వారా అర్చిరాదిమార్గమును బొందుదురు.

గృహస్థులైనవారు, ఇష్టాపూర్తకర్మల నాచరించినవారు, దేవతల సాయముతో పితృయాణమార్గమును బొందుదురు. ఇష్టాపూర్త కర్మలచే తృప్తిపరచి, ఆ దేవతలకు భోగసాధన మగుదురు. సుకృత

మును అనుభవింతురు. సుకృతానుభ వానంతరము మరల మనుష్య లోకమునకే వత్తురు. కావుననే పితృలోకము నిండిపోదు. రమణీయ చరణులు బ్రాహ్మణ-క్షత్రియ-వైశ్యయోనులయందును, కపూయ చరణులు శునక-సూకర-చండాలయోనులందును బుట్టుదురు. స్వధర్మ నిష్ఠచే విజ్ఞానులుకాక దేవమార్గమునపోక, ఇష్టాపూర్తములందు నిష్ఠ లేక పితృలోకమును బొందజాలక, చదువుసంధ్యలువిడచి, స్వేచ్ఛగా దిరుగు పామరజనులు ఈశ్వరాజ్ఞకు లోనై చీమలు దోమలుగా బుట్టు చు జచ్చుచు బాధపడుచుందురు." అని ప్రవాహణమహారాజు అరుణి శ్వేత కేతులకు జెప్పెను.

ఈ పంచాగ్నివిద్య నుపాసించువాడు, సంసార మసారమని, జనన మరణ దుఃఖము లనేక సంతాపముల గల్గించునని తెలిసికొని, నిర్వేదమునొంది సన్మార్గమున వర్తించును. మోక్షమునొందు కోర్కెతో యత్నించును. దేహాంతరమునకు జీవుల రాకపోకలు భగవదధీనములు. మోక్షమును భగవ దధీనమే.

## 30. పురుష విద్య :-

"ఈ పరమాత్మ పరమపురుషుడని ఈ పురుషవిద్య తెలుపు చున్నది.

మూ॥ "పురుషో వావ యజ్ఞః, తస్య యాని చతుర్విం
శతి వర్షాణి త త్ప్రాత స్సవనం, చతుర్విగ్ంశ
త్యక్షరా గాయత్రీ, గాయత్రం ప్రాతస్సవనం
త దస్య వసవోఽన్వాయత్తాః, ప్రాణా వావ
వసవ ఏతే హీదగ్ం సర్వం వాసయంతి॥

= పురుషుడే ఒకయజ్ఞమని భావింపవలెను. ప్రాతస్సవనము ఇరువది నా ల్గక్షరాలుగల గాయత్రికి సంబంధించినది గావున, ఆపురుషుని యిరు వది నాల్గు సంవత్సరముల ఆయుస్సే ప్రాతస్సవనముగా భావింపవలెను అట్టి ప్రాతస్సవనమునకు వసుదేవత లధిపతులు. వాగాది ప్రాణ వ్యాపా రములే వసుదేవతలు. ఇట్టి ప్రాణవ్యాపారములే సమస్త భూతప్రపంచ మును నిలువబెట్టుచున్నవి.

మూ॥ "తం చే దస్మి న్వయసి కించి దుపతపే త్స
బ్రూయాత్ "ప్రాణా వసవ ఇదం మే ప్రాత
స్సవనం మాధ్యందినగ్ సవన మనుసంతనుతేతి
మాహం ప్రాణానాం వసూనాం మధ్యే యజ్ఞో
విలోప్సీ"యే త్యుద్ధైవ తత ఏత్యగదో హ భవతి"

=. ఆ ప్రాతస్సవన సంపన్నమగు వయస్సులో ఏదేని మరణశంక గలిగినచో, పై విషయమును దెలిసికొన్న పురుషుడు ఈక్రింది అర్థము గల మంత్రము నుచ్చరింపవలెను. "ఓప్రాణరూప వసుదేవతలారా! నా యీ యిరువదినాల్గు సంవత్సరముల పరిమితియనెడి ప్రాతస్సవన మును మాధ్యందిన సవనముతో విచ్ఛేదము కాకుండ కలిపివేయుడు. ఇందువలన నేను ప్రాణరూపవసువుల మధ్యనగు ప్రాతస్సవనముతో గూడిన యజ్ఞస్వరూపుడనై మరణరూపమగు యజ్ఞలోపము లేకుండునట్లు జీవింతును" ఈమంత్రము నుపాసనాంగముగ జపముచేసికొనవలెను. అత డారోగమునుండి విముక్తుడగును. సంతాపములేనివాడై దీర్ఘా యుష్మంతుడగును.

మూ॥ "అధ యాని చతుశ్చత్వారిగ్ శ ద్వర్షాణి
త న్మాధ్యందినగ్ సవనం, చతుశ్చత్వారిగ్ శ
దక్షరా త్రిష్టు ప్త్రైష్టుభం మాధ్యందినగ్ సవనం,

 T. T. D. GIFT BOOK

త దస్య రుద్రా అన్వాయత్తాః, ప్రాణా వావ
రుద్రా, ఏతే హీదగ్ సర్వగ్ రోదయంతి॥

=ప్రాతస్సవనమైన యిరువదినాల్గు సంవత్సరముల తర్వాతి నలుబది నాల్గు సంవత్సరముల ఆయుఃపరిమితిని మాధ్యందిన సవనముగా భావింపవలెను, ఎందుకనగా, త్రిష్టుప్ఛందస్సు నలుబదినాల్గు అక్షరములు గలది. మాధ్యందిన సవనము త్రిష్టుప్ఛందస్సుకు సంబంధించినది (కావున సంఖ్యా సామాన్యమును బట్టి) అట్లుభావించుట ప్రమాణసిద్ధము ఈ పురుషయజ్ఞముయొక్క మాధ్యందిన సవనమునకు రుద్రదేవత లధిపతులు. వాగాది ప్రాణవృత్తులే ఈయజ్ఞముతో రుద్రదేవతలనుగా భావింతవలెను. ఇట్లు రుద్రరూపముగా భావింపబడిన ప్రాణవ్యాపారములు ఈ సమస్త భూతసముదాయమును రోదనపజేయుచున్నవి.

మూ॥ "తం చే దస్మి న్వయసి కించి దుపతపే త్స
బ్రూయాత్ ప్రాణా రుద్రా ఇదం మే మాధ్యందినగ్
సవనం తృతీయ సవన మనుసంతనుతేతి, మాహం
ప్రాణానాగ్ రుద్రాణాం మధ్యే యజ్ఞో విలోప్సీయే
త్యుద్ధైవ తత ఏత్యగదో హ భవతి."

=ఈ పురుషయజ్ఞ భావనచేయు ఉపాసకుని తర్వాతి నలుబదినాల్గు సంవత్సరముల వయస్సునందు మరణ శంకాది బాధలు సంతాపపెట్టినచో, అత క్రిందియర్థముగల మంత్రము నుచ్చరింపవలెను. "ప్రాణవ్యాపార రూపముగానున్న ఓ రుద్రదేవతలారా! (24 తర్వాతి) నలుబదినాలుగు సంవత్సరముల ఆయుస్సనెడి మాధ్యందిన సవనమును మూడవ సవనముతో, నెడతెగకుండ నట్లు కలుపుదురుగాక! ఇందువల్ల యజ్ఞరూపుడనైన నేను, ప్రాణ వ్యాపారరూపముననున్న రుద్రదేవతల మధ్యమందు యజ్ఞలోపము గాకుండ మరణము లేనివాడ నగుదును గాక."

[stamp]



ఈ మంత్రము నుపాసనాంగముగా జపము చేసికోవలెను. జపించునిత రాబాధనుండి విముక్తుడై సంతాపశూన్యుడై దీర్ఘాయుష్మంతు డగును.

మూ॥ "అథ యా నష్టాచత్వారిగ్ంశ ద్వర్షాణి
త త్తృతీయ సవన, మష్టా చత్వారిగ్ంశ దక్షరా
జగతీ, జాగతం తృతీయ సవనం, త దస్యా
దిత్యా అన్వాయ త్తాః ప్రాణా వావాదిత్యా
ఏతే హీదగ్ం సర్వ మాదదతే"

=అనువదెనిమిది సంవత్సరాల తర్వాత నలుబదెనిమిది సంవత్సరాల ఆయుః పరిమితిని తృతీయ సవనముగా భావింపవలెను. ఎందుకనగా, తృతీయ సవనము జగతీ ఛందస్సంబంధమైనది. ఈఛందస్సుకు నలుబది యెనిమిది అక్షరాలుండును. (కావున 48 సం॥ ఆయుః పరిమితియని చెప్పబడెను.) ఈ యజ్ఞముయొక్క అతృతీయ సవనమును ఆదిత్యదేవతలధిష్ఠించి యుందురు. కావున వాగాది ప్రాణవృత్తులే ఆదిత్య దేవతలుగా భావింపవలెను. ఇట్టి వాగాది ప్రాణవ్యాపారములు ఈ భూతవికార సర్వప్రపంచమును మరొకలోకమునకు దీసికొని పోవుచున్నవి.

మూ॥ "తం చే దస్మి న్వయసి, కించి దుపతపే త్స
బ్రూయాత్ "ప్రాణావా ఆదిత్యా! ఇదం మే
తృతీయ సవన మాయు రనుసంతను తేతి
మాహం ప్రాణానా మాదిత్యానాం మధ్యే
యజ్ఞో విలోప్సియే త్యుద్ధైవ తత
ఏత్యగదో హైవ భవతి"

=అ పురుషయజ్ఞమును భావించు పురుషుని తృతీయ సవనమునెడి

నలుబదియెనిమిది సంవత్సరాల వయసులో మరణానుమాన సంతాపము గల్గినచో, అత డీక్రింది యర్థముగల మంత్రము నుచ్చరింపవలెను. "ప్రాణవ్యాపారరూపముననున్న ఓ ఆదిత్యదేవతలారా! నా యాత్మీయ సవన మనెడి ఆయుస్సుయొక్క చివరిభాగమును పూర్ణాయుస్సుతో గలుపుదురుగాక! ఇదువ.. యజ్ఞ స్వరూపుడనైన నేను ప్రాణరూపాదిత్యుల మధ్యలో మరణరూప 'యజ్ఞ లోపము కాకుండునట్లు జీవించుతును." ఈ మంత్రము జపము చేయుటచేత అతడు రోగముక్తుడై సంతాపరహితుడుగా నగును. ఈ పురుషవిద్యా స్వరూప మెరిగిన ఇతరాకుమారుడగు మహీదాసఋషి, మరణశంకచే సంతాపపడ మ ఆ రోగముతో "ఓ చంపుకొనిపోవు రోగమా ! నీవు నన్నెందుకు సంతాపపెట్టుదువు? అమృతత్వము సాధించు యజ్ఞస్వరూప భావనతో నున్న నేను నీవల్ల మృతినొందను. నీప్రయత్నము వ్యర్థ"మనెను. అతడు 116 సంవత్సరములు జీవించెను. ఎవ డీపురుషవిద్యను సాధించునో, వాడు పూర్ణాయుర్దాయము గలవాడగును. ఈ యజ్ఞమునకు అన్న-పానీయ-ఇష్టవస్తు పరిత్యాగములే దీక్షలు, తపో - దాన - సరళ వర్తన-అహింసా-సత్యభాషణములే దక్షిణలు.

యజ్ఞము = విష్ణువు "యజ్ఞో వై విష్ణుః" అని వేదము చెప్పుచున్నది. యజ్ఞార్థముగా సత్కర్మలు చేయు ఉపాసకుడు తాను యజ్ఞముగా భావించుకొనెను గావున, ఈ విద్య పరమపురుషుని దెలుపుచున్నది. వసు రుద్రాదిత్యులద్వారా, పరమపురుషుడే ఫలప్రదాత.

## 31. వ్యాహృతి శరీరక విద్య :- తై॥ శిక్షావల్లి. 5

ఆ పరమాత్మ వ్యాహృతులయొక్క ఆత్మయై మంత్రమయుడై యున్నాడని, ఈవ్యాహృతిశరీరకవిద్య తెలుపుచున్నది. ఇప్పుడు అగ్నిహోత్రమునందు వేయు వ్యాహృతులను పరమాత్మగా నుపాసించు విధానము దెలుపబడుచున్నది.

మూ॥ భూ ర్భువ స్సువ రితి వా ఏతా స్తిస్రో
వ్యాహృతయః తాసా మహాస్మై తాం చతు
ర్థీం మహాచమస్యః ప్రవేదయతే మహ
ఇతి తద్బ్రహ్మ స ఆత్మా, అంగా న్యన్యా దేవతాః"

=భూః భువః సువః అను మూడువ్యాహృతులే ప్రసిద్ధములుగానుండెను మహః అను నాల్గవవ్యాహృతి రహస్యమును మహాచమస్యుడు మొదటి సారిగా కనిపెట్టెను, ఈ మహః అనువ్యాహృతియే బ్రహ్మము ఇతడే పైవ్యాహృతులకు ఆత్మ. ఇతర దేవత లందరు నితనియంగములే: కావున ఏదేవతల నీవ్యాహృతులద్వారా ఉపాసించినను ఆయుపాసన సర్వరూపుడగు పరమాత్మయొక్క ఉపాసనయే.

మూ॥ "భూ రితి వా అయం లోకః, భువ ఇత్యంత
రిక్షం. సువరి త్యసౌ లోకః, మహ ఇత్యాదిత్యః,
ఆదిత్యేన వావ సర్వే లోకా మహీయంతే"

=భూః అనువ్యాహృతియే భూలోకము, భువః అనునది అంతరిక్ష లోకము, భువః అనునది అంతరిక్షలోకము, సువః అనునది స్వర్గ లోకము అనుకొనుము. ప్రధానమగు మహః అనువ్యాహృతిని సూర్యు డనుకొనుము! ఎందుకనగా ఆలోకములు సూర్యునిచేతనే ప్రకాశించు చున్నవి. అందరకు నాత్మ పరమాత్మయే కావున వ్యాహృతుల నిట్లు సూర్యాది దేవతా నామములతో నుపాసించినను ఈయుపాసనలకు లక్ష్యము పరమాత్మయే.

(విషయములను ప్రకాశపరచును గావున ఇంద్రియములను జ్యోతులందురు.)

మూ॥ "భూ రితి వా అగ్నిః, భువరితి వాయుః
సువ రిత్యాదిత్యః, మహ ఇతి చంద్రమాః,

చంద్రమసా వావ సర్వాణి జ్యోతీగ్ంషి
మహీయంతే."

=భూః అనువ్యాహృతియే వాక్కున కధిదేవతయగు అగ్ని, భువః అనునది త్వక్కునకు అధిదేవత యగు వాయువు సువః అనునది నేత్రమున కధిదేవత యగు సూర్యుడు వనుకొనుము! ప్రధానమగు మహః అనువ్యాహృతి మనస్సున కధిపతియగు చంద్రుడనుకొనుము. ఎందుకనగా మనస్సున కధిదేవతయగు చంద్రునిచేతనే జ్యోతు లన్నియు ప్రకాశించుచున్నవి.

"భూ రితి వా ఋచః, భువ ఇతి సామాని
సువ రితి యజూగ్ంషి మహ ఇతి బ్రహ్మ
బ్రహ్మణా వావ సర్వే వేదా మహీయంతే."

=భూః అనువ్యాహృతియే ఋగ్వేదము, భువః అనునది సామవేదము, సువః అనునది యజుర్వేదము, అని తలంపుము! ప్రధానమగు మహః అనువ్యాహృతిని బ్రహ్మమునుగాను ఉపాసింపుము! ఎందుకనగా బ్రహ్మమును వర్ణించుటచేతనే ఆ వేదముల కాప్రసిద్ధి వచ్చినది ఇట్లు వ్యాహృతులద్వారా పరమాత్మ నుపాసించుటనే వ్యాహృతిశరీరక విద్య యందురు.

## 32. ద్రుహిణ రుద్రాది శరీరక విద్య-

బ్రహ్మ (=ద్రుహిణ) రుద్రాది దేవతలకును అ ఠర్యామి యగుటచేత ఆ యా దేవతోపాసనలచేతగూడ మనము అపరమాత్మని పొందగలమని ఈ ద్రుహిణరుద్రాదిశరీరకవిద్య తెల్పుచున్నది.

మూ॥ "అధర్వశిరసి రుద్రేణ స్వ సర్వైశ్వర్యం
ప్రపంచితం, తత్ "సోఽంతరా దంతరం
ప్రావిశత్" ఇతి పరమాత్మ ప్రవేశా
దుక్త మితి శ్రుత్యైవ వ్యక్తం" (రామాను
జవేదార్థసంగ్రహము)

తా॥ "ఆ పరమాత్మ, లోలోన ప్రవేశించినాడు. ఇదే నా సర్వైశ్వర్య"మని రుద్రుడు అధర్వణ వేదమందు వివరించెను. మహాభారతమునందును బ్రహ్మ రుద్రునితో

మూ॥ "త వాంతరాత్మా మమ చ

యే చాన్యే దేహి సంజ్ఞితాః" అనును. బ్రహ్మకు రుద్రునకు ఇతరదేహధారులందరకును పరమేశ్వరుడగు నారాయణుడే అంతరాత్మ గానున్నాడు.

మూ॥ "విష్ణు రాత్మా భగవతో భవ స్యామిత
తేజసః" అమిత తేజ స్సంపన్నుడు భగ
వంతుడు నగు రుద్రునికిని ఆత్మ నారాయణుడే,
"ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాద క్రోధ
జౌ స్మృతౌ। త దాదర్శిత పంథానౌ సృష్టి సం
హార కారకౌ"

తా॥ అంతరాత్మగానున్న నారాయణునిచే జూపబడిన మార్గమందు బ్రహ్మ-రుద్రులు; సృష్టి-సంహార కార్యములు చేయుచున్నారు. బ్రహ్మాది దేవతా జీవులందరిలో నున్న ఆత్మలన్నిటికి అంతర్యామి నారాయణుడే.

మూ॥ "యే యథా మాం ప్రపద్యంతే, తాం స్తథైవ భజా
మ్యహం, మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ!
సర్వశః" (భ॥ గీత)

కావున బ్రహ్మ రుద్రాది దేవతోపాసనలచేత గూడ పరమాత్మనే పూజించినట్లగును. పరమాత్మనే పొందవచ్చును.

మూ॥ "యే ప్యన్యదేవతా భక్తా యజంతే శ్రద్ధయాన్వితాః,
తేపి మామేవ కౌంతేయ యజం త్యవిధిపూర్వకం"
(భ॥ గీ॥ "కావున")

పరమాత్మ మాత్రము శ్రీమన్నారాయణుడే.

# 4

"సర్వావతారములకు గని
శ్రీమన్నారాయణుడే"

శ్రీభాగవత మంతయు ఏకవింశత్యవతారముల వర్ణనయే. "ఏకవింశ త్యవతారములనేకాదు సకలావతారములకును గని నారా యణుడే"యని భాగవతమే చెప్పినది. ప్రపంచమంతయు నారాయణుని స్వరూపమే. అట్లుకావుననే వేదముకూడ

"ఏకో హ వై నారాయణ ఆసీత్
న బ్రహ్మా నేశానః నేమే ద్యావాపృథివీ
స ఏకాకీ నరమతే న ద్వితీయ శ్చైచ్ఛత్
సః ఆత్మానం ద్వేధా పాతయత్
సః పతి శ్చ పత్నీ చాభవతామ్"

అని చెప్పినది. పోతన భాగవతములో ఆదిలోనే ఆనారాయణుడు శ్రీకృష్ణుడే యని శ్రీకృష్ణునే ప్రార్థించెను. ఈ భాగవతములో ఏక వింశత్యవతారముల వర్ణన లన్నింటికన్న శ్రీకృష్ణావతార వర్ణనయే అధికముగాగూడ నున్న కారణమున సూచ్యార్థ సూచనగా శ్రీకృష్ణునే గ్రంథాదిలో ధ్యానించెనని తెలియుచున్నది. చూడుడు.

"శ్రీకైవల్య పదంబు జేరుటకునై
చింతించెదన్ లోకర
క్షైకారంభకు భక్తపాలనకళా
సంరంభకున్ దానవో

ద్రేక స్తంభకు కేళికోల విలన
ద్భృగ్గాల సంభూత నా
నా కంజాత భవాండకుంభకుమహా
నందాంగనా డింభకున్" (భాగవ)

అవతారములు దాల్చుటకు ముఖ్యకారణము లోకరక్షణ పరాయణత్వము అవతరించి చేసినపని భక్తసంరక్షణము, ఈ భక్తులకు బాధకల్గించు దుష్టుల శిక్షించుట. భాగవతకథ లన్నిటియందును. భక్తరక్షణ, దుష్ట శిక్షణ కలవు, దీనినే పోతన్నగారు "భక్తపాలన కళాసంరంభకు, దానవోద్రేక స్తంభకు" - అనుమాటలలో సూచించినాడు సమస్త సృష్టికారకుడు నారాయణుడే యను విషయమును "కేళిలోల విలన ద్భృగ్గాల, సంభూత నానాకంజాత భవాండ కుంభకుడను విశేషణములో పొదిగినాడు. ఇట్లు భాగవతము సర్వకారణ కారణుడు శ్రీమన్నారాయణుడే యని స్పష్ట పరచినాడు ఇదే భాగవతమునకు వస్తు నిర్దేశము.

భాగవతము కర్మ-జ్ఞాన-భక్తి-ప్రపత్తులను ఐక్యగా దెల్పినది. మరియు భక్తి, భావము మాత్రమే కాదు, రసమనియు ఋజువు చేసినది,

భక్తిరసమునకు ఆలంబన విభావము - భగవంతుడు,
ఉద్దీపన విభావములు-తులసీ చందనాదులు,
అనుభావములు-నేత్ర భ్రూ విక్షేపాదులు,
సాత్వికభావములు-ఆనందాశ్రువులు మొ॥
వ్యభిచారిభావములు-నిర్వేదాదులు.

ఈ విభా వానుభావసాత్విక వ్యభిచారి భావములు ద్రుత చిత్తమున ప్రవేశించి, స్థాయిత్వము నొందిన భగవదాకారతా రూపమైన మానస

వృత్తిని బోధించి, పరమానంద సాక్షాత్కారాత్మకమైన భక్తిరసమును ప్రతియమాన మొనరించును. ఇట్లు పెద్దలు భక్తిరసమును గూర్చి తెల్పియుండిరి. నారదునిది శాంతభక్తి. కుబ్జా హనుమంతులది, దాస్య భక్తి. సుగ్రీవ అర్జున-కుచేలులది సఖ్యభక్తి. దేవకీ-వసుదేవ-యశోదా-నందాదులది, వాత్సల్యభక్తి గోపికలది మధురభక్తి. ప్రహ్లాద - ధ్రువ - గజేంద్రులది శరణాగతి రూపమగు భక్తి. ఇంకను అంబరీష-అక్రూరాది భక్తుల నెందరినో భాగవతము వర్ణించినది యజ్ఞాది కర్మలకంటె భక్తి యెన్నో మడుంగుల గొప్పదని శ్రీకృష్ణునకు భోజనాదులందించిన బ్రాహ్మణస్త్రీల కథవలన తెలియుచున్నది. భక్తియే మోక్షసాధనమని పోతన్నగారు ప్రార్థించి స్వయముగా మనకు దెలిపినారు "శ్రీకైవల్య పదంబుజేరుటకునై చింతించెదన్" అన్నారు గ్రంధాదియందే. గోపికా భక్తి శృంగార మిశ్రితభక్తి. స్త్రీ పురుషసంబద్ధమైయుండుటచేత సామాన్యులకువెగటుగాదోచును. భక్తుడు పురుషుడై ఈమధురభక్తినే ప్రకటించినప్పుడు నిర్మల మనిపించును. చైతన్యుడు-రామకృష్ణపరమహంస మున్నగువారు మధురభక్తిచే భగవంతుని గొల్చినవారే. దీనిన్నే నిరతిశయమైన భక్తియని యు నందురు. పన్నిద్దరాళ్వార్లు-అండాళ్ళును ఈ మధురభక్తిద్వారాగానే మోక్షమందిరి. మనకు మార్గదర్శకులు నైరి.

శంకరు లాత్మయే పరమాత్మ. జ్ఞానమువల్లనే మోక్ష మందురు,

"దేహో దేవాలయ ప్రోక్తో
జీవో దేవ స్సనాతనః
త్యజే దజ్ఞాన నిర్మాల్యం
సోఽహం భావేన పూజయేత్"

ఆనిగదా వారి యుద్భోధ. అద్వైతులగు విజ్ఞానభిక్షువు, మధుసూదన సరస్వతి, అద్వైతానంద తీర్థులు మున్నగువారు శంకరాద్వైతోక్తము భేదింతురు, శ్రీమద్భాగవత ప్రసిద్ధ సంస్కృతవ్యాఖ్యాత శ్రీధరుడును ఇట్టి యద్వైతియే,

"త చ్ఛ్రద్దధానాః మునయో
జ్ఞాన వైరాగ్య యుక్తయః
పశ్యం త్యాత్మనిచాత్మానం
భక్త్యా శ్రుత గృహీతయా" (భాగ, 1-2-13)

అను భాగవత శ్లోకమునకు "వేదాంతము విని జ్ఞానవైరాగ్యముతో గూడిన భక్తిచేత పెద్దలు క్షేత్రజ్ఞుడను నాత్మయందు పరమాత్మను గనుగొందు"రని శ్రీధరుడు వ్యాఖ్యానములో వ్రాసినాడు.

ఇంతకు చెప్పవచ్చిన దేమనగా ఆత్మలో పరమాత్మయుండుట, భక్తివల్లనే మోక్షమనుటయు అద్వైతపక్కికాదు.

భాగవతమునందు పాంచరాత్రాగమోక్త వాసుదేవపరతత్వము గూర్చి తెలుపబడినది. పోతన్నగారు దానిని తెలుగులో స్పష్టముగా దెలిపినారు,

ఈ వాసుదేవ తత్వము పాంచరాత్రాగమమందు, భారత శాంతి పర్వమందును గలదు.

"వాసుదేవ స్సర్వ మిదం,

స మహాత్మా సుదుర్లభః "అని గీతలో కలదు. శ్రీమద్రామాయణ బాలకాండలో, 'నుత్తరకాండలోను ఈ వాసుదేవ విషయమున్నది. భాగవత ద్వితీయస్కంధములో బ్రహ్మ నారద నితో సర్వోపాయముతే

తన్ను సులభోపాయము భక్తియని చెప్పెను. వసుదేవుని కుమారుతగు కృష్ణుడే వాసుదేవుడని భాగవతమున నున్నది.

"సర్వ త్రాఽసౌ వసతీతి వాసుదేవః"

అని, మరియు "సమస్తం చ వస త్యత్ర వాసుదేవః" అనియువ్యుత్పత్తులుగలవు. ఇతడు సమస్తమునందుగలడు కావున, ఇతనియందు సమస్తమును గలదు కావున, నితనికి వాసుదేవుడను పేరు."వసుదేవస్య అపత్యంపుమాన్ వాసుదేవః" అనియుననవచ్చును.

పర, వ్యూహ, విభవ, అంతర్యా, మ్యర్చారూపములలో భగవంతు డుండునని ప్రమాణము వీనిని పంచావతారము లందురు పరుడు( =పరవాసుదేవుడు) జ్ఞాన-శక్తి-బ-లైశ్వర్య-వీర్య-తేజస్సులనెడి యారుగుణములతో నిండియుండును. సృష్టిస్థితిలయ కర్త. ఇతడు ఈ సృష్ట్యాది కృత్యము లొనర్ప సంకల్పముగలిగినప్పుడు నాలుగు వ్యూహములుగా నగును వీనిని వాసుదేవ-సంకర్షణ – ప్రద్యుమ్న – అనిరుద్ధ వ్యూహములందురు. ఈ వాసుదేవ స్వరూపము మరకతమణివలె శ్యామవర్ణముగల్గి క్షీరసాగరమునందుండునందురు ఈ సంకర్షణస్వరూపము తెల్లగా, నల్లనివస్త్రము హలాయుధము ధరించియుండును. నివాసమతనికి పాతాళము. లోకముల సంహరింప దలచినపుడు ఏకాదశరుద్రులను మూడు మూడుకన్నులుగలిగి త్రిశూలములధరించిన వారినిగా సృజించునందురు. ఈప్రద్యుమ్నవ్యూహముయొక్క స్వరూపము చీకటిచెట్టు పువ్వువంటి శరీరచ్ఛాయగల్గి యుండును. దీనికి అధిష్ఠాత బ్రహ్మదేవుడు. ఈ అనిరుద్ధస్వరూపము చక్కగా వికసించిన నల్లకలువ పూవువంటి చాయతో నుండును. దీనియందు చంద్రుడధిష్ఠాత. మన స్సితని అధిష్ఠానము. ఈ యనిరుద్ధవ్యూహమే జగదుత్పత్తిని నిర్వహించును. ఆ పరవాసుదేవుడే యిట్లు నాలుగు వ్యూహములగును. విభవములవగా

మత్స్య కూర్మా ద్యవతారములు. అంతర్యామి రూపమనగా సర్వాత్మలయం దుండువాడు. సర్వాంతర్యామి. సర్వభూతాంతర్వర్తియు నా భగవంతుడే. అర్చారూప మనగా లోహ శిలాదులతో నాగమశాస్త్ర ప్రకార మేర్పాటుచేయబడిన విగ్రహాదికము.

భక్తులు భగవంతు నర్చారూపముగా గొల్తురు. సర్వాంతర్యామిగా దలచి. భాగవతారాధన, భూతబలిరూపములుగా గొల్తురు రామ కృష్ణాది విభవావతారునిగా గొల్తురు. వ్యూహాకారుడు గాను పరాత్పరుడుగా గూడను భక్తితో గొల్తురు; మోక్షమొందుదురు.

## 5

### ఏకవింశ త్యవతారములు

శ్రీమద్భాగవతము ఏకవింశత్యవతారముల నిట్లు వర్ణించినది. ౧పరమాత్మ కౌమారమను సర్గమందు బ్రాహ్మణుడై బ్రహ్మచర్యవ్రత మాచరించెను. 2. యజ్ఞవరాహుడై పుట్టి జగజ్జననంబునకు రసాతలము నందున్న భూమి నుద్ధరించెను. 3. నారదుడై జన్మించి కర్మనిర్మోచక మైన వైష్ణవతంత్రము చెప్పెను. 4. నరనారాయణులుగా జన్మించి తపశ్చర్య చేసెను. 5. కపిలుడై దేవహూతి కుదయించి అసురి బ్రాహ్మణునకు సాంఖ్యము నుపదేశించెను. 6. అనసూయాత్రిమహ ర్షులకు దత్తాత్రేయుడై జన్మించి అలర్కునకు ప్రహ్లాదాదులకును ఆత్మ విద్య జెలిపెను. 7. ఆకూతి రుచులకు యజ్ఞుడను పేర జన్మించి యామాది దేవతలతోగూడి స్వాయంభువ మన్వంతరమును రక్షించెను' 8. మేరుదేవీ నాభులకు ఉరుక్రము డనుపేరి నుదయించి, విద్వాంసు లకు ఖరమహంస మార్గము నుపదేశించెను. 9. పృథుచక్రవర్తియై పుట్టి

భూమిని ధేనువుగాజేసి సమస్తవస్తువులను పిదికెను. 10. చాక్షుష మన్వంతరములో మీనమై మహీరూపమగు నావనెక్కి వైవస్వత మనువు నుద్ధరించెను. 11. కూర్మమై సముద్రమథనమున మందర పర్వతమును వీపునమోసెను. 12. ధన్వంతరియై అమృతకలశముతో సముద్రము నుండి పుట్టెను. 13. మోహినియై రాక్షసుల మోహింపజేసి సురల కమృతము బంచిపెట్టెను. 14. నరసింహుడై హిరణ్యకశిపునిజంపెను. 15. వామనుడై బలిని బంధించి లోకముల నాక్రమించెను. 16. పరశురాముడై బ్రాహ్మణద్రోహులగు రాజుల జంపెను, 17. వ్యాసుడై అల్పమతులైనవారి గురుతించి వేదములకు శాఖలేర్పరచెను. 18. శ్రీరాముడై సముద్ర నిగ్రహాది పరాక్రమంబు లాచరించెను. 20. బలరామకృష్ణులై పుట్టి భూభారము దగ్గించెను. 21. కలియుగమున రాక్షసవ్యామోహంబు కొరకు కీకటదేశములో జినసుతుడై బుద్ధుడనుపేర జన్మించెను. రాజులు చోరులైయుండగా వారిని నిగ్రహింప విష్ణుయశుడను బ్రాహ్మణునకు కల్కియను పేర బుట్టగలడు. ఇది ఆ ఏకవింశతి అవతారముల విగ్రహ సారాంశము, మొత్తముమీద శ్రీమద్భాగవత మంతయును ఏకవింశత్యవతారములగూర్చియే తెల్పినది. అనగా, ప్రపంచమంతయు శ్రీమన్నారాయణ స్వరూపమే. సర్వులకతడే ధారకుడు పోషకుడు అని తెల్పినదన్నమాట.

# 6

## దశావతారములు

"మత్స్యః కూర్మో వరాహ శ్చ<br>
నారసింహ శ్చ వామనః<br>
రామో రామ శ్చ కృష్ణ శ్చ<br>
బుద్ధః కల్కీ దేవతా"

### 1: మత్స్యావతారము :-

సోమకాసురుడు వేదముల నెత్తుకొనిపోయి సముద్రములో దాగుకొనగా, పరమాత్మ మత్స్యావతార మెత్తిపోయి, జలములం దారాక్షసుని వెదకిచంపి, యావేదములనుదెచ్చి బ్రహ్మదేవున కిచ్చెను. బ్రహ్మదేవు డావేదములందలి సృష్టిప్రణాళికను బట్టియే, బ్రహ్మాండముల సృష్టించు చుండెను. అందరకును సత్ప్రవర్తనను కర్మ జ్ఞాన భక్తి ప్రపత్తులను దెల్పు ధర్మగ్రంధము లావేదములు అట్లు మత్స్యావతార మాధర్మ గ్రంధముల నుద్ధరించి ప్రపంచమునకు మేలుకూర్చెను.

### 2. కూర్మావతారము :-

దేవదానవు లమృతమును గ్రోలు కాంక్షతో క్షీరసాగరమును మదింపదలచిరి మందరపర్వతమును కవ్వముగా వాసుకిసర్పమును త్రాడుగా జేసికొనిరి దానవు లావాసుకి తలవైపును, దేవతలు దాని తోకవైపును బట్టుకొని ఆ పాలసముద్రమును మధించిరి. ఆసమయములో ఆ సముద్రములోని కవ్వపుగొండ మునిగిపోకుండ దానిక్రింద కూర్మ రూపముతో నిలిచి విష్ణువు వారికి సాయపడెను. దేవతలు ధర్మపరులు. కావున ధర్మపక్షపాతియగు భగవంతుడు మోహి న్యవతారము గూడ నెత్తి, ఆ దేవతలకే ఆ యమృతము త్రాగు నవకాశమిచ్చి, రక్షించినాడు. ఈ కూర్మనాధునిదే శ్రీకూర్మక్షేత్రము. ఈ మోహిని యొక్క అర్చారూపమే "ర్యాలి" గ్రామములో మోహినీ కేశవస్వామి యను పేరుతో భక్తుల పూజల నందుకొనుచున్నది.

### 3. వరాహావతారము :-

హిరణ్యాక్షు డను రాక్షసరాజు బలగర్వితుడై భూమిని చాపను జుట్టినట్లు చుట్టుచుండెను. అందువలన సన్మార్గులగు మునులకు

ఋషులకును బాధ కల్గినది. వారి నుద్ధరించుటకై పరమాత్మ జడపిపంది. రూపముతో నవతరించి యా హిరణ్యాక్షుని సంహరించి ప్రపంచోపద్రవమును మాన్పెను. యజ్ఞ వరాహస్వామి యనుపేరితో తిరుమల మున్నగు దివ్యస్థలములందు బూజింపబడుచున్నాడు.

## 4. నరసింహావతారము—

"నృసింహ రామ కృష్ణేషు
షాడ్గుణ్యం పరిపూరితం
దీపాదుత్పన్న దీపవత్॥"

అవతారము లన్నింటిలోను శ్రీనృసింహ - శ్రీరామ - శ్రీకృష్ణావతారములు మూడను ప్రశస్తములు. వీనియందు అపరతత్వ లక్షణములు స్పష్టముగా గానవచ్చును. కావున నివి పరిపూర్ణావతారములుగా పెద్దలు నిర్ణయించిరి. ఒక దీపమునుండి మరొకదీప మేర్పడునట్లు ఆ పరతత్వము నుండి అంతటి మహిమతో నేర్పడిన యవతారములు ఇవి, మోక్షార్థులీయవతారములను ముఖ్యముగా స్మరింపవలె నని శ్రీమచ్ఛంకర భగవత్పాదులు బోధించిరి. స్తోత్రములు వ్రాసిరి. లక్ష్మీనృసింహ స్తోత్రములో నృసింహుని స్తుతించిరి.

"నామ స్మరణా దన్యోపాయం
న హి పశ్యామో భవతరణే.
రామ హరే కృష్ణ హరే! తవ
నామ వదామి సదా నృహరే!"

అని కీర్తించిరి "కలౌ సంకీర్త్య కేశవ" మందురుగదా.

హిరణ్యకశిపు డను రాక్షసరాజు ఘోరమైన తపస్సుచేసి బ్రహ్మదేవునివలన పంచభూతములచేగాని, మనుష్యులచేతగాని, జంతువుల

చేతగాని, రాత్రియందుగాని, పగటియందు గాని, ఇంటిలో గాని బయట కాని, ప్రాణ మున్నదానిచేగాని ప్రాణములేనిదానిచేతగాని తాను చనిపోకుండ వరము బొందెను. ఆవరగర్వమువల్ల లోకులను లోకపాలురను వేధించెను; బాధించెను. దేవత లారాక్షసుని యాగడములను విష్ణుమూర్తితో జెప్పుకొని మొరబెట్టుకొనిరి. వారి కావిష్ణువు తాత్కాలికముగా సమాధానము చెప్పి పంపించినాడు. హిరణ్యకశిపుడు తన సోదరుడైన హిరణ్యాక్షుని సంహరించినా డన్నకోపముతో, నా విష్ణుమూర్తిపై క్రోధము బెంచుకొన్నాడు. ఆవిష్ణు వతనిని వధించుటకై నరసింహావతార మెత్తవలసి వచ్చినది. హిరణ్యకశిపుని వరములే యానృసింహావతారమును అవిధముగా మూర్తి గట్టించినవి.

హిరణ్యకశిపుని కుమారుడు ప్రహ్లాదుడు, విష్ణుభక్తుడు. అహర్నిశమును విష్ణునామ సంకీర్తనతో గాలక్షేపము చేయుచుండెను. తండ్రి కుమారునకు ఆ విష్ణునామమును మానుమని సర్వధా బోధించెను, బాధించెను. కత్తులతో పొడిపించెను. పాములచే గరపించెను. ఏనుగులతో ద్రొక్కించెను. పర్వతములనుండి బడద్రోయించెను. కాని ప్రహ్లాదుడు చావలేదు; విష్ణుభక్తి మానను లేదు.

హిరణ్యకశిపుడు "నీ విష్ణు వెక్కడ నున్నాడురా" యని ప్రహ్లాదుని నిలువదీసి గద్దించి యడిగెను.

ప్రహ్లాదుడు :

"ఇందుగల డందు లే డను
సందేహము వలదు, చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే కలడు దానవాగ్రణి: వింటే!"

అని యీ విష్ణుమాహాత్మ్యము నుగ్గడించెను. హిరణ్యకశిపుడు:- "ఈ స్తంభమునం దున్నాడురా!" అని తన సభా స్తంభము నొకదానిని గదాదండముతో పెల్లుమని కొట్టెను. కొట్టుటయే తడవుగా స్తంభము పెటిల్లుమని విరచుకొన్నది. శ్రీమన్నారాయణుడు మానవ శరీరముతో సింహవక్త్రముతో భయంకరాకారుడై వికటాట్టహాసము చేయుచు ప్రత్యక్షమయ్యెను. ఆ శ్రియఃపతి హిరణ్యకశిపు డొందిన బ్రహ్మవరముల కన్యాంతరము లేకుండ మనుష్యుడు-జంతువునుగాని నరసింహావతారమెత్తి, రాత్రియు-పగలును గాకుండ నట్టి సంధ్యాసమయములో, ఇంటిలో గాకుండ-బయట గాకుండ ద్వారములో, భూమిమీదగాకుండ ఆకాశమున గాకుండ దన తొడలమీద నుంచుకొని, ప్రాణమున్నవానిచే గాకుండ ప్రాణము లేనివానిచే గాకుండ ఉండియు లేని క్రూరమైన తన గోళ్ళతో, హిరణ్యకశిపుని జీల్చిచంపెను భక్తాగ్రేసరుడైన ప్రహ్లాదుని రక్షించెను. హిరణ్యకశిపుని మరణముతో లోకాల పీడ విరగడయై పోయినది. ఈ నారసింహుడే, అర్చారూపములో అహోబలము, సింహాచలము, వేదాద్రి, సింహాద్రి, కనిగిరి, యాదగిరి, మంగళగిరి, ఉర్లుగొండ, వేల్పుగొండ, మల్లూరు మొదలగు పుణ్యక్షేత్రములందు భక్తులకు నయనానందము గొల్పుచు వారివారి యభీష్టముల దీర్చుచు వేంచేసియున్నాడు. ప్రహ్లాదుని పరమభాగవతోత్తమునిగా పెద్దలు నిర్ణయించినారు.

"ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుక శౌనక భీష్మ దాల్భ్యా
రుక్మాంగ దార్జున వశిష్ఠ విభీషణాది
పుణ్యా నిమాన్ పరమభాగవతాన్ స్మరామి"

## 5. వామనావతారము:-

రాక్షస సార్వభౌముడగు బలిచక్రవర్తి మొదట దనపరాక్రమముచే నింద్రాది లోకపాలుర జయించెను. వారియైశ్వర్యమును వశపరచు

కొనెను. రంభాద్యప్సరసల నాట్యాదుల దిలకించెను. కాని యందు వలన దాను కోరుకొన్నంత సంతృప్తి కలుగలేదు. తరువాత సాత్వికముగ నింద్రపదము నధిష్ఠింపగోరి నూరు యజ్ఞములు చేసెను, నూరవ యజ్ఞము పూర్తికాగా బ్రాహ్మణోత్తములకు సంభావన సత్కారములు చేయుచున్న సమయ మది.

ఆసమయములో పరమాత్మ వామనావతారమెత్తి బ్రహ్మచారియై వచ్చి యా బలిచక్రవర్తిని మూడడుగుల ప్రదేశము దానమడిగెను. ఇదొక యగ్నిపరీక్ష. ఆ బలి యట్లే యిచ్చెదనని వాగ్దానము చేసెను. అతని గురువగు, శుక్రాచార్యుడు శిష్యునియందభిమానముచేత నా బలిచక్రవర్తియొక్క యైహిక క్షేమము గోరి, "వచ్చినవాడు విష్ణుమూర్తి. ఇతని పరీక్షకు నెగ్గలేవు. ఈదానము నీయజాలవు, కావున నీయవల"దన్నాడు. అప్పుడు శుక్రాచార్యునితో బలిచక్రవర్తి.

"ఆదిన్ శ్రీసతి కొప్పుపై, తనువుపై,
అంసోత్తరీయంబు పై,
పాదాబ్జంబులపై, కపోలతటిపై,
పాలిండ్లపై, నూత్న మ
ర్యాదం జెందు కరంబు క్రిందగుట, నా
హస్తంబు పైనుంట, మే
ల్గాదే రాజ్యము గీజ్యమున్ సతతమున్
కాయంబు నా పాయమే?" (భాగవత)

అన్నాడు. వామనుడు భూమినంతయు దన యొకపాదముతో గొలిచెను. ఆకాశమునంతయు రెండవపాదముతో గొలిచెను. మూడవ యడుగు ప్రదేశ మింక నెక్కడనున్నదో చూపుమన్నారు వామనుడు. చేయునది లేక బలిచక్రవర్తి తన శిరమును జూపించెను. వెంటనే వామనుడు తన

మొదటిపాదమునెత్తి యతని నెత్తిపై నుంచెను. అట్లు బలిచక్రవర్తిని పాతాళమున కణచెను.

మన మీ సన్నివేశమును విష్ణుకంచిలో వరదరాజస్వామిదేవాలయములో అర్చారూపములో జూచుచున్నాము. వామనుని పదిక్షతు బలిచక్రవర్తి నెగ్గెను. వామనుడు బలిచక్రవర్తి కోరికపై అపాతాళమున గదాధరుడుగా నుండి, యతనికి భవిష్యత్కాలములో ఇంద్రుడగునట్లు వరమిచ్చెను.

అట్లు పరీక్షించి వామనుడు బలిని బంధింపక పోయినచో, నత డింక నెట్లు పెచ్చుపెరుగునో, అది దేశముల కుపద్రవముగా వచ్చును. కాన నట్లు బలిని బంధించి యాతని కోర్కెనెరవేర్చెను.

## 6. పరశురామావతారము –

పరశురా మావతారమును అవేశావతార మందురు. లోహపు తీగయందు విద్యుత్తావేశించినట్లు, ఆ పరశురామునియందు ఆ పరమాత్మ యంశము అవేశించియున్నది. ఇది యావేశావతారము గావుననే శ్రీరాముడు యుద్ధసమయమున నాపరశురాముని వైష్ణవాస్త్రముతో పాటు అతనిలోని భగవదంశమును గూడ నాకర్షించెను.

కార్తవీర్యార్జును డను క్షత్రియరాజు పరశురాముని తండ్రియగు జమదగ్ని మహామునిని జంపి, యాతని కామధేనువును హరించెను. పరశురాముని తల్లియగు రేణుక భర్తృమరణమునకు ఇరువదియొక్క మార్లు "రామా! రామా!"యని పరశురాముని బిలుచుచు నేడ్చినదట. అందుకని పరశురాముడు ఇరువదియొక్క యుద్ధముచేసి, దుర్జనులగు కార్తవీర్యార్జునాది క్షత్రియరాజుల నందరను వెదకివెదకి తన పరశువుచే నరకి చంపినాడు. క్షత్రియులు తమధర్మమును విస్మరించి విశృంఖల

ణుగా శాంకులగు బ్రాహ్మణాది సజ్జనులను
T. T. D. GIFT BOOK
రా గా. పరశురాముడు వారినందర వధించెను.

క్షత్రః" అని వ్యుత్పత్త్యర్థము. ధర్మమునకు ధర్మాత్ములకు దెబ్బతగులకుండ రక్షింపవలసిన బాధ్యత క్షత్రియులది. అట్లు రక్షింపని రాజన్యులను అధర్మమున వర్తించు రాజులను వధించుటకై యీ పరశురామావతారము వచ్చినది. కృతకృత్యమైనది.

## 7. రామావతారము -

"రాముడే పరబ్రహ్మము. రాముడే పరమ తప స్స్వరూపము. రాముడే పరమతత్వము శ్రీరాముడే తారక బ్రహ్మము" అని శ్రీరామోపనిషత్తులో గలదు.

"సర్వజనుల మానసములను రంజింపజేయువాడగుటచేత నతనికి రాముడను పేరు వచ్చినది. అనంతుడు నిత్యానంద స్వరూపుడు చిన్మయుడునగు ఆ బ్రహ్మమునందు యోగిజనులు రమింతురు గావున నతనిని రాము డందు"రని శ్రీరామ పూర్వతాపనీ యోపనిషత్తులో గలదు.

"రామో విగ్రహవాన్ ధర్మః" రాముడు మూర్తిభవించిన ధర్మమే. "కృష్ణుడు చెప్పినట్లు చేయుము రాముడు నడచినట్లు నడువుము" అని పెద్దలనానుడి. "శ్రీకృష్ణుడు భగవద్గీతాదులందు కర్తవ్యము చెప్పుటయందే తననేర్పును జూపెను. శ్రీరాముడు పితృవాక్య పరిపాలనాదు లాచరించుటయందే తననేర్పు నెరుకపరచెను, వీరు మాయామానుష విగ్రహులై మానవులందరకు నీ రూపముగా ధర్మమార్గము నెరుకపరచినారు. కావున వారెక్కువగా ప్రపంచమునందు ప్రసిద్ధి నొందినారు.

వాల్మీకి నారదుని "గుణవంతుడు వీర్యవంతుడు ధర్మజ్ఞుడు కృతజ్ఞుడు మున్నగు విశేషణములుగల నరుడెవ"దని ప్రశ్నించెను. "నారదుడు "అతడు శ్రీరాము"డని, రామాయణమును సంగ్రహముగా బోధించినట్లు శ్రీమద్రామాయణము మొదట గలదు,

ఆ వాల్మీకి ప్రశ్నలలోని శ్రీరాముని విశేషణము లన్నియు, భగవత్కల్యాణ గుణములనే తెలుపుచున్నవి: "న్యాన్ రాతీతి నృణతీతి నరః" అను వ్యుత్పత్తి ప్రకారము ఆ నరశబ్దము మన నిజమగు సృష్టికర్త యగు పరమాత్మనే తెలుపుచున్నది. లేదా మాయామానుష విగ్రహు డనియు శ్రీరాముని జెప్పుకొనవచ్చును, కావుననే

"వేదవేద్యే పరే పుంసి
జాతే దశర థాత్మజే
వేదః ప్రాచేతసా దాసీ
త్సాక్షా ద్రామాయ ణాత్మనా"

అనునట్లు వేదవేద్యుడైన యాపరమపురుషుడే దశరథ మహారాజునకు చక్రవర్తి తిరుముగవార్‌గా జన్మించినాడు. వాల్మీకిద్వారా సాక్షాత్తుగా వేదమే రామాయణముగా నేర్పడిన దని పెద్దలు చెప్పుచున్నారు.

శ్రీమద్రామాయణము గాయత్రీమంత్ర సంపుటితము. దీనిని "దీర్ఘ శరణాగతి" యనియు నందురు. ఎందుకనగా అందు నెందరో శ్రీరామచంద్రుని శరణాగతి వేడినట్లు తెలియుచున్నది. శ్రీరాముడు జన్మింపక పూర్వమే 1. బ్రహ్మాదిదేవతలు వైకుంఠమునకు బోయి ఆ పరంధాముని "లోకకంటకులైన రావణాది రాక్షసులను సంహరించి, మమ్ము రక్షింపు"మని శరణాగతిచేసినారు. ఆ శ్రీమన్నారాయణు డట్లే శ్రీరామచంద్రుడుగా జన్మించి, రావణాది రాక్షసులను సంహరించెను.

భరద్వాజాది సజ్జనులను సంరక్షించెను. తర్వాత తన యవతారమును జాలింపదలచి, సరయూనదిపై నడచిపోవుచున్న సందర్భములో, నెదురుగా బ్రహ్మాది దేవతలువచ్చి "శ్రీరామా! శ్రీమన్నారాయణా! దయసేయుము నీవె కుంభమునకు, త్వరగా దయసేయు"మని యాహ్వానించినారు. ఈచోట సీతారాములు లక్ష్మీ నారాయణులనియు లక్ష్మణు డాదిశేషుడనియు భరత-శత్రుఘ్నులు సుదర్శన-పాంచజన్యము లనియు స్పష్టముగా దెలుపబడినది.

వాచ్యముగా జెప్పుటకన్న వ్యంగ్యముగా జెప్పుటను ఆలంకారికులు మెచ్చుకొందురు. ఐతే శ్రీరాముడు శ్రీమన్నారాయణుడే యని వాచ్యముగా జెప్పబడిన సందర్భములునుగలవు. రెండును గలవు. పరశురాముడు శ్రీరామునితో

"అక్షయ్యం మధు హంతారం
జానామి త్వాం సురేశ్వరమ్"

శ్రీరామచంద్రా! నీవు మధుసూదనుడవు. పరమాత్ముడవు అని నేను తెలిసికొనుచున్నాను." అన్నాడు. ఒక సమయములో రావణాసురుడు:-

"తం మన్యే రాఘవం వీరం
నారాయణ మనామయమ్"

వీరుడగు శ్రీరామచంద్రుని నేను నిరామయ - నిరంజనుడైన శ్రీమన్నారాయణుడని యెరుగుదు"నన్నాడు.

సీతా రాములు సాక్షాత్తుగా లక్ష్మీనారాయణులే యైనచో అరణ్యవాస ఘట్టములో పర్ణశాలలో సీతా రామ లక్ష్మణు లున్నప్పుడు

మారీచుడు మాయామృగముగా రాగా వా రామాయ నెందుకు తెలిసికొనలేకపోయిరి ? అనునొక సమస్య యేర్పడుచున్నది. ఆ మాయను వారెరుగకపోలేదు. అకార్యగతి యట్టిది, సీత "రామచంద్రా" ఆ బంగరు లేడి చాల యందముగా నున్నది. నాకు తెచ్చిపెట్టు"మన్నది! లక్ష్మణుడు "అది మాయలేడి. రాక్షసులు కామరూపులు. త్వరపడవల" దని చెప్పినాడు. కాని, శ్రీరాము డామాటలను పట్టించుకోలేదు. సరే.

మొదట సీతాదేవి రామలక్ష్మణు లరణ్యవాసము చేయబోవు చున్నా రనివిన్నప్పుడే తానుగూడ ప్రయాణమై రాజూడగా శ్రీరాముడు:- "అరణ్యవాస మతికష్టము; క్రూర మృగాకులము" అని వారించినాడు. కాని, సీతాదేవి :-

"అహం గమిష్యామి
వనం సుదుష్కరం
మృగాయుతం
వానర వారణై ర్యుతమ్"

క్రూర మృగాలతోడను, గోలచేయు పెదపెద్ద కోతులతోడను నిండి. చొరశక్యముగాని యరణ్యమైనను సరే, నేను మీవెంట తప్పక రావలసినదే" యన్నది. ఈ శ్లోకములో భవిష్య త్కథావిషయమును సూచించు వ్యంగ్యము లున్నవి. చూడుడు! మృగ మనగా లేడి. ఈ శబ్దము మాయలేడిని దలపించుచున్నది, వానరవారణ శబ్దము సుగ్రీవాంగద హనుమ దాది వానరశ్రేష్ఠులను సూచించుచున్నది. నన్ను రావద్దంటా రేమండీ! (మృగాయుతం=) మాయలేడి కారణముగా మీ యన్నదమ్ములు దూరమై పోగా, నన్ను రావణు డెత్తుకొనిపోవును పురల నన్నెట్లు మీరు కలిసికొందు వందురేమో (వానర వారణై

ర్యతం=) సుగ్రీవాంగద హనుమదాది వానరశ్రేష్ఠుల సహకారమువల్ల మరల మిమ్ము గలిసికొందును. మన యవతార ప్రయోజనము రావ ణాది రాక్షసుల వధించుట విభీషణ సుగ్రీవాది సజ్జనుల రక్షించుట, నశించిపోవు ధర్మము నుద్ధరించుటయే కదా! కాబట్టి "నేనుకూడ వత్తును నన్ను వద్దంటా రేమండీ!" అన్నదన్నమాట.

ఇదివ్యంగ్యార్థము. ఈ భావమును శ్రీమద్రామాయణ ప్రసిద్ధ వ్యాఖ్యాతయే యిచ్చినాడు. కార్యగతిని గమనించి శ్రీరాముడు "ఇది మాయాలేడి యని తమ్ముడు చెప్పుచున్నను ఆమాటను బట్టించుకోలేదు రాముడు మాయామానుష విగ్రహుడుగా జన్మించుటచేత, మానవోచిత వేష భాషాచరణములే యుండుటభావ్యము. సహజము. ఏ వేషమూ వేసినవాడాపాత్రౌచిత్యమును పాటింపవలదా! అంతమాత్రముచేత శ్రీరామునందలి దేవత్వము ననుమానింపరాదు.

శ్రీరామచంద్రు డరణ్యవాసము చేయబోవుచున్న సమయ ములో 2. లక్ష్మణస్వామి తానుగూడ ప్రయాణమైనాడు. నిన్నువిడచి యుండజాల నని వెంటవత్తునని పరిపరివిధముల వేడుకొన్నాడు, ఇది యొక శరణాగతి ఈఘట్టములో రామునివెంట వెళ్ళుచున్న లక్ష్మ ణునితో తల్లి సుమిత్ర:-

"రామం దశరథం విద్ధి<br>
మాం విద్ధి జనకాత్మజాం<br>
అయోధ్యా మటవీం విద్ధి<br>
గచ్ఛ తాత! యథా సుఖమ్"

"రాముని మీనాన్నగారుగా, సీతను నన్నుగా, అడవి నయో ధ్యాపట్టణముగా, దలంపుము, సుఖముగా వెళ్ళిరా నాయనా" అని సామాన్యార్థము. విశేషార్థము :- "దశరథు"డనగా పక్షిరథముగా

గలవాడు. నారాయణుడన్నమాట. "మా"అనగా లక్ష్మీదేవి యని అర్థము. కావున "లక్ష్మణా! సీతారాములను లక్ష్మీ నారాయణులనుగా తెలిసికొనుము! (అయోధ్య యనగా వైకుంఠము అని అర్థము) ఆ లక్ష్మీనారాయణులున్న అడవియైనను అదే వైకుంఠముగా తెలిసి కొనుము. సుఖముగా వెళ్ళిరా నాయనా!" అన్నది ఇంతకు సీతా రాములు సాక్షాత్తుగా లక్ష్మీనారాయణులే యనిసారాంశము.

సీతా రామ లక్ష్మణులు దండకారణ్యములో నున్నప్పుడు, తపో వ్రతోపవాసములచే సుష్కీభూత శరీరములుగల వే. ఋషీశ్వరులు మునీశ్వరులు శ్రీరామచంద్రుని యవతారపురుషునిగా నెరిగి, ఆలింగ నము చేసికొందుమని కోరిరి. శ్రీరాముడు రావణవధ జరుగునంత వరకు దన యవతార రహస్యము బయలుపడరా దని తలంచి, ద్వాపర యుగములో నేను కృష్ణావతార మెత్తినప్పుడు మీరు గోపికలై నన్నాలింగనము చేసికొందురు గాక." యని చెప్పినట్లు అధర్వణీయ కృష్ణోపనిషత్తులో నున్నది. కావున శ్రీరామచంద్రునకు దాను నారా యణుడ నను తన యవతారజ్ఞాన మెప్పుడు నుండనేయునన్నది. అట్లే తాను లక్ష్మినని సీతకు, మరియు దాను శేషుడనని లక్ష్మణునకును జ్ఞా మున్నది.

4. గుహుడు సీతా రామలక్ష్మణులను నదిని దాటించుట ముందు శ్రీరామచంద్రుల పాదప్రక్షాళనము చేసి నెత్తిన జల్లుకొ శరణు వేడినాడు. అతని కోర్కె తీరినది,

నంద్రిగామములో నున్న భరతుడు శ్రీరామచంద్రుని యర వాన విషయము తన పట్టాభిషేకము మాటను తండ్రిగారి మరణవా విని, గంపెడు దుఃఖముతో వచ్చి అయన్నగారిని తిరిగి అయో పట్టణమునకు వచ్చి పట్టాభిషిక్తుడవు కమ్మని వేడుకొనెను. తుతకు

పాదుకలనైన యిచ్చిని శరణాగతి చేసెను. 5. భరతుని కోరికపై శ్రీరామపాద కాష్ఠాభిషేకము జరిగినది.

ప్రపన్నురాలగు 6. శబరి శ్రీరామచంద్రుడు వచ్చుచున్నాడని తెలిసి భక్తిపరవశయై, రుచిచూచి మధురాతి మధురములైన ఫలములనే యాయనకు నివేదించి శరణువేడినది ఆమెయ నుత్తమలోకము ప్రాప్తించినది.

7. సుగ్రీవుడు శ్రీరామునకు వాలివలన దనకుజరిగిన యన్యాయమును జెప్పుకొన్నాడు. ఆ వాలి తన ధన మానములు హరించి, ప్రాణాపహరణమును జేయ నున్నాడని చెప్పుకొని శ్రీరామచక్రవర్తిని శరణువేడెను. ఆ చక్రవర్తి తిరుమగనాయి అతని కోర్కెను నెరవేర్చెను.

హనుమంతుని సందేశములో 8. కాకాసురుడు దోషి యయ్యు శ్రీరామునికి శరణాగతి చేసినట్లుకలదు. సీతాపిరాట్టియు పురుషకారమొనర్పగా నా రాము డాతని రక్షించెను.

అట్లే 9. విభీషణాళ్వారు అన్నయగు రావణాసురడు తన్ని వెళ్ళగొట్టిన సందర్భములో లంకానగరినుండి వచ్చి శ్రీరాముని శరణువేడెను. రాము డభయహస్త మిచ్చి యాతనికి లంకారాజ్యమును గట్టబెట్టెను.

ఇంక, శ్రీరాముడు, వారధిగట్టకముందు 10. సముద్రుడుప్పొంగిరాగా, బాణప్రయోగముచేయ జూచెను. ఆసముద్రుడు శరణువేడగా నాతని దయజూచెను.

ఇట్లు సాధుపుంగవుల రక్షించి దుర్మార్గులగు ఖర - దూషణ - త్రిశిరస్క-రావణ-కుంభకర్ణాదుల శిక్షించి, ధర్మము నుద్ధరించినాడు

శ్రీరాముడు. అతడు సర్వభూతముల క్రింది విధముగా నభయమిచ్చి నాడు, ఈ శ్లోకమును శ్రీరాము చరమశ్లోక మనియు నందురు

"సకృ దేవ ప్రపన్నాయ
త వాస్మీతి చ యాచతే
అభయం సర్వ భూతేభ్యో
దదా మ్యేత ద్వ్రతం మమ" (రామాయణము)

"ఎవడు నీవాడనని నన్ను శరణువేడునో వానికి వెంటనే నే నభయమిత్తును. సర్వభూతములకు నభయమిచ్చుచున్నాను. ఇది నా వ్రత"మని యా రామబ్రహ్మమే శపథము చేసినాడు. రాము డెక్కడ నున్నాడు?

"సర్వం రామమయం జగత్"

వాడులేని ప్రదేశమే లేదు. "అంతా రామమయం, ఈజగ మంతా రామమయం" భద్రాచలము మున్నగు దేవస్థానములందు సీతా రామ లక్ష్మణుల యర్చావైభవము చూడదగియున్నది,

## 8. బలరామకృష్ణావతారములు.

దశావతార క్రమములో గొందరు "రామో రామశ్చ రామశ్చ" యని చెప్పుచున్నారు. మరికొందరు "రామోరామశ్చ కృష్ణశ్చ"అనియు చెప్పుదురు. బలరామ కృష్ణులనిరువురను చెప్పవచ్చును. వీరు ఒకరివెంట నొకరుండిఅవతారప్రయోజనముల దీర్చినవారే.బలరాముని తల్లిరోహిణి, రోహిణీ-దేవకీ దేవులు వసుదేవుని భార్యలు బలరాముడు రుక్మి - ప్రలం బానురాది క్రూరులను సంహరించెను. శ్రీకృష్ణుడు పూతనా వత్సా

శ్రీకృష్ణభగవానుడు అర్జునునకు విశ్వరూపమును ప్రదర్శించుట

సుర-బకాసుర ధేనుకాసుర - అఘాసుర _ కంసాది రాక్షసులను జంపి ఉగ్రసేనాది సజ్జనులను సంరక్షించెను.

"కృష్ణం ధర్మం సనాతనమ్"

సనాతనమైన వేదధర్మమే శ్రీకృష్ణుడు.

"వాసుదేవ స్సర్వ మిదం
స మహాత్మా స దుర్లభః"

ఈ కానవచ్చు ప్రపంచమంతయు శ్రీకృష్ణుడే.

"ఏకో వశీ సర్వగః కృష్ణ ఈడ్యః
ఏకోఽపి సన్ బహుధా యో విభాతి
తం పీఠస్థం యేఽనుపశ్యంతి ధీరాః
తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్."

(గోపాల పూర్వతాపనీ యోపనిషత్తు)

అందర వశమం దుంచుకొనువాడు, అంతటను వ్యాపించి యున్నవాడు నగు ఆయొకకృష్ణభగవానుడే అన్నివిధముల స్తుతింపబడ దగినవాడు. వాడొకడయ్యు ననేక రూపములతో బ్రకాశించును. ధీరులైన యేభక్తులు తమముందు పీఠముపై = హృదయపీఠమున విరాజమానుడగు నాభగవంతుని బ్రతిదినమును బూజింతురో వారికే శాశ్వతానందము గల్గును. ఇతరులకు గలుగదు.

శ్రీకృష్ణు డర్జుననకు గీతాధర్మము నుపదేశించి "ధర్మయుద్ధమున కంటె క్షత్రియున కితరమగు శ్రేయస్సు లే"దని చెప్పి, ధర్మయుద్ధమునకు బురికొల్పినాడు. పాండవాదులను క్షత్రియ ధర్మప్రకారము నడపినాడు. ఐహిక బలమునిచ్చి, తాను స్వయముగా ధర్మపక్ష

పాలిమై ధర్మరాజు పక్షము నవలంబించి యున్నాడు. కురుక్షేత్రము నందు మహాభారత యుద్ధము నడపి ధర్మమునకే జయము కల్గించిన ధర్మమూర్తి ఈ కృష్ణమూర్తి.

భారత-భాగవత -భగవద్గీతాముఖ్యభాగములను స్పృశించుచు శ్రీకృష్ణావతార తత్వమును బరామర్శింతము. శ్రీకృష్ణు డిదమిదే ద్ధ ప్రాయములోనే అల్లరిచిల్లరవాడై వ్రేపల్లెలోని గోపికలను వేపుకొని తిన్నాడని యొకమాట వినవచ్చుచున్నది. అదెట్టిదో ముందు బరిశీలింతము.

ఆ వ్రేపల్లెవాడలో "బాలురకు పాలులేవని బాలింతలు" లబ్బున మొత్తుకొను చుండగా, శ్రీకృష్ణు డావులకు దూడలను వదలి పాలు గుడిపించినాడట. గొల్లవారి వాడల దు వారియావులపాలు పెరుగు వెన్న జున్నులు తిన్నంతతిని తోడిబాలురకు బంచిపెట్టి భాండముల బగులగొట్టి పారిపోయెడి వాడట. పైగా ఆ పెరుగు వెన్నలను ఎదుటైన యాయింటి కోడండ్ర మూతులకు బులిమి అత్తలచే చీవాట్లు పెట్టించెడి వాడట. ఇంక నేవేవో అఘాయిత్యములు చేసెడివాడట. ఇవి పైకి చాలవిడ్డూరముగా గనిపించెడిమాట సత్యము. అత డెట్లు గోలచేసినను అదంతయు ఆగోపికల నాత డనుగ్రహించుటయేనట. ఆ భాగవతములోనే.

"అనేక విధంబులైన బాలకృష్ణుకు చేయు వినోదంబులు తమ యందు జేయు మహాప్రసాదంబు లనియెరుంగక ఆగోపికలు యశోదతో జెప్పి నిందించెడివారు."

అని శ్రీశుకమహర్షి పరీక్షన్మహారాజునకు జెప్పె నాడని వ్రాయబడియున్నది. కావున ఆ దుడుకు చేష్టలు గోపికలకు లాభమే కలిగించినవని తెలియుచున్నది. శాపము తగిలి ఏడురోజులలో మోక్షము

గోరి విను పరీక్షన్మహారాజునకు, గోవును పితుకునంతకాలమును వ్యర్థ కాలక్షేపము చేయని శ్రీశుకయోగి వట్టి కొంటెచేష్టల వర్ణించుచు గుర్చుండునా? అతడెట్లు వినును? తననీడతో నాడుకొను బాలకుని వలె తన భౌతికదేహమగు ప్రపంచముతో నాడుకొన్నాడేమో! కృష్ణ భగవానుడు తదితరుల నెవరి నేమన్నాడని! ప్రపంచ మంతయు నతడేకదా!

"సర్వగ్ం హ్యేత ద్బ్రహ్మ
అయ మాత్మా బ్రహ్మ" (మాం॥ ఉ)

శ్రీకృష్ణుడు "వేలుపులకె నాకంటెను" అని గొల్లల వేల్పుల గోడమీద ఎంగిలివేయగా నొకగొల్లభామ యశోదతో జెప్పుకొన్నది. కృష్ణుని యాచేష్టవలన భగవంతుడు సర్వాంతర్యామి విగ్రహాదు లందే తప్ప ఇతరత్ర లేడను భావన తగదని వారలకు దెల్పెనని ఋజువగు చున్నది.

గోపికా వస్త్రాపహరణములోని యాంతర్యము వినుడు. అవివాహిత లైన గోపికలు గర్గాది మహర్షులు చెప్పుటచే శ్రీకృష్ణు నవతారమూర్తిగా నెరిగి, ఒకధనుర్మాసములో

"శ్రీకృష్ణుని మగనిగాగ
జేయుము తల్లి!" (భాగవత)

అని కోరుచు దుర్గ నారాధించుచుండిరి. వారు "వివస్త్ర స్నానమువల్ల మీవ్రతము చెడిపోవును గావున నాకు నమస్కరింపు" డని చెప్పినను నమ్మెడి పరిస్థితిలో లేరు. వారి చీరెలు బిగబట్టినచో మాటవిందురని తలచి కృష్ణుడు వారివస్త్రము లపహరించుకొనిపోయి నీపవృక్షము నెక్కికూర్చున్నాడు. అప్పటికిని గోపికలు బెదరించినారు.

"రాజుతోజెప్పి నిన్నేమిచేయిస్తామో చూడు"మన్నారు. కృష్ణుడు "ఏదీ నీళ్ళలోనుండి బయటకురండి ఏ రూపమున వచ్చెదరో చూతు"నన్నాడు. తుద కొక చేతితో మానరక్షణము జేసికొనుచు నొంటిచేతితో దండము బెట్టుచు బయటకువచ్చి బతిమాలుకొన్నారు. కృష్ణుడు "ఒంటిచేతి దండం భామలు? ఒప్పదు నామనసు"

అని రెండు చేతులతో దండముబెట్టిననే చీరెలిచ్చెద"నన్నాడు. తప్పలేదు. అట్లే సిగ్గులువిడచి గోపికలు శ్రీకృష్ణు నమస్కరించినారట. అతడు చీరెలిచ్చి వ్రతము సువ్రతమగునట్లు వారిననుగ్రహించెను.

"వ్రతముల్ సేయుచు నొక్కమాటయిన
నెవ్వానిన్ విచారించి:న్
వ్రతభంగంబులు మాను, నట్టి వరదున్
వామాక్షు లీక్షించియున్
గత చేలా ప్లవనంబు నేడు వ్రత
భంగంబంచు శంకించి, ఫా
ల తటు న్యస్త కరాబ్జలై సరస
లీలన్ మ్రొక్కి ర ట్లందరున్"
"చీర లపహరించి సిగ్గులు విడిపించి,
పంహసించియైన బరగ మనకు
ఘనుడు నోము కొరతగాకుండ మ్రొక్కించె
ననుచు హరినుతించి రబలలెల్ల" (భాగ)

దేహాభిమానంబు దేహి వీడినవెన్కగాని రక్షింపడు భగవంతుడు ఈ దేహమే నేను. ఈ వస్తువు లన్నియు నావి అనెడి అహంకార మమకారములు వదలిన నాడుగాని ఈ జీవుని దేవుడు రక్షింపడు.

కౌరవసభలో వస్త్రాపహరణ సందర్భములో ద్రౌపది దుశ్శాసనుని వస్త్రమును విప్పనీయకుండ తన మానసంరక్షణము తానై చేసికొను చున్నంతవరకు కృష్ణుడు వస్త్రములిచ్చి ద్రౌపదిని రక్షింపలేదు. "అనాథాం కి ముపేక్షసే?" అని రెండుచేతులెత్తి సర్వభారము నాయనయందే యుంచి నమస్కరించినప్పుడే ఆ రాధామాధవుడు చీరలిచ్చి రక్షించినాడు,

గజేంద్ర మోక్ష ఘట్టములో ఆ గజేంద్రుడు మకరినుండి తనను దాను రక్షించుకొనజూచుకొన్నంతవరకు భగవంతుడు రక్షింపలేదు. "నీవే తప్ప నితఃపరం బెరుగ మన్నింపందగున్ దీనునిన్ రావే యీశ్వర! కావవే వరద! సంరక్షించు భద్రాత్మకా!" అన్నప్పుడే అతనిని విష్ణువు రక్షించినాడు.

"నాకు దిక్కు పురుషోత్తము డొక్కడెసుమ్ము పుల్కసా!" అన్నప్పుడేకదా ఆ భగవంతుడు రంతిదేవుని రక్షించినది! శ్రీరామ చరమశ్లోకములో నీవాడనని శరణువేడిననే రక్షింతునన్నాడు శ్రీరాముడు శ్రీకృష్ణ చరమశ్లోకములో మా మేకం శరణం వ్రజ-నన్నొక్కనినే శరణుబొందుము. అప్పుడే నిన్ను రక్షింతునన్నాడు శ్రీకృష్ణుడు.

మన మిప్పటికిని వ్రతములందు "అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మా త్కారుణ్య భావేన రక్ష రక్ష జనార్దన!" అనియే భగవంతుని వేడుకొనుచున్నాము. దేహాభిమానము వదలి నాకాభగవంతు డొక్కడే దిక్కు అనినమ్మి శరణాగతి చేసినవారినే యతడు రక్షించును. సరే. అట్టు శ్రీకృష్ణుడు ఆగోపికలకు వ్రతభంగము గాకుండజేసి రక్షించుటకే గోపికా వస్త్రాపహరణము చేసినాడు. కొంటె తనమునకు గాదు.

నందాదు లింద్రయాగమును ప్రతిసంవత్సరము చేయు చు డెడి వారు. ఇంద్రుడు సంతోషించినచో సస్యానుకూల వర్షముగురిసి లోకుల కన్నపానీయములు, పశువులకు మేత నీళ్ళు పుష్కలముగా దొరకునని ఐహికవాంఛతో వా రాయాగము జేసెడివారు. ఆ సంవత్సరమును వా రింద్రయాగముజేయ ప్రయత్నించుచుండిరి.

శ్రీకృష్ణుడు "కర్మమె సుఖ దుఃఖములకు గారణము. పరమాత్మ సర్వాంతర్యామి. సర్వజీవుల ధారణ-పోషణలు నతని యధీనములో నుండును. ఇంద్రాది దేవతలద్వారా అతడే సర్వభూతములకు సౌకర్య ముగా వర్షాదులిచ్చుచున్నాడు. ఇంద్రాది దేవతలద్వారా అభగవంతునే మనము కొలువవలెను. త త్స ద్బ్రహ్మార్పణ బుద్ధితో బ్రాహ్మణాది జనులకు పశువులకు నాహారపదార్థములు పెట్టి తృప్తి నొందింపుడు. బ్రహ్మార్పణ బుద్ధితో జేసిన సర్వ కార్యములును యజ్ఞములే యగును. "యజ్ఞో వై విష్ణుః" కావున సర్వాంతర్యామి యగు నావిష్ణువే మన యోగక్షేమముల వహించును"అని బోధింపగా అట్లే నందాదు లింద్ర యాగము మాని, భగవ త్ప్రీతికరముగా భూతతృప్తి గావింపదలచిరి. కృష్ణుడు తాను పర్వతాకారము దాల్చి, తనను బూజింపు డనిచెప్పి, తానును ఆ గోపకులతో గలసి యాపర్వతమును బూజించెను; ఆహార పదార్థము లారగింపు పెట్టెను పర్వతరూపములో తానే యాపూజ లందుకొని, అపదార్థముల దానే యారగించెను. ఇట్లు

"భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా"

అను దాని పరిజ్ఞానము గల్గించెను. మరియు

"బ్రహ్మార్పణం బ్రహ్మహవి
ర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతం"

అనుదాని పరిజ్ఞానమును సోదాహరణముగా దెలిపెను.

ఇంద్రునకు దనయాగము నాపినందులకు గోపము వచ్చినది. గర్వము హెచ్చినది అతడు గో గోపి గోపకు లందరు నల్లకల్లోల మగునట్లు రాళ్ళవర్షము గురిపించినాడు. భక్తరక్షణ దీక్షా తత్పరుడగు శ్రీకృష్ణుడు గోవర్ధనపర్వతము నెత్తి వారిని దానిక్రిందికి రమ్మన్నాడు.

"బాలుం డీతడు, కొండ దొడ్డది,
మహాభారంబు సైరింపగా
జాలండో యని దీనిక్రింద నిలువన్
శంకింపగాబోల, దీ
శైలాంభోనిధి జంతు సంయుత
ధరాచక్రంబు పైబడ్డ నా
కే లల్లాడదు. బంధులారా! నిలుడీ
క్రిందం బ్రమోదంబునన్"

అని పిలిచినాడు. నందాది గోపకులు తమ పుత్ర మిత్ర కళత్రాదులతో గోవులతో సహా, ఆ పర్వతముక్రిందికి వచ్చి నిలచి రక్షింపబడినారు, ఇంద్రుని గర్వ మణగినది. అతడు శ్రీకృష్ణుని శరణుబొంది నీ మాహాత్మ్యము నెరుగలేక పోతిని. నన్ను గరుణింపుమని వేడుకొనగా "నాయాజ్ఞను మరువక నీ కర్తవ్యము నెరవేర్చుచుండు మని చెప్పి శ్రీకృష్ణుడు పంపించినాడు ఈ కథవల్ల శ్రీకృష్ణుని దేవదేవత్వ మెరుకపడినది

అఘాసురుడు పెద్ద కొండచిలువ రూపముతో వచ్చి గోగోపకుల మ్రింగినసమయములో. శ్రీకృష్ణుడును పట్టుబడి మరణించి. వారి నందరను పునస్సృష్టి చేసెను అప్పుడు బ్రహ్మదేవుడు "సృష్టి కార్యక్రమము నాది, ఇత డెవడు సృష్టించుట"కని అహంకరించి ఆ గో

గోపీగోపకులను తన మాయాగుహలో దాచివైచెను. శ్రీకృష్ణుడు వారంద రే యేరీతులుగా నుండిరో ఆ యారూపములు ధరించెను. ప్రొద్దుక్రుంకగగా ఆ యా గోవులు గోపకులును తమ తమ గృహములకు మామూలుగా వెళ్ళునట్లే వెళ్ళిరి. ఎవ్వ గాని మాగోవు రాలే దని కాని, మాపిల్లవాడు రాలే దనిగాని యనుకొన్నవా రావ్రేపల్లెలో లేరు. బ్రహ్మదేవు డీవిషయమును గనిపెట్టి ఆశ్చర్యపడి, సిగ్గిల్లి శ్రీకృష్ణుని శరణు వేడినాడు. ఇట్లు శ్రీ కృష్ణుని దేవదేవత్వము నా యా ఘట్టములంతు జక్కగా బ్రస్ఫుటమైనది.

గోపికా కృష్ణుల రాసక్రీడానందము జీవ-బ్రహ్మానం దానుభవమే. (ఈ రాసక్రీడా తత్వము మేమురచించిన రాసక్రీడయను పుస్తకములో వివరముగా దెల్పితిమి).

కంసు డక్రూరునిద్వారా "ధనుర్యాగ"మనుపేర బలరామ కృష్ణుల నంపుట కాహ్వానించెను. కువలయాపీడ మను మదపుటేనుగు చేతను, చాణూర-ముష్టికు లనెడి జెట్టిమల్లుర చేతను వారిని జంపింప జూచెను. వా రట్లేవచ్చిరి. కాని కృష్ణుడు కువలయాపీడముతో దలపడి దానిని తొండముబట్టి గిరగిర్రత్రిప్పి చంపెను. కృష్ణుడు చాణూరునితో, బలరాముడు ముష్టికునితో మల్లయుద్ధ మొనర్చి వారిని జంపిరి. శ్రీకృష్ణుడు కంసుని జుట్టుపట్టుకొని సింహాసనము నుండి క్రిందికి బడలాగి పైబడి గ్రుద్దిచంపెను. తాతయగు ఉగ్రసేనుని చెరవిడిపించి రాజ్యసింహాసనము నెక్కించెను. బలరామ కృష్ణులిట్లు దుష్టశిక్షణము శిష్టరక్షణమును గావించిరి.

అట్లు కృష్ణుడు మామయగు కంసునిజంపగా కంసునిభార్యలు తండ్రియగు జరాసంధునకు దమ వైధవ్యమునకు గారణమైన శ్రీకృష్ణునిగూర్చి చెప్పి మొత్తుకొనిరి, అందుకని జరాసంధుడు

కృష్ణుని మీదికి పదునేడుమారులు దండయాత్రలు సాగించెను. తుదకు గెల్చితినని సంతోషించి వెడలిపోయెను.

తదనంతర కాలములో ఈ జరాసంధు డనేకరాజుల జయించి, వారిని దీసికొని వచ్చి తనసౌధము చుట్టును కారాగారములలో నుంచెను భైరవమూర్తి గా రాజుల నజదర బలి సీయదలచి యుండను అత డెన్నో రాజ్యముల నరాజకము చేసినాడు. అట్లు రాజలోక కంటకు డైన జరాసంధుని భీమునిచే జంపించి కారాగార బద్ధులగు రాజన్యుల నందరను విడిపించి, వారివారి రాజ్యములకు బంపివేసెను. ఇందువల్ల వారందరును ధర్మరాజ రాజసూయమునకు దోడ్పడిరి. ధర్మాత్ముడగు ధర్మరాజునకు గప్పము గట్టుచు ధర్మమునకు లొంగియుండిరి. ఇదే శ్రీకృష్ణుని ధర్మ సంస్థాపనము.

నరకాసురు డనేకరాజ్యముల జయించి, అందమైన రాజకన్యల నందర బట్టితెచ్చి, అంగీకరించినవారిని వివాహమాడి, అంగీకరింపని వారి నందరను. దన ప్రాసాదము చుట్టునుగల కారాగారముల నుంచి బాధించుచుండెను. శ్రీకృష్ణుడు సత్యభామతో గూడ గరుడవాహ నారూ ఢుడై పోయి అతనిని సంహరించి, యాతని కుమారుడగు భగదత్తు కు బట్టాభిషేకము చేసెను. కారాగార మందున్న పదునారువేల రాజకన్య లందర విడిపించి, వారిని వారివారి రాజ్యములకు బంపించు ప్రయ త్నము చేయుచుండెను. ఆ 16 వేల రాజకన్యలును శ్రీకృష్ణుని పాదారవిందములందు మోకరిల్లి,

"కృష్ణా! మహానుభావా! గోపికా వర్తి ! !
నీవు సర్వజ్ఞుడవు అవతారమూర్తి వి.
ఎన్నో సంవత్సరము లీతని కారాగార

మందు చివికి జీర్ణించినాము మ మ్మేరాజ
కుమారులు నమ్మి వివాహమాడుదురు?
నీవే మాకందరకు భర్తవు గావలయును"

అని శరణువేడిరి. సత్యభామ అప్పటి వారిపరిస్థితిని జూచి కిక్కురుమనలేదు. శ్రీకృష్ణుడా 16 వేలమంది రాజకన్యలను మహా వైభవముతో వివాహమాడెను.

ధర్మరాజు రాజసూయయాగము పూర్తి గావచ్చినది. చివరినాటి సదస్సులో అగ్రతాంబూల మెవరి కీయవలెనను సమస్య వచ్చినది. భీష్మాచార్యులు శ్రీమన్నారాయణుడు యజ్ఞపురుషుడు నైన శ్రీకృష్ణుడే ప్రథమముగా బూజార్హుడని చెప్పెను. అట్లే యా ధర్మరాజు శ్రీకృష్ణుని చందన తాంబూలాది సత్కారములతో బూజింపబోయెను. "వ్యాసాది మహర్షులు, వసుదేవాది క్షత్రియ వృద్ధులు నుండగా కృష్ణున కగ్ర తాంబూలము నీయరా"దని శిశుపాలు డభ్యంతరము చెప్పెను. శ్రీకృష్ణు ననేక విధముల నధిక్షేపించెను. కృష్ణు బూజింపు మన్న భీష్మాచార్యులను, పూజించు ధర్మరాజును గూడ, చులకనజేసి తూలనాడెను. సభాసదులను చందన తాంబూలాదులచే సత్కరించి యాగమును జక్కగా బూర్తి చేసికొనవలసిన బాధ్యతగల యజమాని ధర్మరాజు. అతడు శిశుపాలుని సమాధాన పరచుటకై శ్రీకృష్ణుని పూజార్హత నిట్లు చెప్ప సాగెను.

"ఆదిజులైన బ్రహ్మాయుదయంబున
కాస్పదమైనవాడు, వే
దాది సమస్త వాఙ్మయములందు
బ్రశంసితుడైనవాడు, లో

కాని త్రిలోక పూజ్యుడని యాత్మ
నెఱింగి పితామహుండు, దా
మొదరు జెప్పె బూజ్యు డని, యుక్తమ
ఈ కిదియేమిదోసమే!" (భారత)

ఈ ధర్మరాజు జన్మమాటగూడ శిశుపాలు డింకను ఏ దేదో గొణుగుచునే యుండెను. సభా మర్యాదను ధిక్కరించి సభనుండి లేచి లేచి పోవుచున్నాడు. సహదేవున కావేశ మాగలేదు. "శ్రీకృష్ణున కర్ఘ్యమీయరాదను వీరుల నెత్తిపైన కాలుపెట్టెదనని పౌరుషముతో సహదేవు డానభలో తనపాదమెత్తి గర్జించెను. అచట నొక్కరును ఎదురుమాట్లాడినవారు కానబడలేదు, శిశుపాలు డింకను తన దుర్జనత్వ మును మానలేదు. భీష్మ ధర్మరాజ - శ్రీకృష్ణులను దుర్భాష లాడు చుండెను. శ్రీకృష్ణు డర్ఘ్య మందుకొని చక్రాయుధముచే నా శిశు పాలుని శిరస్సును ఖండించెను. శిశుపాలుని యాత్మ యా పరమాత్మ లోనే ప్రవేశించినది. అతనిలోనుండి వచ్చిన ప్రపంచము మరల నతని లోనికే క్రమముగా జేరిపోవలెనుగదా!

శ్రీకృష్ణుడు మాయావియు దురాత్ముడు నగు సాల్వుని సౌంభక విమానమును గదతో బడగొట్టి తన చక్రాయుధముచే నాతని తలనరికి చంపిన సందర్భము లో, ఆ శత్రువీరునితోపాటు యుద్ధ మొనర్ప వచ్చిన దంతవక్త్రుని ఆకృష్ణుడు గదా ప్రహారముచే జంపివేసెను ఈ శిశుపాల-దంతవక్త్రులు అసలు వైకుంఠద్వార పాలకులుగా నుండెడి జయ-విజయులు-వారు సనక-సనందనులచే శపింపబడి మూడుజన్మలయందు దుర్మార్గులై పుట్టి శాపమోక్షము నొందవలసి యున్నారు. వారు మొదటి జన్మయందు హిరణ్యాక్ష- హిరణ్యకశిపులుగా, రెండవ జన్మయందు రావణ-కుంభకర్ణులుగా ఈ మూడవ జన్మమునందు శిశుపాల - దంత వక్త్రులుగాను జన్మించి యిట్లు శాపమోక్షము నందిరి.

కృష్ణ భగవానుని భక్తవాత్సల్య మెంతదనగా తన ప్రతిజ్ఞను గూడ వదలి, భక్తుల అభీష్టమునే, పట్టుదలనే సాగనిచ్చును. అంతటిది. భీష్మాచార్యులు శ్రీకృష్ణుడు తనపైకి చక్రాయుధము నెత్తువరకు దన పట్టుదల వీడక, అర్జుననితో ముమ్మరముగా యుద్ధముచేసెను. దుర్యోధనునితో నేనాయుధము పట్టను. ఊరక చూచుచుందు నన్న భగవానుడు తనప్రతిజ్ఞనుగూడ వదలి, ఆ భక్తుని యభీష్టమునే తీర్చెను. అది భీష్మని కభీష్టము కనుకనే చక్రిని వివిధవిధముల స్తుతించెను. అహా.

"కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి
గగన భాగంబెల్ల గప్పికొనగ"

మొదలగు రీతుల నభివర్ణించును సానందబాష్పములతో నమస్కరించెను. "ఆయుధము పట్టనగా, ముట్టుకొననే ముట్టుకొన నని యర్థమా? ఆయుధ యుద్ధము చేయనని యర్థము. అర్జుననకు పురి యెక్కించుటగూడ అప్పట్టున యవసరమైనది. స్వాభావికముగా భగవంతు డెప్పుడును చక్రియే. ఎట్లైనేమి భక్తుల యభీష్టము దీర్చుటే భగవ దుద్దేశ్యము.

శ్రీకృష్ణులు రాధికా లోలుడను నొక యపప్రథ యున్నది. కొందరు రాధ కృష్ణుని అత్త యనుచున్నారు. అది తప్పు. శ్రీభాగవతములో రాధ యనుపేరుగలదే లేదు. బ్రహ్మవైవర్త పురాణములో గర్గభాగవతములోను ఈరాధికా చరిత్ర యున్నది. ఒకచోట రాధా కృష్ణులకు గోలోకములోనే వివాహమైనదని యున్నది. మరొకచోట భూలోకములోనే వివాహమైనదని యున్నది. అంతే.

బ్రహ్మదేవుడు రాధా స్మరణవల్ల జీవన్ముక్తి కల్గునని రాధోపనిషత్తులో జెప్పియున్నాడు.

"రాధా రాసేశ్వరీ రమ్యా
కృష్ణ మన్త్రాధిదేవతా।
సర్వాద్యా సర్వవంద్యా చ
బృందావన విహారిణీ।
బృందారాధ్యా రమాఽశేష
గోపీ మండల పూజితా।
సత్యా సత్యపరా సత్య
భామా శ్రీకృష్ణ వల్లభా।
వృషభాను సుతా గోపీ,
మూలప్రకృతి రీశ్వరీ।
గాంధర్వా రాధికాఽఽరమ్యా,
రుక్మిణీ పరమేశ్వరీ।
పరాత్పర తరా పూర్ణా,
పూర్ణ చంద్ర నిభాననా।
భక్తి ముక్తి ప్రదా నిత్యం,
భవ వ్యాధి వినాశినీ॥"

(ఋగ్వేదీయ రాధోపనిషత్తు)

దుష్టశిక్షణ శిష్టరక్షణ ధర్మోద్ధరణము లొనర్చి శ్రీకృష్ణమూర్తి బలరామునితో సహా తిరిగి పరమపదమునకు వేంచేసెను. ద్వారక బృందావనము మొదలగు పుణ్యక్షేత్రములందు దేవస్థానములందు శ్రీరాధా సత్యా రుక్మిణీ కృష్ణుల యర్చావతార వైభవమును నయనానందముగా మనము తిలకించుచున్నాము.

"హరే రామ హరే రామ!
రామ రామ హరే హరే!
హరే కృష్ణ హరే కృష్ణ!
కృష్ణ కృష్ణ హరే హరే!"

(కృష్ణయజుర్వేదీయ కలిసంతరణోపనిషత్తు)

## 9. బౌద్ధావతారము :-

త్రిపురాసురులు లోకకంటకులై యజ్ఞ యాగాది క్రతువులు సాగనీయక మునులను ఋషులను వేధించుచుండిరి, సాధువులను సత్పురుషులను వైదిక ధర్మ భ్రష్టులను జేయుచుండిరి. వీరి యాగడము నకు లోకము లల్లడ తల్లడమై పోవుచున్నవి. వీరిభార్యల పాతివ్రత్య మ్ములముచేత నెవరికిని వీరిని జంపుట కలవిగాక పోవుచున్నది. అట్టి సందర్భములో నీ త్రిపురాసురుల భార్యల వ్రతములను భంగపరచుటకై వచ్చిన యవతారము. వారి భార్యల వ్రతములు చెడినగాని వారు చావరు. వారు చచ్చినగాని ప్రపంచమునకు శాంతి కలుగదు. కావున విష్ణుమూర్తి యీయవతారమెత్తెనని కొన్ని గ్రంథములందు గలదు, ఈ కలియుగములోని బౌద్ధమత ప్రవర్తకుడైన బుద్ధుడే దశావతారముల లోని బుద్ధుడని కొన్ని గ్రంథములలో గలదు.

ఇక్కడ నొకవిషయము చెప్పవలసి యున్నది ప్రతి మహా యుగమునందును రామ కృష్ణా ద్యవతారములు వచ్చుచు బోవు చుండును. ఈ 28వ మహా యుగమునందును. ఈ యవతారములు వచ్చినవి. కావుననే ఆ యాయవతారముల నామములు వాని చరిత్రలను సృష్ట్యాది గ్రంథములగు వేదమందును గనబడుచున్నవి. ఇందు వలననే ఆ యా యవతారముల చరిత్రలయందు భేదములును గనబడు చున్నవి.

బౌద్ధ గ్రంథములలోను ఇప్పటి బుద్ధుడు 28వ బుద్ధుడని చెప్ప బడియున్నది. కూచపూడి భాగవతు లిప్పటికిని దశావతార నృత్యములో

"రంగుగ పురి కాంతల వ్రతములు

భంగపరచు బౌద్ధావతారా!"

అనియే పాడి యభినయించు చున్నారు. శ్రీమద్రామా యణ ముఖ్య వ్యాఖ్యాత యెకరు ఈవిషయము తన వ్యాఖ్యానమున "భూత రామావతార భవిష్యద్రామావతార భూత కృష్ణావతార భవిష్యత్కృష్ణావతారము లున్న"వని తెలిపినాడు. దేవీ భాగవతములో ఇప్పటి సాత్యవతేయు డను వ్యాసుడు ౨౮వ వాడని తెలుపబడియున్నది. పురాణములందే కాదు: ఈ అవతారప్రశంస వేదములందును గలదు.

మత్స్యావతార ప్రశంస :- శతపథ బ్రాహ్మణములో, కూర్మావతార ప్రశంస-తైత్తిరీ యారణ్యకములో, వరాహావతార ప్రశంస-

నృసింహావతార ప్రశంస-అధర్వణ వేదములోని నృసింహ పూర్వ-ఉత్తర తాపనీ యోపనిషత్తులలో,

వామనావతార ప్రశంస-ఋగ్వేదములో,

రామావతార ప్రశంస-అధర్వణ వేదములోని శ్రీ రామోపనిషత్తులో, శ్రీరామ పూర్వ-ఉత్తర తాపనీయోపనిషత్తులలో, సీతోపనిషత్తులో,

కృష్ణావతార ప్రశంస-అధర్వణ వేదములోని శ్రీకృష్ణోపనిషత్తులో గోపాల పూర్వ-ఉత్తర తాపనీ యోపనిషత్తులలో - శ్రీరాధికా తాపనీయోపనిషత్తులో, ఋగ్వేదీయ శ్రీరాధోపనిషత్తులో, కృష్ణ యజుర్వేదీయ కలిసంతరణోపనిషత్తులోను గలవు.

## 10. కల్క్యవతారము-

ఈ యవతార మింకను రాలేదు. కాని, భూత భవిష్య ద్వర్త మాన వేత్తలగు తాపసులు రాబోవు విషయములనుగూడ భవిష్య త్పురాణాదులందు దెల్పియున్నారు. ఆ యా చరిత్రలు జరిగిన తరు వాత వానిని బురాణములం దెక్కించినవారుగూడ లేకపోలేదు. ఏది యెట్లున్నను అవికూడ మన దేశమునకు సంబంధించినవియే కదా? భగవాను డీ కల్క్యవతారమునందు అశ్వారూఢుడై వచ్చి, దుష్టులగు మ్లేచ్ఛాదులను శిక్షించి, శిష్టులను రక్షించి ధర్మసంస్థాపనము చేయును.

ఒక భగవంతుడే దేవళములందు మసీదులందు, చర్చులందు, చైత్యములందు, సర్వత్ర యున్నాడు. ఎచ్చట నన్నను ఏరూపమున నున్నను ఆ ఒక సర్వేశ్వరుడే అందరను గాపాడుచున్నాడు. వారివారి పూర్వ కర్మానుసారముగా వారివారి కాయాభోజనాది పదార్థములను సృష్టించి పంచుచున్నాడు.

"యే యథా మాం ప్రపద్యంతే
తాం స్తథైవ భజా మ్యహమ్।
మమ వర్త్మానువర్తంతే
మనుష్యాః పార్థ! సర్వశః" (గీత)

ఓ అర్జునా! ఎవ రేవిధముగా నన్ను దెలిసికొని పొందుచు న్నారో, వారి నావిధముగానే నే ననుగ్రహింతును. మనుష్యు లన్ని విధాల నామార్గమునే యనుసరించుచున్నారు.

"స తయా శ్రద్ధయా యుక్త
స్తస్యాఽఽరాధన మీహతే
లభతే చ తతః కామాన్
మయైవ విహితాన్ హితాన్" (గీత)

కోరికలు కోరు భక్తుడు ఆదేవతా సంబంధమైన విశ్వాసముతో నున్నవాడై, ఆ దేవతారాధననే చేయుచున్నాడు. ఐనను ఆ దేవతల ద్వారా నానుండియే ఇహ పరములకు సంబంధించిన కోరికలనుబొందు చున్నాడు" అని కలదు.

మే మొకసారి కొత్తగూడెములో నుపన్యసించుచుండగా నొక ఆర్యసమాజ వ్యక్తి యొకచీటీని వ్రాసి మా కందించెను. అందు"కొందరు రాతివిగ్రహమును బూజి తురు. మరికొందరు ముక్కు మొగములేని రాతినే పూజింతురు. మైలురాయి నెందుకు దేవుడని పూజింపగూడదు." అని యున్నది. వచ్చినది క్రొత్త ప్రదేశము. నిండుసభ ముందు కొద్దిగా భయమువేసినది. సమాధానము చెప్పక తప్పదు. చెప్పితిమి.

"ఎందుకు పూజింపగూడదు. మైలురాయిని గూడ బూజింప వచ్చును. దానియందును భగవంతుడు సర్వవ్యాపియున్నాడను ప్రమాణబుద్ధి కుదరవలెనుగాని, భగవంతునే విధముగా నెప్పుడెవ్వరు ఎట్లు పూజించినను, మంచిదే. ఆగమశాస్త్రములలో వేదమంత్రాలతో పదునారు కళలను న్యాసముచేసిన శిలా-లోహవిగ్రహములు ఆరాధనకు ప్రశస్తములని వ్రాయబడియున్నది. భగవంతుడు ఎక్కడలేడు?

"అణోరణీయాన్మహతో మహీయాన్".

అణువునందణువు కంటెను చిన్నవాడై యున్నాడు. మహత్తు నందు నంతకన్న పెద్దవాడై దాని వ్యాపించియున్నాడు.

"సర్వతః పాణిపాదం
సర్వతో౽క్షి శిరోముఖమ్"

అతని పాణిపాద అక్షి శిరోముఖములంతటను బెట్టియున్నాడని వేదమే చెప్పుచున్నది,

"మత్తః పరతరం నాన్యత్
కించిదస్తి ధనంజయ।
మయి సర్వ మిదం ప్రోతం
సూత్రే మణి గణా ఇవ" (గీత)

"ఈశా వాస్య మిదం సర్వం
యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథాః
మాగృధ కస్యస్విద్ధనమ్" (ఈశోపనిషత్తు)

"అంతశ్చ నారాయణః
బహిశ్చనారాయణః,
సర్వ వ్యాపకో నారాయణః"
(మంత్రపుష్పము)

"వాసుదేవ స్సర్వమిదం
సమహాత్మా సుదుర్లభః (గీత)

అని యున్నదిగదా! ఒక శివభక్తుడు రాత్రియంతయు వేశ్యా గృహమందే గడిపి నిద్రించెనట. సూర్యోదయమగువరకు నతనికి మెలకువరాలేదు. అతడు ప్రతిదినమును నియమముగా సూర్యోదయ

సమయమునకు శివలింగము నారాధించువాడు. ఉదయమైనది. ఇప్పు డతనికా యీశ్వరునిపై దృష్టిమరలినది. ప్రక్క నేయున్న నిద్రించు వేశ్యా స్తనము కనిపించినది. వెంటనే దానినే శివలింగముగాదలచి పూజించి ముక్తుడైనాడు. శివుడా పేరుతో అచంటేశ్వరుడై అచంట గ్రామములో వెలసినాడని మనము వినుచున్నాము. ఒకభక్తుడు తన మోకాలినే శివలింగముగాదలచి పూజించే ముక్తుడైనా"డని చెప్పితిమి.

## ఏకేశ్వరారాధన

ఆర్యుల ఋగ్వేదమునాటికే ఏకేశ్వరారాధన • పరిపక్వముగా నస్పష్టముగా నున్నదని పిక్టేపండితుడు చెప్పెను. దానిని రూత్ పండితుడు దయానందుడు నంగీకరించిరి. రాజారామమోహనరాయలు "పరమేశ్వరుని కల్యాణ గుణముల ప్రతి ధ్వనిరూపములే ఋగ్వేదము లోని దేవత"లని తలంచెను. శాస్త్రము సామాన్యజనానీకమునకు బాహ్యా పూజాదిక మేర్పాటుచేసెను. అర్హులకు అంతరంగిక నిగ్రహ సాధనములు నియమించెను. బాహ్యమునుండి అంతరంగికమునకు బోవుట మానవ సహజ లక్షణము. బయటి ప్రకృతి శక్తుల అరాధనము నుండి ఉపని షత్తత్వ జ్ఞానము వరకు క్రమ పరిణామము నొందినది. పురాతనప్రకృతి పూజను వదలి ఉపనిషత్తులు వేదతత్వ భావ బీజముల నుద్ధరించినది. ప్రాపంచిక వస్తువుల జూచిన వానికి గలుగు సమస్యలకు, ఋగ్వేద ములో కవితావేశపరులు వ్రాసిన గేయములున్నవి.

"దీవ్యతీతి దేవః" = కాంతి నిచ్చునది లేక కాంతినిచ్చు వాడు దేవుడు. లోకమునకుగాంతి నిచ్చువారు దేవతలు. సూర్యుడు, చంద్రుడు నక్షత్రములు, భూమి, అకాశము, తల్లి, తండ్రి, గురువు, అతిథులు,

ఘమ్మాద్రములు, ఉభయ సంధ్యలు దైవములే యనిరి. ఈ విధమైన ప్రకృతిని మొదట నుపాసించిరి.

నిశ్చల సమాలోచనపై ప్రకృతిలోని స్వరూపమును జూడసాగిరి అద్భుత దృశ్యములకు దైవత్వమాపాదించిరి. తుపానులవంటి ప్రకృతి అద్భుత శక్తులను తాముసెట్టుకొనలేక బానిసలై పోయినప్పుడు వానిని దేవతలన్నారు, కొల్చినారు. వరుణుడు ఇంద్రుడు మున్నగు కొందరు దేవతలను గొప్పగాగొలిచిరి.

ఓదేశములందుగూడ నిట్లనేక దేవతారాధనలే యుండెడివి. క్రమముగా వారును ఏకేశ్వరారాధనను నేర్చుకొనిరి. "పాలస్తీనాలో నొక జెహోవా దేవుని గౌరవించి తక్కిన దేవతలందిరను బలవంతముగా నిర్మూలించి, ఆ దేవతలను బూజించువారిని జెహోవాకు బలి యిచ్చిరి. భరత వర్షమున ఈ ఏక బ్రహ్మవాదము, ననేకత్వమను తెరమరుగున నేకత్వమును జూచి గ్రహించిరి."

(ఔట్లైన్స్ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫ్ 1రవ పేజీ)

వివిధ దేవతారాధకులగు వైదికులు, వేదాంతులనుండి సమన్వయ మార్గమును దెలిసికొన్నట్లు ఉపనిషత్తులు చెప్పుచున్నవి. అశ్వపతి, ఔపమన్యుడు మొదగు ప్రకృతి దేవతారాధకులకు "పరమాత్ముని యంశములే ప్రకృతి దేవతలనితెల్పి, స్వర్గము పరమాత్మునిశిరము, కన్ను సూర్యుడు. వాయువు అతనిశ్వాసము. ఆకాశముదరము, జల మాతని మూత్రనాళము, భూమి పాదము. ఇదే పరమాత్ముని విరాట్స్వ రూపమని చెప్పెను. ఒక్కొక్క ప్రకృతి దేవతనుపాసించుట అతనిలోని యొక యంశమునే యుపాసించుటగును. ఇట్లు సమగ్రముగా నాతని యుపాసింపుడని చెప్పెను.

యాజ్ఞవల్క్యుడు శాకల్యునితో "3003 దైవములున్నారు. 303 దైవములున్నారు. 33 దైవములున్నారు. క్రమముగా 6,3,2,1½, 1. దేవుడొక్కడేయని చెప్పెను. "మిగిలినవన్నియు నతని విభూతులే" యని చెప్పెను. కేనోపనిషత్తు "దేవతల శక్తులన్నియు పరమాత్మవే యన్నది. ఈ యుపనిషత్తు ఇంద్రుడు శక్తి ఉపాసకుడని తెల్పుచున్నది ఉపాసనకు పర్యాయ పదము భక్తియే. ఉపాసించు వానినే భక్తుడందురు, వేదమందనేకోపాసనములు కలవు

## భక్తి - వ్రిపత్తులు

"భక్తిరేవైనం గమయతి
భక్తిరేవైనం దర్శయతి
భక్తివశః పురుషః" (ఉపనిషత్తు)

భక్తియే భగవంతుని బొందించును. భక్తియే భగవంతుని జూపించును. భగవంతుడు భక్తికి వశుడు.

"విద్యాం చాऽవిద్యాంచ
యస్తద్వేదౌభయం నహ
అవిద్యయా మృత్యుం తీర్త్వా
విద్య యాऽమృత మశ్నుతే" (ఈశ) (ఉ॥)

విద్యా=జ్ఞానము, అవిద్యా=కర్మము ననెడి రెంటి నెవడు తెలిసికొనుచున్నాడో వాడు, (అవిద్యయా =) వర్ణాశ్రమకర్మచే జ్ఞానోత్పత్తికి నిరోధివైన ప్రాచీన కర్మమును బోగొట్టుకొని, (విద్యయా =) జ్ఞానముచే భగవంతుని బొందుచున్నాడు.

"త మేవం విద్వా నమృత ఇహాభవతి
నాన్యః పంథా అయనాయ విద్యతే"
(పురుష సూక్తము)

అతని నిట్లుపాసించిన వాడు మోక్షము పొందిన వాడగును. పొందుటకు మరొక మార్గము లేదు.

"యోగినా మపి సర్వేషాం
మద్గతే నాం తరాత్మ నా
శ్రద్ధావాన్ భజతే యో మాం
సమే యుక్తతమో మతః (గీత)

యోగులందరిలోకి భగవంతుని శ్రద్ధతో భజించువాడు యోగ్యుడగును

"నా హం వేదై ర్న తపసా
న దానేన న-చేజ్యయా
శక్య ఏవం విధో ద్రష్టుం
దృష్టవా నసి మాం యథా"

"భక్త్యా త్వ నన్యయా శక్య
అహ మేవం విధోఽర్జున!
జ్ఞాతుం ద్రష్టుచ తత్వేన
ప్రవేష్టుం చ పరంతప!"

నేను వేదములచేతగాని, తపస్సు చేతగాని, దానముచేతగాని, యజ్ఞముచేతగాని. నీవు నన్ను ఇప్పుడు చూచినట్లు, జూచుటకు

సాధ్యపడువాడగాను. నాయందలి భక్తిచేత మాత్రమే యథార్థముగా తెలిసికొనుటకు, చూచుటకు ప్రవేశించుటకును శక్యుడ నగుదును.

"న సందృశే తిష్ఠతి రూప మస్య,
న చక్షుషా పశ్యతి కశ్చనైనం,
భక్త్యాచ ధృత్యాచ సమాహితాత్మా
జ్ఞాన స్వరూపం పరిపశ్య తీహ" (భారత)

ధృతిచే సమాహితాత్ముడై భక్తిచే బురుషోత్తముని జూచును, సాక్షాత్కరించుకొనును, పొందును ఈ భగవంతుని రూపము కనబడు నదిగాదు కావున నితని నెవడును దన చర్మ చక్షుస్సులచే జూడజాలదు." అని వ్యాసుడు మోక్షధర్మ పర్వమున జెప్పినాడు. భక్తిరస ప్రాశస్త్య మును శ్రీభాగవతము వేనోళ్ళగొనియాడినది,

"అంధేందూదయముల్, మహాబధిర
శంఖారావముల్ మూక స
ద్గ్రంథాఖ్యాపనముల్ నపుంసక వధూ
కాంక్షల్ కృతఘ్నావలీ
బంధుత్వంబులు భస్మహవ్యములు
లుబ్ధ ద్రవ్యముల్ క్రోడ స
ద్గంధంబుల్ హరి భక్తి వర్జితుల
రిక్తవ్యర్థ సంసారముల్" (శ్రీభాగవత)

భక్తి ప్రపత్తులు రెండును భగవదనుగ్రహమునుబొందుటకు ముఖ్యములే. భక్తిమార్గమునకు సాధనము, ముఖ్యావశ్యకము ప్రపత్తి మార్గమునకు త్రికరణశుద్ధిగా భగవంతు నాశ్రయించు టత్యావశ్యకము సాధనకూడ చేయవచ్చును పాంచరాత్రాగమము ప్రపత్తి కారు అంగములున్నవని తెల్పుచున్నది.

"ఆనుకూల్యస్య సంకల్పం
ప్రాతికూల్యస్య వర్జనం
రక్షిష్యతీతి విశ్వాసో
గోప్తృత్వ వరణం తదా
ఆత్మ నిక్షేప కార్పణ్యే
షడ్విధా శరణాగతిః" (లక్ష్మీతంత్రము)

తన సంకల్పమునకు దగిన శ్రేయమొనగూర్చు భగవ దనుగ్రహమును సంపాదించుట, ప్రతికూల విషయముల వర్జించుట, అతడు తనను తప్పక రక్షించు నన్న నమ్మకము, అతని గోప్యముగా నాశ్రయించుట, అభిమానమువదలి దీనుడై వేడుట. తన నాతని ముందుంచుట.

## నవ విధ భక్తులు

శ్రీమద్భాగవతములో నవవిధ భక్తులు తెల్పబడి.వి.

"శ్రవణం కీర్తనం విష్ణో
స్స్మరణం పాదసేవనం
అర్చనం వందనం దాస్యం
సఖ్య మాత్మ నివేదనమ్"

1. శ్రవణ మనగా, భగవదనుగ్రహము నపేక్షించుచు నాతని నామ రూప గుణలీలా కథా మహాత్మ్యములను వినుట.

2. కీర్తన మనగా, భగవంతుని నామరూప సర్వవ్యాపకత్వాదుల గానమొనర్చుట.

3. స్మరణమనగా, భగవంతుని గుణ నామ రూప సర్వవ్యాపకత్వాదుల స్మరించుట.

4. పాదసేవన మనగా, భగవంతుని శ్రీపాదములను పిసుకుచున్నట్లు, పూజించుచున్నట్లు, మనస్సునదలంచుట, అర్చామూర్తి పాదపూజచేయుట.

5. అర్చనమనగా, భగవదర్చారూపములను అంగములను కుంకుమతో అక్షతలతో పుష్పములతో బూజించుట సహస్రనామ- అష్టోత్తర నామాదులచే త్రికరణశుద్ధిగా బూజించుట, షోడశోపచార పూజయగును.

"పత్రం పుష్పం ఫలం తోయం
యోమే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యు పహృత
మశ్నామి ప్రయతాత్మనః" (గీత)

పత్రముగాని పుష్పముగాని ఫలముగాని జలముగాని ఎవడు నాకు భక్తితో సమర్పించునో అట్టి పరిశుద్ధాత్ముడిచ్చిన యావస్తువుల, నేననుభవింతును" అని భగవానుడే యన్నాడు. మానసిక పూజయున్నూ ఈ యర్చన క్రిందికే వచ్చును.

6. వందన మనగా, భగవన్మహిమనే తలంచుచు నమ్రుడై భగవంతునికి నమస్కరించుట, అంజలించుట.

7. దాస్యమనగా భగవద్భాగవతాచార్యుల యానతిని శిరసావహించి కింకరుడై తదనుకూలముగా సేవించుట.

8. సఖ్యమనగా, స్నేహితునకు సులువుగా దనమనోభిప్రాయము దెల్పునట్లు భగవంతుని సన్నిధానములో దనమనోభిప్రాయమును వెల్లడించుట. నిర్భయముగా రక్షింపుమని ప్రతిమాలుకొనుట.

9. ఆత్మనివేదనమనగా, నేను నీవాడనేయని తన నాభగవంతుని ముందు-సమర్పించుకొనుట దీనిని ప్రణిధానమని, ప్రపత్తి యని, భరన్యాసమని, శరణాగతియనియును దురు.

ఆళ్వార్లందరును ఈనవవిధభక్తుల గూర్చి తమ గ్రంధములందు బక్కగా దెల్పినారు. ఈ యాళ్వారుల ననుసరించి రామానుజులును భక్తి ప్రపత్తులకే భగవంతుడు సాధ్యుడని తమ గ్రంధములందు దెలిపిరి. శరణాగతి గద్య. వైకుంఠగద్య, రంగరాజగద్యలు భక్తులు భగవంతుననుసంధించుటకై రచించిరి.

రామానుజకాలానంతరమున శ్రీవైష్ణవము వడగలై - తెంగలై యను రెండు శాఖలైనది. భగవదనుగ్రహము సహేతుకమని తలంచువారు వడగలై శాఖవారు నిర్హేతుకమని తలంచువారు తెంగలై శాఖవారు. వడగలైశాఖ యొక్క ప్రపత్తి మార్గమునకు ఉదాహరణము మర్కట కిశోర న్యాయము. తెంగలై శాఖయొక్క ప్రపత్తి మార్గమున కుదాహరణము మార్జాల కిశోరన్యాయమునని యందురు.

## అర్థపంచకజ్ఞానము

విశిష్టాద్వైత సాంప్రదాయము వారికి అర్థ పంచక జ్ఞాన మత్యావశ్యకమైనది.

1. ఆత్మ స్వరూపజ్ఞానము- జీవుడు భగవంతునకే దాసుడైయుండును. "శేషత్వమాత్మాఘక స్వరూపం" అని తెలిసికొని యుండుట.

2. పరమాత్మ స్వరూపజ్ఞానము- భగవంతుడు జీవుల నన్నివిధముల రక్షించువాడై యున్నాడని తెలిసికొనుట.

3. ఫల స్వరూపజ్ఞానము- సంపాదించవలసినది మోక్షమని తెలిసికొని యుండుట.

4. ఉపాయ స్వరూపజ్ఞానము భగవంతుడేగతియని నమ్మి శరణాగతి చేయుట.

5. విరోధి స్వరూపజ్ఞానము- మోక్షమున కాటంకము గల్గించు వాని నెరిగి యుండుట.

ఈ యైదర్థములను తిరుమంత్రమునందు ఇక్కగానిమిడి యున్నవి. తిరుమంత్రమును మించిన మంత్రములేదు. ఇది వేద సంబంధమంత్రము. ఆచార్యులను సమాశ్రయించి ఈ మంత్రము నుపదేశము పొందవలెను. ఈ మంత్రము ననుష్ఠించుటకునన్ని వర్ణములవారికి నధికారముకలదు.

## నవ విధ సంబంధములు

జీవాత్మకు పరమాత్మకును నవవిధ సంబంధములున్నవి.

"పితాచ రక్షక శ్శేషి
భర్తా జ్ఞేయో రమాపతిః
స్వామ్యాధారో మహాత్మాచ
భోక్తా చాద్య మనూదితః"

1. పితాపుత్ర సంబంధము, తండ్రికి కుమారునకు గల సంబంధము వంటి సంబంధము జీవాత్మకు పరమాత్మకును గలదు. కోర కున్నను కుమారుల క్షేమమునకై తన కార్యములుచేసి తండ్రి రక్షించునట్లే జీవుల యోగక్షేమముల నతడు వహించును.

"సర్వయోనిషు కౌంతేయ
మూర్తయస్సంభవన్తి యాః
తాసాం బ్రహ్మ మహద్యోని
రహం బీజప్రదః పితా" (భ. గీత)

అర్జునా! అన్ని గర్భములందు నేయేయాకారములు పుట్టు చున్నవో వానికన్నిటికి ప్రకృతి తల్లి. దానియందు బీజముంచు తండ్రినినేనే.

2. రక్ష్య రక్షక సంబంధము_ రక్షించువానికి రక్షింపబడువానికి గల సంబంధము. భగవంతుడు సర్వరక్షకుడు. శరణు వేడిన, మిత్రునేకాదు శత్రువునైనను రక్షించువాడు.

"సకృదేవ ప్రపన్నాయ
తవాస్మీతి చ యాచతే
అభయం సర్వభూతేభ్యో
దదామ్యేత ద్వ్రతం మమ"

అన్నాడు శ్రీ రామావతారమున భగవంతుడు.

"సర్వజ్ఞ స్సర్వగో
భువనస్య గోప్తా" (శ్వేతా) (ఉ.)

సర్వజ్ఞుడు సర్వవ్యాపియునగు భగవంతుడే ప్రపంచ రక్షకుడు.

3. శేష శేషి సంబంధము. (శేషుడు = సేవకుడు. జీవుడు పరమాత్మ యధీనమై యుండి యాయన వినియోగమునకు లోబడి యుండువాడు. జీవులందరి సేవను బొందువాడు పరమాత్మ కావున పరమాత్మ! శే. శేషత్వం. జీవాత్మ యొక్క స్వరూపము "శేషత్వమాత్మావుక్కు స్వరూపం" అని తిరుమంత్రార్థము చెప్పును

"భీషా స్మాద్వాతః పవతే
భీషోదేతి సూర్యః
భీషా దగ్నిశ్చేంద్ర శ్చ
మృత్యు ర్ధావతి పంచమః (తై) (ఉ)

భగవత్సేవకు లోపమగు నన భయముచేతనే, వాయు సూర్య వహ్ని దేవేంద్ర యమధర్మరాజులందుగల జీవులు, తమ తమ నిర్ణీత కార్య క్రమమును విడువక చేయుచున్నారు.

4. భర్తృ భార్యాసంబంధము- భార్యనన్ని విధాల సంతోష పెట్టుచు భరించువాడు భర్త. భరింపబడుచు తదను కూలముగా నుండవలసినది భార్య. జీవుడు "తనను భరింపజాలినవాడు శ్రీమన్నారాయణుడు తప్ప మరొకడు లేడని తలంపవలెను. ఇట్టి సంబంధమునే భర్తా భార్యా సంబంధమందురు.

ఆ పరమాత్మ తానే రెండుగానైనాడట. ఒక భాగము పతి రెండవ భాగముపత్ని.

"స ఏకాకీ నరమతే! స ద్వితీయమైచ్ఛత్
సః పతిశ్చ పత్నీ చాభవతామ్"

ఆ భగవంతుడొకడే పురుషుడు. బ్రహ్మ మొదలు తక్కిన ప్రపంచమంతయు, స్త్రీప్రాయమే

"స్త్రీ ప్రాయ మితరం సర్వం
జగద్బ్రహ్మ పురస్సరమ్"

అనిగదా ప్రమాణము. అతడు జగన్నాధుడు.

5. జ్ఞాతృ జ్ఞేయసంబంధము:-

(జ్ఞాత) తెలిసికొనువాడు-జీవుడు. (జ్ఞేయుడు-) తెలియబడువాడు భగవంతుడు. నిత్యుడు ఆత్మయందుండువాడునగు భగవంతుడు, తెలియదగినవాడు. ఈతనికన్న తెలిసికొనదగినది వేరేపేమియు లేదు

"నారాయణం మహాజ్ఞేయం
విశ్వాత్మానం పరాయణమ్"

తెలిసికోదగిన వానిలో గొప్పవాడు. సమస్త ప్రపంచమునకు నాత్మయై యుండువాడు. భూతకోటికి పరమగమ్య స్థానమైనవాడు నారాయణుడు.

6. స్వ స్వామి సంబంధము:-

స్వ=సొమ్ము జీవుడు (స్వామి) సొమ్ముగలవాడు భగవంతుడు. సొమ్ముగలవాడు దానిని పదిలపరచి రక్షించి చెడకుండగా పాడి, వృద్ధిపరచి తనకు సంతోషకరముగా నుపయోగించుకొనును. అట్లే భగవంతుడును జీవుని రక్షించి, యతని యోగక్షేమమును వహించి తన ప్రయోజనమునకు వినియోగించుకొనును. భక్తరక్షణమే భగవంతునికి

ప్రయోజనము. కాన తనరక్షకత్వమును స్థాపించుకొనుటకై జీవుల రక్షించును.

"పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం
శాశ్వతగ్ం శివ మచ్యుతమ్"

సమస్త ప్రపంచమునకు స్వామియై జీవాత్మకు నాయకుడై నిత్యుడై మంగళకరుడై శ్రీమన్నారాయణుడుండును. ప్రకృతి జీవులకు పతియై కల్యాణగుణములుగల యీశ్వరుడై యుండును.

7. ఆధారాధేయసంబంధము:-

ఆధారము =ఏదేని యొక పదార్థమును ధరించునది. పరమాత్మ ఆధేయము ధరింపబడు పదార్థము. జీవుడు, జలమునకాధారము పాత్రయైనట్లు జీవునకాధారము పరమాత్మ. ఆధేయము జీవుడనవలెను ఇట్టి సంబంధమును ఆధారాధేయ సంబంధమందురు. సర్వాధారుడు పరమాత్మయని నిమ్మి యుండవలెను.

8 శరీర శరీరి సంబంధము:-

సర్వ వస్తువులయందుండు పరమాత్మ ఆత్మయందుగూడ నున్నాడు కావున పరమాత్మకు జీవాత్మ శరీరము పరమాత్మ శరీరముగలవాడు - (శరీరి) అట్టిసంబంధమును శరీర శరీరి సంబంధమందురు. శరీరము జీవాత్మమేలునకైయైనట్లు జీవాత్మ పరమాత్మమేలునకే యున్నాడు. జీవుని విడచిన దేహము వెంటనే యెట్లునశించునో అట్లే దేవునివిడచిన జీవుడు నశించును భగవచ్చింతనము లేక యుండుటే భగవంతుని విడచి యుండుట, ఇట్టి జీవుడు అధోగతిపాలగును. ఎట్లు జీవుడు దేహమందంతట వ్యాపించి యున్నాడో యట్లే భగవంతుడు జీవాత్మ

లోనుందు వ్యాపించియున్నాడు. ప్రపంచమంతయు భగవంతుని శరీరమే కదా!

"సర్వగ్ం హ్యేతద్బ్రహ్మ" (మాండూక్య) (ఉ)
"యస్యాత్మా శరీరం" (బృ. ఉ.)

9. భోక్తృభోగ్య సంబంధము:-

భోక్త ("జీవుడు చేయు పరిచర్యాదులననుభవించువాడు) భగవంతుడు. భోగ్యము - అనుభవింపబడు వస్తువు జీవాత్మ. అదెట్లనగా, యజ్ఞయాగాదుల ద్వారా చేయబడు సేవల ననుభవించువాడు భగవంతుడు భోగ్యము పూజలు సేవ.

"భోక్తారం యజ్ఞతపసాం" (గీత)

## ఆచార్యులు-వారి శ్రీసూక్తులు

"లక్ష్మీనాథ సమారంభాం
నాథ యామున మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం
వందే గురు పరంపరామ్"

శ్రీవైష్ణవ సంప్రదాయమును లక్ష్మీదేవి యేర్పాటుచేసినది. కావున శ్రీవైష్ణవ సంప్రదాయమును శ్రీసంప్రదాయమనియునందురు. ఈ సంప్రదాయమును నాథ యామున రామానుజాళ్వార్లను గ్రంథముల ద్వారా స్పష్టపరచిరి. కావున ఈ ఆచార్యపరంపరకు నమస్కారముచేసి, వైష్ణవోత్తములు సత్కర్మానుష్ఠానము నారంభింతురు.

భాగవత దశమస్కంధములో శ్రీకృష్ణునకు నీళాదేవియను భార్య కలదని యున్నది. కిరి నిరువురను ద్రావిడులు "కణ్ణన్ నప్పిన్నై" యని యందురు. అళ్వార్లనగా విష్ణుభక్తిపరవశులని యర్థము. పన్నిద్దరాళ్వార్లు వ్రాసిన దివ్యప్రబంధమునకు నాలాయిర మనిపేరు.

నాలాయిరమనగా నాల్గువేల పాశురములున్న గ్రంథము.

నాథముని తిరునగరికి విచ్చేసి నమ్మాళ్వారును యోగముద్వారా ప్రార్థింపగా, అయన కరుణాకటాక్షమున నాథముని ఈపన్నిద్దరాళ్వార్ల ప్రబంధములను సంకలనముచేసి, "నాలాయిరదివ్యప్రబంధ"మని పేరు పెట్టెను. అళ్వార్లందరకు శ్రీకృష్ణభక్తి విశేషముగా నున్నది

"భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసారకులశేఖర యోగివాహా
భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్ర మిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోస్మి నిత్యమ్."

1. పొయిగై యాళ్వారు-

(సరోజయోగి) ఈయన, ద్వాపరయుగమున, కాంచీపురములో శ్రవణానక్షత్రమున, విష్ణుపాంచజన్యాంశమున, తామరపుష్పము నుండి జన్మించెను. జ్ఞాన-భక్తి వైరాగ్యములు గలవాడై ఆశ్రయించిన వారికి విష్ణుభక్తి నుపదేశించెను. ఈయన "ముదల్ తిరువందాది" అనుగ్రంథమును రచించెను. ఇందు విష్ణుభక్తిని దెల్పుచు ముక్తపదగ్రస్తముగా నున్న 114 పాశురము లున్నవి. ఈయన శ్రీసూక్తి:- "విష్ణుమూర్తిని సహస్రనామాలతో అంజలించుచు. వందనము చేయు భక్తు లెప్పుడును

నరకమున ఒడరు. ఏ రకమునైన యిబ్బందులను బొందరు. వారు భక్తిమార్గముననే తప్ప ఇతరం మార్గమున బోనిచ్చగింపరు."

(ముదల్ తిరువందాది)

2. పూదత్తాళ్వారు:-

(భూతయోగి) ఈయన, పొయిగై యాళ్వారు జన్మించిన మరునాడే ధనిష్టానక్షత్రమున, సముద్రతీరమునగల తిరుక్కడల్మల్లై గ్రామములో, ఒండిగురువింద పూవు నుండి గదాంశమున జన్మించెను. పరభక్తి-పరజ్ఞాన-పరమ భక్తులుగలవాడై భగవదంతరంగభక్తుడై, ఆశ్రితులకు విష్ణుభక్తి నుపదేశించెను. ఈయన "ఇరండాం తిరువందాది" అను గ్రంధము రచించెను. ఇందు తాత్విక విషయములు అవతారముల గూర్చిన శరణాగతిని గూర్చిన విషయములు తెలుపు 100 పాశురములు గలవు. ఈయన శ్రీసూక్తి:- "నారాయణుని గుణములను లీలలను నుతించుట తపస్సుతో సమానము." (ఇరండా తిరువందాది)

3. పేయాళ్వారు:-

(మహాయోగి) ఈయన నందకాంశమున మైలాపురములో మాధవస్వామికోవెలలలోని పుష్కరిణిలోని ఎఱ్ఱకలువ పూవు నుండి యుద్భవించెను. ఈ పొయిగై-పూదత్త - పేయాళ్వార్లు ముగ్గురును యాదృచ్ఛికముగా తిరుక్కోవలూరులో గలిసికొనిరి. ఒకభక్తుని యింటి యరుగుపై ఆరాత్రి పండుకొనిరి. ఒకరి విషయము లొకరు చెప్పుకొనుచు గొంతసేపటికి ఇరుకైనది. కారణమేమాయని వారు దివ్య దృష్టితో జూచిరి. వారు శ్రీమన్నారాయణుడు సపరివారముగానచటకు వచ్చియున్నట్లు కనిపెట్టిరి. ఆభగవంతుని వారు మూడువేదముల

గోదాదేవి

శ్లో॥ నీళా తుంగ స్తనగిరి తటీసుప్త ముద్భోధ్య కృష్ణం
పారార్థ్యం స్వం శ్రుతిశత శిర స్సిద్ధ మధ్యాపయంతీ
స్వోచ్ఛిష్టాయాం స్రజి నిగళితం యా బలాత్కృత్యభుంక్తే
గోదా తస్యై నమ ఇదమిదం భూయ ఏవాస్తుభూయః॥

T. T. D. GIFT BOOK

యర్థములును వచ్చునట్లు ముక్తపద గ్రస్తములుగా ద్రావిడ పద్యములతో స్తుతించిరి. అవి యిప్పటికిని ప్రసిద్ధముగానేయున్నవి.

ఈ పేయాళ్వారు "మూన్రాంతిరువందాది" అను గ్రంధము వ్రాసెను. ఇందు, తాత్వికమై ప్రకృతి సౌందర్యమును దెలుపుచున్న 100 అవతార విషయక పాశురములుగలవు ఈయన శ్రీసూక్తి :- "విష్ణునామ మునొకసారి స్మరించినజాలును. విష్ణుభక్తుని మనస్సులో నివసించును" (మూన్రాం తిరువందాది)

4 తిరుమడిశై ఆళ్వారు :-

(భక్తిసారుడు) కాంచీపురమునకు తూర్పుగా భక్తిసారమను క్షేత్రమున్నది. భార్గవ మహర్షి యాగముచేసెను. అతని భార్య గర్భవతి యయ్యెను. కాని అమె ఘానక్షత్రమున అకారములేని మాంసపు ముద్దను గనెను. వారు దానిని ప్రేపతుప్పలో బారవేసిరి. కొంతసేపటికి మావి జారిపోయి పిల్లవాడు ఏడువసాగెను. మేదరివాడొక డాపిల్ల వానిని గొనిపోయి, పెంచి పెద్దజేసెను. పిల్లవాడు భక్తి_జ్ఞానములు గలవాడై తిరువల్లిక్కేణిలో యోగాభ్యాసము చేయుచుండెను. ఒకనా డతడొక బొంతను గట్టుకొనుచుండగా, శివుడువచ్చి అతనికి "వర మిచ్చెద" నన్నాడు. అతడు "మోక్షమీయగలవా"యని శివునడిగెను, శివుడు వేరొకవరము గోరుకొనుమనెను. ఆయాళ్వారు "నా సూదివెంట దారము తప్పకుండ వచ్చునట్లు వరమి"మ్మని పరిహసించెను. శివుడు కోపముతో మూడవకన్ను దెరచెను. తిరుమడిశై యాళ్వారు తన పాదమునందలి కన్ను దెరచెను. ఇది శివుని కంటిమంటను [illegible] వైచెను. శివుడతని మహత్తును దెలిసికొని భ[illegible] పెట్టెను

ఒకనాడు శుక్తిహారుడను ఖేచరుడు వ్యాఘ్ర వాహనమెక్కి

S. V. Central Library and Research Centre, T. T. D. TIRUPATI
4523
Date ........

ఆకాశమునందతనికి మీదుగా పోబోవుచుండెను. ఆ వాహన మాగి పోయినది. కారణ మేమాయని అతడు దిగివచ్చి భక్తిసారుని యోగ మహిమకు మెచ్చుకొని నీబొంతను దీసివేసి నా దివ్యకవచమును ధరింపు మని, యొక దివ్యకవచ మతనికిచ్చెను. భక్తిసారుడు తన మహిమచే రత్నకవచమును నిర్మించి శుక్తిసారునికిచ్చెను.

ఒకసారి పెరుంబులి యూరిలో దిరుగుచుండగా నీయనను బ్రాహ్మణులు చూచి, మేదరివాడు వేదము వినరాదని చదివెడి వేదము నాపుచేసిరి. తరువాత వారు తరువాతి వేద వాక్యము జ్ఞాపక మునకురాక, గొట్టుకొనుచుండిరి. భక్తిసారుడు తిరిగివచ్చి నల్లవడ్ల గింజలను గోటితోవొలిచి వారికి జూపించెను. అప్పుడు వారికి

"నైర్‌ఋతం చరుం పరివృత్యైగ్న హే
(తర్వాత) కృష్ణానాం వ్రీహీనాం
నఖ నిర్భిన్నమ్"

అను వాక్యము స్మృతికి వచ్చెను.

భక్తిసారు డాయూరి దేవాలయమునకు ప్రదక్షిణము చేయు చుండునప్పుడల్లా, లోనున్న యర్చా విగ్రహము అతడు తిరుగుచున్న వైపుగానే మళ్లుచుండెడినట ఇట్టి మహిమలెన్నో అతని చరిత్రలో గలవు. ఇతడు చక్రాంశమున జన్మించి రెండువేల యైదువందల సంవత్సరములు జీవించెను. ఉపనిషదర్థము దెలుపు తొంబదియారు పాశురముల "నాన్ ముగన్ తిరువందాది" ప్రబంధమును వ్రాసెను. ఇందు "విష్ణుమూర్తి ధర్మములు భగవ ద్విరహమును గలవు. ఈయన శ్రీసూక్తి :—"ఓ కేశవా! నీవు ప్రేమ స్వరూపుడవుగా అమృత

T. T. D. GIFT BOOK

స్వరూపుడవుగా నా సర్వస్వముగా గూడ నాకు గనబడుచున్నావు. నేను నీ యాజ్ఞను శిరసావహింప సిద్ధముగా నున్నాను. నీవు నన్ను స్వీకరింపుము! సర్వథా నీవే నాకు దిక్కు. నీవుతప్ప నాకే దిక్కును లేదని తెలిసికొనుచున్నాను." (నాన్ముగన్ తిరువందాది)

5. పెరియాళ్వారు :-

(విష్ణుచిత్తుడు) ఈయన పాండ్య దేశవైష్ణవుడు. కలియుగాదిని జన్మించెను. శ్రీ విల్లిపుత్తూరులోని వటపత్రశాయి ఆయలములో మాలా కైంకర్యముచేయు భక్తుడు. ఆ భగవంతు డనుగ్రహించి ఆయనకు "యుక్తులతో పరతత్వమును నిర్ణయించిన వారికి పాండ్యరాజు బంగారు నాణెముల సంచి నిత్తునని యాసంచిని సభా భవన స్తంభమునకు గట్టియుంచినాడు. నీవుపోయి శ్రీమన్నారాయణుడే పరతత్వమని నిర్ణయించి యా బహుమానమును పొందుము. నేను నీ వాక్కుపై నుండి జయింపజేతు"నని చెప్పినాడు.

అట్లే విష్ణుచిత్తుడువెళ్ళి విష్ణువే పరతత్వమని నిర్ణయింపగా స్తంభమునుండి నాణెములసంచి యూడిపడెను. దాని నాయన బహుమానంగా నొందెను. ఈ పెరియాళ్వారు గరుడాంశమున జన్మించెను.

ఈయన రెండుగ్రంధముల రచించెను. 1. "తిరుప్పల్లాండు"లో 12 పాశురములు గలవు. ఇందు గరుడధ్వజుని మంగళా శాసనం గావించిన మధుర గీతములు గలవు. 2. పెరియాళ్వారు తిరుమొళి" గ్రంథంలో 461 పాశుర పాశురములు గలవు. ఇందు బాలకృష్ణలీల లభివర్ణితములు.

గోదాదేవి :-

శ్లో॥ కర్కాటే పూర్వ ఫల్గుణ్యాం।

తులసీకాన నోద్భవాం।

పాండ్యే విశ్వంభరాంగోదాం।

వందే శ్రీరంగనాయకీం॥

ఒకసారి యా పెరియాళ్వారు తులసి వనమును త్రవ్వుచుండగా నొక పసిబాల దొరికినది. సంతానములేని ఆ యాళ్వారు పేదకు పెన్నిధి దొరికినట్లు దొరికిన యా బాలికను, మహానందంతో గొనిపోయి తన భార్యకిచ్చెను. వారా బాలికకు గోదాదేవియని పేరుపెట్టి, అల్లారు ముద్దుగా బెంచుకొనుచుండిరి. గోదా ఐశ్వర్యమిచ్చునది. అనగా లక్ష్మి యని యర్థము. ఆమె లక్ష్మీదేవ్యంశమున జన్మించినది. ఆమె క్రమ ముగా బెరిగి పెద్దదైనది. ఒకనాడు పెరియాళ్వారు మామూలు ప్రకారం, వటపత్రశాయి పెరుమాళ్ళకని, పుష్పమాలిక నందంగా గట్టి, బుట్టలో బెట్టుకొనెను.

గోదాదేవి శ్రీకృష్ణుని వివాహమాడుదునని పట్టుబట్టియున్నది. కావున తండ్రి కట్టియుంచిన పూలమాలను ధరించుకొని, "తాను పెరు మాళ్ళకు భోగ్యంగా నుందునా యుండనా" యని దీర్ఘికలోని నీళ్ళలో జూచుకొని మురిసిపోయినది. వెంటనే మాల నెప్పటియట్లు బుట్టలో బెట్టినది. ఇట్లు కొన్నిరోజులు గడచినవి.

ఒకసారి పెరియాళ్వా రదిగమనించి. ఆవేళ పొట్టిచేతులతోడనే పెరుమాళ్ళ సన్నిధికిపోయి, తాగట్టిన మాల యపవిత్రమైనదని విన్న వించుకొనెను. పెరుమాళ్ళు ఆ యాండాళ్ళు ధరించిన మాలికయే తన

కత్యంతము ప్రేమపాత్రమని చెప్పగా, నట్లే ఆళ్వారా మాలికను అయ నకు సమర్పించెను.

వటు పత్రశాయి యాజ్ఞచే శ్రీరంగమున వేంచేసియున్న శ్రీరంగనాయకుల కాండాళ్ళనిచ్చి, వివాహము గావించెను అట్లామె రంగనాధుని దేవేరియైపోయినది.

ఆమె పెరుమాళ్ళనే పెండ్లిచేసికొందునని పట్టుబట్టిన సందర్భములో బట్టిన ధనుర్మాస వ్రత విశేషములను, 'తిరుప్పా'వను పేరతో ముప్పది పాశురములను రచించెను. అవి వైష్ణవోత్తముల కత్యంత ప్రీతి పాత్రములు. నాలాయిర ప్రబంధంలో మొదటి భాగమందీ తిరుప్పావు చేర్చబడినది. ఆపాశురములకు తాత్పర్యము తెలుగులో ఈ క్రింది విధముగా నుండును.

తి రు ప్పా వై :—

1. ఆభరణములు ధరించిన గోకుల బాలికలారా! చంద్రునితో గళకళలాడు మంచి మార్గశిరమాసముగదా యిది, వ్రత స్నాన మాచరింపరాదంచిన వారందరు రండి! వీరుడగు నందునిచే బాలింప బడువాడ, యశోద ముద్దులపట్టి, నీలమేఘశ్యాముడు, ఎర్రని కను దమ్ములు సూర్యచంద్రులవంటి శ్రీముఖముగలవాడునగు నారాయణుడే, మన కోరిన కోర్కెలు దీర్చువాడు. లోకులు కొనియాడునట్లు, మనము వ్రత నిష్ఠలో మునిగియుండవు రండి! ఇదేకదా మన వ్రతము.

2. భూమియందు హాయిగా వసదలచిన అమ్మలారా! మనమీ వ్రతమందు బాటింపవలసిన నిబంధనలను వినుడు! పాలసముద్రంలో నాదిశేషునిపై బవళించిన పరమాత్ముని శ్రీపాదములను గుర్తించుచు, వేకువనే స్నానమాడి, పూలను కాటుకను ధరింపక, నేతిని పాలను

వర్జించి, చెడుపనులుచేయక, యధాశక్తిగా యోగ్యులకు దానధర్మములు చేయుచు, యాచకులకు బిచ్చములు పెట్టుచు, బ్రతుకు విధమును దలచుకొని యానందింపవలెను. ఇదేకదా మన వ్రతము.

3. వామనావతారమున లోకములను పాదములతో గొలిచిన పురుషోత్తముని దివ్యనామ సంకీర్తనం జేయుచు, ఈ వ్రతం పేరుతో మనము స్నానమాచరించినచో, దేశమందంతటను నెలకు మూడు వానలు కురిసి, భూమి పైరుపచ్చలతో గళకళ లాడును. జలసమృద్ధమగుచోట్ల చేపలు చక్కగా బారలాడుచుండును. పూసిన కలువలలోని మధువానిని మత్తిల్లి, తుమ్మెదలు నిద్రించును. పశువులు పొదుగులు పట్టుకొనుటయే తడవుగా, కుండల కొలది పాలిచ్చును. ఇట్లు భూమి పాడిపంటలతో దులమాగును. కరవుకాటకములురావు. ఇదేకదా మన వ్రతము.

4. ఓ మేఘాధిపతీ! నీ శక్తిని దాచుకోబోకుము. నీవు సముద్రజలము ద్రాగి, సర్వేశ్వరుడగు శ్యామసుందరునివలె నల్లనై, ఆకాశమెక్కి, బలసౌందర్యములున్న భుజములుగల పద్మనాభుని కుడిచేతి చక్రమువలె మెరయుచు, నతని యెడమచేతి శంఖమువలె నురుముచు, అతని ధనుస్సునుండి రావణ వధకాలమున వెలువడిన బాణ వర్షమువలె లోకసుభిక్షమునకై జలముల నర్పింపుము. అందు మేమును మార్గశి వ్రతస్నాన మాచరించి సంతోషింతుము. ఇదేకదా మన వ్రతము!

5. అచ్చెరువుగొల్పు గుణములు గలవాడు ఉత్తర మధురాధిపతి మంచిపేరుగల యమునానదీ తీరమున విహరించువాడు వ్రజకులమునకు మాణిక్యదీపం వంటివాడు మాతృగర్భమును ధన్యంచేసినవాడునగు శ్రీకృష్ణుని, మనము పవిత్రులమై మంచి పూల బూజించి,

నమస్కరించి, మధురకంఠంతో గానంచేసి, మనస్సున ధ్యానించినచో, పూర్వ పాపములు రాబోవు పాపములు, నిప్పులోబడ్డ దూది పింజలవలె నశించును. కావున సర్వేశ్వరుని తిరునామ సంకీర్తనం జేయుడు! ఇదే కదా మన వ్రతము!

6. పక్షులు కూయుచు నెగిరి పోవుచున్నవి. గరుడ ధ్వజుడగు సర్వేశ్వరుని యాలయమున శంఖధ్వని వినబడుటలేదా? అమ్మాయీ! లేచిరావమ్మా: పూతనా స్తన విషము గ్రోలినవాడు, వంచకుడగు శకటాసురుని కీళ్ళు విరుగ దన్నినవాడు, క్షీరసముద్రమున శేషపర్యంకమున యోగ నిద్రాముద్రితుడైనవాడు. సర్వకారణుడునగు సర్వేశ్వరుని ధ్యానము చేయుచు, మునులు యోగులును లేచి హరి హరియని చేయు భగవన్నామము మన మనస్సుల జల్లబరచుచున్నది. ఇదేకదా మన వ్రతము.

7. ఓ పిచ్చిదానా! భరద్వాజ పక్షులు కలిసికూయుచున్నవి. వినబడుటలేదే! కాసులపేర్లు మంగళసూత్రములు గలగల మనకుండ బట్టుకొనుచు, బరిపళించు తలవెంట్రుకలుగల గోపికలు, కవ్వపు ధ్వనితో బరుగు జిలుకు చప్పుళ్లు వినబడుటలేదాయేమే. ఓ నాయకురాలా! అవతార స్వరూపుడు కేశిసూదనుడగు శ్రీకృష్ణుని మేము గానము చేయుచుండగా వినుచుగూడ నీవింక నిద్రించుచున్నావా! ఓ తేజోవంతురాలా! ఇకనైన తలుపు తెరువుము! ఇదేకదా మన వ్రతము!

8. తూర్పు తెల్లవారినది. పశువులు మేతమేయబోవుచున్నవి. పోవు బాలికలనందరనాపి నిన్ను బిలువ వచ్చితిమి. లేలెమ్ము. ఆశక్తి గల యువతివిగదా, వాద్యములతో శ్రీకృష్ణుని గానము చేయుచు బోదము. అశ్వాసుర-చాణూర ముష్టికాసురుల సంహరించిన దేవదేవుని

డగ్గరి సేవింతము. అతడు మన యుద్యమముఁజూచి కటాక్షించును. ఇదేకదా మన వ్రతము!

9. మంచి మాణిక్యాల మేడలో నలుగడల దీపములు వెల్గుచుండగా, ధూపములు పరిమళించుచుండగా, పట్టుపాన్పున కనులు మూసుకొన్న సురదలా! తలుపు గడియ తీయుము. అత్తగారూ! ఆమెను లేపరా? మీ యమ్మాయి మూగదా చెవిటిదా? అలిసిపోయి యున్నదా కాపలా కాయుచున్నదా? మొద్దునిద్ర పోవుచున్నదా? ఆశ్చర్యముగొల్పు కల్యాణ గుణములుగలవాడా! మాధవా! వైకుంఠా! యని భగవద్గుణగానము చేయుచు వచ్చినాము. లేపి మా గోష్ఠిలోనికి బంపుడు! ఇదేకదా మన వ్రతము.

10. ఓ యమ్మా! చక్కగానోచి సుఖపడదలచితివే! పిలుచుచున్నను తలుపు తెరువవు! తెరువనిచోనవు పలుకనైన పలుకవు. తులసిని కిరీటమున ధరించిన నారాయణుడవు మనము పొగడగా (వాద్య విశేషముల) పురుషార్థముల నిచ్చును. ఈ పుణ్యమూర్తిచే రామావతారమున మరణించు కుంభకర్ణుడు నీకి విద్రనిచ్చి పోయినాడో? యేమె! ఇంతనిద్రయా! తెలివితెచ్చుకొని లెమ్మా! ఇదేకదా మన వ్రతము.

11. పసుల పాలు పిదుకచు, వానికి శత్రుబాధలేకుండ జూచుకొనుచు, గడుసుతన మెరుగని గోపాలుర హేమలతా! వనవ యూరీ! ఫణిఫణ నితంబబింబా! లేచిరమ్మా! దగ్గరి వాండ్రము స్నేహితురాండ్రము నిన్నుబిలువ వచ్చితిమి. నీ వాకిట నిలుచున్నాము మేఘశ్యాముడగు సర్వేశ్వరుని గుణగానము చేయుచున్నాము. నీవు కదలవు మెద

లవు ఉలుకవు పలుకవు ఓ భాగ్యవంతురాలా! మన లక్ష్యమేమిటి? ఇట్లు పరుండుటలో నీ యుద్దేశ్యమేమిటి? ఇదేకదా మన వ్రతము.

12 గుండలపై ప్రేమచే బాలుస్రవించు పశువులుగల సంపన్న గృహస్థుని చెల్లెలా! మంచు కురియుచున్నను నీవాకిలిచూర్లు పట్టుకొని లంకేశ్వరుడగు రావణుని జంపినవాడు, మనస్సునకు భోగ్యమైనవాడు నగు రాముని భజన చేయుచు, వచ్చినను నీవు తెరువవు! ఇకనైన లే. ఇదేమి నిద్ర తల్లి! యిరుగు పొరుగు వారుగూడ మన విషయము వినుచున్నారు ఇదేకదా మన వ్రతము!

13. బకాసురుని నోరు చీల్చినవాడు, దుష్టరావణు గిల్లివేసిన వాడునగు భగవంతుని గీర్తించుచు బోయి, పిల్లలందరు నోము నోచు కొన్నచోటుకు చేరుకొన్నారు. వేగుచుక్క పొడిచినది. గురుడస్తమించినాడు. పక్షులు మేతకై కూయుచు బోయినవి. పద్మమున తుమ్మెదలు వాలినట్లు అందమైన కనులు గలదానా! చిన్నదానా! ఈ వ్రత దినములో కృష్ణుని గుణానుసంధానము నీవొక్కదానివే రహస్యముగా జేయుచున్నావా! మాతోగలసి విరహతాప మడగునట్లు స్నానమాడరాక, యింకను పాన్పున బవళించినావా! మా గోష్ఠిలోనికి రమ్ము! ఇదేకదా మన వ్రతము.

14. మీ పెరటి దిగుడు బావిలోని యెఱ్ఱకలువలు వికసించినవి. నల్లకలువలు ముకిళించినవి. కాషాయ వస్త్రములుగట్టి తెల్లని పలువరుసలుగల యర్చకులు, తమ దేవాలయములకు బోయి, కుంచకోలలతో తలుపులు తెరచి, యారాధింప బోవుచున్నారు మమ్మే మేల్కొలుపుదునని మాటయిచ్చినావు. సిగ్గగుటలేదా? మధుర భాషిణీ! శంఖు చక్రములు హస్తములందు ధరించిన యీ పద్మాక్షుని బాడుటకై లేచిరమ్ము. ఇదేకదా మన వ్రతము!

15. "శుకవాణీ! ఇదేమమ్మా! ఇంకను నిద్రించుచున్నావా!"

"అబ్బా! గొల్లుమని కేకలు వేయకండమ్మా పూర్ణురాలా! ఇదిగో వచ్చుచున్నాను."

"శక్తిమంతమైన నీనోటి దురుసుతనమును, మేమిదివరకే యెరుగుదుము."

"శక్తిమందురాండ్రు మీరే, నేనే అయితే అట్లే కానిండు."

"నీవు త్వరగా లేచిరా. నీ యుద్దేశ్యమేమిటి?"

"అందరు వచ్చినారా."

"వచ్చినారు. ఇంక నీవు వచ్చి లెక్క పెట్టుకొమ్ము, కువలగజమును జంపినవాడు. శత్రువుల శత్రుత్వమును బోగొట్టు శక్తిమంతుడు, కల్యాణగుణ పూర్ణుడునగు శ్రీకృష్ణుని గీర్తింప రారమ్ము! ఇదేకదా మన వ్రతము.

16. మా నాయకుడైన నందగోపుని ప్రాసాదమును గాపాడువాడా! ధ్వజ_మకర తోరణాంగణ ద్వారపాలకా! మాణిక్యాల గడియను తీయుము. కల్యాణగుణుడు, మాణిక్య వర్ణుడునగు శ్రీకృష్ణుడు మానోమున కుపకరణములగు (వాద్య విశేషముల) పురుషార్థముల నిత్తునని, నిన్ననే వాగ్దానము చేసెను అయనకు మేల్కొల్పులు పాడుటకై వచ్చితిమి. నీవు మొదటనే నమ్ము మాటలతో నడ్డగింపకుము. తలుపులు తెరువమని కోరుచున్నాము.

T. T. D. GIFT BOOK

17. వస్త్రముల నన్నపానీయముల నిచ్చువాడవు, మా స్వామి యియునగు నంద నందనా! మేలుకొమ్ము. స్త్రీలందరిలోకి చిగురువంటి దానా! గోప కులమునకు దీపము వంటిదానా! మా స్వామిని నగు యశోదాదేవీ! మేలుకొనుము? లోకముల గెలిచిన వామనా! నిత్య సూరులకు ప్రభువైన శ్రీకృష్ణా! నిద్రింపక లేచిరావయ్యా! బంగారు కడియాల పాదములుగల భాగ్యవంతుడవగు బలరామా! నీవు, నీ తమ్ము డును నిద్ర చాలించి లేచిరండి. ఇదేకదా మన వ్రతము.

18. మదపుటేనుగువంటి బలముగల నందుని యొక్క కోడలా! ఓ నప్పిన్న పిరాట్టీ! పరిమళించు ముంగురులు గలదానా! తలుపు గడియ తీయుము! కోళ్లు కూయుచున్నవి. బండిగురి వెంద పందిరి మీద కోకిలలు కూయుచున్నవి. బంతులవంటి వ్రేళ్లు గలదానా! నీ నాయకుడగు శ్రీకృష్ణునిపై మేము తిరునామములు పాడుచుండగా, ఎర్రతామరవంటి చేతులలో అందమగు గాజులు చప్పుడగుచుండ, సంత సముగ వచ్చి తలుపు తీయుము! ఇదేకదా మన వ్రతము.

19. గుత్తులవలె దీపములు వెలుగుచుండగా, దంతపు కోళ్ళ మంచము మీద మెత్తనై యందగించు పాన్పున, పూలముంగురులు గలిగియున్న నప్పిన్న పిరాట్టి యొక్క స్తనములను, రొమ్మున హత్తు కొని, పవళించిన కృష్ణా! మాట్లాడుము. విశాలమగు కాటుక కనుల దానా! నీవు నీ మనోహరుని ఎంతసేపటికిని నిద్రలేప నొప్పుకొన్న కున్నావు. ఇంత కృష్ణవిరహము సహింపకపోవుట, నీ స్వరూప స్వభావములకు తగదమ్మా! ఇదేకదా మన వ్రతము.

20. ముప్పది మూడుకోట్ల దేవతల భయము దీర్పగల బల వంతుడా! లెమ్ము. ఋజువర్తనగ స్వామీ! శక్తిమంతుడా! శత్రు

శయనకరుడా! నిర్మలుడా! మేలుకొమ్ము. బదిబవంటి వైరముడి, ఎఱ్ఱని పెదవి, సన్నని నడుముగల నప్పిన్నా! పూర్ణగాలా! లక్ష్మి స్వరూపురాలా! నిదురలెమ్ము. మా వ్రత స్నానాంగములై వింజామరము అద్దమునిచ్చి నీ పతియగు శ్రీకృష్ణుని మమ్ము నిపుడే జలక మాడింపుము! ఇదేకదా మన వ్రతము.

21 కడవల కొలది పాలిచ్చు పశుసంపదగల నందకుమారా! మేలుకొనుము! ఓ భక్త రక్షకా! ప్రకటముగా నవతరించిన తేజశ్శాలీ! నిదుర లేచిరమ్ము. నీ శత్రువులు దుర్మతులై నీవాకిట గతిలేక నిన్నా శ్రయింప బడినట్లు, మే మహంకార మమకారముల బోగొట్టుకొని, అనన్యగతి కలమై నీకు మంగళా శాసనము చేయుచున్నాము. నీ కల్యాణ గుణగానము చేయుచు, వచ్చి యున్నాము. ఇదేకదా మన వ్రత !

22. రాజులు అభిమాన పడక నీ సింహాసనము క్రింద గుంపులుగా బడి యుండునట్లు మేమును వచ్చిచేరితిమి. గజ్జెలనోళ్ళవలె కొద్దిగా విచ్చిన, తామరలవంటి నీ సుందర మందకటాక్షమును, కొద్దిగా మాపై ప్రసరింపజేయుము. ఉదయించిన సూర్యచంద్రులవలె నున్న నీ నేత్ర ద్వయముతో మమ్ము జూడుము! మా పాపములు నశించును. ఇదేకదా మన వ్రతము.

23. అవిసెపూవు వంటి దేహకాంతిగల కృష్ణా! పర్వత గుహ నుండి నిదించిలేచి, కేసరములు నిక్కరపొడువ మేనువిదళించి, మూలిగి సాగి శౌర్యముతో గర్జించుచు, బయటికివచ్చు సింహమువలె, నీ మందిరము నుండి సభా భవనమునకు వచ్చి, విజయ సింహాసనమున నాసీనుడవై, మేము వచ్చిన కార్యమును విచారించి, దయజూడుము! ఇదే కదా మన వ్రతము!

24. వామనావతారమున లోకముల గొలిచిన నీ పాదములకు మంగళా శాసనము. రామావతారమున లంకకుబోయి లంకేశ్వరుని నశింపజేసిన నీ బలమునకు మంగళా శాసనము. శకటాసురుని దన్నిన నీ కీర్తికి మంగళాశాసనము. వత్సాసురుని గోణిబిళ్ళను వలె చిమ్మిన కృష్ణా! నీ పాదములకు మంగళాశాసనము. గోవర్ధనమును గొడుగుగా నెత్తిన గోపాలా! నీ కళ్యాణ గుణములకు మంగళా శాసనము. పగుల పగను బోగొట్టు నీ చేతబల్లెమునకు మంగళా శాసనము. ఇట్టి నీ వీర చరిత్రముచు నుతించి నీవల్ల పురుషార్థములను బొందుటకై యిప్పుడు మేము వచ్చితిమి. కనికరింపుము. ఇదేకదా మన వ్రతము.

25. దేవకికి బుట్టిన రాత్రియందే, యశోదకును గుమారుడవై నీవు చాటుగ బెరుగుచుండగా, నిదివిని సహింపని కంసుని, పడగొట్టిన కృష్ణా! ఆశ్రిత వత్సలా నిన్ను యాచింప వచ్చితిమి వాద్య విశేషముల నిచ్చినచో లక్ష్మీదేవి యాసించు సంపదను వీరత్వమును మేము కీర్తించి, దుఃఖముల బోగొట్టుకొని, యానందం పొందెదము ఇదేకదా మన వ్రతము!

26. ఆశ్రిత వత్సలా! మాణిక్య వర్ణుడా! పూర్వు లనుష్ఠించినవి. మేము కోరుచున్నవియునగు మార్గశి స్నాన వ్రతాంగములను, మా కొసగుము. పాలవలె తెల్లనై బాగుగా ధ్వనించు నీ పాంచజన్యము వంటి శంఖములను, మంచిగా మ్రోగు పెదపెద్ద తప్పెటలను, తిరునామ సంకీర్తనము చేయువారిని, మంగళ దీపములను, ధ్వజములను, కాంది నిని, మా కొసగుము, ఇదేకదా మన వ్రతము.

27. ఆశ్రయింపక ద్వేషించువారిని జయించు సద్గుణములుగల గోవిందా! నిన్ను కీర్తించి, వాద్య విశేషాది పురుషార్థముల బొందుదుము. మేము పొందు సన్మానమునకు, లోకులు పొగడునట్లు చక్కగా

కంకణములు, భుజకీర్తులు, కర్ణాభరణములు, కర్ణ పుష్పములు, పాదాభరణములు, మున్నగు నాభరణములను మే మలంకరించుకొందుము. విలువగల వస్త్రములు ధరింతుము. పాయసము మునుగునట్లు నేయి పోసికొని, మోజేతినుండి కారుచుండగా నీతోగూడి, హాయిగా నారగింతుము. ఇదేకదా మన వ్రతము.

28. పశువుల మేపుకొన నడవికిబోయి, యందేభుజించు నజ్ఞానుల మగు గొల్లభామలము మేము ఇట్టి గొల్లకులమున మా పుణ్యము కొలది నీవు జన్మించితివి. ఏ కొరతయులేని గోవిందుడా! నీతోడి సంబంధమును, మేమిచ్చట బోగొట్టుకొందమన్నను పోవునదిగాదు. మేము జ్ఞాన బాలికలము. ప్రేమచే నిన్ను చిన్నపేర్లతో బిలిచితిమి కోపించకుము. పురుషార్థములను దయ చేయుము! ఇదేకదా మన వ్రతము.

29. గోవిందా! వేకువననేవచ్చి, నిన్ను సేవించకొని, నీ శ్రీపాద పద్మములను స్తుతించుటలో, మా యుద్దేశ్యము వినుము. పసుల మేపుకొని బ్రతుకు మాకులమున బుట్టిన నీవు, అంతరంగ కైంకర్యమున, మమ్ము స్వీకరించక పోగూడదు. ఈ వాద్య విశేషాల దీసికొని పోవుటకు మేమురాలేదు. ఏడేడు జన్మలలోను నీతో సంబంధము గల వారముగానే యుందుము! నీకే మేము సేవ చేయుదుము. వేరు కోర్కెలు లేకుండ జేయుము. ఇదేకదా మన వ్రతము.

30. చంద్రముఖులు సుందరాభరణలు నగు గోపికలు, క్షీర సాగరము చిలకగా జనించిన లక్ష్మిని చెట్టబట్టినవాడు, కేసి రాక్షసుని జంపినట్టి డునగు సర్వేశ్వరునిజేరి స్తోత్రముచేసి పురుషార్థములనుగ్రహించిరి. ఈ వార్తను శ్రీ విల్లి పుత్తూరులోని మాలాకారుడగు పెరియాళ్వారు యొక్క కుమార్తెయగు గోదాదేవి, ముప్పది ద్రావిడ

ధర్మములను ధరించెను. వీనిని తప్పక యిట్లే యనసంధించువారు, నాలుగు ఎగబుజములు గలవాడు ఎర్రని నేత్రములు దివ్యములౌ కుండలము గలవాడునగు శ్రియః పతియొక్క కటాక్షమునకు పాత్రులై, మహానందమ్ము ననుభవింతురు.

6. కులశేఖరాళ్వారు :-

ఈయన కేరళదేశములో చోళపట్టణమునందు, చేరవంశపు రాజగు దృఢవ్రతునకు కౌస్తుభాంశమున జన్మించెను శ్రీరాముని యందు వెంకటేశ్వర నియందును ఈయనకు భక్తి మెండు.

ఒకసారి రామాయణము వినుచు "జనస్థానములో ఖరదూషణాదులగు పదునాల్గువేల మంది రాక్షసులతో శ్రీరాముడొక్కడే యుద్ధము చేయుచున్నా"డను ఘట్టము రాగా, ఈయన ఆ రామచంద్రునకు సాయపడుటకై ఖడ్గ కవచాదుల ధరించి జనస్థానమువైపు పరుగెత్తినాడట. శ్రీరంగమునకు బోయి ఆ పెరుమాళ్ళ సన్నిధిలోనే నివసించుటకై ప్రజలనుగూడ ప్రయాణము చేయుచుండగా, మంత్రులు రాజ్యమరాజకమౌనని యనేక పర్యాయములు విఘ్నములు గల్పించిరట.

ఈయన "పెరుమాళ్ తిరుముడి" అను ద్రావిడ ప్రబంధమున్ను, "ముకుంద మాలాస్తోత్ర"మను సంస్కృత శ్లోకములను రచించెను. ముకుంద మాలలోని ఈ క్రింది శ్లోకమునకు చాల ప్రసిద్ధికలదు.

"దివివా భువివా మమాఽస్తు వాసో
నరకేవా నరకాంతక! ప్రకామం!
అవధీరిత శారదార విందౌ
చరణౌ తే మరణేఽపి చింతయామి"

"నన్ను స్వర్గమందే యుంచుము లేక భూమియందేయుంచుము! నరకమందైన నుంచుము. ఎక్కడనుంచినను నీ చరణారవిందములనే చింతించుచుందును. నరకముల బోగొట్టువాడా! నా కవియే చాలును." కులశేఖరాళ్వారు సదా పెరుమాళ్ళకు విన్నపము చేసికొనుచుండువాడు. శ్రీరంగము, తిరుపతి, కంచి, తిరుకణ్ణపురము, తిరుమాలిరుంజోలై, శ్రీముష్ణము, నమ్మాళ్వారవతరించిన తిరునగరి మున్నగు దివ్యదేశములు సేవించి, అరువది సంవత్సరములు జీవించి, పరమపదించెను. "పెరుమాళ్ తిరుమొళి"లో 105 పాశురములున్నవి. ఇందు తిరుపతిలో తాను జన్మింపవలెనను కోర్కె తెలుపబడెను. మరియు రామావతార విషయములును గలవు. ఈయన శ్రీ సూక్తి :—"ఓ భగవానుడా! నేనెన్నో పాట్లు పడుచున్నాను. శరణాగత వాత్సల్యము గల నీకు శరణాగతి చేయుచున్నాను. మరొక విధముగా నా యిబ్బందులు తొలగవు. తల్లి కోపింపగా దూరముగా పోయిన కుమారుడు, తిరిగి తల్లి పోషణమునే యపేక్షించి సమీపించునట్లు, నేను నీ యనుగ్రహమునే యపేక్షించి నీ పాదారవిందముల పొంతనే శరణు వేడుచున్నాను. (పెరుమాళ్ తిరుమొళి)

7. తిరుప్పాణి ఆళ్వారు (యోగి వాహనుడు)

ఈయన శ్రీరంగము వద్దగల నిచుళాపురములో శ్రీవత్సాంశమున వరిచేనిలో జన్మించెను. మాలదాసరి దంపతులకు దొరకెను. శ్రీరంగములో రంగనాయకుల కోవెలముందు వీణ వాయించుచు భగవద్గుణానుభవమును చేయుచు మైమరచుచుండువాడు. బ్రాహ్మణులు కావేరి స్నానమాచరించి వచ్చుచు అస్పృశ్యుడని యాతనిని రాళ్ళతో గొట్టిరి. దేవాలయములో రంగనాయకుల నొసటినుండి నెత్తురుకారెను. అర్చకాదులాశ్చర్యపడిరి. రంగనాయకులు సారంగ యోగి కలలో గాన్పించి "దెబ్బలుతిన్న యా మాలదాసరిని నీవు

తీసికొనిరమ్మని! అతడు రాకున్న నీ వాతని నెత్తుకొనిరమ్మని యాజ్ఞా పించెను. సారంగయోగి ముస్సగు బ్రాహ్మణులు బ్రహ్మరథము పట్టి దెబ్బలు తగిలియున్న ఆ తిరుప్పాణి యాళ్వారును శ్రీరంగని కోవెల లోనికి దీసికొని వచ్చిరి. ఆ యాళ్వారు పది పాశురములచేత రంగని స్తుతించెను. ఈ పాశురములను "అమలనాదప్పిరాన్" అను దివ్య ప్రబంధమని యందురు. ఈ యాళ్వారును ఆ స్వామి తనలో నైక్యము జేసికొనెను. "అమలనాదప్పిరాన్"లో శ్రీరంగనాథుని నఖశిఖ పర్యంత వర్ణన కలదు. ఈయన శ్రీ సూక్తి:- "స్వామీ! నా కిల్లు వాకిళ్ళు లేవు. ఆరామ క్షేత్రాలు లేవు చుట్టపక్కములు లేరు. ఏమి యునులేవు. కరుణార్ద్ర హృదయుడవగు నీ వొక్కడవే నా కాత్మ బంధువువు. క్షణ భంగురమగు నా జీవితమున కింతవరకు నీ పాదపద్మముల సన్నిధిని శరణుకొందనైతినని యిపుడెంతో చింతించుచుంటిని. నీవుతప్ప నా కాధారమెవరున్నారు?"

8. తొండరడిప్పొడి యాళ్వారు (విప్రనారాయణుడు) ఈయన బ్రాహ్మణుడు. చోళదేశములో మండంగుడి గ్రామములో వన మాలాంశమున జన్మించెను. బ్రహ్మచారి. శ్రీరంగములోని స్వామికి మాలా కైంకర్యము చేయువాడు.

దేవదేవియను వేశ్యాంగన తన అక్కతో ఈ బ్రహ్మచారిని వశ పరచుకొగలనని పంతమాడినది. ఒకనాడామె వర్షమునకు దడియుచు ఆ యాళ్వారు తిరుమాళిగకు వచ్చినది. అళ్వారు గజగజ వణకుచున్న యామెను గనికరించి యాశ్రయమిచ్చెను. ఇంకేమున్నది! క్రమ ముగా నామె యాళ్వారుగు వశపరచుకొనెను. ఇట్లు కొన్నిరోజులు గడిచినవి. తర్వాత అళ్వారు ఆ వేశ్యాంగన యింటికే పోవమొదలిడెను. వేశ్య మాత ధనమీయలేని కట్టి దరిద్రుడని వెళ్ళగొట్టగా, దానిపోరు పడలేక దీనుడై అతడార్తితో నా వేశ్యాంగణమందే పడియుండెను.

మురునాడు రంగనాయకులాభక్తుని గనికరించినాడేమో "నేను అయా ళ్వారు దాసుడనని చెప్పుకొనుచు వచ్చి దేవళములోనున్న బంగారు గిన్నె నొకదాని నా వేశ్యమాత కిచ్చిపోయెను. రాజభటులా బంగారు పాత్రతో సహా ఆళ్వారును బట్టుకొనిపోయి రాజుముందు నిలిపిరి. రాజాళ్వారును శిక్షింప జూచెను. రంగనాయకులా రాజు స్వప్నమందు గనబడి యథార్థ స్థితిని వినిపించెను. రాజా యాళ్వారును సగౌరవముగా విడిచిపెట్టెను. అప్పటినుండి యాతడు సజ్జనుడుగా జీవించెను. పశ్చా త్తాపముచే పరిశుద్ధుడై అత్యంత భక్తుడై వర్తించెను. ఆయన "తిరు ప్పళ్ళి యెళుచ్చి" "తిరమాలై" అను రెండు ప్రబంధములు రచించెను. "తిరుమాలై"లో 45 పాశురములున్నవి ఇందు అర్చావతారము తెల్ప బడెను. "తిరుప్పళ్ళి యెళుచ్చి"లో 10 పాశురములున్నవి. ఇందు భగవంతుని మేల్కొల్పులున్నవి. ఈయన శ్రీసూక్తి:—"అమృతము వంటివాడు రసస్వరూపుడు నగు భగవంతుని సేవించిన నాకన్ను అన్య పదార్థములను జూడ నొల్లవు"

9. తిరుమంగై యాళ్వారు (పరకాలుడు) ఈయన చోళ దేశములోని 'తిరుక్కురయలూరు'న, శూద్రుడు శైవుడునగు 'తిరువాలి నాడుడై యారు'నకు శార్ఙ అంశమున జన్మించెను. పండితుడు ధను ర్విద్యా పారంగతుడనై ఒక పరగణాకు పన్నులు వసూలుచేయు వధి కారిగా నుండెను. ఒక వైద్యుడు, అప్సరసలు వదిలిపోయిన యొక బాలికను గొనిపోయి పెంచగా, ఆమెనుజూచి యీ యాళ్వారు ప్రేమిం చెను. ఈ బాలిక పేరు కుముదవల్లి. ఈమె పంచసంస్కారములుపొంది రోజుకు వేయిమంది వైష్ణవులకు భోజనము పెట్టినవానిని పెండ్లాడుదు నని యీ యాళ్వారుకు జెప్పెను.

ఈయన ముందు పంచసంస్కారపరుడై అట్లే భాగవతారాధన చేయుచుండెను. రాజునకీయవలసిన కప్పముడబ్బుగూడ కర్చుపెట్టెను. రాజీయనను గెలువలేక మంచి మాటలతో నొక దేవాలయంలో బంధించెను. భగవంతు డాళ్వారు స్వప్నములోగనబడి "కాంచీపురమునకు రమ్ము. ఆ ధనమునందిత్తు"నన్నాడు. ఈ రీతిగా నీయన ధనమీయగలిగినందులకు ఆ రాజుమెచ్చి తదీయారాధనమునకే యా ధనము నాళ్వారునకిచ్చి పంపెను.

తిరుమంగైయాళ్వారు కుముదవల్లిని వివాహమాడెను. భాగవతారాధనకై యాయన తాళ్లుకొట్టి, కన్నాలువేసి, దొంగతనములు కూడ చేసెను. ఒకనాడీయన రాత్రివేళ వేచియుండి, ఒక యిల్లాలు వెండిపళ్ళెమును తోముచుండగా దానిని గుంజుకొని పోవుచుండెను. ఆ యిల్లాలు "అస్మద్గురుభ్యో నమః" అన్నది. అతడు ఇది వైష్ణవుల యిల్లు కాబోలునని అపళ్ళె మచ్చటనే పడవేసి పోయెను.

శ్రీరంగనాయకు లీయాళ్వారు ననుగ్రహింపదలచి నూతన వధూవరుల వేషముతోవచ్చి యడవిలో నతని గలసికొనిరి. ఆ యాళ్వారు వారి నగలొలచుకొని రంగనాథుని వేలి యుంగరమును దీయ యత్నించెను. అది యేవిధముగాను రాలేదు. ఆళ్వారు రంగనాథునివ్రేలు కొరికి "మంత్రము వేసితివా"యని యడిగెను. రంగనాయకుడా మంత్రము వినుమని పెరియ తిరుమంత్రమునుపదేశించెను. ఆళ్వారు ధన్యుడనైనాననుకొనెను. అతడప్పటినుండి భారతదేశములోని దివ్యదేశముల నన్నింటిని సేవించి, ఆయా భగవద్విగ్రహములను పదేసి పాశురములతో స్తుతించెను. ఈయన 6 గ్రంథముల రచించెను. 1 'పెరియతిరుమొళి'లో 1084 పాశురములున్నవి. తాను సేవించి

స్తుతించిన స్తోత్రములు దీనిలోనివే. తన చెడుపనులకు పశ్చాత్తాపపడి భగవత్పాదారవిందముల ముందు నాత్మ సమర్పణము చేసినట్లు ఆ యాళ్వారే వ్రాసుకొన్నాడు. తత్వరహస్యములను గూడ జక్కగా పొందుపరచినాడు. 2.'తిరుక్కుఱుందాండకం'లో 20 పాశురములున్నవి. 3, 'తిరునెడుందాండకము'లో 30 పాశురములున్నవి. ఇందు మోహం విడచి శరణాగతి చేసినందుకు పొందునుపయోగము తెల్పబడెను. 4. 'తిరువెళుక్కూత్తిరుక్కై, 5. 'శిరియ తిరుమడల్' 6 "పెరియ తిరుమడల్" అను గ్రంథములను వ్రాసెను. ఈ యారు గ్రంథము లును వేదాంగములుగా బరిగణింపబడినవి. మిగిలిన యాళ్వార్లకంటె నధికముగా పాశురములను వ్రాసిన వాడీయనయే.

10 నమ్మాళ్వారు (=శఠకోపుడు) విష్వక్సేనుడు నమ్మాళ్వారుగా బుట్టి, విష్ణు భక్తి ప్రచారము చేయు"నని భవిష్యపురాణములో గలదు. "నమ్మాళ్వారు జన్మస్థానము శ్రీనగరి (=తిరునగరి)"యని బ్రహ్మాండపురాణములో గలదు. కలికాలమున దక్షిణదేశ నదీతీరము లందు శ్రీమన్నారాయణుని భక్తులైన సిద్ధపురుషు (ఆళ్వారు) లవత రింతు రని భాగవతములోను గలదు. ఈయనను వకుళాభరణుడు పరాంకుశుడు ననియు నందురు. పాండ్య దేశము లోని తిరుక్కురు గూరిలో విష్వక్సేనాంశమున ఉదయునంగ-కారి యను దంపతులకు జన్మించెను. పుట్టుకతోడనే యోగియై కనులు మూసికొని యుండెను. అతని తల్లిదండ్రులు ఆదినాథుని దేవాలయమునకు గొనిపోగా అచటి చింతచెట్టులో ఆ బాలుడుదూరి కూర్చుండెను. తపస్సు చేయుచున్న యాయన తేజస్సును దూరమునుండియే చూచి మధురకవి యాళ్వారు వచ్చెను. అతడు, నమ్మాళ్వారునకు అసలు కన్ను లున్నవో లేవో సరి

న మ్మా ళ్వా రు

శ్లో॥ మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానాం
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమ త్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా॥

క్షించుటకై యొకబండను బగులగొట్టి చప్పుడుచేసెను. నమ్మాళ్వారు కన్నులు తెరచిచూచెను. మధురకవి యాయనకు జ్ఞాన మెంత యున్నదో పరీక్షించుటకు

"అచిత్తుయొక్క కడుపులో చిన్నది పుట్టిన
యెడల, దేనిని తిని యెక్కడ నుండును స్వామీ!"

అని యడిగెను. నమ్మాళ్వారు :-

"దానిని తిని అక్కడనే పడియుం"నని సమాధానించెను. అనగా "ఆత్మ శరీరగతమై, శరీరగత సుఖదుఃఖముల ననుభవించుచు, శరీరమునే యాశ్రయించి యుండు"నని యర్థము. అచిత్తు=దేహము. చిన్నది=ఆత్మ. ఆ మధురకవి యా నమ్మాళ్వారుల ప్రభావమును ప్రకటించెను. సామాన్యముగా శిశువు పుట్టుటతోడనే అతనిని శఠ మను వాయువు కప్పును. కాన శిశువునకు లోకజ్ఞాన ముండదు. నమ్మాళ్వారును శైశవమున అట్టి వాయువు కప్పలేదు. అట్లు శఠవాయువును జయించుటచేత నాయనకు శఠకోపు లను బిరుదు వచ్చెను. శఠులందు కోప పడువాడు గావునను ఆయనను శఠకోపులందురు.

నమ్మాళ్వారు నాలుగు ప్రబంధముల రచించెను. 1. "తిరు విరుత్తం", 2. "తిరువాశిరియం", 3. "పెరియ తిరువందాది," 4. తిరువాయి మొళి", ఈ నాల్గు గ్రంథములను "నాలాయిర" మందురు. 1. తిరువిరుత్తములో ఋగ్వేదసారమును దెల్పు 100 పాశురము లున్నవి. 2. "తిరువాయి మొళి"లో యజుర్వేద సారమును దెల్పు 7 పాశురములున్నవి. 3. "పెరియ తిరువందాది"లో అథర్వణ

వేద సారము దెల్పు 87 పాశురము లున్నవి 4. "రువాయి మొళి",
(= మహనీయుని దివ్య వాణి)లో సామవేదసారమును దెల్పు 1102
పాశురము లున్నవి. ధర్మములు, భక్తిప్రపత్తులు, నాయికాయొక్క
విరహమును దెల్పబడినవి ఈయనకు "శ్రీవైష్ణవ కులపతి"యను
బిరుదముకలదు. మార్కండేయ పురాణములోను ఈ నమ్మాళ్వారు
ప్రభావము కలదు. ఈయన ప్రబంధములకు "ద్రావిడ వేద
సాగర"మను పేరుగలదు. ద్రావిడ భక్తివాఙ్మయమునకిది కాణాచి

11. మధురకవి యాళ్వారు. ఈయన పాండ్యదేశము లో
'కోళూరు'నందు పూర్వశిఖ బ్రాహ్మణుడగు నారాయణు డనువానికి
శ్రీసేన మొదలియాళ్వారి గణాధిపతులలోని కుముద డనువాని
యంశమున జన్మించెను. ఈయన వేదవేత్త యోగి, భక్తుడనై, దివ్య
దేశయాత్రలు చేయుచు నొకరాత్రి యొక గొప్పతేజస్సును జూచెను.
అదేమిటో తెలిసికొనుటకై తిరపతి శ్రీరంగముగూడా, తిరుక్కురు
గూరు చేరువరకు ఆతేజస్సు కానరాదు. అచటి ఆదినాథుని కోవెల
దగ్గరి చింతచెట్టు తొఱ్ఱలో నీ నమ్మాళ్వారను జూచెను. ఈయనదే
అతేజస్సని కనిపెట్టి, ఆయన గొప్పతనము నుపరీక్షించి తెలిసికొని
సేవచేసి, యనేక విషయములను గ్రహించెను. ఆ నమ్మాళ్వారు ప్రభా
వమును "కణ్ణినుణ్ శిఱుత్తాంబు" అను ప్రబంధమునుగా వ్రాసెను.

'కురుకాపు' పురమునందు నమ్మాళ్వారి విగ్రహమును బ్రతి
ష్ఠించి ఈ మధురకవి యాళ్వారు కాహళలూదించెను. కంబ కవీశ్వరుని
శిష్యులు "మా గురువును మీ నమ్మాళ్వారు జయించువరకు మీ
విజయకాహళలు లూదించ వద్దన్నారు మధురకవి :- "మా గురువు

జయింప రాదు. వీరు వ్రాసిన ప్రబంధములో నొక పాశురమును మీ పండితులు కూర్చుండు శంఖఫలకమునం దుంచుడు. అది దీనిని వహించినచో, మా యాచార్యుడు మీగురువును జయించినట్లు" అని చెప్పెను.

"కణ్ణన్ కడివిణై
నణ్ణుం మనముడై యాన్
ఎణ్ణుం తిరు నామం
తిణ్ణం నారణమే"

అను పాశురము నొకపత్రముపై వ్రాసి, మధురకవి యా కంబ శిష్యుల కిచ్చెను. ఆపాశురముతో సహా కంబకవిశిష్యులగు మూడు వందల ద్రావిడ పండితులను శంఖఫలకముమీద గూర్చుండిరి. ఆ ఫలక మందరిని త్రోసివేసి ఆపాశురమును మాత్రము వహించెను. ఆ కంబకవీశ్వరాదులు మధురకవి యాళ్వారుతో, ఇక మీ దాసులు మాదవచ్చు నన్నారు.

ఈ మధురకవి "కణ్ణినుణ్ శిరుత్తాంబు" అను పాశురముల గ్రంధము వ్రాసెను. ఇందు తన యాచార్యుడగు నమ్మాళ్వారను స్తుతించెను. దీనిలో ఆచార్యుల కుండవలసిన లక్షణములు ప్రపత్తి విధానము చక్కగా బొందుపరచెను. నాలాయిర ప్రబంధమును ప్రారంభించు పాఠకులు ఈ 'కణ్ణినుణ్‌శిరుత్తాంబు'తో, నమ్మాళ్వారును స్తుతించుట సాంప్రదాయము. మధురకవి శ్రీసూక్తి :—

"వేదాలలో గోప్యముగా నున్న విషయములను నమ్మాళ్వారు నాకు సులభముగా దెలిపియున్నారు. వారికి నేను దాస్యము చసి కృతకృత్యుడనై తినని భావించుచున్నాను. (క॥ శి॥)

12. ఇళైయాళ్వారు (—రామానుజాచార్యులు)

ఈయనను భాష్యకారులు, ఉడయువరలు, ఎంబెరుమానారు లనియు నందురు. ఈయన కాంతిమతీ కేశవ యజ్వలకు పింగళనామ సంవత్సర చైత్ర శుద్ధ పంచమీ ఆర్ద్రానక్షత్రమున శేషాంశమున జన్మించెను. యాదవప్రకాశు డను నద్వైతి గురువువద్ద శాస్త్రాధ్యయనము చేసెను.

ఒకనాడు రామానుజుడు యాదవప్రకాశునకు తల యంటు

చుండగా నా గురువు విద్యార్థులకు ఛాందోగ్యోపనిష ద్వ్యాఖ్యాతము చెప్పు చుండెను. అందు

"తస్య యథా కప్యాసం
పుండరీక మేవ మక్షిణీ"

అను దానికి భగవంతుడు కోతి పిఱ్ఱలవంటి కనులు గలవా డని అర్థము చెప్పుచుండెను. అది వినుచున్న రామానుజుల కనులనుండి వేడి కన్నీటిచుక్కలు గురువు తొడమీద బడినవి. గురువు పైకిచూచి దుఃఖకారణ మడుగగా రామానుజుడు :-

"కం జలం పిబతీతి కపిః = సూర్యః,
తేన అస్యతే వికాశ్యతే ఇతి = కప్యాసమ్"

(-సూర్యునిచే వికసింపజేయుబడిన పుండరీకములవంటి కనులు గలవాడు భగవంతుడు) అని యర్థము చెప్పకపోతిరే యని నాకు కష్ట మనిపించిన దనెను. గురువు తనను తనశిష్యుడగు రామానుజుడు మించి పోయినాడను నసూయతో నతని జంపదలచెను రామానుజుడు తప్పించుకొనెను.

తర్వాత శ్రీరంగములో యామునాచార్యులను దర్శింప బోయెను. వా రప్పుడే పరమపదించియుండిరి. రామానుజుడు వారి భౌతిక దేహమును జూచెను కుడిచేతి వేళ్ళు మూడు ముడుచుకొని యుండుటను గనుగొను రామానుజుడు మీ కోర్కె ప్రకారము, 1. విష్ణుపురాణమును వ్రాసిన పరాశరునిపేరు మనలో నొకరికి పెట్టు దును. 2 వ్యాస సూత్రములకు శ్రీ భాష్యము వ్రాసెదను; 3. నమ్మా ళ్వారు వ్రాసిన 'తిరువాయి మొళి'కి వ్యాఖ్యానము వ్రాసెదను." అని యా భౌతికదేహము ముందు ఒప్పుకొనగా ముడిచియున్న మూడువేళ్ళును విచ్చుకొన్నవి. రామానుజుడు పెరియనంబి (-మహా పూర్ణులు)వద్ద పంచసంస్కారములు పొంది, తిరుకోట్టియార్ నంబి (-గోష్ఠీపూర్ణులు, పెరియతిరుమలనంబి (-శ్రీ శైలపూర్ణులు, తిరు కచ్చినంబి [ కాంచీపూర్ణులు] [-తిరుమాలైయాండాన్] [-మాలా ధరులు] అనువారిని గూడ ఆచార్యులనుగా జేసికొనెను.

జైన బౌద్ధ క్షపణకాది మతస్థులను వాదమునందు జయించి విశిష్టాద్వైతమును ప్రచారముచేసెను. 'యజ్ఞమూర్తి'యను ఏకదండ

శ్రీమద్భగవద్రామానుజులు

శ్లో॥ కాషాయశోభి కమనీయ శిఖానివేశం,
దండత్ర యోజ్జ్వల కరం విమలోపవీతం
ఉద్య ద్దినేశనిభ ముల్లస దూర్ధ్వపుండ్రం,
రూపం త వాస్తు యతిరాజ! దృశో ర్మ మాగ్రే॥

సన్యాసిని జయించి శిఖా యజ్ఞోపవీతములతోడి ప్రధాన ...
జేసెను. రామానుజుని ముఖ్యశిష్యుడు కూరత్తాళ్వారు.

T. T. D. GIFT BOOK

ఈ రామానుజులు బ్రహ్మసూత్ర భాష్యము, వేదాంత సారము, వేదాంత దీపము, వేదార్థ సంగ్రహము, శ్రీరంగ గద్యము, వైకుంఠ గద్యము, శరణాగతి గద్యము, 82 వార్తలను గ్రంథములను రచించెను. డెబ్బదిరెండు పీఠాధిపతుల నేర్పరచెను. నూట యిరువది సంవత్సరములు జీవించి పరమపదించిరి.

# 13

## రామానుజ వార్తా సంగ్రహము

రామానుజులు పరమ పదమునకు బోవుచు, సకల చేతనోజ్జీవనార్థము సర్వశాస్త్ర సారమగు శ్రీవైష్ణవ సాంప్రదాయమును ఐహికాముష్మిక సుఖప్రాప్తికై తమ శిష్యులకు ఎనుబదిరెండు వార్తలుగా నందించిరి. శ్రీ వైష్ణవులు వీరి యీ యంత్యసందేశమును శిరసా వహింతురుగాక.

1. భగవద్భాగవతాచార్య కైంకర్యమందే నిష్ఠగల్గి, వారి శ్రీ సూక్తులందు విశ్వాస ముంచవలెను.

2. ఇంద్రియములకు దాసులుగాక, భగవద్విషయమందే కాలక్షేపము చేయవలెను.

3. ఆచార్య సమాశ్రయణము ద్వారా జ్ఞానులై, తిరుమంత్ర ద్వయమంత్ర చరమశ్లోక రూపమగు భగవన్నామోచ్చారణము చేయుచుండవలెను.

4. మేల్కొన్న వెంటనే, గురుపరంప రానుసంధానము చేయ వలెను.

5. శ్రియఃపతి విమాన గోపురములు కనబడినవెంటనే నమస్క రింపవలెను.

6. శ్రీవైష్ణవుల గుణముల బొగడవలెగాని, దోషముల దడుమ రాదు.

7. విష్ణ్వాలయములందు, ప్రాకృతులు చూచుచున్నను తనకు నుపవాసాది నియమము లున్నను, ప్రసాదము స్వీకరింప వచ్చును.

8 భాగవతుల విమర్శించు వారితో సంభాషింపరాదు.

9. తత్త్వత్రయ రహస్యత్రయ జ్ఞానము గలవారితో, సహ వాసము చేయవలెను.

10. భగవన్నివేదితముగాని భోజనాదుల స్వీకరింపరాదు.

11. శాస్త్రీయకర్మలను కైంకర్య బుద్ధితో జేయవలెను.

12. భగవత్ - మంత్ర - విగ్రహములయందు వైష్ణవ-ఆచార్యుల యందు, శ్రీపాదతీర్థమందును సామాన్యబుద్ధి నరకహేతువు.

13 భగవద్భాగవతారాధనలు తన యదృష్ట ఫలితములని తలంప వలెను.

14 ప్రపన్నుడు తనకర్మాధీన దేహయాత్రను నీచముగా దలప రాదు.

15. కర్మలను భగవత్కైంకర్య బుద్ధితో జేయవలెను.

16. రామానుజ శ్రీభాష్యమును పన్నిద్దరాళ్వార్ల దివ్యప్రబంధము లను సేవించు చుండవలెను.

17. దివ్యదేశములందలి దేవాల యాలంకరణమో, దీపాలంకర ణమో, పుష్పమాలా కైంకర్యమో చేయుచుండవలెను.

18. యాదవాద్రియందు నిత్య నివాసము చేయుట మంచిది.

19. వైవాని నాచరించు నవకాశము లేనివారు, భాగవతోత్తముల సన్నిధానమందు నివసించుట మంచిది.

## ఆళ్వార్ల తిరునక్షత్ర శ్లోకములు:-

1. పొయిగై యాళ్వారు.

"తులాయాం శ్రవణే జాతం,
కాంచ్యాం కాంచన వారిజాత్,
ద్వాపరే, పాంచజన్యాంశం
సరోయోగిన, మాశ్రయే॥

2. పూదత్తాళ్వారు.

"తులా ధనిష్ఠా సంభూతం,
భూతా కల్లోల యోగినం,
తీరే పుల్లోత్పలే మల్లా
పుర్యాం, మీడే గదాంశజమ్॥

3. పేయాళ్వారు.

"తులా శతభిష గ్జాతం,
మయూరపురి కైరవాత్,
మహాంతం మహదాఖ్యాతం
వందే, శ్రీ నందకాంశజమ్"

4. తిరుమళిశై ఆళ్వారు.

"మఘాయాం మకరే జాతం
చక్రాంశం భార్గవోత్తమం,
మహీసార పురాధీశం
భక్తిసార, మహం భజే॥

5. పెరియాళ్వారు.

"జ్యేష్ఠా స్వాతీభవం,
రథాంశం, ధన్వినః పురే,
ప్రపద్యే. శ్వశురం విష్ణోః
విష్ణుచిత్తం పురశ్శిఖమ్"

6. కులశేఖరాళ్వారు.

"కుంభే పునర్వసౌ జాతం,
కేరళే చోళ పట్టణే,
కౌస్తు భా ంశం ధరాధీశం
కులశేఖర, మాశ్రయే॥

7. తిరుప్పాణి ఆళ్వారు.

"వృశ్చికే రోహిణీ జాతం,
శ్రీపాణిం నిచుళా పురే,
శ్రీవత్సాంకం గాయకేంద్రం
ముని వాహన, మాశ్రయే॥

8. తొండరడిప్పొడి ఆళ్వారు.

"కోదండే జ్యేష్ఠ నక్షత్రే,
మండంగుడి పురోద్భవం,
చోళోర్వ్యాం వనమా లాంశం
భక్తప ద్రేణు, మాశ్రయే॥

9. తిరుమంగై ఆళ్వారు.

"కార్తికే కృత్తికా జాతం, చతుష్క విశిఖా మణిం,
షట్ప్రబంధ కృతం, శార్ఙ్గ మూర్తిం కలిహ, మాశ్రయే"

10. నమ్మాళ్వారు.

"వృషభే తు విశాఖాయాం, కురికా పురి కారి జం,
పాండ్యే దేశే కలే రాదౌ, శఠారిం సైన్యపం, భజే॥

11. మధురకవి యాళ్వారు.

"చైత్రే చిత్రా సముద్భూతం, పాండ్య దేశే, గణాంశ జం
శ్రీ పరాంకుశ సద్భక్తం మధురం కవి, మాశ్రయే॥

12. రామానుజులు.

"మేషార్ద్రా సంభవం, విష్ణోర్దర్శన స్థాపనోత్సుకం,
తుండీర మండలే, శేష మూర్తిం రామానుజం, భజే"

# 14

**తిరుమంత్రము** :- (నారాయణుడు నరునకు జెప్పినది.) "ఓ న్నమో నారాయణాయ" = నారాయణునకే జీవుడు దాసుడు. కావున, ఆ నారాయణునకే నమస్కారము.

**ద్వయ మంత్రము** :- (నారాయణుడు లక్ష్మికి చెప్పినది.)

"శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే
శ్రీమతే నారాయణాయ నమః"

=శ్రీమన్నారాయణుని చరణములనే శరణు బొందుచున్నాను; శ్రీమంతుడగు నారాయణునకు నమస్కారము.

**చరమ శ్లోకము** :- (కృష్ణు డర్జునునకు జెప్పినది.)

"సర్వ ధర్మాన్ పరిత్యజ్య,
మా మేకం శరణం వ్రజ!
అహం త్వా సర్వపాపేభ్యో
మోక్షయిష్యామి మా శుచః

= అన్ని ధర్మములను బ్రహ్మార్పణముగా జేసివేసి, నన్ను (=భగవంతుని) ఒక్కనినే శరణుబొందుము. నేను జీవుడవగు నిన్ను అన్నిపాపములనుండి ముక్తికల్గింతును. దుఃఖింపకుము!

# రహస్య త్రయము

## తిరుమంత్రార్థము

మోక్షము గోరువారు తెలిసికోవలసిన రహస్యాలు మూడు. అందులో మొదటిరహస్యము తిరుమంత్రము. రెండవ రహస్యము ద్వయమంత్రము. మూడవ రహస్యము చరమశ్లోకము. ఇప్పుడు తిరుమంత్రముగూర్చి తెలిసికొందము. తిరుమంత్ర మనగా శ్రేష్ఠమైన మంత్రము. దీని గొప్పతనము తెలిసికొని, తగిన భక్తిశ్రద్ధలతో దీని చింతనము చేయవలెను. ఈ మంత్రమందు, ఈ మంత్రముందలి భగవంతునియందు, మంత్ర ముపదేశించిన ఆచార్యులయందును ఎంత భక్తిశ్రద్ధలు చూపిన, అంత లాభము కలుగును.

సంసారులు భగవంతుడు ప్రభువని తాము సేవకులమనియు మరచి, భగవంతుని సేవించు భాగ్యము ను బోగొట్టుకొని, పోగొట్టుకొంటిమే యనుదుఃఖమును లేక, సంసార సముద్రంలో బడి కొట్టుకలాడుచున్నారు. భగవంతుడు దయామయుడు గనుక, వీరు తనను తెలిసికొని మోక్షముబొందుటకు వీలుగలిగించెను. తానే బదరికాశ్రమమున నారాయణుడుగా బుట్టి, తన యంశమున బుట్టిన నరునకు మొట్టమొదట నీమంత్ర ముపదేశించెను.

ఇట్లా భగవంతుడే ఆచార్యుడు శిష్యుడునై, తిరుమంత్రము నందరకు దెలియజేసెను. శిష్యుడుండవలసిన విధానముగూడ లోకమునకు దెలియవలెనుగదా! అందుకనే శిష్యుడుగానుండి నాడు స్వయముగా పాటుబడి ధనము సంపాదించుకొనుట కష్టము, సర్వ శాస్త్రములు చదివి వానిద్వారా జ్ఞానము సంపాదించుకొనుట అంత కష్టము. తల్లిదండ్రులు సంపాదించి యిచ్చిన ధనము వలె తిరుమంత్రము వల్ల గల్గు జ్ఞానము సులభము. భగవంతుని ప్రకాశించు మంత్రాలనేకము లున్నవి. వానిని ముఖ్యముగా రెండు విధముల ననవచ్చును.

1. వ్యాపక మంత్రములు.

2. అవ్యాపక మంత్రములు.

అంతటను వ్యాపించి యుండు భగవంతుని స్వరూపము దెల్పునవి వ్యాపకమంత్రములు. భగవంతుని అవతారములు, గుణములు, చేష్టలు మొదలైనవానిలో ఒక్కొక్క దానిని, లేదా కొన్నిటిని దెల్పునవి అవ్యాపక మంత్రములు అవ్యాపక మంత్రములకన్న వ్యాపక మంత్రములు అగు

1. ఓన్నమో నారాయణాయ,

2. ఓన్నమో భగవతే వాసుదేవాయ,

3. ఓన్నమో విష్ణవే,

అను మూడును శ్రేష్ఠమైనవి.

వీనిలోను 'ఓన్నమోనారాయణాయ' అను తిరుమంత్రమే ముఖ్యము. మిగిలిన రెండును మనను రక్షించు కల్యాణగుణములు

తెలుపుటలేదు వానిని శిష్టులు పరిగ్రహించుటయు లేదు. అవి భగవంతుని ఆరాధనములగ సమర్థతగా దెల్పుటలేదు. నిండైన యర్థమును వెలువరించుటలేదు ఇందుకని ఈ రెండుమంత్రములను తిరుమంత్రము కన్న తక్కువవే.

తిరుమంత్రమును వేదా లొప్పుకొన్నవి. ఋషులు, ఆళ్వార్లును మంచిదని గౌరవించిరి. భగవంతుని మహత్తు వేరు, ఈ తిరుమంత్రపు మహత్త్వ వేరు. భగవంతు డెక్కడనో యుండును ఈ మంత్రము మన దగ్గరనే యుండి ఉపకారము చేయుచుండును. ద్రౌపది కాపద సమయములో వస్త్రము లిచ్చి రక్షించినది ఈ తిరుమంత్రమే కదా! కోపముతో దలంపుము. భయముతో దలంపుము, భక్తితో దలంపుము ఈ మంత్రములోని పదములను మార్చి తలంపుము! ఎట్లు దలచినను ఈ మంత్రము తనరక్షించు స్వభావమును విడువదు. రక్షించితీరును.

తిరుమంగయాళ్వారు ("కులందరుం" —) గొప్ప కులము నిచ్చును అనుచోటున జెప్పినట్లు, మనకోర్కెల నన్నింటిని ఇది తీర్చును ఐశ్వర్యము కోరువారికి ఐశ్వర్యము, మోక్షము గోరువారికి మోక్షము, ఏది కోరినవారి కది సంపాదించిపెట్టును. కర్మిష్ఠులకుగాని జ్ఞానులకుగాని భక్తులకుగాని అడ్డమువచ్చు నాటంకము లన్నిటిని బోగొట్టి, తగిన ఫలములను సాధించిపెట్టును. "నీవే నాకు దిక్కని శరణాగతి చేసిన ప్రపత్తినిష్ఠులకు, ఆ ప్రపత్తికి తగిన జ్ఞానము (భగవంతునకు దాసుడుగా నుండవలసిన ఆత్మనుగూర్చిన జ్ఞానమును) గల్గించి, ప్రొద్దుపుచ్చుటకు ఆనందం గల్గించుటకును ఈ తిరుమంత్ర ముపయోగించును.

"మత్తెల్లాం పేశిలుం" అనుచోట చెప్పినట్లు ఆత్మను బాగుచేసి

కొనుటకు గావలసిన ఐదు అర్థములును తిరుమంత్రంలో నున్నవి. వీనినే అర్థపంచక మందురు.

1. ఆత్మ స్వరూపము - జీవ లక్షణము: జీవుడు భగవంతునకే దాసుడై యుండుట.

2. పరమాత్మ స్వరూపము - భగవంతుని లక్షణము - భగవంతుడు జీవులను అన్నివిధముల రక్షించువాడై యుండుట.

3. ఫల స్వరూపము సంపాదింపవలసిన మోక్షము.

4. ఉపాయ స్వరూపము - భగవంతుడే గతి యని నమ్మి యుండుట

5. విరోధి స్వరూపము - మోక్షమున కాటంకము గల్గించునది. [దీనిని వదలుకోవలెను]

ఈ 5 విషయములు తిరుమంత్రములో ఎట్లిమిడి యున్నవో చూతము!

"ఓమ్" దీనిలో జీవుడు భగవంతునకే దాసుడై యుండవలెను అను అర్థమున్నది. ఇదే 1. ఆత్మ స్వరూపము. "నమః" దీనిలో మోక్షమున కాటంకము గల్గించు ఇతరులకు దాస్యముచేయుటను వదలుకోవలెను. అను అర్థమున్నది. ఇతరులకు దాస్యము చేయుట. 5. విరోధి స్వరూపము. ఇది తగదు గావున, దీనిని వదలుకోవలెను భగవంతునకే దాస్యము చేయవలె నని భావము. ఇట్లు భగవంతునకు దాస్యముచేయుటయే 4 ఉపాయ స్వరూపము.

"నారాయణాయ" పదములో భగవంతుడు జీవులను అన్నివిధము

రక్షించువాండై యుండు నను అర్థ మున్నది. ఇదే 2. పరమాత్మ స్వరూపము.

“ఆయ” ( - కొరకు) అనుదానిలో అతనికొరకే దాస్యము చెప్పబడినది. దీనినే భగవంతుని చేంకటు అనియు, మోక్ష మనియు నందురు. ఈ దాస్యమే, 5 ఫలస్వరూపము.

ఈవిధంగా తిరుమంత్రము ఐదర్థములను దెలుపుచున్నది. మన పూర్వాచార్యులు ఈ తిరుమంత్ర అర్థమును తెలిసికొనక ముందు జన్మించినను తమది సార్థకము గాని జన్మయే యనుకొన్నారు. తిరుమంత్రార్థములోని ఈ 5 విషయములను దెలిసికొన్నవానిదే సార్థకమైన జన్మ అన్నమాట. ఈ విషయము దెలిసికొన్న తర్వాత “పిరంద పిన్ మరందిలేన్” [ - తెలిసికొన్న తర్వాత మరచిపోలేదు.] అని చెప్పినట్లు దీనితోతప్ప నితర విషయములతో వారు కాలక్షేపము చేయలేదు. మంత్రముకన్న, మంత్రములోని అర్థముగు భగవంతునియందే యెక్కువ మక్కువ గల్గియున్నారు. ఎందుకనగా,

భగవంతుడే మనకు బుద్ధిబుట్టించి అన్నివిధాల తన సేవ చేయించుకోవలెను, కాబట్టి భగవంతుని బొందుటకు ఉపాయము భగవంతుడే, ఉపేయము [ - పొందదగిన వస్తువు] భగవంతుడే కదా! అందుకనే మంత్రమందు కన్న భగవంతునందే రక్షించు నన్న నమ్మకము పెట్టుకొని వారున్నారు.

తిరుమంత్రములోని ఎనిమి దక్షరము లున్నవి. కావుననే దీనిని అష్టాక్షరి మంత్రమని కూడ నందురు. ఈ 8 అక్షరములు 3 పదములుగా నున్నవి. “ఓం - నమః - నారాయణాయ” ఔనుగదా! ఈ మూడు పదములును మూడు అర్థములు తెలుపుచున్నవి.

ఓం అనుదానిపల్ల దాస్యము

నమః అనుద నిపల్ల తనకు దాను రక్షకుడు కాకపోవుట.

నారాయణాయ అనుదానిపల్ల నారాయణునకే దాస్యము [ - కైంకర్యము] చేయవలయు ననియు దెలియుచున్నది అ+ఉ+మ్ అను అక్షరములు కలిసి "ఓమ్" అయినది. దీనిలో అకారము, ఉకారము, మ కారము అని 3 అక్షరములు కలిసినవి. మూడుకుండలలో పెరుగును దరచి. తీసిన వెన్నను ఒకే ద్ద చేసినట్లు మూడు వేదాలలో నుండి ఈ మూడక్షరములను దీసి, ఈ ఓం అను ఒకేపదముగా చేసిరి. అందుకే ఓంకారమును వేద సారమందురు.

అకారము అన్ని శబ్దములకు కారణమై భగవంతుని తెల్పునట్లే, భగవంతు డన్ని లోకములకు కారణమై అంతరను రక్షించువాడను అర్థమును దెల్పుచున్నది. "అ" అనగా అన్నిలోకములను బుట్టించి రక్షించు నారాయణుడు. రక్షించు టనగా కష్టములను బోగొట్టి ఇష్టముల నీడేర్చుట ఈ కష్టములు వాంఛలు రెండును జీవులందరికిని వారివారి స్థితిగతులకు దగిన ట్లుండును.

సంసారులకు వేపకొనితను శ తుపిడ మొదలైనవి కష్టము; అన్నము నీళ్ళు మొదలైనవి యిష్టము. మోక్షము గోరువారికి సంసారము కష్టము, మోక్ష మిష్టము మోక్షము పొందినవారికి వైకుంఠంలో నిత్యము భగవంతుని సేవించు నిత్యసూరులకును భగవత్సేవ చేయకుండుట కష్టము; ఎకతాంక సేవించుట యిష్టము. వారివారి ఆ యా కష్టముల బోగొట్టి యిష్టముల నీడేర్చుచు భగవంతుడు రక్షించుచున్నాడు. అట్లు రక్షించు భగవంతుడే అకారముచేత చెప్పబడుచున్నాడు. ప్రపన్న పరిత్రాణ మను గ్రంథములో భగవంతుడు వినాగా రక్షకుడు లే డని యున్నది. సరే. రక్షించుటకు ఆ జగన్మాత లక్ష్మి

T. T. D. GIFT BOOK

కూడ ఉండవలెను ఉన్నది. లక్ష్మి నారాయణుని నీడ విడచియుండునా? ఎప్పుడు ఆతని వక్షస్థలమందే యుండును కావున అకారములోనే లక్ష్మి కూడ నున్నది. తల్లి అటు మగనిని ఇటు బిడ్డలనెల్లను విడువకుండ మధ్యను ఉండునట్లే లక్ష్మితల్లి అటు నారాయణుని (=అకారమును) ఇటు జీవుని (=మకారమును) విడువక మధ్యమందుండును. ఉకారము లక్ష్మికాబోలునని పొరపడకుడు; లక్ష్మి అకారములోనే యిమిడి యున్నదని చెప్పుకొన్నాము. యశోద అటు నందుని యిటు కృష్ణుని విడువకుండ నుండునట్లే, లక్ష్మి అటు నారాయణుని వక్షస్థలమున నుండుచు, ఇటు బిడ్డలగు జీవుని ఆలనపాలన చేయుచుండును. సూర్యుని విడచి యెండ యుండదు, పుష్పము విడచి పరిమళ ముండదు, అట్లే నారాయణుని విడచి లక్ష్మి యుండదు. అకారమునందు నారాయణు డున్నాడనగా, నారాయణుని వెంట లక్ష్మి వుండనే యున్నదని తెలిసికోవలెను. జీతగాడు యజమాని పేరున కాగితము వ్రాసి, జీతమునకు కుదిరినను, ఆయన భార్య చెప్పిన మాటకూడ వినవద్దా! అట్లే అకారమువల్ల నారాయణునకు మాత్రమే మనము దాస్యము చేయవలెనని అర్థము వచ్చుచున్నను, లక్ష్మికిగూడ దాస్యము చేయవలెనని చెప్పినట్లే యెంచుకోవలెను. ఈ యిద్దరు చేరి యున్నప్పుడు సేవచేయుటయే మనము కోరకోవలసినది కూడ.

అకారమునకు కొరకు అను విభక్తి వచ్చియును కనబడకుండ నున్నది. అ = నారాయణుని కొరకు (దాస్యము చేయవలయునని భావము) దాస్యము చేయుట కష్టముకదా, అందురేమో. అంతకిష్టమై ఆనందమును గలుగజేయు విషయములో దాస్యము చేయుటయు సుఖమే యనిపించును. భగవంతుని యందున్న భక్తుల రక్షించు కల్యాణగుణములను బట్టియే, ఆయనకు మనము సేవ చేయుదుము. ఇది మనకు సుఖమే యనిపించును. ఇంతేకాక "భగవంతునికి దాస్యము చేయుటయే ఆత్మయొక్క పని, ఆత్మ సొత్తు, భగవంతుడు స్వామి భగవంతుడు జీవాత్మచేత దాస్యము చేయించుకొనును" ఈవిధముగ

శాస్త్రమునందు చెప్పబడియుండగా 'నేను స్వతంత్రుడను' అని తలచి భగవద్దాస్యము చేయ దలచుకున్నచో ఆ జీవాత్మ చెడుగతులకు బోవలసినదే.

ఉ కారమున్న స్థలమునుబట్టి చూచినచో దీనికి ["ఉ" - మాత్రమే - ] "ఏ" అని అర్థము చెప్పదగును. దీనివల్ల ఇతరులకు జీవాత్మ దాస్యము చేయనక్కరలేదనియు శ్రీనారాయణునకు మాత్రమే నమస్కారాది దాస్యము చేయవలసియున్నదనియు తెలియుచున్నది.

కొందరీ ఉకారమునకు లక్ష్మియని అర్థము చెప్పుచున్నారు. అట్లు లక్ష్మికిగూడ దాస్యము చేయవలెనని చెప్పుటకన్న "భగవదితరులకు దాస్యము చేయనక్కరలేదని చెప్పుటలో విశేషమున్నది. దేవతలకు బెట్టవలసిన యన్నమును కుక్కలకు వేయవచ్చునా? అలాగే ఈశ్వరునకు దాస్యము చేయవలసిన ఈ యాత్మవస్తువు తదితరులకు దాస్యము చేయగూడదు. 'మరచి పోయియైనను ఇతరులకు నమస్కరింపనివారే భగవద్దాసులు' అను పెద్దల మాటనుబట్టి యాలోచించినచో, భగవంతునకు దాసులగుటకన్న ఇతరులకేమి, తనకేమి, ఎవరికిని దాసులు కాకపోవుటలోనే పాటవమున్నదని తెలియుచున్నది.

ఇంతకు, "అ" = శ్రియఃపతికొరకు, "ఉ" – మాత్రమే నమస్కారాది దాస్యము చేయవలసియున్నదని అర్థము చెప్పుకొనుటలోనే మంచి నిష్ఠ గోచరించుచున్నది, అని భావము.

ఈ మనశరీరములో ఇరువది యైదు తత్వము లున్నవి. కకారము మొదలుకొని మకార మను అక్షరమువరకు 25 అక్షరాలున్నవి. ఈ 25 వ అక్షరమగు మకారమునకు జ్ఞానము అను నర్థముగూడ నుండుటవల్ల పెద్దలు ఆత్మ అనునర్థము చేసిరి. [మ - ఆత్మ - జీవుడు] మిగిలిన 24 తత్వము లేవో వినుడు:—

చెవులు, కన్నులు, చర్మము [ - స్పర్శము] నాలుక ముక్కు అనునవి 5, కాళ్ళు, చేతులు, నోరు, మలద్వారము, మూత్రద్వారము అనునవి 5, మట్టి నీరు నిప్పు గాలి ఆకాశము అనునవి 5, వాసన రుచి, రూపము తాకుడు చప్పుడు అనునవి 5, మనస్సు బుద్ధి చిత్తము 24 ను, తత్వము లందురు. ఇవన్నియుగూడి మన శరీర మయినది. 25వ ది, జీవాత్మ. 24 తత్వములకు చేతనత్వము లేదు. జీవాత్మయే చేతనమైనది. "మ" అనగా ఒక ఆత్మయే కాదు, ఆత్మల గుంపు. ప్రాణముగలిగి తెలిసికొనునది ఆత్మ కావున, శరీరముకన్నా గొప్పదని తెలిసికొనుచున్నాము. తత్వశేఖర మను గ్రంథంలో, దేహముకన్న ఆత్మ యెంత ప్రత్యేకము గొప్పతనము గలదో వివరముగా దెలుప బడినది పరిమళమునుబట్టి పువ్వును, కాంతినిబట్టి రత్నమును మెచ్చు కొందుము. ఆలాగే నారాయణుని సేవ చేయుటను బట్టి, ఆత్మకు విలువ నిత్తుము. మెచ్చుకొందుము. భగవంతునకు దాస్యము చేయని జీవాత్మను తలచనక్కరయే లేదు. అది వెడు గతులకు బోవలసినదే.

ఓమ్

అ + ఉ + మ్

నారాయణుని కొరకు + ఏ, జీవాత్మ

నారాయణుని కొరకే జీవాత్మ ( దాస్యము చేయవలెను) ఓంకారముచేత దేవునికిని జీవునికిని ఎటువంటి సంబంధమున్నదో చెప్పబడినది. పెద్దలును వైకుంఠంలో నారాయణుని సేవించుచు, సుఖము నను భవింప వలసిన యీ దాసుడు, ఇతరులకు దాసుడు కావచ్చునా?"

అని అన్నారు. జీవాత్మకు శ్రీమన్నారాయణు నొక్కనినే సేవింపవలె నన్న జ్ఞాన ముండవలెను.

అకారముద్వారా రక్షించు దేవునిగూర్చి, మకారముద్వారా రక్షింపబడు జీవునిగూర్చి చెప్పుకొనుచున్నాము. ఉకారముద్వారా ఆ దేవునికొరకే ఈ జీవులు దాసులై యుండుట ఫలిత మనియు చెప్పు కొన్నాము. ఇప్పటికి ఓంకారార్థము పూర్తియైనది.

ఉకారములోని రహస్యార్థము నమః పదములోను, అకారము లోని రహస్యార్థము నారాయణ పదములోను, మకారములోని రహ స్యార్థము ఆయ అను ప్రత్యయములోను విపులముగా తెలియబడు చున్నవి. (కొందరు మకారములోని రహస్యార్థము 'నార' అనుపదము వివరముగా తెలుపుచున్న దందురు. నారము = జీవులు. నార + అయ నుడు – నారాయణుడు – జీవులకు స్థానమైన వాడు)

నమః ముందుచెప్పి, నారాయణాయ తర్వాత చెప్పబడిన కారణ మేమిటి! నమః – నాకు నేను దాసుడను గాను. అని చెప్పుకొన్న తర్వాతనే నారాయణాయ – నారాయణుని కొరకే, అన్నట్లయితే, ఈ జీవుడు ఇతరులకేమిటి తనకుగూడ దాసుడుకాకుండ 'నీకుదాసుడు' ననుచున్నాడే అని తలచి, నారాయణుడు కనికరించును. అందులకే మంత్రమందు, నారాయణ పదముకన్న ముందే, నమః పద ముంచ బడినది.

"నమః లో మః అని, న అనియు రెండక్షరము లున్నవి. మః – నాకు న [దాసడను] కాను. నమః – నాకు నేను దాసుడను గాను. అన్నివిధాల గొప్పవాడు భగవంతుడు గావున, అతనికే యని చెప్పు కొనుటకు అవకాశ మున్నది. నాకే నేను దాసుడ ననగా తన శరీర పోషణము, తన యింటికృత్యము మాత్రమే చూచుకొనుటకు, యగును

తనకు దానే దాసుడై యుండుతానిని భగవంతుడు దయజూడడు. తనవైపు మళ్ళించుకొనడు. మోక్ష యోగ్యత వీనికి లేదనుకొని వద లును. అందుకని ముందు నమః ఉండుటే బాగు.

భగవంతుని బొందుటకు మూడు అటంకము లున్నవి. 1. స్వరూప విరోధి, 2. ఉపాయ విరోధి, 3. ప్రాప్య విరోధి, ఇవి. స్వరూపవిరోధి యనగా భగవంతుని దాసుడై యుండుటే తనస్వరూపమై యుండగా, భగవద్దాసుడ నని నమ్మి యుండక, నేను నాది యని అహం కారపడుట ఉపాయవిరోధి యనగా, భగవంతుడే ఉపాయమై యుండగా, కర్మ జ్ఞాన-భక్తులే, ఉపాయము లని నమ్మియుండుట. ప్రాప్యవిరోధి యనగా, పొందదగిన మోక్షము నొందగోరక, యితర సుఖముల గోరుట. ఈ మూడువిరోధులను నశింపవలెను. అనగా,

'నేను నీవాడను నాకున్నది ము నీదే'యని భగవంతుని నమ్మి యుండవలెను. ఏ కోరిక యును లేక భగవంతుని, దాస్యమునందే [- మోక్షమునందే] కోరిక గల్గి యుండవలెను. ఈ విధముగా నమః అనుశబ్దముచేత, మోక్షమున కాటంకమైన మూడువిరోధులను వదలు కోవలె నని చెప్పబడినది తాను భగవద్దాస్యము చేయుగా, భగవంతుడు రక్షించు నుపాయమై, మోక్షఫలము [- ప్రాప్యము] నిచ్చునని భావము.

"తొలైవిల్లిమంగలమును పెరుమాళ్ళ గ్రామమునకు నమస్కా రము"అను పెద్దలమాటవల్ల. జీవునికి భగవంతుని వస్తువుల విషయ ములోగూడ, సేవ చేయవలసియున్న దని తెలియుచున్నది ఇట్లు సేవ చేయుటయే ఆత్మ స్వరూపము. "వేంకటేశ్వరునకు నమస్కారము" అను పెద్దల శ్రీసూక్తివలన భగవంతుడు రక్షించుట కుపాయము అని తెలియుచున్నది. "చివరకు చెప్పదగిన నమః పదము చెప్పు"మను శ్రీసూక్తివలన భగవత్కైంకర్యమే ఫలము, అని తెలియుచున్నది.

"స్వామీ! నీదాసులకు సేవచేయుటయే నా కిష్టము" అను శ్రీసూక్తి వలన భాగవతోత్తములకు గూడ సేవచేయవలె, నని తెలియుచున్నది. నమ శ్శబ్దములో నింతవిపులార్థ మున్నది. కొంద రీభాగవ తోత్తము లకు దాస్యము చేయుటను [ - భాగవత శేషత్వమును] అకారము ద్వారా చెప్పుకోవలె నందురు మఱికొందరు ఉకారముద్వారా చెప్పు కోవలె నందురు.

పై ఓంకారమువల్ల 'భగవంతుడు స్వతంత్రుడుగావున, తన లాభమునే చూచుకొను నని; అచిత్తు [ - జీవుని శరీర ప్రకృతి] చైతన్యములేనిది గావున, ఇతరుల కుపయోగ పడునని, ఆత్మ చైత న్యముగలది గావున, తనకు నితరులకు నుపయోగ పడు నదియు దెలియుచున్నది.

ఇప్పుడు నమః [ - నాకు నేను స్వతంత్రుడను గాను] అనుట వల్ల, భగవంతుడు నన్ను, ఇతరులకు మాత్ర ముపయోగించు అచి త్తునుగ లెక, తన యానంద ముకొరకే వినియోగించుకొను గాక, అని చెప్పినట్లయినది

భగవంతుడు, తన యానందముకొరకు జీవునితో గలసిమెలసి యుండ నప్పుడు ఆయన యిష్టము, చంకనెత్తుకొననిమ్ము, నెత్తికెత్తు కొననిమ్ము; అప్పుడు "అయ్యో! నేను దాసుడనుగా నుండవలసిన వాడనుగదా, నా దాస్యము చెడిపోవునేమో"యని అతని అంకెనంకెల లకు రాకుండ పోగూడదు ఈ ఆత్మ అతనిదానుకు. ఏమైనను చేసి కొననిమ్ము. ఆయన యిష్టము' అనుకోవలెను, ముద్దువచ్చినప్పుడు చంకనెక్కిననే మనము చేయదలచిన పనిని చేసినవార మగుదుము. దిగదీసికొని కూర్చుండిన ఆయన యానందమును జెడగొట్టిన వార మగుదుము; మనమును చెడుదుము, ఓంకారమువల్ల నయిననేమి,

నారాయణపదము వల్లనయిననేమి. నారాయణునకే దాస్యము చేయ వలయునని తెలియుచున్నది. కావున, దాస్యముచేయుటయే ముఖ్య మనుకొనవలెను పెరుమాళ్ళ కైంకర్యానందమునకు అభ్యంతరము గల్గింప రాదు.

ఈవిధముగా శ్రియఃపతిని సంతోషపెట్టుటకు ఆయన కిష్టమని చేయు యజ్ఞ యాగాలు, ప్రాయశ్చిత్తాలు, పాపములు పోగొట్టును. అన్ని లాభములు గలిగించును. భగవ త్ప్రీత్యర్థముగా జేయని యజ్ఞ యాగాది సత్క్రియ లన్నియు వ్యర్థము.

నారాయణుడు = నశింపని వస్తువులకు స్థానమైనవాడు. నారము లనగా నశింపని వస్తువులు

నారములు :- జ్ఞానము, ఆనందము, అమలత్వము మొదలైనవి, వాత్సల్యము, సౌశీల్యము మొ॥ విగ్రహములు కాంతి సౌకుమార్యము మొ॥ వారి మంచినగలు మంచియాయుధములు లక్ష్మి మొదలగు అమ్మవార్లును, వైకుంఠములో నెప్పుడును పరమాత్మను సేవించు నిత్య సూరులును, గొడుగు చామరము మొ॥ వారి ద్వారపాలకులు సేనా పతులు మోక్షముందినవారు వైకుంఠము ప్రకృతి సంసారములో నుండు జీవులు కాలము మహత్తు మొదలైన వికారములు, బ్రహ్మాండములలో నుండు దేవతలు వస్తువులు యన్నింటికిని (అయనము =) స్థానమైన వాడు.

నార+అయనుడు = నారాయణుడు _ 1. (పైన చెప్పబడిన) నారము లన్నింటికి నాధారమైనవాడు. 2. ఆ నారము లన్నింటికి అంతర్యామి యైనవాడు, అనియు నర్థము చెప్పవచ్చు. ఈరెండు విధముల అర్థము చెప్పుకొనుటవల్ల, నారాయణునకు రెండుగుణము లున్నవని తెలియుచున్నది. వీని యన్నింటికి నాధారమైనవా డనుట

వల్ల గొప్పవాడనియు, వీని నాశ్రయించుకొని అంతర్యామిగా నున్నాడనుటవల్ల ప్రతివానికి చాలసులువుగా నందుబాటులో నున్నాడనియు తెలియుచున్నది. మరియు అన్ని వస్తువులలో నిమిడి యున్నాడని, జీవాత్మల జేరదీసికొను ఉపాయమైన వాడని, ఈ జీవాత్మలు చేరవలసిన గమ్యస్థానము వాడే యనియును జెప్పుకోవచ్చును.

"భగవంతుడు నా కుపకారము చేయును, నా తండ్రి, నా చుట్టము, నా రాజు" అని తిరుమంగై యాళ్వార్లుచెప్పినట్లు సర్వేశ్వరుడే మన కన్నివిధాల బంధువు. మన మాయనపనిలో నుండక ప్రాపంచికమగు నితరమైన పనులలో నుండినను ఆయన మనను రక్షించుపనిలోనే యుండును.

ఉదాహరణము :- మన బంధువు ఒకడు అడిగితినక అభిమానపడి భోజనము మానినా డనుకొందము. అని మనము తెలిసికొన్న తరువాత చాటుననుండి స్త్రీములోనైన నింతయన్నము పెట్టునేర్పాటు చేయుదుము. అట్లే భగవంతుడు, నీ దాసుడనని తలవంచక విఱ్ఱవీగి తిరుగుచున్న జీవుని, అంతరాత్మగా వానిలోనే యుండియున్నాడు గావున, మంచిమార్గమునకు ద్రిప్పును. అట్టి దయామయుడగు నారాయణుని

"ఆయ" (— కొఱకు) అతనికొరకే సేవ చేయవలయును అను ప్రార్థన తెలుపబడుచున్నది. ఇదివరకు (నమః -) నాకు నేను రక్షించుకొనువాడ గాను, నాకు వాడే రక్షకుడు అనుటవల్ల బరువు భార మంతయు దేవునిమీదనే పడవైచెను. నీకు దాస్యము చేయుదును చేయించుకొమ్ము అని దేవుని ప్రార్థించుట అవసరమా? అందురేమో వినుడు "నీకు పాదుకలుగానైన చిగురుటాకువంటి నీ శ్రీముఖమును సేవించుచుందును" అని పెద్దలు చెప్పుచున్నారు. భగవంతుని వాడై భగవంతుని సేవచేయుటకైనను ఆయన పాదుకలుగా నువ

యోగపడవలయును గదా! అందుకనే ప్రార్థించుట. అంతేకాని జీవుడు తన సొంతలాభమును గోరికాదు. మధ్య తెచ్చిపెట్టుకున్న ప్రార్థనయు గాదు. అట్లు సేవచేయుట ఆత్మయొక్క లక్షణమే. జీవు లందులకే పుట్టినారు ప్రార్థించుట చాలాయవసరము. కావుననే 'ఆయ' [ - కొరకు] అనుచోట మన మెడతెగక సదా దాస్యము చేయుచునే యుండవలయును అని పెద్దలు అర్థము చెప్పుదురు.

"కన్నులార సేవించి కాలముగడపు నాశగలవారికి నిద్ర వచ్చునా?" "నిత్యసూరులు సదా సేవించుచున్నారు" "సేవించుట కనుకూలమగు రోజులను వృధాగా గడపినని"అను పెద్దల శ్రీసూక్తుల వల్ల భక్తులు జరిగిపోయిన కాలమందు జరుగుచున్న కాలమందు జరుగబోవు కాలమందును భగవత్సేవకొరకే తహతహ పడుచుందు రని తెలియుచున్నది. సేవింపక నుండెప్పుడు సేవింతుమా అను తహ తహ వల్ల నిద్రపట్టదు. సేవించునపుడు సేవించి యానందించుటతోనే సరిపోవును. సేవించిన తర్వాత వృధాగా గడపిన రోజులకై దుఃఖించు చుండ సేవింపక యింకను నిద్రపోవుదురా? "అజ్ఞానినై యున్నప్పుడు నేను పుట్టినను పుట్టనట్లే, జ్ఞానము నెరిగిన తర్వాత సర్వేశ్వరు నెన్న డును మరచియుండులేదను శ్రీసూక్తివల్ల ఎనము మనతోడి జీవు లును, ఈ జ్ఞానము లేనప్పుడు పుట్టనట్లే. జ్ఞానము గల్గినతర్వాత మరచి పోక భగవన్మంత్రమునందు భగవంతునియందు నిష్ఠగలవాండ్రయి సేవచేయుచుండవలయు నని గ్రహింపవలెను.

ఈ విధముగా సర్వదేశ_సర్వకాల సర్వావస్థలయందును. భగ వంతునికొరకే దాస్యము చేయుచుండవలె నని అయ [ - కొరకు] తెలుపుచున్నది.

ఈ తిరుమంత్రము ౮ దారములతో ౩ పురులువేసిన మంగళ

సూత్రము వంటిది. 8 దారములు 8 అక్షరములు, 3 పురులు 3 పద ములు. లోకములో సమర్థుడైనవారు మంగళసూత్రము కట్టి భార్యలను రక్షించుకొనును.

—•—

## ద్వయ మంత్రార్థము

విష్ణుభక్తి కలవారందరును వైష్ణవులే - వైష్ణవుల కీలక్షణము లుండవలెను. ఈ లోకములో సుఖముగా గనిపించు ధనము భోజనము వస్తువులు వాహనాలు భార్యాపుత్రులు మొదలైనవానితో నున్న సంబం ధమును వాసనతోసహ విడిచిపెట్టవలెను [అనగా అన్నింటిని విడచి అందరనువిడచి అడవికి పోవలెనని అర్థముగాదు సంసారములో నున్నను రేగడిబురదలోని కుమ్మరిపురుగువలె అంటీయంటక యుండ వలెను. భగవంతుడే రక్షించువాడని అతనినే నమ్ముకొని యుండ వలెను.

ఇట్లు నమ్మియుండియు మోక్షము కల్గినప్పుడు చూచుకొంద ములే యనకొనక 'ఆ పెరుమాళ్ళ వైకుంఠము నెప్పుడు సేవించు కొందుమా' యని అతురతపడవలెను బ్రతికి యున్నంతకాలము శ్రీరంగము తిరుపతి మొదలగు దివ్యదేశములను సేవించుచు, భగవ త్కల్యాణగుణముల దెల్పు తిరునామ సంకీర్తనలు చేయుచు, భగవ దారాధనలతో గాలక్షేపము చేయుచుండవలెను. ఈ ప్రకారము చేయు భాగవతోత్తములు కనబడినపుడు "అహా! భాగవతోత్తములను సేవించు

కో గలిగినా"నని యానందపడవలెను. మరచిపోయియైన నితరమంత్ర ముల జోలికిపోక తిరుమంత్ర-ద్వయమంత్రముల శ్రద్ధాభక్తులతో జపము చేసికొనుచుండవలెను మంత్ర ముపదేశించిన యాచార్యులయం దెంతో భక్తిగలిగి యుండవలెను. ఇనుమును బంగారము చేసినట్లు మూర్ఖులైన తమను మూర్ఖత్వము బోగొట్టి భగవంతుని జేరు మార్గము జూపించిన ఆచార్యుల యుపకారమును మరచిపోరాదు. జ్ఞాన వైరాగ్య-రాంతములు గలవారితో సావాసము చేయుచుండవలెను ఇవే వైష్ణవా ధికారుల కుండవలసిన లక్షణములు.

వైష్ణవు డనగా విష్ణుభక్తుడని యర్థమే కాని, వైష్ణవ వంశస్థుడే యని యర్థముగాదు. బ్రాహ్మణుడు కాని శూద్రుడు కాని పంచముడు కాని ఎవరైనను సరే, విష్ణుభక్తి కలవారందరును వైష్ణవులే. అన్ని కులాలవారికి అన్ని జాతులవారికి స్వదేశస్థులకు విదేశస్థులకు అందరి కిని ఈవైష్ణవము పుచ్చుకొనుట కధికార మున్నది. పై లక్షణము లున్నవాడే నిజమైన వైష్ణవుడు. అవి లేని వైష్ణవ కులస్థుడును నిజ మగు వైష్ణవుడుకాడు.

అట్టి లక్షణములున్న వైష్ణవాధికారి తిరుమంత్రము - ద్వయమం త్రము-చరమశ్లోకము ను అర్థముతోసహా తెలిసికొని, జపించుచు, తదను కూలముగా ననుష్ఠింపవలెను ఈమూడు మంత్రములుకాక తక్కిన శాస్త్రమంతయు, జీవుల వర్ణాశ్రమ ధర్మముల ననుసరించి, దేహము ద్వారానే మోక్షమును సంపాదింపవలె ననితెలుపుచున్నది.

తిరుమంత్ర మేమి తెలుపుచున్నది?

"మోక్షమునిచ్చు బలువుభారము భగవంతుని మీదనే పెట్టి, ఆత్మ తనను రక్షించుకొను ప్రయత్నము విడుచుకోవలెను-ఈలాగున విడుచుకోవలసినది ఆత్మయే కావున, ఆత్మద్వారానే మోక్షము సంపా

దింపవలెనని తిరుమంత్రము తెలుపుచున్నది' చరమశ్లోక మేమి తెలుపు చున్నది? "భగవంతు డేమిచేసినను చేయగల స్వతంత్రుడు జీవుని యంగీకారముతో బనిలేదు భగవంతుడే స్వతంత్రించి మోక్షమొందుటకు కర్తముగా నున్న పాపములన్నిటిని బోగొట్టి, తనదగ్గరకు దీసికొనును, కావున భగవంతుని ద్వారానే మోక్షము పొందవలెనని చరమశ్లోకము తెలుపుచున్నది. ద్వయమంత్ర మేమని తెలుపుచున్నది? దీనిలో లక్ష్మీ నారాయణుల పేర్లున్నవి. "జగన్మాత నారాయణునితో జెప్పి మోక్ష మిప్పించును గావున, లక్ష్మిద్వారానే మోక్షము లభించు"నని ద్వయ మంత్రము తెలుపుచున్నది.

"నాకేయుపాయమును తోచుటలేదు. నన్నితరుడెవ్వడును రక్షించువాడు లేడు." అనుకొనువాడైన జాలను, ఈ ద్వయిమంత్ర ముపదేశము పొందుటకు దగినవాడే యగును. లక్ష్మి, నారాయణు నితో జెప్పి పురుషకారము = RECAMEND చేసి రక్షించును. ప్రపన్న పరిత్రాణ మను గ్రంధములో ఈవిషయము చక్కగా దెలుప బడినది. వైకుంఠములో శ్రీమన్నారాయణుడు లక్ష్మీదేవికి మొదట నీద్వయమంత్రము నుపదేశించెను.

ఈ మంత్రములోని మొదటి భాగములో "లక్ష్మీతల్లిని ముందుం చుకొని నారాయణుని పాదములే గతి యనిభావించుచు ఒడియు న్నాను"అను అర్థమున్నది. రెండవ భాగములో "లక్ష్మీనారాయణు లిరువురును గలసియున్నప్పుడు దాస్యము చేయుచున్నాను" అను అర్థమున్నది.

శ్రీ అనగా లక్ష్మి శ్రీకి రెండు వ్యుత్పత్యర్థములున్నవి. 1. జీవు లచే సేవింపబడునది." 2. భగవంతు నాశ్రయించునది". అనగా జీవులు లక్ష్మికి దాస్యముచేయు దాసులు, లక్ష్మి నారాయణునకు దాస్యముచేయు దాసి" అన్నమాట. ఈతల్లి, మనతండ్రియగు నారా

T. T. D. GIFT BOOK

యణునకు, జీవులమగు మనకు మధ్యనుండి తనదాస్యముచేత నారా యణుని సంతోష పట్టి, మనవిషయముచెప్పి యాతనిచే రక్షింపజేయును చల్లని మనస్సుగల నారాయణుడు జీవుల తప్పుదుపనులకు గోపించి, నీళ్ళలో బడ్డ నిప్పువలె కన్నులున్నులాడు నప్పుడు. లక్ష్మి నదిరిచెప్పి కోపము చల్లార్చును. ఈమె జీవులకు తల్లి, నారాయణున కానందము గల్గించు ప్రియురాలు, కాబట్టి, తన బిడ్డలమైన మననుగూర్చి చెప్పి, రక్షింపజేయ దలచుకొన్నచో నీమెమాట కడ్డమున్నదా?

సీతాదేవిని రాక్షసాంగనలు పదివెలలు నిష్టము వచ్చినట్లు వేపు కొని తిన్నారు. అప్పుడు హనుమంతుడు వారితప్పులను లెక్కబెట్టి చిత్రవధచేయవలె ననుకొన్నాడు. కాని, సీతమ్మ "ఎందుకు కోపం తువు హనుమన్నా! వీరు రావణుని దాసీలు. అతడు చెప్పినట్లు చేయుదురు ఆయినను తప్పుచేయని దెవరు? అని మంచి మాటలతో సమాధానము చెప్పినది. హనుమంతుడు కిక్కురుమనలేదు. ఇక ప్రియురాలైన లక్ష్మి తానుచెప్పినట్లు నడచుకొను నారాయణుని సమా ధానము పెట్టలేదా? చెప్పి మనలను దప్పక రక్షింపజేయును. అటు వంటి లక్ష్మితో

మత్ ( = కూడియున్న) దీనివల్ల లక్ష్మినారాయణు లిద్దరు నెప్పుడును గలిసియుందురని తెలియుచున్నది. ఈమెతో గలసియుం డుటచేతనే పరమాత్మయను వస్తువుండుట సంభవించును. లక్ష్మి యెప్పుడును నారాయణునితోగలసియే యుండును. ఎందువల్లననగా, భగవంతుడు శిక్షించుటకు రక్షించుటకును స్వతంత్రుడు. జీవులెప్పు డును ఏవోతప్పులు చేయుచునే యుందురు. సదా వీరిరక్షణ చెప్పి చేయించుట యవసరము. తాను లేకున్న నారాయణుడు ఈజీవుల నొక్కొక్కతప్పును లెక్కపెట్టి శిక్షించును. కావున పురుషకారముచేసి జీవుల రక్షించుట కొరకే ఆమె నారాయణు నెడబాయకుండును. ఈ

కిటుకు నెరిగిన జీవు లెప్పుడును భయపడరు, లక్ష్మీ నారాయణు లిరు వురును జేరియున్నప్పుడే ఆశ్రయింపవలె నను అభిరుచి యుండవలెను గాని, ఏనవుయములో నతనిగొల్చినను మంచిదే. సీతమ్మ దగ్గరనుం డుటచేతనే కాకానురుడు రక్షింపబడెను ఈమె దగ్గరలేకుండుటచేతనే రామునిచే రావణుడుచంపబడెను. ఇంతకును లక్ష్మీ నారాయణుని దగ్గర నెల్లప్పు డుండుట భక్తులకు జాలయవసరము. కావుననే, శ్రీమత్ — లక్ష్మితోగూడుకొన్న అనుపదము మంత్రమునం దుంచబడినది.

నారాయణ — లక్ష్మి రక్షించుమని చెప్పుటచేత దనకోపము నాపుకొని జీవుని రక్షించువిషయములో మంచిగుణములు చూపువాడు నారాయణుడు. ఈలాగున జూపు కల్యాణగుణములను దెల్పుపదము 'నారాయణ' అనునది.

ఆ కల్యాణగుణములు 6. 1. వాత్సల్యము, 2. స్వామిత్వము, 3. సౌశీల్యము, 4. సౌలభ్యము, 5. జ్ఞానము. 6. శక్తి వీని అర్థము తెలిసికొందము. 1. వాత్సల్యమనగా గోవు తనదూడను తనకడుపుకండగదా యని దానిమకిల పోవునట్లు నాకి, ఒడలు సరిచేసి పాలిచ్చి కాపాడును, తనబిడ్డజోలికి వచ్చిన వారిని పొడిచి తన్ని రక్షించుకొనునట్లే, నారాయణుడు మనతప్పుల నొప్పులుగా భావించి రక్షించుట. ఇదే వాత్సల్యము. 2 స్వామిత్వమనగా, ఆత్మలన్నింటికి ప్రభువునుగదా యని వారి కిష్టములేకున్నను, తన కన్నివిధముల దాస్యము చేయించుకొనుచు రక్షించుట ఇదే స్వామిత్వము. 3. సౌశీల్యమనగా 'భగవంతు డన్నిలోకాలకు ప్రభువు. నేను చాల తక్కువవాడను. వాడెక్కడ నేనెక్కడ?' అని జీవుడు భేదము తలప కుండునట్లు వర్తించుచు. తనకే లాభ మనుకొని భగవంతు డాజీవులతో గలసిమెలసి యుండుట. ఇదే సౌశీల్యము. 4. సౌలభ్యమనగా,

కంటికి గనబడని భగవంతుడు అవతార రూపముగా, దేవాలయాలలో విగ్రహారూపముగాను గనబడుచు రక్షించుట. ఇది మనకు సులభము. కావున ఇదే సౌలభ్యము. 5. జ్ఞానము అనగా జీవుని పాపము బోగొట్టి ఏవిధముగా బుణ్యమీయవలెనో, మరియు గష్టముల బోగొట్టి యేవిధముగా సుఖముల నీయవలెనో నిర్ణయించు తెలివి. లోకులకు జ్ఞానమిచ్చి తనను దెలిసికొను మార్గమునుగూడ దెల్పి, రక్షించు తెలివి. ఇదే జ్ఞానము. 6 శక్తియనగా, నీచులైన సంసారులను నిత్య సూరులతోబాటు ఒక్క పంక్తి నుండదగిన వారినిగా జేయుట లోనగు అఘటన ఘటనా సామర్థ్యము, ఇదే శక్తి.

ఈ 6 కల్యాణగుణములను నారాయణునియందు జక్కగా నిండియున్నట్లు మనము చూడగల్గుచున్నాము.

ఏవి? ఎక్కడ? మేమాలయములో భగవంతు ననేక పర్యాయములు సేవించుకొన్నాము. కాని, మా కేమియు గనబడలేదే? అందు రేమో చూడుడు..అన్నియు నున్నవి. ఆ భగవాను నొకసారి మీ మనస్సులలో జూచుకొనుడు! అవిగో చేతులలో బట్టుకొనియున్నాడు శంఖచక్రములను, ఇత రాయుధములను. అవి జ్ఞానమును శక్తిని దెలియజేయునవి కావా? ఆ అయుధాలు మతవిరోధులను శిక్షించి మనల రక్షించుటకే. అదిగో అభయహస్తము నా బిడ్డలారా! మిమ్ము రక్షింతును అన్నట్లు పట్టుకొన్నాడు. అది వాత్సల్యమును దెలుపుట లేదా? అదిగో వజ్రాల కిరీటము పెట్టుకొన్నాడు, రాజు (= స్వామి మాదిరిగా. స్వామిత్వ మనగా ఏదేకదా!

అదిగో నారాయణుని తిరుముఖ మండలము చూడుడు, ఎట్లు చిర్నగవు లొలికిసలాడుచున్నదో; ఇంతకన్న సౌశీల్య మేవిధముగా నుండును?

మనతో గలసిమెలసి మాట్లాడుచున్న ట్లున్న దాత్రీ ముఖము. ఇదిగో యిక్కడనే మనముందు విగ్రహారూపములో దర్శన మిచ్చు చున్నాడు పరమాత్మ. కనబడ నవసరములేని భగవంతుడు మనకు సౌకర్యము సౌలభ్యము గలిగించుటకు గాకున్న మరెందు కాలయ ములోనే వేంచేసియున్నాడు? ఇంత సులభుడుగానుండి మనల రక్షించుచున్నాడు.

ఆ యాయుధములను కిరీటమును జూచినారుగదా మనను రక్షించు నని నమ్మకము కలిగినదా! ఆ యభయహస్తము ఆ తిరుముఖ మండలము, ఆ చిరునవ్వు ఆ శ్రీపాదములు చూచినారుకదా "ఆహా! ఎంత భోగ్యముగా నున్నవి! భగవ ద్విగ్రహము చూచుచున్నప్పుడు రక్షించు నను నమ్మకమును, తనివితీరని యానందమును గల్గుచున్నవి గదా, అటువంటి నారాయణుని యొక్క

"చరణౌ" = రెండు పాదములను ఈ శ్రీపాదములు రెండు నొకచోట జేర్చి యుంచుటవల్ల నెంతో సౌందర్యముగా నున్నవి. రెం డనిచెప్పుటచేత ఈతని రెండుపాదములు తప్ప, మనము తరించు టకు నితరోపాయ మేదియు లేదని చెప్పినట్లయినది. భక్తులను లక్ష్మీ నారాయణులు ఒకవేళ విడిచిపెట్టినను శ్రీ పాదములు విడువక తప్పక రక్షించును.

చంటిబిడ్డ తల్లి చేతులనుగాని కాళ్ళనుగాని నోటిలో బెట్టుకొనక, తన కిష్టమైన స్తనములనే నోట బెట్టుకొనును. అలాగే దాసుడు శ్రియఃపతి దాస్యమును చేయుట కనుకూలమైన శ్రీపాదములనే పట్టు కొనును. ఈ పాదములద్వారా నారాయణుని దివ్యమంగళ విగ్రహ మునుగూడ మనము ధ్యానింపవలెను. ఆ దివ్యమంగళ విగ్రహము లక్ష్మితోగూడి యున్నది. ఇందాక చెప్పిన వాత్సల్య - స్వామిత్వములు

మొదలైన సకల కల్యాణగుణములు గలది. గిట్టక అనరానిమాట లన్న శిశుపాలునిగూడ ఈ భగవద్విగ్రహము తనలోనికి జేర్చుకొన్నది.

అంత మంచిది. కావున కేవలపాదము లనే కాక పాదముల ద్వారా వాని దివ్యమంగళ విగ్రహములనుగూడ ధ్యానింపవలెను. అట్టి పాదములను

"శరణం" - రక్షకముగా; అనగా 'అనిష్టములను బోగొట్టు కొనుటకు, ఇష్టమైన వానిని జేకూర్చుకొనుటకును మంచి యుపాయము' అన్నమాట.

జీవులందరకు ఉపేయము - పొందదగిన వస్తువును ఆ శ్రీపాదములజంటయే అట్లు మోక్షము బొందుటకు పాయమును ఆ శ్రీపాదముల జంటయే.

పురుషకారము ( - చెప్పిరక్షింపు) జేయు లక్ష్మితో, జీవులను రక్షించు కల్యాణగుణములతోడను కనులపండువుగా సేవింపదగు దివ్య మంగళ విగ్రహముతోడను గూడియున్న నారాయణుడే ప్రాప్యము. కావున అట్టిభగవంతుని బొందుటకు వేరు దిక్కులేనివారు గావున భగవంతుని శ్రీపాదములే దిక్కని నమ్మి, వానినే ఉపాయముగా, నుపేయముగాను భక్తులు తలంచుచుండవలెను. "చరణములే గతి"యని మంత్రములో నుండుటవల్ల, నింతకన్న వేరుగతి ( – ఉపాయము) లే దనితెలియుచున్నది. దేనికి ఉపాయము? అటువంటి భగవంతుని బొందుటకు అతని శ్రీపాదములే నాకుగతి యని

"ప్రపద్యే - పొందుచున్నాను, పట్టుకొనుచున్నాను." ఈ విధముగా నాశ్రయించుట 3 విధములుగా నుండవచ్చును. 1. 'నన్ను రక్షింపుమా!' అని మాటల రూపముగా, 2. రెండుచేతులను జోడించి నమస్కారము చేయుట, అనగా శరీరరూపముగా, 3. జ్ఞానముగర్గి

"శ్రీపాదములే రక్షించు"నని మనస్సులో తలంచుట; అనగా మానసిక ముగాను ఉండును. ఎట్లాశ్రయించినను ఫలముగల్గును గాని 'జ్ఞానము వలననే మోక్షము కలుగునని శాస్త్రముండుటచేత, మానసికముగ నాశ్రయించుటే ఉత్తమము.

మోక్షము గల్గించుటకు నిజమైన యుపాయము సర్వేశ్వరుడే. మన వాక్కు శరీరము మనస్సును గావు. ఇవి అసలు ఉపాయ ముగు సర్వేశ్వరుని బట్టుకొను చిన్ని యుపాయములవంటివి. ఇట్లు మూడువిధాల నాశ్రయింపవలె ననునిర్బంధ మేమియు లేదు. కాని, ఆశ్రయించుట మంచిదే.

ఒక్కసారి ఈ శ్రీపాదముల నాశ్రయించినవాడు, మరల మరల నెట్లాశ్రయించుట సంభవించును? ఒక్కసారే, సమాశ్రయణ సమయములోనే "శ్రీమన్నారాయణుని శ్రీపాదములే నాకు గతి" అని నమ్మి పడియుంటిమి గదా. యావజ్జీవమును (ప్రపద్యే-ప్రపద్యే-) ఆశ్రయించుచున్నాను ఆశ్రయించుచున్నాను అని అప్పటికప్పుడే యాశ్రయించునే యుండుచున్నట్లు వర్తమాన కాలములోనే చెప్పుకొను టెందులకు?

మన స్సెప్పుడును నిలుకడగా నిలచియుండదు - చేయరాని పనులమీదికి బోవుచుండును. ఆలోచింపగూడని విషయముల నాలో చించుచుండును. ఒక్కొక్కప్పుడు మంచిగుణముగల్గి పశ్చాత్తాపపడి భయపడినప్పుడు ప్రాయశ్చిత్తముగా మరలమరల ఆ వెనుకటి ఆశ్ర యింపునే ఈ మంత్రముద్వారా జ్ఞాపకము చేసుకొనవచ్చును. అందు లకే ఈ ద్వయమంత్రములో ప్రపద్యే ( - ఆశ్రయించుచున్నాను) అని వర్తమానకాలములోనే చెప్పబడినది.

మరియు భగవంతుని బోదించుననే యనుకొని ఇతరోపాయ

ముల మీదికి ధ్యాసపోకుండ నుండుటకును, వేరొకవిధముగా ప్రొద్దు పుచ్చుకో గూడదు కావునను, భగవత్కల్యాణగుణములు గల చిన కొద్దియూ భోగ్యముగా నుండను గావునను, శ్రీమన్నారాయణుని చరణములనే యాశ్రయించుచున్నాను అని [-ప్రపద్యే అను క్రియ] వర్తమానకాలములోనే యుండుచున్నది. అంతేకాని మోక్షము త్వరగా సూటిగా కలుగుననియే మాటిమాటి కనుసంధించు కొనుటకు గాదు. మోక్షము త్వరగా గల్గించు అసలు ఉపాయము భగవంతుడే. వీవుని ఆశ్రయింపేకాదు. ఈ ఆశ్రయించుట ముఖ్యోపాయమగు భగవంతుని బట్టుకొను చిన్నియుపాయము. మోక్షమునకై తొందరపడి ఈ చిన్నియుపాయమును అసలుఉపాయ మనినమ్ముకొనటవల్ల అసలు ఉపాయమగు భగవంతుని చిన్నబుచ్చినట్లగును అసలు ఉపాయము దొరకకపోవును.

హనుమంతుడు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమునకు గట్టుపడెను. కాని, దానిని నమ్మక అనుమానించి రాక్షసులు త్రాళ్ళతో నా హనుమంతుని గట్టిరి. అందువల్ల బ్రహ్మాస్త్రము నవమానించినట్లయినది. బ్రహ్మాస్త్రపు పట్టు వదలిపోయినది. హనుమంతుడు త్రాళ్ళను పుటుకు త్రెంచుకొని బయటబడెను. కావున, చిన్నియుపాయమును. అసల ఉపాయ మని నమ్మినచో, అసలు ఉపాయమగు భగవంతుని కరుణ లభించదు. ఇంతకును జెప్పవచ్చిన దేమనగా, పైనచెప్పినట్లు ఇతరోపాయమ్ముల జోలికి పోక, ఇతరవిధముగా గాలక్షేపము చేయక, భగవత్కల్యాణ గుణము లభిరుచి గలవికావున ఎప్పటికప్పుడు తలంచుకొనుటకు అను వుగా నుండుటకే 'ప్రపద్యే'అనుక్రియ జరుగుచున్న కాలములోనే వాడబడినది.

"శ్రీమతే నారాయణాయ నమః" అనువాక్యము పొందవలసిన ఫలమును దెలుపుచున్నది. ఫలమనగా ఐశ్వర్యముగాదు; ఆత్మను పొందుటయను కైవల్యమునుగాను; వైకుంఠములో శ్రియఃపతికి,

దాస్యముచేయుట. ఇదే వైష్ణవులు కోరుముక్తి. కర్మ-జ్ఞాన-భక్తులనెడి ఇతరోపాయముల నన్నింటిని వదలి, చివరి యుపాయమైన భగవంతునే ఆశ్రయించు కొనునట్లుగా, ఐశ్వర్యము కైవల్యమును విడచి చివరి ఫలమైన భగవత్కైంకర్య మనెడి మోక్షమునే ప్రార్థింపవలెను.

జీవుడు మోక్షమిమ్మని భగవంతుని ప్రార్థింపవలె ? అన్ని విషయములు తెలిసి అందరికి ప్రభువైన భగవంతునకు జీవుని యుద్దేశ్యము తెలియదా? అనరాదు ఇతనిమాటలు వినినచో నతనికి సంతోషము కలుగును. అందుకొరకే ప్రార్థించుట.

శ్రీమతే = లక్ష్మితో గూడి యున్న, నారాయణుడే జీవుల రక్షించు నుపాయమైనవాడు. లక్ష్మి చెప్పి భగవంతునిచే రక్షింపజేయును. నారాయణునకు జీవులు దాస్యము చేయునప్పుడు ఈమె కూడ దాస్యము చేయించుకొనుచు, అయనకు జీవులయందు ప్రేమ గలిగించి దాస్యము నింకనువృద్ధిచేయును. తిరుమంత్రములో నున్న 'నారాయణాయ'అనెడి పదమునకు, ఈ ద్వయమంత్రములోని "శ్రీమతే నారాయణాయ" అనుమాట వివరముగా జెప్పబడిన అర్థమని తలంప వచ్చును. అదెట్లనగా, అక్కడ నారాయణాయ అన్నచోట, లక్ష్మికి గూడ సేవ చేయవలసియుండు నని వాచ్యముగా జెప్పినట్లు కాలేదు. 'శ్రీమతే నారాయణాయ' అని దీనిలో నుండుటచేత "లక్ష్మితోగూడి యున్న నారాయణునకు దాసోహం అని తలచుచున్నాను" అని. స్పష్టముగా జెప్పబడియున్నది. తిరుమంత్రములో స్పష్టముగా గన బడని లక్ష్మీపదము ద్వయమంత్రములో స్పష్టముగా గనబడుచున్నది

లక్ష్మణస్వామి సీతారాము లిరువురును గూడియున్నప్పుడే, కోరి, సేవ చేసియున్నారు. అలాగే లక్ష్మీనారాయణులు చేరియున్నప్పుడే సేవచేయుట ఈజీవుని లక్షణమునకు దగినట్లుండును.

ఒకవేళ నారాయణుడు జీవునిసేవ నొల్లకపోయినచో, లక్ష్మి పురుషకారము చేయునదిగావున, నచ్చజెప్పి జీవుని సేవ నందుకొను నట్లు చేయును. తలిదండ్రులు బిడ్డలకు సేవచేయు కుమారునకువలె, జీవునకు భోగ్యముగా నుండును. ఒకరిని విడచి మరొకరికి సేవచేయ దగునా? తగదు. వారికిమాత్రము విడిగా సేవ చేయించుకొనుట యిష్టమా? కాదు. కావున నిరుపురకును అర్థము వచ్చునట్లు నారాయణ శబ్దమునకు 'శ్రీమతే' అను విశేషణ ముంచినారు.

"నారాయణ" అనగా జీవులందరి దాస్యమును అంగీకరించు వాడు అని అర్థము ఈయనయందు మనను రక్షించు వాత్సల్యాది కల్యాణగుణము లుండుటచేతను, రక్షింతునని చూపు అభయహస్తము, చిరునవ్వు ముఖము మొదలైన అవయవాలు ఈయన దివ్యమంగళ విగ్రహమునం దుండుటచేతను, దాస్యము చేయుచున్నాము. ఇష్టమైన వస్తువునకు సేవచేయుట మరియు నిష్టమేకదా! ఇట్టి కల్యాణ గుణము గల్గి జీవుల దాస్య మంగీకరించు నారాయణుని

+ అయ = కొరకు. దీనిచేత సూటిగా 'లక్ష్మితోగూడిన నారాయణునికొరకు సేవచేయుటయే నీకు ఫలము'అని చెప్పబడుచున్నది.

సేవ ( - కైంకర్యము) అనగా నేమిటసి?

1. నోటితో మంత్రమును పలుకుట.

2. చేతులతో నారాయణునకు నమస్కరించుట.

3 మనస్సుతో ఆ నారాయణుని పాదములే నన్ను రక్షించు నవినమ్మి యుండుటయును.

కైంకర్యము చేయించుకొన వలసిన సర్వేశ్వరునకు ముఖోల్లాసము (- సంతోషము) గల్గించుటకై నిత్యము ప్రీతిగా వాక్కుచేత శరీరముచేత మనస్సుచేతను ప్రార్థనను చెల్లుచుండవలెను. మన మాయునకు సేవకులమై యుండుటచేత, ఆయనద్వారానే తరింపవలసి యుండుటచేత, పొందవలసిన వస్తువు నాయనయే యగుటచేతను ఇట్లు త్రికరణ శుద్ధిగాని సేవ చేయవలసి యున్నది.

నమః — అనగా నాకు నీవే రక్షకుడవు అన్నమాట భగవంతుని సంతోష పెట్టునదిగాఉన్న ఈ సేవ ... మనవిధి యని చేయవలయునే కాని "నేను భగవత్సౌందర్యమును జూచి ఆనందించుచున్నాను. ఆనందించు కర్తను నేను. నాకు ఆనందము గల్గించు వస్తువు" అనుకొనుటలో గూడ నహంభావ మున్నది. కావున దోషమే. ఈ దోషమును నమః పదము (నాకు నీవే రక్షకుడు వనునర్థము గలది గలది కావున) పోగొట్టును.

"ఓ భగవంతుడా! నీ సంతోషమునకే మేము దాస్యము చేయవలయు"ననెడి పెద్దల శ్రీసూక్తి ప్రకారము అహంభావమును విడచి భగవంతుని ముఖోల్లాసము కొరకే మనము కైంకర్యము చేయవలసి యున్నది.

భగవంతుని సౌందర్యమును జూచుచు నానంద పడుచున్నప్పుడు సేవ కాటంకము కల్గినను, దోషమే. భగవత్సౌందర్యము చూచి యానందపడుటలో, మైమరచిన అకాసేపును సేవించు టాగిపోవును.

ఆనందము తనకు గల్గుటయేనా ముఖ్యము! ఆయన ముఖోల్లాసమునకై సేవచేయు దాసుడు, తన తన్మయానందముగూడ ఆసేవ

కడ్డ చేనేమో యనుకొనును. ఏవిధమైన యాటంకము లేకుండ సేవ చేసి, ఈ లోకములోనేమి, పరమపదమునందేమి, ఎల్లప్పుడు నీసేవనే చేయించుకొనునయ్యా! అనునంతటి అర్థము నమః పదములో నున్నది ఈ లోకములో సరేకాని, పరమపదములో గూడ నేను నాది అను "అహంకార మమకారములు నశించిపోక యుండునా? అనగా, ఉండు నని యీ క్రింది పెద్దల వాక్యమునుబట్టి తెలియుచున్నది.

"నిన్ను భోగ్యముగా సేవించి యానందించునప్పుడు, మేమనుభ వించుచున్నా మనుకొను మా యహంకారమును బోగొట్టుము. నీ సేవ చేయుటయే నా స్వరూపము. కనుక ఆనందమువల్ల గలుగు పొంగును గల్గింపబోకుము!" అని నిత్యసూరులు ప్రార్థించిన శ్లోకచోట జెప్పబడి యున్నది. ఇంతకు "సర్వకాల సర్వావస్థలయందును భగవద్దాస్యము చేయుటయే మనవిధి కలుగవలసిన లాభమో, మోక్షమో అంతయును ఆసేవలోనే యున్నది." అని నమఃపదము తెలుపుచున్నది.

—•—

## చరమ శ్లోకార్థము

శ్రీకృష్ణు డర్జునునకు భగవద్గీతలో మొదట మోక్షము నొందు టకుగాను కర్మము జ్ఞానము మొదలైన కొన్నిటిని ఉపాయములుగా నుపదేశించెను అర్జునుడు అవి చేయుట కష్టమని, తనచేతకాదని, భగ వంతుని దాసుడుగా నుండుటయే జీవునిపని యైయుండగా, దీనికి అవి

విరుద్ధముగా నున్నవనియు తలచి, దుఃఖించెను. తర్వాత కృష్ణుడు వానిదుఃఖమును బోగొట్టుటకై చివరి యుపాయముగా ఈ శ్లోకమును జెప్పెను కావుననే యీ శ్లోకమునకు చరమశ్లోక మనుపేరు వచ్చినది. చరమశ్లోకము - భగవంతుని బొందుటకు చివరి యుపాయముగా జెప్పబడిన శ్లోకము.

దీనిలోని మొదటి భాగములో, ఈ మంత్రమునకు దగిన అధికారి యేమిచేయవలెనో చెప్పబడినది. రెండవ భాగములో జీవుని మోక్షము నొందించుటకు నుపాయమైన భగవంతుడు ఏమిచేయునో తెలుపబడినది

కర్మ జ్ఞాన భక్తులు నిజమయిన మోక్షోపాయములు కానేరవు. అసలు మోక్షోపాయము భగవంతుడే. ఆ అసలు ఉపాయమును బట్టుకొనుటకు కర్మ జ్ఞానాదులు చిన్న యుపాయములవంటివి. ఈ మంత్రమునకు దగిన అధికారి చేయవలసినపని కర్మ జ్ఞాన భక్తులు, నిజమైన మోక్షోపాయములు గావనియు, నిజమైన మోక్షోపాయము భగవంతుడే యనియు, నమ్మియుండుటే. ఔను ఉపదేశ మొందువాడు పితప ఉపాయములగు కర్మజ్ఞానాదుల విడచి, అసలు ఉపాయమును బట్టుకొన నెంచినప్పుడు, మంత్రములోగూడ అసలుఉపాయము భగవంతుడే యనియు, మిగిలినవానిని ఉపాయములుగా గ్రహింపవలదనియు గట్టిగా జెప్పబడియున్నచో, త్వరగా నిష్టపడి ఆయుపాయమును బట్టుకొనుటకు తలయొగ్గును అందులకే మంత్రములో సాధకునకు అసలు ఉపాయము భగవంతుడే"యని చెప్పబడుచున్నది.

ఈ చరమశ్లోక ప్రథమ భాగములో ఆరుపదము లున్నవి. సర్వ ధర్మాన్_పరిత్యజ్య-మాం-ఏకం-శరణం-వ్రజ. ఇవి.

సర్వధర్మాన్ _ అన్ని ధర్మములను. ధర్మమనగా ఫలమును

గల్గించుట కుపాయమైనవి. ఇచట " ఏ ఫలము గల్గించుట కుపాయ ములని మాత్రమే అర్థము చెప్పవలెనుగాని సంతానము, పశుసంపద, ఐశ్వర్యము అనుఫలములు గల్గించ నవి అని యర్థము చెప్పగూడదు.

కొన్నాళ్ళకైనను చెడిపోవునవే కావున, స్వర్గాది ఫలము లిచ్చునవనియును జెప్పగూడదు. వేదాలలో స్మృతులలోను చాల ధర్మాలు చెప్పబడినవి. కావుననే శ్రీకృష్ణుడు ధర్మాన్ - ధర్మములను అని బహువచనములోనే చెప్పెను. అవేవనగా, కర్మయోగము-జ్ఞాన యోగము-భక్తియోగము-అవతార రహస్యము దెల్సికొనుట - భగవ న్నామ సంకీర్తనము-భగవంతుని ముందు దీపావళికలు వెలిగించుట- తోమాలలు సమర్పించుట. ఇవన్నియు మోక్షమున కుపాయములను తలంపుతో జేయబడుచున్నవి.

'సర్వ' ( - అన్ని ) అను పదమువల్ల ఉపాసనలు చేయుట కవసరమైన సంధ్యావందనము, పంచ మహాయజ్ఞాలు మున్నగు నిత్య కర్మలుగూడ పై ధర్మములలోనే చేరును. ఇంతకు, అర్జునుని అభి ప్రాయ ప్రకారముగా, పైవన్నియు ధర్మములు. అసలు ధర్మము భగవంతుడే. ఆ ధర్మాలన్నియు అసలుధర్మాన్ని పట్టుకొను ఉపాయ ములవంటివే. కావుననే

పరిత్యజ్య - విడచి, ఆ సర్వధర్మములను మోక్షోపాయము లనుకొందువేమో, కావు. ముత్యపుచిప్పను జూచి వెండియని భ్రమ పడనట్లు, ఈధర్మాలే యుపాయములని పొరబడకుడు. ఒకటి మార్గ మొకవైపుననుండగా మరొకమార్గమున బోయిన గమ్యము చేరనట్లే,

ఉపాయములు కానివాని నుపాయము లనుకొని ప్రయత్నించినను లాభ మొందజాలదు.

'పరి' అని 'త్యజ్య'కు తగిలియుండుటచేత "పాపముల నెవిధముగా వాసనతోనహా విడువవలెనో యట్లే, మొగమాటము లేకుండ ఆ ధర్మాలను ( - ఉపాయములను) వాసనకూడ లేకుండ విడువవలెను"అను అర్థము వచ్చును, భగవంతుని శరణు బొందకముందే అన్నిధర్మములను విడచి అని చెప్పుటచేత, స్నానము చేయకముందే అన్నము తినరానట్లు ఇతరోపాయముల విడచుకొనకుండ అసలు ఉపాయమైన భగవంతుని శరణుబొంద వీలులేదు." అని తెలిసికోవలెను. ఇతరోపాయముల విడువక 'నీవేనాకుదిక్కు ఉపాయము' అని నమ్మియుండుట ( - ప్రపత్తి చేయుట) తగదు యుద్ధములో రావణాసురుడు విరిగిన విల్లును పట్టుకొని పోరాడుచున్నంతవరకు, శ్రీరాముడు బాణములతో గొట్టుచునే యుండెనట. ఎప్పుడు ఇక నెదురు తిరుగజాల ననిభయపడి విరిగినవిల్లును గూడ బారవేసెనో. [ఇతరోపాయముల విడచెనో] అప్పుడే రాముడు బాణములు వేయుమానెనట. కాబట్టి యితరోపాయములతో ప్రాకులాడుచున్నంతసేపును భగవంతుడు రక్షింపడు.

దశరథుడు సత్యసంధుడై ప్రాకులాడెను. సత్యమే యిచట నితరోపాయము. ఆ దశరథుడు రామస్వామిని అడవులకు విడచుకొన్నాడు. రాముడు దేవుడుకదా, సత్యమును ధర్మమును విడచి రాముడే నాకు నుపాయమని నమ్మియున్నట్లయితే, ఆ దశరథుడు మోక్షము నొందెడివాడే. అతడు సామాన్యోపాయమును బట్టుకొని

దేవులాడెను గావున స్వర్గమును మాత్రమే పొందగలిగెను. మోక్షము నకు జెను

అన్నిధర్మములను విడచి అనగా అధర్మములు జేసుకొనెనా అను నర్థము దీయరాదు. అధర్మములు చేయుమని శ్రీకృష్ణుడు చెప్పలేదు. అధర్మాలు చేయుట భగవంతున కిష్టముండునా? అతని కిష్టములేని అధర్మముల దానుడు చేయునా? అధర్మములకు మంచిఫలము గల్గునా? ధర్మ స్వరూపుడగు భగవంతుని మించిన ధర్మాలు లేవు. కావున సర్వ ధర్మములను విడచి భగవంతుడే ధర్మముగా, మోక్షోపాయముగా నమ్మియుండవలెను.

మామేకం శరణం. అనగా అందర రక్షించువాడను నీ చెప్పుచేత లలో రథసారధిగ యుండు వాడను. ఎప్పుడు రక్షింపకుందునో యని ఎదురుజూచు చున్నవాడను నీతప్పుల నొప్పులుగా గ్రహించి రక్షింప నెంచువాడను. చెప్పి రక్షింపజేసు వారి శిక్షింపుమని చాడీలు చెప్ప, దయగలనాకు కోపముగల్గించి యుడికించినను, దాసుల శిక్షింపక రక్షించు స్వభావముగల నన్ను. ఎక్కడనో పరవ్యూహములలో గాక, ఏ దేవతల హృదయములలోనో యుండువాడనుగాక కృష్ణావతారము దాల్చి సులభముగా నందుబాటులో నున్న నన్ను అని అర్థము.

ధర్మ సంస్థాపనార్థమై అవతరించిన భగవంతుడే "సర్వధర్మాలను పరిత్యజించి నన్ను శరణుబొందుము!" అనుటచేత అధర్మము లన్నిటి కన్న ధర్మస్వరూపుడగు భగవంతుడే గొప్పధర్మము; మోక్షోపాయము నని తెలుపుచున్నది. శ్రీకృష్ణుడే సనాతనమగు ధర్మము. "కృష్ణం ధర్మం సనాతన"మందురుగదా! కర్మ-జ్ఞాన-భక్తిసాధనములు భగవ త్కరుణ యను ముఖ్యసాధనమును సాధించనవేకావున నితరసాధ నములగు ఈ కర్మ జ్ఞానాదులు సూటిగా మోక్షమీయజాలవు. భగవం తుడే మోక్షమిచ్చు సాధనము.

| భగవంతుడు | ధర్మములు |
|---|---|
| భగవంతుడను ధర్మము మోక్షముగల్గించు సిద్ధోపాయము. చైతన్యము గలది. అపాయము లేనిది. అనుకూలమైనది. అన్ని విధములైన శక్తులు కలది. వాత్సల్యము, స్వామిత్వము, సౌలభ్యము అనెడి జీవుల రక్షింప దగిన కల్యాణగుణములు గలది. ఇతరసహాయము నపేక్షించనిది. కావున భక్తులకు మోక్ష మిచ్చుట కన్యంతరము లేనిది | కర్మ - జ్ఞాన-భక్తులనెడి ధర్మములు ప్రాణము లేనివి. కావున, జీవుచే ప్రయత్నించి చేయబడ వలసినవి. జీవుల ప్రయత్నము పై నాధారపడునవి. మోక్షమును సూటిగా నిచ్చుటకు శక్తి చాలనివి. మోక్షము నిచ్చు విషయములో భగవంతునిపై నాధారపడి యుండునవి. |

ఇందువలన కర్మ జ్ఞానాది ధర్మములన్నిటికన్న, భగవంతుడను ధర్మమే గొప్పదని తెలియుచున్నది.

అర్జునుడు రథముపై గూర్చుండగా, కృష్ణుడు రథముతోలుచు కాళ్ళు క్రిందికి జారవిడచి తొట్లో కూర్చుండెను. సేనలోని దుమ్ముచే తలవెంట్రుకలు మాసియున్నవి. కుడిచేత కొరడా, ఎడమచేత గుఱ్ఱపు కళ్ళెములను బట్టుకొన్నాడు. కృష్ణుడిట్టి తనసారథివేషమును జూపించుచు నర్జునునితో జెప్పుచున్నాడు. ఈ విధముగా నీరథసారథినై నీ చెప్పుచేతలలో నున్న నన్ను, భగవంతుడు, కృష్ణావతారుడై అర్జునునకు బండితోలువాడుగా సులభుడై యుండుట అతని సౌలభ్యమనెడి కల్యాణగుణము చేతనే. ఇట్లు సులభుడనైన నన్ను

"ఏకం = ఒక్కనినే. నన్నొక్కనినే సుమా మరెవ్వరినిగాదు. "ఎవరు నన్నే దిక్కని నమ్ముచున్నారో వారీ మాయను దాటగలరు" "మొదటివాడగు వానినే శరణు బొందుము" "నీవే నాకుమోక్ష

మార్గము జూపుము" "నాకు నీ పాదములే రక్షకములుగా నిచ్చి నావు"అను ఎ పాత్ముల సూక్తులవలన, ఒక భగవంతుని మాత్రమే శరణు బొందవలె నని తేలుచున్నది.

ఇట్లు మనము శరణుబొందుటకు గూడ, భగవంతుడే కారణము మనను బుట్టించినాడు. అవతార రూపముగానో, విగ్రహరూపము గానో, మన కందుబాటులో నున్నాడు. ఇవి మనను శరింపజేయుటకు భగవంతుడు చేసిన సౌకర్యము లేకదా! ఆయన మనకు చేతులు కాళ్ళు మొదలగు నవయవాలు దయచేయుటచేతనే భగవదారాధ నాదికమును చేయగలుగుచున్నాము. ఆయన, మనస్సు నీయకపోయినచో దేనితో 'భగవంతుడే నాకుదిక్కని శరణాగతిచేయగల్గుదుము! కావున శరణా గతికి (ప్రపత్తికి)గూడ భగవంతుడే కారణ మనితెలిసికోవలెను. అంతే కాని, తాను శరణాగతి చేయుటయే మోక్షము గల్గుటకు నుపాయమని కూడ తలంపగూడదు. 'నీవేదిక్కని నమ్మి యుండగలుగుటకూడ భగవంతుని దయవలననే'అని నమ్మాళ్వార్లు సాయించినారు శరణాగతి చేయకపోయినను భగవంతుడే రక్షింపగలడు. మనము శరణాగతి చేయుటవలననే భగవంతుడు రక్షించుటలేదు. జీవులను రక్షించు బాధ్యత భగవంతునిదే అట్లు మనముచేయు శరణాగతికిగూడ పై విధముగా గారణమై యున్నాడతడు ఆయన ప్రయత్నము వలననే మనము శరణాగతి చేయగలుగుచున్నాము. అందుకనే భగవంతుని సిద్ధోపాయమందురు. సిద్ధోపాయము — అనగ సహాయము మందాధారపడక ఎప్పుడెప్పుడు ఫలము నిచ్చుటకు సిద్ధముగానున్న యుపాయము. జీవుని శరణాగతిపై నాధారపడి మోక్షమిచ్చినచో భగవంతుడు సిద్ధో పాయు మెట్లగును?

ఐతే, శరణాగతి చేయుటెందుల కనగా, 1. అందరకును ముక్తి నిచ్చు దాతకు, ఏదోవిధముగా నీ జీవుడు తనయోగ్యతను జూపి, ముందునకు వచ్చుటకై, శరణాగతి చేయుచున్నాడు. 2. తప్పక

తనను రక్షించునని మనస్సును విశ్వాసపరచుకొనుటకు, శర॥ 3. ప్రాణానుగ్రాసము నున్నవాడు గావున ఈ జీవుడు భగవంతుడు రక్షించు వాని తెలిసికొన్నప్పుడు గాని ఇతర రక్షించునని నమ్మకుండ నుండ జాలడు గావున, శ॥ 4 ముక్తియందుగల ప్రీతిచేత. శర॥ 5 భగవంతునిదాసుడై యుండుటయే తనపనియని యీజీవుడనుకొనుటవల్ల, శర॥ 6 సిద్ధోపాయమగు భగవంతునకు తనబలములను గనబాచుటకై శరణాగతిచేయుచున్నాడు.

భక్తులారా! ఇదివరకు మోక్షము నొందు విషయములో, సిద్ధోపాయము ముందు వైదికకర్మ-జ్ఞానాద్యుపాయములు దిగదుడుపని తెలిసికొన్నాము. ఇప్పుడు మోక్షమొందు విషయములో, భగవత్కృప ముందు జీవుని శరణాగతి దిగదుడుపు భగవత్ప్రయత్నము ముందు జీవుని ప్రయత్నము దిగదుడుపని తెలిసికొన్నాము. భగవంతుడు స్వయముగా జీవుల రక్షించువాడై యుండగా, మోక్షము సంపాదించుటకై నేను శరణాగతి చేయుచున్నాననుకొనుట అహంకారమగును. కుమారుడు తన్నతండ్రిచేత 'తప్పక పోషింతున'ని కాగితము వ్రాయించి పుచ్చుకొనునట్లు నింద్యమునగును. ఆ కర్మ - జ్ఞానాద్యుపాయములు జీవుని ప్రయత్నముపై నాధారపడునవి గావున, ప్రయత్నింపక పోవుటయే యచటదోషము. ఈ సిద్ధోపాయము ఇతరసహాయము నపేక్షింపనిది గావున, నిచట ప్రయత్నించుటయే దోషము 'శిత్తుం వేండా' అను చోట ఈ విషయమే చెప్పబడినది. చరమ శ్లోకములో సిద్ధోపాయమితరసహాయము నపేక్షించనిది గావుననే, సర్వధర్మములను బరిత్యజించుటే ముఖ్యమని, ముందే చెప్పబడినది. జీవుని శరణాగతి సహాయమును మాత్రమపేక్షించునా?

ప్రయత్నము కాకపోయినబోనిమ్ము ఉపకారము చేయువాడు గావున, భగవంతుడే దిక్కని శరణాగతిచే జ్ఞాపకము చేసికొనుచున్నాడని యందువా! జ్ఞాపకము చేసికొనుట మనస్సుపని. మనస్సు నిచ్చి

నదికూడ భగవంతుడే. కావున, నెన్నివిధాల జూచినను అతడే యుపా యముగాని నీశరణాగతియే యుపాయముకాదు. నీ ప్రయత్నము నీ ఉపకారస్మృతియు గూడ నుపాయములుగావు తెలిసినదా? ఇట్లు సిద్ధోపాయమైన నన్నొక్కనినే

"శరణం = ఉపాయమునుగా. శరణమనగా రక్షించువాడు. ఇట్లు అనికూడ అర్థము చెప్పవచ్చును. ఇక్కడ ఉపాయమను అర్థమే తగియున్నది. అట్లు ఉపాయముగా

"వ్రజ" = నమ్మియుండుము; (పట్టుకొని యుండుము. ఈ యుపాయమును శ్రీకరణశుద్ధిగా పొందవలెను. జ్ఞానము వలనే మోక్షము కలుగునుదురు కావున, మానసికముగా 'భగవంతుడే నాకు మోక్షమిచ్చుట కుపాయమైనవా డని గట్టిగా నమ్మి యుండవలెను.

చరమ శ్లోకములోని రెండవభాగములో భగవంతుడు తాను చేయు పనిని చెప్పుచున్నాడు.

"అహం - నేను. అనగా, అన్ని విషయములు తెల్సినవాడను, అన్ని విధముల శక్తికలవాడను, అందరిని రక్షింపవలసిన బాధ్యతగల వాడను అగునేను అన్నమాట. దీనినే వివరముగా చెప్పికొందము. జీవుల కష్టములు పోగొట్టి ఇష్టములు చేకూర్చుటకును, ఇంతకు పూర్వము వీరేస్థితిలో నున్నారో ఇకముందే స్థితికి పోవలసియున్నదో, తెలిసికొనుటకును సమర్థుడను. వారికి లాభముగల్గించు కల్యాణగుణ ములు శక్తియు గలవాడను. ఇట్లు జీవులకు లాభము చేయుట నా సొంతపనికాని జీవునిపనిగాదని తలచి, బాధ్యత వహించువాడను. ఇటువంటినేను

భగవంతుడు సర్వ స్వతంత్రుడు. అతని నడ్డుపెట్టువా రెవరు? ఒకతియాజ్ఞవలన అర్జునునకు సారథ్యము చేయుచున్నాడా? దాసు

లకు దాసుడైయుండ టకును అర్థమి? ఆ కృష్ణభగవానుఁ యొక్క కలసిమెలసి యుండు సౌశీల్యగుణముచేత, తనకు సారధియై రక్షింప నున్నాడని తెలుంక నాకు నీచముగ నధముతో యనుష్యుడని తలంచి "సర్వధర్మములను విడచి నన్నొక్కనినే ఆశ్రయించు మను చున్నాడు, నీవు నన్నేమి రక్షింపుమనవా" అని అర్జునుడు భయపడు చున్నాడు. అట్లు భయపడకుండ ఆ కృష్ణుడు సర్వలోకములను పాలించు భగవంతుడగు తన యథార్థస్వరూపమును అహం అనుపదము చేత దెల్పుచున్నాడు.

త్వా - నిన్ను, అజ్ఞానివి శక్తిలేనివాడవు, ఇటువంటి నిన్ను. దీనిని వివరముగా దెలిసికొందము ఇప్పు డేమిచేయవలెనో తెల్పికొన లేకుండ నున్నావు. తెలిసికొన్నను, ఆ కర్మ జ్ఞాన భక్తులకు గావలసిన శక్తి లేనివాడవై యున్నావు శక్తి యుండి చేసినను, తద్వారా రక్షించు వాడను నేనే గదా! ఈ కారణముచేతనే అన్నిధర్మములను విడచి నన్నే యుపాయముగా నమ్మి యున్నావు. అట్టినిన్ను

"సర్వపాపేభ్యః" - నన్ను బొందుటకు నడ్డముగా నే యేపాపము లున్నవని నీవు భయపడుచున్నావో అట్టి అన్ని పాపములనుండి

పాపములనగా :.

ఆత్మకాని శరీరమునే ఆత్మయనుకొనుట అట్లనుకొని సంసారములో చెడ్డపనులు చేయుట. అందువల్ల కలుగు కర్మవాసనలు వీని వల్ల అసహ్యాకరమైన శరీరములు కల్గును. ఇట్లజ్ఞానమువలన వచ్చు పాపములు, చేయు కర్మలవలన వచ్చుపాపములును.

పూర్వజన్మలలో సంపాదించుకొన్నపాపములు. కోరితెచ్చు కొన్న పాపములు. స్థూల సూక్ష్మ శరీరములవల్ల వచ్చుపాపములు గడ్డి పోచలు గిల్లుట గోకికొనుట మున్నగు ప్రకృతివాసనలవల్ల వచ్చు

T. T. D. GIFT BOOK

పాపములు. లోకులు నిందింతురను భయముచేత, దయచేత, మనస్సు చలించుటచేత, చేయు పాపములు. పొరపాటున భగవంతుని జేర్చు నుపాయము శరణాగతి యనుకొన్నను పాపమే. అట్టి సర్వపాపముల నుండి

“మోక్షయిష్యామి = విడిపించగలను. నేను విడిపింప నక్కర లేదు పాపములు తమంతట తామే విడిపోగలవు, అనగా నాకోపము వలన వచ్చిన పాపములే కావున, నాకు రక్షింతును బుద్ధి పుట్టుట. తోడనే పాపములు తమంతదామే విడిపోగల వన్నమాట.

“అర్జునా! నీవు చాలకాలమునుండి పాపములవల్ల పడరాని పాట్లు పడితివి. ఆ కష్టపాటు వదలిపోవునట్లు చేయుదును. ఇంతవరకు నీవు నా పనిని నేనే స్వయముగా చేసికొందునని తలంచినావు కదే, చేసికొమ్మని యూరకున్నాను. కావుననే నీకు కష్టములు కలిగినవి. ఇప్పుడు నీవు ‘ఇతరగతి లేదు, నీవే నాకు గతి’యనినన్ను శరణువేడి నావు. కావున, నా శరీరమైన నిన్ను బాగచేసికొను బాధ్యత నాదిగానే చూచుకొందును. ఎవరి ఒంటిమురికి వారు పోగొట్టుకొనటలో కష్టమే మున్నది! పాపములనుండి విడిపింతును.

“మాశుచః” - దుఃఖింపకుము! నీవు నీ విషయములో నేయాలోచనయు బెట్టుకొనలేదుగదా, నీ రక్షణభారమును నేనే వహింతును. నీ పాపములను సాధివేతగా నోర్చుకొని పుణ్యములుగానే గ్రహింతును. రక్షింతును. ఇక దుఃఖింపకుము”అనుచు శ్రీకృష్ణభగవాను డర్జునుని దుఃఖమును పోగొట్టినాడు.

ఇటువంటి సందర్భములోనే తిరుమడిశయాళ్వార్లు “ఓమనస్సా! భగవంతుడే లోన్మలవేశించి విరోధులను పోగొట్టి తనకైంకర్యమును

చేయించుకొనుటకై సిద్ధముగ నున్నాడు. ఇక నీ వెందుకు దుఃఖిం చెదవు?" అన్నారు.

ఈ ప్రపత్తి మార్గమందు నభిరుచి కలుగుట చాల యరుదను టకు, నొక యుదంతము కలదు. ఉయ్యకొండారు అనువారు భక్తి నిష్ఠులు. వారిని ప్రపత్తియందు నిష్ఠగలవారినిగా జేయుటకై, రామా నుజులవారు ఈ చరమ శ్లోకములోని ప్రపత్తిమార్గమును దెల్పిరట.

ఉయ్యకొండారులు 'అర్థము మాత్రము బాగుగానే యున్నది గాని, భక్తిని విడచి, ఈ ప్రపత్తిని బట్టజాలనని'రి. అప్పుడు రామాను జులు 'పండితుడవు గావున అర్థము నొప్పుకొన్నావు. కాని, భగవం తుని యనుగ్రహము రానందున ప్రపత్తియందు నీ కిష్టము లేకపోయిన' దని చెప్పినారట. భగవంతుని దయవలననే ప్రపత్తినిష్ఠుడు కాగలడు.

ఈ చరమశ్లోకము వలన ఈశ్వరు డన్నివిధముల స్వతంత్రము గలవాడని తెలియుచున్నది. సర్వధర్మముల బరిత్యజించి నీవేతప్ప నా కితరమైన దిక్కులేదని దేవునే నమ్మియున్నచో, భగవంతుడు సర్వ పాపముల బోగొట్టిమోక్ష మొసంగును. అట్లు మోక్షమొసంగుట భగవం తుని చేతిలో నున్నదిగావుననే, భగవంతు డన్నివిధముల స్వాతంత్ర్య గలవా డని చెప్పబడినది. ప్రపత్తి కుదురుటకును భగవంతుడే కార ణముగావున అతడు సర్వస్వాతంత్ర్యముగల వాడనుటకు సందేహము లేదు.

కృష్ణుడు చిన్నప్పటినుండియు మనుష్యులకు చేయశక్యముగాని కృత్యములను జేయుచుండుటచేత, ఋషులందరును కృష్ణుడు పర మాత్మయని చెప్పుటచేత, పట్టణమం దున్నను అరణ్యము నందున్నను

తనను రక్షించు పనియందే యుండుటచేతను, అత డుపదేశించిన యుపాయము లన్నియు దనను రక్షించునవి గావనియు, రక్షకుడు ఆ శ్రీకృష్ణుడే యనియు అర్జునుడునమ్మినాడు. నమ్మినతర్వాత ఆ భగవానుడు తననే యాశ్రయింపుమని చెప్పియున్నాడు. కావుననే 'ఈ చరమశ్లోకము అనువాదకోటిలో జేరిన'దని వంగిపురపు నంబిగారు సాయించినారు.

కృష్ణుడు, గీతలో ఈ చరమశ్లోకమునకు పూర్వము కర్మ జ్ఞానాదులగు ఇతరోపాయములను అర్జునుని మనస్సును బరీక్షించుటకే చెప్పినాడు. వేదము కర్మజ్ఞానాదుల నెందు కుపాయముగా జెప్పిన దనగా; నేను నాది యనిగర్వించి తిరుగుజీవునికి, దొంగపశువునకు గుది బండ కట్టి వశపరచుకొన్నట్లుగా, కర్మ జ్ఞాన భక్తులనెడి యనుష్టానముల నంటగట్టి అగర్వము పోగొట్టి వశపరచుకొని, నేను భగవంతునకు దాస్యము చేయవలసిన వాడనే అను ఆత్మస్వరూపజ్ఞానము గలుగ జేయుటకే. సన్యాసి బ్రహ్మచారి కర్మలను, గృహస్థుజేయు కర్మలను, వానప్రస్థుడు చేయు కర్మలను విడిచిపెట్టునట్లు, ఈ మాత్రపు స్వరూపజ్ఞానము కలిగినతరువాత, ఈ కర్మజ్ఞానా ద్యుపాయములను విడచిపెట్టుట దోషముకాదు.

ఇట్టి ప్రపత్తి నిష్టుడు మాత్రము కర్మ జ్ఞాన భక్తులను పూర్తిగా విడిచియున్నాడా? లేదు. తనకులమునకు ఆశ్రమమునకు దగిన వృత్తులు మొదలైనవి మోక్షోపాయములని తలంపక, లోకులకు మేలు చేయు నుద్దేశముతో, ఇతరులుగూడ చేయుచుండుటకును (లోక సంగ్రహార్థము) భగవంతునకు ప్రియమైన పనుటచేతను, పరమేశ్వర ప్రత్యర్థముగా మాత్రమే చేయుచున్నాడు. అనగా, కర్మానుష్ఠానమును భగవత్కైంకర్యములోనికి జేర్చుకొనును. జ్ఞానమును, భగవచ్ఛేషత్వమే తన స్వరూపమని, సర్వవిధాల జీవుల రక్షించువాడై యుండుటే పరమాత్మ స్వరూపమని తెలిసికొనుటలోనికి జేర్చుకొనును. మోక్ష సాధనము భగవంతుడనితెల్సికొని భక్తినిభగవత్సేవాభిరుచి లోనికి జేర్చుకొనును ప్రపత్తిని భగవ చ్ఛరణాగతి చేయవలసిన నాకు నతడే దిక్కనెడి స్వరూప యాథాత్మ్య జ్ఞానములోనికి జేర్చుకొనును.

అనేక జన్మ లెత్తి, కర్మ-జ్ఞానాదులచే సాధింపనగిన భక్తి మార్గము కష్టమనియు, అన్నిప్రయత్నములను విడిచిపెట్టి తద్ద్వారా

పట్టదగిన ప్రపత్తిమార్గము సులభమనియు, శాస్త్రములందు చెప్పబడి నది. ఏ మార్గమునం దున్నవారికైనను రక్షకుడు భగవంతుడే కావున, అతని దయయే నిజమైన మోక్షోపాయమని తెలుచున్నది. కాన, భగ వంతుని రక్షణ వద్దనక ప్రార్థించువాడుగా నున్న జాలును. తప్పక రక్షించును.

శ్రీరాముడు 'పాపముతో వచ్చి శరణుబొందినను రక్షింతు' నన్నాడు-శ్రీకృష్ణుడు పుణ్యమును విడిచిపెట్టి వచ్చి శరణుబొందిన రక్షింతు'నన్నాడు ఈ ప్రపత్తివిషయములో ఎంబెరుమానారులు భట్టరు వారితో "ప్రపత్తి నిష్ఠుడై భగవంతుని గొప్పతనమునుబట్టి, నిజమని నమ్మి, ఆస్తికుడై శరణాగతి విషయములో నభిరుచిగల్గి, మోక్షము పొందిన పొందవలెను. లేకున్న నాస్తికుడై చెడిపోయిన జెడిపోవలెను. అంతే. మూడవపద్ధతి లేదు" అని చెప్పినారు. నమ్మకము లేనివానికి ప్రపత్తిమార్గము అజీర్ణరోగికి అన్నమువలెనే వికటించును. పెరియా ళ్వార్లు త్రికరణశుద్ధిగా "మా మేకం శరణం వ్రజ" (-నన్నొక్కనినే శరణుబొందుము) అను వార్తను నమ్మి శ్రీరంగనాయకులకు శరణా గతి చేసినారు. అట్లు త్రికరణ శుద్ధిగా ప్రపత్తి నిష్ఠులైననే మోక్షాధికారు లగుదురు.

ఈ చరమశ్లోకార్థముయొక్క ఈయర్థమునే ప్రపత్తినిష్ఠులగు నమ్మాళ్వార్లు, తిరుమొడిశై యాళ్వారును తమ గ్రంథములందు వ్రాసి యున్నారు.

ఈ చరమశ్లోకోపన్యాసమందు క్రమముగ ఈక్రింది విషయ ములు చర్చింపబడినవి :-

ప్రపత్తిమార్గ మవలంబింప దగిన అధికారి విడువ వలసిన ధర్మ ములు, విడువవలసిన విధము, పట్టుకోవలసిన సిద్ధోపాయము, అట్లు పట్టుకొనుటలోగూడ భగవంతుని ఉపకారము, భగవంతు డెట్లు ఉపాయమైనదియు, అతనిని సిద్ధోపాయముగ నమ్ముట, భగవంతుని జ్ఞానశక్త్యాది గుణములు, అతనియందు భారముంచునట్టి అధికారి, అధికారికి విరోధములగు పాపములు, వానిబోగొట్టుకొను విధము, పాపముల బోగొట్టు భగవంతుని ఆశ్రయించుటవల్ల అధికారము తీరుట. ఇవి క్రమముగా చెప్పబడినవి.

---

# 15

## పరతత్త్వ విషయము

పరతత్త్వ చిహ్నములు మూడు :

1. జగత్కారణత్వము, 2. ముముక్షూపాస్యత్వము, 3. మోక్ష ప్రదత్వము. జగత్కారణత్వ మనగా ఈచేతనాచేతనాత్మక సర్వ ప్రపంచమునకు మూలకారణ మైయుండుట. అట్టి ప్రపంచమూలకారణ మెవడో విచారింతము.

బ్రహ్మయే యీ ప్రపంచమును సృజించెను కావున బ్రహ్మ కారణము కాదా? కాదు. ఎందువలననగా శ్వేతాశ్వతరోపనిషత్తులో 'ఎవడు సృష్ట్యాదియందే బ్రహ్మదేవునిగూడ సృజించెనో, సృజించి ఆబ్రహ్మదేవునకు సృష్టిప్రణాళిక ముమ్మగాగల విషయ విస్తారముగల వేదములను కృపచేసెనో, అట్టివాడు మన ఆత్మబుద్ధిని ప్రకాశింప జేయును. అట్టి శ్రియఃపతిని మోక్షేచ్ఛ గల నేను శరణు పొందు చున్నాను.

'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం
యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై
తగుంహ దేవ మాత్మ బుద్ధి ప్రకాశం
ముముక్షు ర్వై శరణ మహం ప్రపద్యే' (శ్వేతా)

అని యున్నది. ఈ మంత్రములో బ్రహ్మదేవునిగూడ సృష్టించి సృష్టి ప్రణాళిక నిచ్చినవా డని యుండుటచేత, నిజముగు ప్రపంచ మూల కారణము నారాయణుడే మోక్షప్రదుడు - గావుననే అయనను ముముక్షువు శరణంచుమన్నట్లును గలదు. ఇందు ఆ మూడు పరతత్త్వ చిహ్నములును వచ్చినవి.

వచ్చినవి కాని, ఈ శ్వేతాశ్వతరోపనిషత్తులో వాదు రుద్రుడే యనిచెప్పబడినది గదా, కావున శివుడే పరతత్త్వము కావలెను? కాదు. ఎందుకనగా ఇచటి రుద్రశబ్ద వ్యుత్పత్తి వినుడు! "రుజం ద్రావయతీతి రుద్రః" = రోగములను పోగొట్టువాడు; అనియర్థము చెప్పుకోవలెను. ఇంకను వినండి

"తత్ర బ్రహ్మా చతుర్ముఖో౽జాయత"

"నారాయణాత్ బ్రహ్మా జాయతే"

"పుష్కర పర్ణే సమభవత్"

"య న్నాభిపద్మా దభవ న్మహాత్మా

ప్రజాపతి ర్విశ్వస్రు ద్విశ్వరూపః"

అను వేదవాక్యములు ఆ శ్రియఃపతి నాభికమలమునుండి మహాత్ముడు జగత్తే యాపముగాగలవాడు జగమును సృజించినవాడు నగు బ్రహ్మదేవుడు పుట్టినాడనితెలుపుచున్నవి. కావున శ్రీమన్నారాయణుడే పరతత్త్వము-మరియును,

"నారాయణా ద్రుద్రో౽జాయత

"బుద్ధ్యాదాత్ త్ర్యక్ష శ్శూలపాణిః

పురుషో౽జాయత"

"లలాటా త్క్రోధజో రుద్రో౽జాయత"

"ఇంద్రో వరుణ స్సోమో రుద్రః పర్జన్యో

యమో మృత్యు రీశానః

త్ర్యక్షః, ఖండపరశు మజీజనత్"

"బ్రహ్మణః పుత్రాయ"

అను ప్రమాణములవలన సృష్టికర్తయైన బ్రహ్మదేవుని లలాటము నుండి సంహారకర్తయైన రుద్రుడు(=శివుడు) జన్మించెను. జన్మించుచునే పాపములు పోగొట్టునట్టి పేరును పెట్టుమని (రోదనాత్=)

కోదించుటవేళ శివునకు రుద్రుడని పేరువచ్చినది. బ్రహ్మదేవుని ఐదవ శిరస్సును శివుడు కొట్టివేయగా, శివునిచేతికి బ్రహ్మహత్య అటుకొనెననుకథవలన శివునకు బ్రహ్మయును కర్మవశ్యులె యనితెలియుచున్నది మరియు

"శంకర ఛ్ఛిన్న లింగస్తు కాననే విచచార హ"

మొదలగు పురాణవాక్యాలవల్ల భృగుశాపకారణముగా శివునకు లింగాకారము వచ్చినదని తెలియుచున్నది. కావున శివుడును కర్మవశ్యుడే.

"ఆ బ్రహ్మ స్తంభపర్యంతం జగదంత ర్వ్యవస్థితాః
ప్రాణినః కర్మజనిత సంసార వశవర్తినః"

బ్రహ్మదేవులు స్తంభపర్యంతముగా ఈ ప్రపంచములోని ప్రాణులందరును కర్మవశ్యులై సంసారములో బడియుందువారే.

"బ్రహ్మాద్యా స్సకలా దేవా మనుష్యాః పశవ స్తథా
విష్ణు మాయా మహావర్త మోహాంధతమ సావృతాః"

బ్రహ్మాది దేవతలందరు, మనుష్యులు, పశువులు అందరును విష్ణుమాయ యనెడి పెద్ద సుడిగుండములో మోహమనెడి కటికచీకటిలో బడియుందువారే.

విష్ణువుమాత్ర మవతారము లెత్తలేదా? రామ కృష్ణాద్యవతారము లెవరివి ?

"ఇచ్ఛాగృహీ తోఽభిమ తోరుదేహః"
"పుట్టుకలేని నీ కథవ! పుట్టుక లీలయకాక పుట్టుటే?"
"అజాయమానో బహుధా విజాయతే"
"జన్మ కర్మ చ మే దివ్యం"
"సంభవా మ్యాత్మ మాయయా"
"పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే"

అవతరించుట యనగా దిగుట. నారాయణుడు పరత్వమునుండి దిగుట. ఆయన మనవలె కర్మవశతగాక, తన మాయచేతనే తాను జన్మింతునని తెల్పెను దుష్టుల శిక్షించి, సజ్జనుల రక్షించి, ధర్మము నుద్ధరించుటకే ప్రతి యుగమునందును జన్మింతును (=అవతరింతును) అని భగవద్గీతలో భగవానుడే చెప్పియున్నాడు. అట్లు జన్మించుట లీలామాత్రమే. ఆ పరంధాముడు మాయా మానుష విగ్రహుడై జన్మించెను.

అట్టి శ్రీమన్నారాయణుని, శరణాగతిచేసి, తరింపవలెను. శరణాగతిని న్యాసమని, భరన్యాసమని, ప్రపత్తి యనియు నందురు. న్యాసమనగా బ్రహ్మమే యనవచ్చును. "న్యాస ఇతి బ్రహ్మ"

"తపసో వరిష్ఠా జ్ఞాత్వా త మేవం మనసా
హృదా చ, భూయో న మృత్యు ముపయాహి
విద్వాన్, తస్మా న్న్యాస మేషాం తపసా
మతిరిక్త మాహుః"

సత్యము, తపస్సు, దమము, శమము, దానము, ధర్మము, అగ్నులు, ప్రజననము, యజ్ఞము, మానసము. బ్రహ్మ, పరము అను వరుసలన్నిటికన్న న్యాస విషయక బ్రహ్మ(పరమాత్మ) యొక్క జ్ఞానమే, అనగా శరణాగతియే మోక్షము. కావున అట్టి నారాయణ శరణాగతియే మన కందరకును గతి. దీనినే న్యాసవిద్య యందురు, ఈ న్యాసవిద్యను పెద్దలనాశ్రయించి, సాకల్యముగా నాకళించుకొని శరణాగతి చేసినవారు ఇహలోకానుభవానంతరము అర్చిరాది మార్గమున మోక్ష మొందుదురు.

ఆ అర్చిరాదిమార్గమును చక్కగా వర్ణించిచెప్పుడు !

# 16

## అర్చిరాది మార్గము

శ్రీశైలనాథుడు ముక్తపురుషుని మార్గమును గూర్చి లోకాచార్యులవారి నడుగగా, ఆ లోకాచార్యులవారు ఈ అర్చిరాది మార్గమును జెప్పినారు. ఈ ముక్తపురుష మార్గమునే అర్చిరాది మార్గ మందురు. ఈ అర్చిరాది మార్గములో అర్చిః=అగ్ని, జ్యోతి, దినము, శుక్లపక్షము మొదలైనపేర్లు, ఆయా లోకములందున్న అభిమాన దేవతలపేర్లు. ఈ దేవతలను అతివాహిక పురుషులనియు నందురు. ముక్తపురుషుడు (=ముక్తి నొందు జీవుడు) అంచె లంచెలుగా బోయి పరమాత్మను జేరుకొనును.

"ధమని ద్వారతో గచ్ఛన్
ముక్త స్త్వాదిత్య రశ్మినా,
ప్రథమం యాతి తం లోక
మర్చిషం పర మాద్భుతమ్"

"సత్సంగా ద్భవ నిస్పృహో గురు ముఖాత్
శ్రీశం ప్రప ద్యాత్మవాన్,
ప్రారబ్ధం పరిభుజ్య, కర్మ శకలం
ప్రక్షీణ కర్మాంతరః,
న్యాసా దేవ నిరంకు శేశ్వర దయా నిర్లూన
మాయాన్వయః
హార్దానుగ్రహా లబ్ధ మధ్య ధమని ద్వారా
ద్బహి ర్నిర్గతః"

"అగ్ని ర్జోతి రహ శ్శుక్ల షణ్మాసా
ఉత్తరాయణమ్ ।
"ముక్తోఒర్చి ర్దిన పూర్వపక్ష షడుద
జ్మా సాబ్ద వాతాంశుమత్,
గ్లౌ విద్యు ద్వరు ణేంద్ర ధాతృ మహితః
సీమాంత సింధ్వాప్లుతః।
శ్రీవైకుంఠ ముపేత్య, నిత్య మజడం
తస్మి న్పరబ్రహ్మణః
సాయుజ్యం సమవాప్య, నందతి సమం
తేనైవ ధన్యః పుమాన్ ।"

ఈజీవుడు భాగవతోత్తముల సాంగత్యమువలన సంసారమందు దృష్టి లేనివాడై, ఆచార్యోపదేశముద్వారా, పరమాత్మను పొందగోరును ఇక్కడ ఆజీవుడు ప్రారబ్ధము ననుభవించి. "పుణ్యపాపే విధూయ" అన్నట్లు కర్మఫలాలు నశించిపోగా, శరణాగతివల్లనే సాటిలేని సర్వేశ్వరుని నిర్హేతుక జాయమాన కటాక్షముచేత మాయా సంబంధమును త్రెంచుకొని, అతని హార్దానుగ్రహమును బొంది, ప్రాణప్రయాణ సమయములో, సుషుమ్నా నాడినుండి బయటుపడును.

తరువాత యీ జీవుడు సూర్యకిరణ మార్గమున బోవుచుండును. మొదట అర్చిర్లోకనాధుడు భార్యతో అనుచరులతోసహా, వచ్చి, ఈముక్తపురుషు నెదుర్కొని, నూతనవస్త్రములతో, గంధపుష్ప వివిధా భరణములతో నలంకరించి పూజించి, స్తోత్రపాఠములతో సేవచేయుచు, తన అర్చిర్లోకమునకు సానందముగా గొనిపోవును. ఆ అర్చిర్లోకములో చీకటియుండదు. జ్యోతి ర్విమానములతో అతివాహిక పురుషులు,ముక్తులను తమ లోకమునకు గొనిపోవుటకై సిద్ధముగా నుందురు. అర్చిర్లోకనాధుడు ముక్తపురుషుని పూజించినట్లే, జ్యోతిర్లోకనాధుడుమ తన

సహ చరులతో సహా పూర్ణకుంభములతో, ఉపహారములతో స్తుతి పాఠములతోను ఈ ముక్తపురుషు నెదుర్కొని, తనజ్యోతిర్లోకమునకు గొని పోయి పూజించును. అదేవిధముగా దినలోకవాసులు దినలోకనాథునితో సహా ఈ ముక్తపురుషుని సూక్ష్మవస్త్రములతో పూలదండలతో పూర్ణ కుంభములతో, చందనాదిపరిమళద్రవ్యములతో నెదుర్కొనవచ్చి, తమ దినలోకమునకు గొనిపోయి, స్తోత్రపాఠములతో ప్రభువునివలె సత్కరింతురు. తరువాత వారితనిని సగౌరవముగా నుత్సాహముతో శుక్లపక్ష లోకవాసులు ఎదుర్కొని తమవెంట వరకు, గొనిపోదురు. పైప్రకారము శుక్లపక్షదేవతలు మాసలోక దేవతలకు, సగౌరవముగా ఈ ముక్తపురుషు నప్పగింతురు. వారు ఉత్తరాయణ లోకమున కీము క్తుని చేర్తురు. ఉత్తరాయణ లోకనాథుడు తన సహచరులతో వెనుకటి వారివలెనే యీముక్తపురుషుని స్వాగతించుచు స్తోత్రపాఠము లతో బహుమానించుచు, సంవత్సర లోకమును జేర్చును. సంవత్సర లోకనాథుడు ఆ ముక్తపురుషుని సేవించుచు వాయులోకమునకు ప్రవేశపెట్టును. వాయులోకనాధుడీతని మార్గశ్రమను బోగొట్టుచు గంధాదిపరిమళ ద్రవ్యములు పూసి విసరుచు, సగౌరవముగా సూర్యలోకమునకు గొనిపోవును. ముక్తపురుషుడు శంఖ చక్ర గదాయుధ మకరకుండలములతో విరాజిల్లు సూర్యలోకాధిపతిని సేవించును. అచ్చటను గౌరవమర్యాదలను బొందుచు అసూర్యమండల మును భేదించుకొని, పూర్వమువలెనే రవపొందుచు చంద్రలోకము చేరును. అట్లే యీతడు విద్యుల్లోకాధినాథుని స్వాగత సహాయములతో విరజానదిని దాటును. నదీపతియైన వరుణుడీముక్తపురుషుని అచటి విమానముల గోపురముల సౌధములను తిలకింపజేయుచు, ప్రియబంధు వునువలె పుణ్యతీర్థములందు స్నానము చేయించుచు, నింద్రలోకము చేర్చును. అయింద్రుని స్వర్గలోకమునందలి ఆ యింద్రాదులు ఆకాశ గంగ, నందనోద్యానము కల్పవృక్షములగాంచునట్లు మర్యాదగా

విహరింపజేయుదు, గంధర్వాప్సరసల సంగీతనాట్యముల దిలింప జేయుచుందురు. దేవేంద్రుడు పారిజాత పుష్పహారములు వేసి, బ్రహ్మ యొక్క లోకమునకు జేర్చును. ఈముక్తపురుషుడు బ్రహ్మలోక మునకు నమస్కరించుచుండగా, సనక సనంద నాదులతో సహ, బ్రహ్మదేవుడు ఎదుర్కొని స్వాగతము చెప్పును. అచటి మర్యాదలను, ఆ బ్రహ్మలోకానందము నుగూడ అముక్తపురుషుడు వైకుంఠ దర్శన లాలసతచేత తృణీకరించి, త్వరపడుచు పృథివి, అప్తేజో వాయ్వాకాశ అహంకార మహత్తత్త్వముల యావరణములను దాటి, బ్రహ్మాండ కటాహమునుండి బయటబడి మూలప్రకృతిలో జేరును.

ఈ విధముగా ముక్తపురుషుడు సంసారబాధల నన్నింటిని మరచిపోయి, అర్చిరాది లోకాలలో ఆయాదేవతల స్వాగత సత్కారాల కానందము నొందుచు, విరజాది నదుల స్నానాదికమువలన గతికల్మషు డగును. అక్కడ అమానవు డనువాడుగల భగవంతుడు శంఖ చక్రాదులు ధరించియుండుచు ముక్తులగువారి నుద్ధరించుచుండును. ఆ భగవంతుని హస్త స్పర్శచేత ముక్తపురుషుడు అప్రాకృత శరీరుడై శంఖ చక్ర పీతాంబరములు ధరించి, భగవంతునితో సమానమైన రూపము గలవా డగును. పరమపదమును చేరును. ఆత్మబుద్ధి ప్రకాశకమైన శరీరమును బొందును.

నిత్యులు ముక్తులు దివ్యాప్సరసలును "వీ రేలోకమునుండి దయ చేసినారోయని, యొకరినొక రడుగుకొనుచు, ఈముక్తుని నమస్క రింతురు. తలిదండ్రులు రాజ్యాభిషిక్తుడగు కుమారుని అలంకరించి గౌరవించునట్లు" అలంకరించి గౌరవింతురు. అట్లు శ్రియఃపతి ధరించిన వస్త్ర మాల్య చందన పుష్పమాలలచే నలంకరింపబడి, ముక్తుడు బ్రహ్మా నందము నొందును గరుడాళ్వారు తెచ్చిన విమానమున గూర్చుండి,

T. T. D. GIFT BOOK

నిత్యులు సిద్ధులు సామగానము చేయుచుండగా, మంగళతూర్య వాద్యంబులతో, మహోత్సవముతో, దివ్య కాంతారమునకు గొనిపో బడును. అచట విశ్రాంతి తీసికొని దివ్యగంధము బ్రహ్మగంధము బూసికొని, "ఐరమ్మదీయ"మనెడి సరస్సుయొక్క తీరమునకు బోవును. ధ్వజ పతాకములతో శోభాయమానముగా వెలుగొందు ఎత్తైన గోపురమును ప్రవేశించును. తిరుమంత్రమునకు ముందు ఓంకార మున్నవిధముగా, ఆ వైకుంఠమునకు ముందీగోపురముండును. అచ్చటి ద్వారపాలకుల సత్కారముల నందుకొని, ఉపనిషత్తులలో "అయోధ్య, అపరాజిత" అనిచెప్పబడిన శ్రీవైకుంఠమును చేరును. సమస్కరించును. సూత్రవతీ విష్వక్సేనాది నిత్యసూరులును ఈ ముక్తపురుషునికి పాదప్రక్షాళనముచేసి సత్కరింతురు.

కొందరు శ్రియఃపతి దగ్గరనుండి శఠకోపము శ్రీమ్నాము పూర్ణకుంభములను మంగళహారతులను ఎదురుగా గొనివచ్చుచుండగా, అముక్తుడు "తిరుమామణి మంటపము"ను జేరి "అనందమయ మండపాయ నమః"అని నమస్కరించును. నిత్యసూరులు "హావూహా"అని సామగానము చేయుదురు. పెరుమాళ్ళను సేవించుచు రకరకములైన ముక్తు లచటనుందురు. అనిత్యముక్తుల మధ్యమందున్న శ్రీమన్నారాయణుని సేవించుకొనును.

నాలుగువిధములైన ముక్తులు ప్రసిద్ధములు :-

1. సాలోక్యము, అనగా భగవంతునితో సమానముగానుండుట, 2. సారూప్యము, అనగా భగవంతునితో సమానమైన రూపము నొందుట, 3. సామీప్యము, అనగా భగవంతుని సమీపమున నుండుట, 4. సాయుజ్యము అనగా, భగవంతునితో సమానమైన ఆనందము గల్గియుండుట. ఈ నాలుగువిధములైనముక్తులును ముక్తులకు గలుగును.

ఆ మణిమయమండపములో నిత్య-లీలావిభూతులుగల ధర్మ సింహాసనము, దానిపైన పండ్రెండు రేకుల కమలము, దీని కర్ణిక యందు యోగపర్యంకము, దీనిపై శేషుడునుండును. ఈ శేషునిపైన జ్ఞాన శక్తి-బల-ఐశ్వర్య-వీర్య-తేజస్సులనెడి షడ్గుణైశ్వర్య సంపన్నుడైన పరవాసుదేవుడు ప్రకాశించుచుండును. ఈయనకు దక్షిణముగా శ్రీదేవి, ఎడమభాగమున భూదేవీనీళాదేవులు నుందురు. ఆ పెరుమాళ్ళు మూడు మెరుపులీగలున్న నీలమేఘము వలె విరాజిల్లుచుండును ఈయనయే పరమపద నాథుడును. ఊర్ధ్వపుండ్రములతో, శంఖ చక్రా ద్యాయుధములతో కోటిసూర్య ప్రభా భాసమానుడై ప్రకాశించుచుండును. ఆ పెరుమాళ్ళను సేవించుకొనుటతోడనే పూర్వ మాముక్తుడు కోరిన కోరికలన్నియు దీరిపోవును. ఆ శ్రియఃపతి యాముక్తుని బృహదారణ్యకోపనిషత్తులో జెప్పబడినట్లు "నాయనా! ర మ్మనిగాఢా లింగనము చేసుకొనును. అనాది కాలముదా తమను విడిచిపోయిన యాజీవాత్మను తిరిగి యిప్పుడు ఆ శ్రీ శ్రియఃపతులు చూతురు. కంస వధానంతరము శ్రీకృష్ణునిజూచిన దేవకీ వసుదేవులవలె అప్యాయముగా దగ్గరకుదీసికొందురు.

"పాదే నాధ్యారోహతి, కి న్ను
స్యా చ్చిత్తమోహో౽యమ్"

భగవంతునియంకముపైకి పాదములద్వారా యెక్కుటకు భయపడు చున్న వానివిజూచి, "నీ కింతచిత్తమోహ మెందుకురా" అనుచు దన శ్రీహస్తములతో బరిగ్రహించి, తొడలపై గూర్చుండ బెట్టుకొని, అతని శరీరమునంతయు నిమురును. అతనిని లక్ష్మీదేవి కౌగిలించును. వారిట్లా ముక్తాత్మను తమ పర్యంకమున గూర్చుండ బెట్టుకొనుటనే పర్యంకవిద్య యందురు. అతనికి ఉభయవిభూతి నాయకత్వము నిత్తురు.

లక్ష్మీ పతిత్వ-సృష్టికర్తృత్వ-మోక్షప్రదత్వములు తప్ప మిగిలిన అన్ని యోగ్యతలును, భగవంతునితో సమానముగా ఆ ముక్తునకు లభించును ఇతడు మరల సంసారమునకు రాడు.

"న చ పున రావర్తతే న చ పున రావర్తతే"

(బ్రహ్మసూ)

# 17

## ఇంతటి యోగ్యత మన కేవిధముగా లభించును ?

తాను సత్కర్మలాచరించుచు నితరుల నాచరింపజేయు నొక సదాచార్యుల నాశ్రయింపవలెను దీనినే సమాశ్రయణ మందురు. ఆచార్యులు శంఖ చక్ర చిహ్నాంకితునిజేసి, ఈ సాధకునకు తిరుమంత్రోపదేశము చేయుదురు. "సాధ్యమైనంతలో నిత్యము భగవదారాధనము చేసి, ఆ పెరుమాళ్ళముందు శరణాగతిని విన్నపము చేసికొనుచుండు" మని బోధింతురు.

వారివారి యభిరుచులనుబట్టి భగవదారాధన మనేకవిధములుగా నుండును. భగవదారాధన చేయకుండ మనము భుజింపనేరాదు. తన పొట్టకూటికే వండుకొని తినువాడు దొంగ. "స్తేన ఏవ సః"అని గీతలో భగవానుడు చెప్పి యున్నాడు. ముఖ్యమగు ఈశావాస్యోపనిషత్తులో మొదటనే

"ఈశావాస్య మిదం సర్వం, యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథాః, మాగృధః కస్యస్విద్ధనమ్"

ఈ ప్రపంచములో అణువణువునందును, అంతశ్చ నారాయణః బహిశ్చ నారాయణః సర్వవ్యాపకో నారాయణః" "యచ్చ కించి జ్జగత్సర్వం, దృశ్యతే శ్రూయతేపి వా, అంత ర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః"అనునట్లును సర్వత్ర, సర్వప్రాణులలోను వ్యాపించియున్న ఆపరమాత్మ నారాధించియే, అందరిలో తానొకడ నేభావముతో, అన్నాదికమును భగవత్ప్రసాద దృష్టితో ననుభవింపవలెను. వారివారి కులవృత్తులద్వారా సంఘరూప పరమాత్మ నారాధింపవలెను. కావుననే "మానవసేవయే మాధవసేవ, మధురిపు గను త్రోవ"యని చెప్పబడు చున్నది.

"స్వే స్వే కర్మ ణ్యభిరత
స్సంసిద్ధిం లభతే నరః"
"స్వ కర్మణా త మభ్యర్చ్య
సిద్ధిం విందతి మానవః"

అని భగవద్గీతలో చెప్పబడినది. పొట్టపోసుకొనుటకు కులవృత్తులను చేయుచున్నామేకాని, కులవృత్తులను సంఘరూప భగవదారాధన భావముతో చేయవలయు నన్న విషయముమాత్రము మరచుచున్నాము అట్టి భావనను మరువకుండ భగవదారాధనగా కులవృత్తులు చేయవల యును. ఇదియొక, రకమైన యారాధనము. ఆభగవంతుని కంటినిండ చూచుకొని, చేతులార పూజించుకొనుటకుగాను గృహమందే యొక విగ్రహమును మందిరమందుంచుకొని పూజింపవలెను. దీనినే గృహ తిర్వారాధన మందురు.

# 18

## భగవదారాధన

(స్నానానంతర మాచమనముచేసి, మడిబట్ట కట్టుకొని, ఉత్తరీయమును నడుమునకు జుట్టుకొని, భగవన్మందిరమునకు సాష్టాంగనమస్కారముచేయుచు, భగవదారాధనమునకు భగవంతునికి కుడివైపుగా నెదురుగా దర్భాసనముమీదనో, పీఠముమీదనో కూర్చుండవలెను )

"అమర్యాదః క్షుద్రశ్చలమతి రసూయా ప్రసవభూః॥
కృతఘ్నో దుర్మానీ స్మరపరవశో వంచనపరః।
నృశంసః పాపిష్ఠః, కథ మహ మితో దుఃఖజలధే
రపారా దుత్తీర్ణ స్తవ పరిచరేయం చరణయోః"

"నమోఽస్మ దాచార్య పరంపరాభ్యో
నమో నమో భాగవత వ్రజాయ
నమో నమోఽనంతముఖావరేభ్యో
నమ శ్శ్రియై శ్రీపతయే నమోస్తు"

(కరతాళధ్వని చేసి, భగవన్మందిరము తలుపులు తెరువవలెను.)

"కౌసల్యా సుప్రజా రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే,
ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవ మాహ్నికమ్॥"

"తతో௨ఖిల జగ త్పద్మ బోధా యాచ్యుత భానునా
దేవకీ పూర్వ సంధ్యాయా మావిర్భూతం మహాత్మనా"

"అస్మ ద్దేశిక మస్మదీయ పరమాచార్యా నశేషా గురున్
శ్రీమ ల్లక్ష్మణ యోగిపుంగవ మహాపూర్ణౌ మునిం యామునం
రామం పద్మవిలోచనం మునివరం నాథం శఠద్వేషిణం
సేనేశం శ్రియ మిందిరాసహచరం నారాయణం సంశ్రయే"

ఆచార్యశ్రీహస్తేన ఆరాధనాభిముఖో భవ, భగవన్!

"కూర్మాదీన్ దివ్యలోకాం స్తదనుమణిమయం మంటపం
తత్ర శేషం
తస్మిన్ ధర్మాధిపీఠం తదుపరి కమలం చామరగ్రాహిణీ శ్చ
విష్ణుం, దేవీ ర్విభూషాయుధగణ మురగం పాదుకే వైనతేయం
సేనేశం ద్వారపాలాన్ కుముదముఖ గణాన్
విష్ణుభక్తాన్ ప్రపద్యే"

(వేరేపాత్ర జలమును తాను) కేశవాయస్వాహా, నారాయణాయ స్వాహా మాధవాయస్వాహా" (అనుచు ఉద్దరిణితో కుడిచేతిలో బోసుకొనుచు తాగి, అక్షతలు వెనుకకు వేసికొని, ముక్కు పట్టుకొని)

"ఉత్తిష్ఠంతు భూత పిశాచాః
ఏతే భూమి భారకాః
ఏతేషా మవిరోధేన
బ్రహ్మ కర్మ సమారభే"

ఓం భూః, ఓం భువః, ఓగుం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగుం సత్యం, ఓం త త్సవితు వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్; ఓ మాపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూ ర్భువ స్సువ రోం। శ్రీరంగస్య ఉత్తరప్రదేశే శ్రీకృష్ణాగోదావర్యో

ర్మధ్యదేశే....సంవత్సరే,....ఋతౌ,....మాసే,....పక్షే,...శుభతిథౌ,....
వాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ
విశిష్టాయాం శుభతిథౌ శ్రీ భగవదనుజ్ఞయా భగవత్కైంకర్యార్థం
భగవదారాధనం కరిష్యే స్వామినః! ఆచార్య శ్రీహస్తేన అర్ఘ్యం సమర్ప
యామి, పాద్యంసమర్పయామి, ఆచమనం సమర్పయామి, స్నానం.

### పురుషసూక్తము

హరిః ఓం॥ సహస్రశీర్షా పురుషః, సహస్రాక్ష స్సహస్రపాత్
సభూమిం విశ్వతో వృత్వా, అత్యతిష్ఠ ద్దశాంగులం,
పురుష ఏవేదగ్ం సర్వం, యద్భూతం యచ్చ భవ్యం,
ఉతామృతత్వ స్యేశానః, యదన్నే నాతిరోహతి
ఏతావా నస్యమహిమా, అతోజ్యాయాగ్ంశ్చ పూరుషః,
పాదోస్య విశ్వా భూతాని, త్రిపాదస్యామృతం దివి॥

### శ్రీసూక్తము

హరిః ఓం। హిరణ్యవర్ణాం హరిణీం, సువర్ణ రజత స్రజాం,
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం, జాతవేదో మమావహ
తాం మఆవహ జాతవేదో, లక్ష్మీ మనపగామినీం,
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహం,
అశ్వపూర్వాం రథమధ్యాం, హస్తినాద ప్రబోధినీం
శ్రియం దేవీ ముపహ్వయే, శ్రీర్మాదేవీ జుషతామ్॥

స్నానం సమర్పయామి॥ కేశవాయ నమః, నారాయణాయ నమః
మాధవాయ నమః, గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూద

నాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః. ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణాయ నమః (అనును, ఉద్ధరిణతో నీళ్ళుతీసికొని స్వామికిచూపించి మరొకపాత్రలో పోయు చుండవలెను).

ఆచమనీయం సమర్పయామి, వస్త్రం సమర్పయామి, ఊర్ధ్వపుండ్రం సమర్పయామి.

"యజ్ఞోపవీతం పరమం పవిత్రం
ప్రజాపతే ర్య త్సహజం పురస్తాత్
ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం
యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥"

యజ్ఞోపవీతం సమర్పయామి గంధ పుష్ప తులసిదళాదీన్ సమర్పయామి. పుష్పైః పూజయామి. ఓం కేశవాయనమః, నారాయణాయ నమః, మాధవాయనమః గో....శ్రీకృష్ణాయనమః, ధూపం,

"వనస్పతి భవై ర్దివ్యైః, నానాగంధై స్సుసంయుతః

ఆఘ్రేయ స్సర్వ దేవానాం, ధూపోయం ప్రతిగృహ్యతామ్"

ధూప మాఘ్రాపయామి దీపం,

"సాజ్యం త్రివర్తి సంయుక్తం, వహ్నినా యోజితం ప్రియం,
గృహాణ మంగళం దీపం, త్రైలోక్య తిమిరాపహమ్॥

దీపం దర్శయామి. ధూపదీపానంతరం ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి; నైవేద్యం, (వండిన భోజ్య పదార్థము లన్నియు దేవునిముందుంచి, నెయ్యివేసి, పెరుగు మొదలైనవి, తిడిగా నవటువే

యుంచి ఓం సర్వమంగళ విగ్రహాయ సమస్త పరివారాయ శ్రీమతే నారాయణాయ నమః ఓం భూర్భువ స్సువః, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్ ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయస్వాహా, మధ్యేమధ్యే ఉదకపానీయం సమర్పయామి

"పాయసాన్నం గుడాన్నం, చ ముద్గాన్నం శుద్ధ మోదనం,
దధి క్షీరాజ్య సంపన్నం, నానాశాక ఫలాన్వితం
మధ్యేమధ్యే ఉదకపానీయంసమర్పయామి. శిష్టేషం శ్రీ మం
సేనాదిభ్యః, స్వాచార్యేభ్యః, అఖిల భాగవతేభ్యః
ఉత్తరాపోశనం సమర్పయామి. తాంబూలం సమర్పయామి

మంగళాశనము :-

1. లక్ష్మీచరణలాక్షాంక. సాక్షాత్ శ్రీవత్సవక్షసే
క్షేమంకరాయ సర్వేషాం, శ్రీరంగేశాయ మంగళం..
2 శ్రియః కాంతాయ కల్యాణ, నిధయేనిధయేఽర్థినాం
శ్రీవేంకటనివాసాయ, శ్రీనివాసాయమంగళం .
3. అస్తుశ్రీ స్తనకస్తూరివాసనావాసితోరసే
హస్తిశ్రీగిరినాథాయ. దేవరాజాయ మంగళం. ,
4. కమలాకుచ కస్తూరీ. కర్దమాంకితవక్షసే
యాదవాద్రి నివాసాయ, సంపత్కుమారాయ మంగళం
5. నీలాచల నివాసాయ, నిత్యాయ పరమాత్మనే
సుభద్రాప్రాణ నాథాయ, జగన్నాథాయమంగళం....
6. శ్రీనగర్యాం మహాపుణ్యాం
తామ్రపర్ణ్యుత్తరేతటే
తింత్రిణీ మూలధామ్నేచ
శఠకోపాయ మంగళమ్.

7. మంగళం కౌసలేంద్రాయ, మహనీయగుణాత్మనే
చక్రవర్తి తనూజాయ, రామచంద్రాయ మంగళమ్.

8. స్వోచ్ఛిష్టమాలికాబంధ, గంధబంధురజిష్ణవే
విష్ణుచిత్త తనూజాయై, గోదాయైనిత్యమంగళమ్.

9. మంగళాశాసన పరైర్మదాచార్య పురోగమైః
సర్వైశ్చ పూర్వైరాచార్యైః
సత్కృతాయాఽస్తు మంగళమ్.
సమస్త సన్మంగళాని భవంతు.

మంత్ర పుష్పము :-

హరిః ఓం సహస్రశీర్షం దేవం, విశ్వాక్షం విశ్వశంభువం
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం ప్రభుం
విశ్వతః పరమం నిత్యం, విశ్వం నారాయణగ్ం హరిం
విశ్వ మేవేదం పురుష, స్తద్విశ్వ ముపజీవతి.

పతిం విశ్వ స్యాత్మేశ్వరగ్ం, శాశ్వతగ్ం శివ మచ్యుతం,
నారాయణం మహాజ్ఞేయం, విశ్వాత్మానం పరాయణం,
నారాయణ పరబ్రహ్మ, తత్త్వం నారాయణః పరః
నారాయణ పరో జ్యోతి, రాత్మా నారాయణః పరః

నారాయణాయ విద్మహే
వాసుదేవాయ ధీమహి
తన్నో విష్ణుః ప్రచోదయాత్
మహాదేవ్యై చ విద్మహే
విష్ణుపత్న్యై చ ధీమహి
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥

T. T. D. GIFT BOOK

ఛన్నమునన్న మంత్రపుష్పం సమర్పయామి, ఆత్మ ప్రదక్షిణ నమస్కా-
రాన్ సమర్పయామి శ్రీలక్ష్మీనారాయణ స్సుప్రీతో వరదో భవతు.

"రామానుజ దయాపాత్రం. జ్ఞాన వైరాగ్య భూషణం,
శ్రీమ ద్వేంకట నాథార్యం, వందే వేదాంత దేశికమ్."

"సర్వదేశ దశాకాలే, ష్వవ్యాహత పరాక్రమః
రామానుజార్య దివ్యాజ్ఞా, వర్ధతా మభివర్ధతామ్॥"

చామరను వీచుచు

"ఇచ్ఛామోహి మహాబాహుం, రఘువీరం మహాబలం,
గజేన మహతాఽయాంతం, రామం ఛత్రావృతాననం."

"తరుణౌ రూప సంపన్నౌ, సుకుమారౌ మహాబలౌ
పుండరీక విశాలాక్షౌ చీర కృష్ణాజినాంబరౌ"

"తాసా మావిరభూ చ్ఛౌరిః, స్మయమాన ముఖాంబుజః
పీతాంబర ధర స్స్రగ్వీ, సాక్షా న్మన్మథ మన్మథః"

"శ్రీ వేంకటాద్రి సంస్థానం, బ్రహ్మాండే నాస్తి కించన
వేంకటేశ సమో దేవో, న భూతో న భవిష్యతి॥

పెరుమాళ్ళ తీర్థము, శ్రీపాదతీర్థమును పుచ్చుకోవలెను. శఠగోపము
పుచ్చుకొనుచు,

"కదా పున శ్శంఖ రథాంగ కల్పక
ధ్వజారవిందాంకుశ వజ్ర లాంఛనం,
త్రివిక్రమ! త్వ చ్చరణాంబుజ ద్వయం
మదీయ మూర్ధాన మలంకరిష్యతి"

ప్రసాదముపుచ్చుకోవలెను.

## ఉపనిష న్మహావాక్యములు

1. "యః కారణాని నిఖిలాని తాని
కాలాత్మ యుక్తాన్యధితిష్ఠత్యేకః" (శ్వేతా)

=సృష్టికి కారణము లనిపించు కాలము స్వభావము నియతి అదృష్టము జడపదార్థము భౌతికశక్తి తెలివి జీవాత్మ అనువానికిని కారణమైన (నియామకుడైన) ఒకపరమాత్మయే జగత్సృష్టికర్త.

2. "ఆత్మా వా ఇద మేక ఏ వాగ్ర ఆసీత్"

=సృష్ట్యాదిలో ఈ ప్రపంచమంతయు ఒకపరమాత్మలోనే యుండెను.

3. "స్వయం భూః" (ఈశా)

=తనకుతానే ఉన్నవాడు, ఎవరు నాయనను సృష్టింపలేదు.

4. "య థోర్ణ నాభి స్సృజతే గృహ్ణతే చ
తథా ఽక్షరా త్సంభవ తీహ విశ్వమ్"

=సాలెపురుగు తనలోనుండి దారముతీసినట్లు, మరల తనలోనికే తీసికొనునట్లు నాశరహితుడగు పరమాత్మ, ప్రపంచమును తనలో నుండి తీయును, మరల తనలోనికే తీసికొనును (ముండ)

5. "యథా సుదీప్తా త్పావకా ద్విస్ఫులింగా
స్సహస్రశః ప్రభవంతే సరూపాః"

=నుండెడి కొరవినుండి దానితో సమమైన నిప్పురవ్వలు వేల కొలది పుట్టుచున్నట్లు అక్షరుడగు పరమాత్మ నుండి వివిధములగు జీవాత్మలు వచ్చుచున్నవి. తిరల ఆపరమాత్మనే చేరుచున్నవి. (ముండ)

6. "యతో వా ఇమాని భూతాని జాయంతే
యేన జాతాని జీవంతి యత్ప్రయం
త్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ
తద్బ్రహ్మేతి" (తైత్తి)

=దేనినుండి యీ భూతములు పుట్టుచున్నవో పుట్టి దేనివల్ల జీవించుచున్నవో అదే పరమాత్మ

7. "సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః
సదాయతనాః సత్ప్రతిష్ఠాః" (ఛాందో)

=ఈ చేతనాచేతనాత్మక సర్వప్రపంచమునకు పరమాత్మయే మూలకారణము. అతడే ఆధారము; అతనియందే ఆ ప్రపంచము లయమగును.

8. "ఐతదాత్మ్య మిదగ్ం సర్వం
తత్సత్యగ్ం స ఆత్మా" (ఛాం)

=ఈప్రపంచమంతయు ఆపరమాత్మయే ఆత్మగా గలది. ఇది సత్యము. అతడే ఈ ప్రపంచమునకు ఆత్మ.

9. "ఈశా వాస్య మిదగ్ం సర్వం
యత్కించ జగత్యాం జగత్" (ఈశ)

=చరాచరాత్మకమైన ఈప్రపంచమంతట నతడే వ్యాపించి యున్నాడు.

10. "ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ
ఏ షోంతర్యా మ్యేష యోనిః"

=ఈ పరమాత్మయే సర్వప్రపంచ నియామకుడు. ఇతడే. సర్వజ్ఞుడు. ప్రపంచమునందంతటు, నన్నిటను నిండియున్నాడు. ఈప్రపంచమునకు నుత్పత్తిస్థానమును.

11. "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి
సూర్యా చంద్రమసౌ విధృతే తిష్ఠతః
ద్యావా పృథివ్యౌ విధృతే తిష్ఠతః"

=ఈ అక్షరుని శాసనమువల్లనే సూర్యచంద్రులు తమతమ స్థానములలో నిలిచియుండుచున్నారు. భూమ్యాకాశములు తమతమ స్థానముల నుండి పడిపోక నిలచియున్నవి.

12. "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" (తై
=సత్యము జ్ఞానము ననంతమునైనది పరమాత్మ.

13. "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్"

=పరమానందమయుడే బ్రహ్మ మనితెలిసికొనుము.

14. "మాయాం తు ప్రకృతిం విద్యా

న్మాయినం తు మహేశ్వరమ్"

=మాయ యనగా ప్రకృతి, మాయి అనగా ఈప్రకృతికి ప్రభువైనవాడు మహేశ్వరు డనితెలిసికోవలెను.

15, "భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా" (శ్వే)

=భోక్త యగువాడు జీవుడు, భోగ్యపదార్థ సమూహము ప్రకృతి, ప్రేరకుడు పరమాత్మ యనితెలిసికొని

16. "అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే"

=పుట్టుక లేనివాడు, మనుష్యశరీరము నాశమైనను జీవాత్మ నాశముగాదు. జీవాత్మ శరీరమును వదలుటయే మరణము. జీవాత్మ యెప్పుడు నుండునదే. శాశ్వతమైనది. మూడుకాలములందు నుండు నదియును.

17. "య న్మనసా న మనుతే, యేనాహు
ర్మనో మతం, తదేవ బ్రహ్మ త్వం విద్ధి"

=ఏది మనస్సునకుగూడ, గోచరముకాదో, దేని శక్తిప్రేరణల చేత మనస్సు మననము చేయగలుగుచున్నదో అదే పరమాత్మయని తెలిసికొనుము!

18. "పుణ్యేన పుణ్యం లోకం నయతి పాపేన పాప "

=జీవాత్మ పుణ్యకర్మలుచేసిన ఉత్తమయోనులయందు జన్మించును. పాపకర్మలు చేసిన, (పాప=) నీచయోనులయందు జన్మించును (=చేరును)

19. "తత్త్వమసి"

=అట్లు భోక్తయు, భోగ్యము, ప్రేరకుడు నను తత్త్వత్రయముతో నున్న ఆపరమాత్మవే తత్త్వత్రయముతో గూడియున్ననీవు.

20. "అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్
జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః"

=పరమాత్మను దెలిసికొనని జీవాత్మ, భోగానుభవము వల్ల జననమరణ చక్రమునకు గట్టివేయబడును. తెలిసికొన్నచో (=ఉపాసించినచో) సర్వవిధ నిర్బంధములను వదలిపోవును. కావున పరమాత్మను బొంది పరమానంద మొందును.

21. "అసతో మా సద్గమయ!
తమసో మా జ్యోతిర్గమయ!
మృత్యోర్మా అమృతం గమయ!

=ఓ పరమాత్మా! నన్ను అసత్యమునుండి సత్యమునకు, అజ్ఞానమునుండి జ్ఞానమునకు జననమరణములనుండి శాశ్వతానందమునకు గొనిపొమ్ము!

-: ఓమ్ తత్ సత్ :-

# తప్పొప్పుల పట్టిక

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| తొలిపలుకులలో | | పరమ్మాయే | పరమాత్మయే |
| 2 | 4 | మ:విప | మనవిప |
| 2 | 23 | య. శార | యవశార |
| 3 | 1 | పద్యాయ | పర్యాయ |
| 3 | 16 | నద్విప్రా: | సద్విప్రా: |
| 5 | 11 | సహారక్ష | సహారక్ష |
| 6 | 13 | భావగ | భాగవ |
| 6 | 22 | సీరితో | వీరిలో |
| 6 | 23 | అచార్య | ఆచార్య |
| 8 | 7 | దుంతాఘ | దురంతౌఘ |
| 9 | 21 | కఋంఋ | కరము ఋ |
| 18 | 14 | సదూప | సద్రూప |
| 21 | 1 | దాపోన్లి | దాపోన్లే |
| 22 | 1 | విఝ్జానం | విజ్ఞానం |
| 23 | 1 | ప్రపం | ప్రపంచ |
| 29 | 16 | సతాన | సంతాన |
| 31 | 18 | బంగారి | బంగార |
| 32 | 2 | కారము | కారణము |
| 34 | 8 | మృతువె | మృత్యువె |
| 40 | 15 | యన్య | యవ్య |
| 43 | 5 | గంద్రా | చంద్రా |
| 43 | 5 | యుపాంచి | యుపాసించి |
| 44 | 8 | ముదుగ | ముందుగ |
| 44 | 14 | అనవలె | తినవలె |
| 50 | 4 | నెంగిన | నెరిగిన |
| 51 | 23 | డపాసక | ఉపాసక |
| 52 | 13 | జీరమై | జీర్ణమై |
| 65 | 2 | అసాధ్య | అసాధ్య |
| 90 | 11 | నవన | నవన |

| | | | |
|---|---|---|---|
| 91 | 5 | ఇదువ | ఇందువల్ల |
| 91 | 21 | వ్యాహ్నతి | వ్యాహృతి |
| 104 | 15 | వక్యాళా | వక్యా |
| 111 | 20 | శ్రీమన్నాగాము | శ్రీమన్నారాయణ |
| 125 | 23 | సం వ్సరము | సంవత్సరము |
| 125 | 21 | వక్తిభా | వల్లభా |
| 137 | 10 | ధర్మయుతి | ధర్మ్యయుతి |
| 140 | 1 | అనుకూలస్య | అనుకూల్యస్య |
| 151 | 11 | అమెభానక్ష | అమేషభానక్షత్రి |
| 154 | 20 | ఫల్గుణాం | ఫల్గున్యాం |
| 156 | 2 | బారలాడు | బొరలాడు |
| 158 | 15 | వ్రిద | వ్రిష |
| 161 | 13 | చేతులరో | చేతులతో |
| 161 | 18 | పవశించిప | పఠించిన |
| 161 | 20 | వహింపక | సహింపక |
| 162 | 1 | బదిణ | బరిణ |
| 163 | 15 | పొందము | పొందుదము |
| 164 | 21 | జంన[illegible] | జంపినవాడు |
| 164 | 20 | [illegible] | [illegible]ందరా! |
| 171 | 7 | ప[illegible] | [illegible]యుండు |
| 171 | 10 | =[illegible] | [illegible]త్మ |
| 177 | 18 | మరి[illegible] | [illegible]కరే |
| 186 | 7 | ద్దభేసినట్లు | ముద్దచేసినట్లు |
| 197 | 6 | వైరాగ్యశాంతిములు | వైరాగ్యములు |
| 214 | 24 | దాటుగలను | దాటుగలదు |
| 220 | 16 | స్వాతంత్ర్య | స్వాతంత్ర్యం |
| 223 | 14 | త్రికణ | త్రికోణా |

TIRUPATI
4533

-: ప్రాప్తిస్థానము :-

M. శివరంగాచార్యులు

పేరువంచ (వయా) కల్లూరు

ఖమ్మం జిల్లా

మరియు

K. రామం

జనగాము - వరంగల్ జిల్లా